ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
1-5-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 89 పేజీలు: 16 వెల: 6.50

భాక్రా మిగులు నీటిని మాకిచ్చేయండి: హర్యానా

వారం రోజులుగా సరిహద్దుల్లో పాక్ కవ్వింపు కాల్పులు 5లో


సింహాచల దేవస్థానంలో గోడ కూలి పలువురి మృతికి కారణమైన ప్రాంతంలో సహాయక చర్యలు కొనసాగుతున్న దృశ్యం

# చందనోత్సవంలో అపశ్రుతి

## గోడ కూలడంతో ఏడుగురు భక్తులు మృతి

## ఘటనలో ఐటీ ఉద్యోగులైన దంపతుల దుర్మరణం

## కోనసీమ జిల్లాకు చెందిన ఇద్దరు స్నేహితులు మృతి

**విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** సింహాచలంలో జరిగిన చందనోత్సవంలో అపశృతి చోటు చేసుకుంది. స్వామి వారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు 300 రూపాయల లైన్లో ఉన్న సమయంలో గోడ కూలడంతో ఏడుగురు మృతిచెందగా పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులలో ముగ్గురు మహిళలు నలుగురు పురుషులు ఉన్నారు. బుధవారం వేకువ జామున 3 గంటల సమయంలో ఒక్కసారిగా గాలితో కూడిన భారీ వర్షం పడింది. దీంతో భక్తులు వర్షంలో తడిచిపోకుండా అవకాశం ఉన్నంతవరకు పరుగులు తీసి తలదాచుకున్నారు. అయితే షాపింగ్ మాల్ వెనక నుండి 300 రూపాయల దర్శనానికి ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. దీంతో ఆ టికెట్లు ఉన్నవారు ఆ లైన్ క్యూ లైన్‌లోకి వెళ్లారు భారీ వర్షం కారణంగా ఆ సిమెంట్ గోడ కూలి భక్తులపై పడింది.

దీంతో అప్రమత్తమైన ఆలయ అధికారులు పోలీసులు క్షతగాత్రులకు వైద్య సేవ నిమిత్తం అంబులెన్స్‌లకు సహాయార్థం ఎన్‌డిఎఫ్‌ఏ సిబ్బంది సహాయం తీసుకున్నారు. హోంమంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ సహాయ చర్యలను పర్యవేక్షించారు. మృతదేహాలను కెజిహెచ్ మార్చురీకి తరలించి, క్షతగాత్రులను వైద్య సేవ నిమిత్తం ఆస్పత్రులకు పంపించారు.

**ప్రమాదంలో స్నేహితులు మృతి**

సింహాచలం అప్పన్న సన్నిధిలో జరిగిన ప్రమాదంలో ఇంటీరియర్ డిజైనర్ పతి దుర్గ స్వామి నాయుడు (32) సహా అతని స్నేహితుడు కుంపట్ల మణికంఠ ఈశ్వర శేషారావు (29) ప్రాణాలు కోల్పోయారు దీంతో విశాఖ కెజిహెచ్ దగ్గర బంధువుల రోదనలు మిన్నంటాయి. గుండెలు పగిలేలా విలపిస్తున్నారు ఎంత మంది ఓదార్చినా ఎవరి తరం కావడం లేదు అంతగా కన్నీటి పర్యంతం అవుతున్నారు. చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోయారంటూ బంధువులు రోదిస్తున్నారు పతి దుర్గ స్వామి నాయుడు గత మూడేళ్లుగా విశాఖలోని సీతమ్మదారలో నివాసం ఉంటున్నాడు మృతుడు స్వగ్రామం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొర్లపాటివారిపాలెం >>2



# జనగణనతో పాటే కులగణన

## కేంద్ర సూపర్ కేబినెట్ ఆమోదం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** జనాభా గణనలో భాగంగానే కులగణనను కూడా చేపట్టేందుకు ప్రధానిమోడీ ప్రభుత్వం నిర్ణయించింది. జనాభా గణనలోనే కులగణను అత్యంత పారదర్శకపద్ధతిలో చేరుస్తామని తేల్చింది. ప్రధానిమోడీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ రానున్న జనాభా గణనలో కులగణను చేర్చాలని నిర్ణయించింది. కులగణన చుట్టూనే ఉన్న రాజకీయ చర్చపై కేబినెట్‌లో చర్చజరిగింది. ఇండియా కూటమి ఈ కులగణను రాజకీయ సాధనంగా ఉపయోగించుకోడానికి ప్రయత్నిస్తోందని కూడా ప్రస్తావనకు వచ్చింది. కేబినెట్ వివరాలను కేంద్ర సమాచారమంత్రి అశ్వినివైష్ణవ్ మీడియాకు వివరించారు. కాంగ్రెస్ ఇండియా కూటమి భాగస్వాములు కులగణను రాజకీయ అస్త్రంగా మాత్రమే ఉపయోగిస్తున్నారని విమర్శించారు. ఇలాంటి సర్వేలు సమాజంలో పలు సందేహాలను లేవనెత్తాయని సామాజిక నిర్మాణం రాజకీయాల వల్ల చెదిరిపోకుం డాచూసుకోడానికి సర్వేలకు బదులుగా కులగణను జనాభా గణనలో >>2



# కులగణనకు కాంగ్రెస్ మద్దతు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్ ఏప్రిల్30:** దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తే, కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా సహకరిస్తుందని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఈ కీలక ప్రక్రియను ఎప్పటిలోగా పూర్తి చేస్తారో నిర్దిష్ట కాలపరిమితిని కేంద్రం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. కులగణన చేపట్టాలనే ఆలోచన తమ పార్టీ దార్శనికతే అని, ఒత్తిడి కారణంగానే కేంద్రం ఈ దిశగా అడుగులు వేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. బుధవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కులగణన సమానత్వాన్ని సాధించే దిశగా వేసే మొదటి అడుగు అని అభిప్రాయపడ్డారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతోనే ఇది >>2

# ఢిల్లీ ఆప్ సర్కార్‌లో రూ. 2 వేల కోట్ల కుంభకోణం

## సిసోడియా, జైన్‌లపై మరోకేసు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు, మాజీ మంత్రులు మనీశ్ సిసోడియా, సత్యేందర్ జైన్‌లకు మరో అవినీతి కేసు చుట్టుకుంది. ఢిల్లీవ్యాప్తంగా ఆప్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన పాఠశాలలు, క్లాస్ రూంల నిర్మాణంలో భారీ కుంభకోణం జరిగిందని అవినీతి నిరోధకశాఖ (ఏసీబీ) ఆరోపించింది. ఆప్ హయాంలో మొత్తంగా 12 వేల స్కూళ్లు, క్లాస్ రూంల నిర్మాణం చేపట్టగా అందులో రూ.2 వేల కోట్ల అవినీతి జరిగిందని తేల్చింది. దీనిపై నాటి ఉప ముఖ్యమంత్రి, ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోడియా, మాజీ మంత్రి సత్యేంద్ర జైన్ లపై కేసు నమోదు చేసింది. ఆప్ ప్రభుత్వంలో మనీశ్ సిసోడియా ఉప ముఖ్యమంత్రిగా వ్యవహరించడంతో పాటు విద్యాశాఖ బాధ్య >>2


# సింహాచలం మృతుల కుటుంబాలు రూ. 25 లక్షల పరిహారం

## విచారణకు ముగ్గురితో కమిటీ

## మూడు రోజుల్లో నివేదిక

## సిఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్తప్రతినిధి:** సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవంలో గోడ కూలి ఏడుగురు భక్తులు మృతి చెందడంపై సిఎం చంద్రబాబు తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను కలచివేసిందన్నారు. భారీ వర్షాలతో గోడ కూలడంతో ఈ ప్రమాదం జరిగిందని చెప్పారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మరోవైపు ఈ ఘటనలో మరణించిన వారి కుటుంబాలను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి కెజిహెచ్‌కు వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ మేరకు పోలీసులు భద్రత ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. సింహాచలం ప్రమాదంపై ఉన్నతాధికారులు, మంత్రులతో సిఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, డిబివి స్వామి, అనిత, అనగాని సత్యప్రసాద్, ఎంపీ భరత్, అశోక్ గజపతిరాజు పాల్గొన్నారు. ఘటనకు గల కారణాలు, క్షేత్రస్థాయిలో అందుతున్న సాయం తదితర అంశాలపై అధికారులు ఆయనకు వివరించారు. ఈ క్రమంలోనే మృతుల కుటుంబాలకు రూ.25లక్షలు, గాయపడిన వారికి రూ.3లక్షల చొప్పున పరిహారం అందజేయాలని చంద్రబాబు ఆదేశించారు. బాధిత కుటుంబ సభ్యులకు దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించాలని చెప్పారు. గోడ కూలిన ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణకు సిఎం ఆదేశించారు. సింహాచలం ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉండవల్లిలోని నివాసంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు డిజిపి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఘటన జరిగిన



తీరు, బాధితులకు సాయంపై సిఎంకు అధికారులు వివరించారు. దీనిపై విచారణకు ముగ్గురు ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటుకు చంద్రబాబు ఆదేశించారు. ఇందులో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్, ఈగల్ చీఫ్ ఆకే రవి కృష్ణ ఇరిగేషన్ శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వర రావు ఉన్నారు. 72 గంటల్లో ప్రాథమిక నివేదిక ఇవ్వాలని కమిటీకి ముఖ్యమంత్రి ఆదేశాలిచ్చారు. ఈ ఘటనలో గాయాలైన వారికి అత్య వసర వైద్యసేవలు అందించాల్సిందిగా >>2

# నటి జిత్వానీ కేసులో ఐపిఎస్‌లకు సిట్ నోటీసులు

**విజయవాడ, ఏప్రిల్30, ప్రభాతవార్త ప్రతినిధి:** ముంబాయి నటి జిత్వాని కేసులో ఐపిఎస్ అధికారులు కాంతి రాణా టాటా, విశాల్ గున్నిలకు సిఐడి నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో మే 5వ తేదీన జరిగే విచారణకు హాజరుకావాలని జారీ చేసిన నోటీసుల్లో సిఐడి స్పష్టం చేసింది. ఇంటెలిజెన్స్ మాజీ బాస్ పీఎస్ఆర్ ఆంజనేయులును సిఐడి విచారణలో చెప్పిన అంశాలపై ఈ ఇరువురు అధికారులను సిఐడి ప్రశ్నించనుంది. అయితే గతంలో విశాల్ గున్ని ఇచ్చిన స్టేట్‌మెంట్‌లోని అంశాలు నిజం కాదని పిఎస్ఆర్ ఆంజనేయులు చెప్పినట్లు సమాచారం.

ఇక గతంలో విశాల్ గున్నిని సిఐడి విచారించింది. ఈ సందర్భంగా జత్వానీ కేసులో తనను అప్పటి ఇంటెలిజెన్స్ హెడ్‌గా ఉన్న పిఎస్ఆర్ ఆంజనేయులు పిలిస్తేనే తాను వెళ్లానని తెలిపారు. అందులోభాగంగానే నటి జిత్వానీని ముంబై నుంచి అరెస్ట్ చేసి తీసుకురావాలనే టాస్క్‌ను తనకు ఆయన అప్పగించారని చెప్పారు. మరోవైపు విశాల్ గున్నీతో తాను నిఘాకు సంబంధించి అంశాలు మాత్రమే మాట్లాడి ఉంటానని సిఐడి విచారణలో పిఎస్ఆర్ ఆంజనేయులు పేర్కొన్నారు. అలాగే తాను ఈ అంశంపై కాంతి రాణాతో సైతం మాట్లాడలేదని ఈ విచారణలో అధికారుల ఎదుటస్పష్టంచేశారు. ఈకేసులో గతంలో >>2



# మే 19న పిఎస్ఎల్‌వి-సి61 రాకెట్ ప్రయోగం

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి మే 19న పిఎస్ఎల్‌వి-సి61 రాకెట్‌ను ప్రయోగించడానికి ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. ఈ రాకెట్ ద్వారా ఈఓఎస్-09 (ఆర్ఐఎస్ఎ శాట్-1బి) ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి ప్రవేశపెట్టనున్నారు. 2022లో రీశాట్-1ఎ ప్రయోగించి ఉన్నారు. ఈ >>2

# జాతీయ భద్రతా సలహాబోర్డు పునరుద్ధరణ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** పహల్గామ్ దాడితో భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు కొనసాతున్న వేళ జాతీయ భద్రతా సలహా బోర్డును కేంద్రం పునరుద్ధరించింది. బోర్డు ఛైర్మన్‌గా రీసెర్చి అనాలిసిస్ వింగ్ మాజీ చీఫ్ అలోక్ జోషిని నియమించింది. ఏడుగురు సభ్యులతో ఏర్పాటు చేసిన ఈ బోర్డులో విశ్రాంత మిలిటరీ, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు ఉన్నారు. బోర్డు సభ్యులుగా శిలీ సిన్హా, తిరీ సింగ్, మోంటీ ఖన్నా, మాజీ ఐఎఎస్‌లు రాజీవ్ రంజన్ వర్మ, మన్మోహన్ సింగ్, మాజీ ఐఎఫ్ఎస్ అధికారి బి. వెంకటేశ్ వర్మలకు చోటు కల్పించింది. మరోవైపు పహల్గాం ఉగ్రవాద దాడి తరువాత ప్రధాని నరేంద్ర మోదీ నివాసంలో బుధవారం కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ(సిసిఎస్), రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సిసిపిఎ), ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సిసిఇఎ) సమావేశాలు జరిగాయి.

పాక్‌తో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో మోదీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తదితరులు పాల్గొన్నట్లు తెలుస్తోంది. భారత పర్యటకులపై పహల్గాంలో ముష్కరులు రెచ్చిపోయిన తర్వాత రెండోసారి కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ >>2

# నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

## ఆరుగురు మృతి

## ధ్వంసమైన కారు, ఇల్లు


ప్రమాదంలో ధ్వంసమైన కారు

**కోవూరు (నెల్లూరు), ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** అప్పటిదాకా ఓ ఫంక్షన్‌లో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపిన మెడికో విద్యార్థులు గంట లోపల మృత్యువాత పడిన సంఘటన పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. కోవూరు సిఐ వి. సుధాకర్‌రెడ్డి సమాచారం మేరకు నెల్లూరులోని మెడికల్ కళాశాలకుచెందిన >>2

# ప్రధాని మోడీ పర్యటనకు ట్రాఫిక్ మళ్లింపు

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని పునర్నిర్మాణ పనుల శంఖుస్థాపకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమరావతికి వస్తున్న నేపథ్యంలో మే 2న ఉదయం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ట్రాఫిక్ మళ్ళింపులు ఉంటాయని డిజిపి హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రధాని పర్యటన,బహిరంగ సభ కార్యక్రమం సజావుగా సాగేందుకు,జాతీయ,రాష్ట్ర రహదారులపై ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు వీలుగా ఈ చర్యలు చేపట్టాం.వాహనదారులు,ప్రయాణీకులు వీటిని గమనించి సహకరించాలని కోరారు

**వాహనాలు వెళ్ళాల్సిన మార్గాలు**

- చెన్నై నుండి విశాఖకు విజయవాడ మీదుగా వెళ్లే వాహనాలు,ఇబ్రహీంపట్నం,నందిగామ వైపుకు వెళ్లే భారీ సరకు రవాణా వాహనాలను ప్రకాశం జిల్లా త్రోవగుంట వద్ద నుంచి చీరాల బాపట్ల- రేపల్లె- అవనిగడ్డ- పామర్రు-గుడివాడ-హనుమాన్‌జంక్షన్ మీదుగా మళ్ళిస్తారు. విశాఖపట్నం నుండి చెన్నై వైపునకు వెళ్ళే వాహనాలూ ఇదే మార్గం మీదుగా వెళ్లాల్సి ఉంటుంది.
- చిలకలూరిపేట వైపు నుండి విశాఖపట్నం వైపు వెళ్లే వాహనలను చిలకలూరిపేట నుండి ఎన్‌హెచ్-16 మీదుగా పెదనందిపాడు, కాకుమాను, పొన్నూరు, చందోలు, చెరుకుపల్లి, భట్టిప్రోలు, పెనుమూడి వంతెన,అవనిగడ్డ,పామర్రు,గుడివాడ,హనుమాన్‌జంక్షన్ గుండా మళ్ళిస్తారు.
- చెన్నై నుండి విశాఖపట్నం వైపు వెళ్ళే వాహనాలను బోయపాలెం క్రాస్ నుండి ఉన్నవ, ఏబిపాలెం, వల్లూరు, పాండ్రపాడు, పొన్నూరు, చందోలు, చెరుకుపల్లి, భట్టిప్రోలు, >>2

## కల్తీ నెయ్యి కేసు

# 'సిట్' అదుపులో టిటిడి ఉద్యోగులు

**తిరుపతి,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీకి కల్తీనెయ్యి సరఫరా చేసిన కేసులో అరెస్టయి సిబిఐ సిట్ అధికారుల కస్టడీలో విచారణ ముగిసిన ఇద్దరు నిందితుల బెయిల్ పిటిషన్ న్యాయమూర్తి తిరస్కరించారు. ఈ కేసులో విచారణ త్వరగా చేపట్టేందుకు నిందితుల నుండి వివరాలు సేకరించడంలో భాగంగా నిందితులకు బెయిల్ పై న్యాయస్థానం కూలంకుషంగా నిర్ణయం తీసుకుంటోంది. బోలేబాబా డెయిరీ జిఎం హరి మోహన్, ఆశిష్ అగర్వాల్ ఇద్దరూ సిట్ కస్టడీ ముగియడంతో కోర్టులో హాజరు పరిచారు. న్యాయమూర్తిమళ్లీ రిమాండ్‌కు >>2



# షర్మిల గృహ నిర్బంధం

## ఉద్దండరాయునిపాలెం వెళతానని పట్టు

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి హౌస్ అరెస్ట్ అయ్యారు. ఉద్దండరాయుని పాలెంలో బుధవారం షర్మిల పర్యటించాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే ఎపిసిసి చీఫ్ నివాసం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. 2015లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఉద్దండరాయుని పాలెంలో శంకుస్థాపనచేశారు. ఈ క్రమంలో ఈ ప్రాంతంలో పర్యటించాలని షర్మిల నిర్ణయించారు.. అందుకు పోలీసులు ఆంక్షలు విధించారు. ఉద్దండరాయునిపాలెంలో పర్యటనకు అనుమతి లేదంటూ షర్మిల ఇంటి వద్ద పోలీసులు మొహరించారు. ఆ ప్రాంతానికి వెళ్లనీయకుండా పోలీసులు అడ్డుకున్నారు. షర్మిల ఇంట్లో నుంచి బయటకు రాకుండా ఆమె నివాసం వద్ద పోలీసులు >>2




## వేసవిలో విఐపి దర్శనాలు

# పూర్తిగా రద్దు!

## నేటినుండి ప్రోటోకాల్ విఐపిలకే ఉదయం బ్రేక్ దర్శనాలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సాధారణ రోజుల్లోనే రోజుకు లక్షమంది వరకు భక్తులు తిరుమలకు వస్తుండటం.. మహాలఘువిధానంలోనే సరాసరి 70వేలమంది భక్తులకు ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనం చేయించడం జరుగుతోంది. ఇప్పుడు దేశవ్యాప్తంగా వేసవిసెలవులు ఆరంభం కావడంతో ఈ రద్దీ మరింతగా పెరిగే అవకాశం ఉంది. సామాన్యభక్తులు గంటలతరబడి వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో, వెలుపలక్యూలైన్లలో వేచివుండకుండా టిటిడి అధికారులు నూతన విధానాలు అమలుచేసేందుకు సిద్ధమయ్యారు. సామాన్య భక్తులే భగవంతునికి ప్రధానంగా చేరువచేయడానికి వీలైనంత త్వరగా ఆ దేవుని దర్శనం చేయించేలా కార్యాచరణ రూపొందించి >>2



చార్‌థామ్ యాత్రలో భాగంగా బుధవారం ఉత్తరాఖండ్‌లోని గంగోత్రి ఆలయం తెరుచుకోవడంతో తరలి వచ్చిన భక్తజన సందోహం

# చందనోత్సవంలో అపశృతి

>> వాసి. ప్రస్తుతం సీతమ్మధారలో ఇంటీరియర్ డిజైన్ షాపు ఉంది కుంపట్ల మణికంఠ ఈశ్వర శేషారావు,పత్తి దుర్గా స్వామినాయుడు స్నేహితులు ఇద్దరూ కలిసి మంగళవారం సింహాచలం సింహాద్రి అప్పన్న చందనోత్సవం కార్యక్రమానికి హాజ రయ్యారు అర్ధరాత్రి కురిసిన వర్షానికి గోడ కూలి ఇద్దరూ కూడా ప్రాణాలు వదిలారు. దీంతో కొర్లపాటివారిపాలెంలో విషాదఛాయలు అలుము కున్నాయి. ఇక మృతుల కుటంబాలు కెజిహెచ్ దగ్గర ఆందోళన చేపట్టారు మృతుల కుటుంబాలకు రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు లేదంటే పోస్టుమార్టాన్ని అడ్డుకుంటా మని ఆందోళన చేపట్టారు.

**కోనసీమ జిల్లా వాసులు ఇద్దరు మృతి**

సింహాద్రి అప్పన్న చందనోత్సవంలో భారీ వర్షానికి గోడ కూలిన ఘటనలో ఇద్దరు అంబేద్కర్ నగర్ కోనసీమ వాసులు మృతి చెందారు. ఈ ప్రమాదంలో అంబాజీపేట కొర్లపాటి వారి పాలెంకు చెందిన కుంపట్ల మణికంఠ ఈశ్వర శేషారావు (26), పత్తి దుర్గాస్వామి నాయుడు (33) మృతి చెందారు. అంబాజీపేటలో తీవ్ర విషాదం నెలకొంది. మృతుడు పత్తి దుర్గా స్వామి నాయుడు జనసేన నాయకుడు పత్తి దత్తుడు చిన్న కుమారుడుగా గుర్తమచారు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సింహాచలం ఘటనలో ఐటీ ఉద్యోగులైన దంపతుల దుర్మరణం

### మృతులు మధురవాడ చంద్రంపాలెం వాసులు



మృతిచెందిన ఉమామహేశ్వర రావు, శైలజ (ఫైల్)

**విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పరిసరాల్లో ఈ తెల్లవారుజామున జరిగిన గోడ కూలిన దుర్ఘటనలో విశాఖపట్నానికి చెందిన నవ దంపతులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర విచారాన్ని నింపింది. మృతులను విశాఖపట్నం మధురవాడ సమీపంలోని చంద్రంపాలెం గ్రామానికి చెందిన పిళ్లా ఉమా మహేశ్వరరావు (30), ఆయన భార్య శైలజ (26)గా అధికారులు గుర్తించారు. అధికారులు అందించిన వివరాల ప్రకారం, ఉమా మహేశ్వరరావు, శైలజ ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా హైదరాబాద్ లోని వేర్వేరు సంస్థల్లో పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఇద్దరూ ఇంటి నుంచే (వర్క్ ఫ్రమ్ హోం) విధులు నిర్వర్తిస్తున్నారు. వీరికి మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. స్వామివారి దర్శనం కోసం తెల్లవారుజామున 2 గంటల సమయంలో రూ. 300 ప్రత్యేక దర్శనం క్యూలైన్‌లో వీరు వేచి ఉన్నారు. అదే సమయంలో అక్కడున్న ఒక గోడ ఒక్కసారిగా కూలి వారిపై పడటంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందారు. ఉమామహేశ్వరరావు, శైలజ దంపతులు ఎంతో అన్యోన్యంగా ఉండేవారని, అందరితో కలివిడిగా మెలిగేవారని స్థానికులు, బంధువులు చెబుతున్నారు. ఉన్నత చదువులు చదివి, మంచి ఉద్యోగాలు చేస్తూ స్థిరపడుతున్న సమయంలో ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడం వారి కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. వారి స్వగ్రామమైన చంద్రంపాలెంలో విషాదఛాయలు అలుముకు న్నాయి. ఈ దురదృష్టకర సంఘటనపై పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు.

# రూ. 25 లక్షల పరిహారం

>> అధికారులను ఆదేశించారు. నూతనంగా నిర్మించిన గోడ వర్షానికి తడిసి కూలిన అంశంలో నిర్మాణ లోపాలనున్నాయనే విషయంలోను విచారణ జరగాలన్నారు.ఈ విషయాన్ని రాజకీయం చేయడానికి కొందరు చేసే ప్రకటనలకు తగినరీతిలో జవాబు ఇవ్వాలన్నారు.ఆలయానికి సంబంధించి ఇతరంశాలను తెలుసుకో వాలన్నారు. ఘటన గురించి తెలిసిన వెంటనే సిఎం చంద్రబాబు జిల్లా అధికారులు, మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, డోలా బాల వీరాంజనేయ స్వామి, అనిత, అనగాని సత్యప్రసాద్, ఎంపీ భరత్, సింహాచల దేవాలయ ధర్మకర్త అశోక్ గజపతి రాజుతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఘటన జరిగిన తీరు, క్షతగాత్రులకు అందుతున్న వైద్య సాయం వివరాలు తెలుసుకున్నారు. గోడ కూలిన ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణకు ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపిన సిఎం చంద్రబాబు, చనిపోయిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. బాధిత కుటుంబ సభ్యులకు దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. అలాగే, గాయపడిన వారికి రూ.3 లక్షల సాయం ఇవ్వాలని నిర్ణయించారు. బాధితకుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని సిఎం అన్నారు.

## రాకెట్ ప్రయోగం

>> రాడార్ ఇమేజింగ్ శాటిలైట్‌ను భూమిని.. ముఖ్యంగా దేశాల సరిహద్దులను జల్లెడ పట్టే సామర్థ్యం కలిగి ఉంది. ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను ఈ ఉపగ్రహ ప్రయోగాలు ఉపయోగపడతాయని నమ్ముతున్నారు. శ్రీహరికోటలో చాలారోజులు తర్వాత రాకెట్ ప్రయోగానికి ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. పిఎస్ఎల్‌వి-సి61 ప్రయోగం తర్వాతే ఇస్రో, నాసాల సంయుక్త ఉపగ్రహం నిసార్ ప్రయోగం ఉంటుంది.

## సిట్ నోటీసులు

>> కాంతిరాణా, విశాల్ గన్నీలను సిఐడి అధికారులు విచారించారు. ఈ సందర్భంగా ఆ అధికారులు.. తాజాగా పిఎస్ఆర్ ఆంజనే యులును విచారించారు. ఈ సందర్భంగా ఈ ఇద్దరు చెప్పిన సమాధానాలకు, పీఎస్ఆర్ ఆంజనేయులు చెప్పిన జవాబులకు ఎక్కడ పొంతన కుదరడం లేదని సిఐడి అధికారులు భావించారు. ఈ నేపథ్యంలో ఈ ఇరువురు అధికారులను మళ్లీ పిలిచి విచారించాలని వారు నిర్ణయించారు. దీంతో వారికి మరోసారి నోటీసులు జారీ చేశారు.

## షర్మిల గృహ నిర్బంధం

>> బారికేడ్లను ఏర్పాటు చేశారు. పోలీసుల తీరుపై ఎపిసిసి చీఫ్ షర్మిల ఒక ప్రకటనలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎలాగైన ఉద్దండరాయుని పాలెం వెళ్లి తీరుతానని షర్మిల స్పష్టం చేశారు. ఈ క్రమంలో షర్మిల నివాసం వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా షర్మిల మాట్లా డుతూ.. ఒక మహిళ మీద, అది కూడా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలిపై పోలీసులు జులం జరిగిందన్నారు. దీనికి చంద్రబాబు, హోం మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తనను ఎందుకు హౌస్ అరెస్టు చేస్తున్నారో సమాధానం ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పక్షాన కమిటీ వేసుకుని రాజధానిపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామన్నారు. అక్కడ పరిస్థితులు పరిశీలనకు కమిటీ వేసుకుంటే ప్రభుత్వం ఎందుకు అడ్డుకుంటుందని అడి గారు. కాంగ్రెస్ పార్టీ తరపున తాము అడిగే ప్రశ్నలు, చేయాల్సిన కార్యక్రమాలు ఉన్నా యని తెలిపారు. అమరావతి క్యాపిటల్ కమిటీ 28న వేస్తే... మీకెందుకు అంత భయం. అక్కడ ఏం దాయాలని చూస్తున్నారో ప్రభుత్వ పెద్దలు చెప్పాలి. మోడీ అమరావతి పర్యటనపై మా యాక్షన్ ప్లాన్ కోసం పార్టీ ఆఫీస్‌లో మీటింగ్ పెట్టాం. అక్కడకు వెళుతుంటే నన్ను అడ్డుకుంటున్నారు. రేపు మోడీ పర్యటనపై కాంగ్రెస్ యాక్షన్ ప్లాన్ ఉంటుంది. మన ఏపీలో ప్రజా సమస్యలపై మాట్లాడకూడదా. మీటింగ్‌లు పెడితేనే అడ్డుకుని, అరెస్టు చేస్తారా. ఇదేనా మీ కూటమి వైఖరినా పోలీసు వ్యాన్లలో పోలీసులను భారీగా దించారు. నా వల్లే లా అండ్ ఆర్డర్ సమస్య వస్తుందా. కమిటి వేస్తేనే అరెస్టు అంటే.. ఆందోళన చేస్తే మమ్మలను చంపేస్తారేమో. పోలీసులు కూడా చట్టబద్ధంగా పనిచేయండి. నా మీద చేయి కూడా వేశారు.. ఇది కరెక్ట్ విధానమా. ప్రజా స్వామ్యంలో పోరాటం చేసే హక్కు మాకు ఉంది. పోలీసులు ఆడవాళ్లను రక్షించడంలో దృష్టి పెట్టండి. నన్ను అడ్డుకుని... బయటకి రావద్దంటారా. ప్రభుత్వం, పోలీసులు మా హక్కులను కాల రాస్తే చూస్తూ ఊరుకోం. అరెస్టులతో మా పోరాటాలను ఆపలేరు, అడ్డుకోలేర్హు అంటూ షర్మిల స్పష్టం చేశారు.



గురుగ్రాంలో బుధవారం ఐసిఎస్ఇ పదో తరగతి ఐఎస్‌సి పన్నెండో తరగతి పరీక్ష ఫలితాలు విడుదల కాండంతో విద్యార్థుల కోలాహలం

# రూ. 2 వేల కోట్ల కుంభకోణం

>> తలు కూడా నిర్వర్తించారు. సత్యేందర్ జైన్ ప్రజాపనులశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఆప్ హయాంలో మొత్తంగా 12,748 క్లాస్ రూంలు నిర్మించారు. ఈ పనులకు సంబంధించిన కాంట్రాక్టులు దక్కించుకున్న వారిలో ఎక్కువ మంది ఆమ్ ఆద్మీ పార్టీతో సంబంధం ఉన్న వారేనని ఏసీబీ ఆరోపించింది. నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయలేదని, దాంతో కాంట్రాక్ట్ వ్యయం ఏకంగా ఐదు రెట్లు పెరిగిందని పేర్కొంది. ఈ నిర్మాణ పనుల్లో అక్రమాలు జరిగాయని సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ కూడా నివేదిక ఇచ్చిందని, అయితే, ఆ నివేదికను ఆప్ సర్కారు దాదాపు మూడేళ్ల పాటు తొక్కిపెట్టిందని ఆరోపించింది. క్లాస్ రూం నిర్మాణ వ్యయం దాదాపుగా ఐదు రెట్లు పెరగడంపై బీజేపీ నేతల ఫిర్యాదుతో ఈ వివరాలు వెలుగులోకి వచ్చాయని సమాచారం. ఢిల్లీ ప్రభుత్వంలో కీలక శాఖలను నిర్వహించిన వీరిద్దరూ గత కొంతకాలంగా పలు ఆరోపణలపై చట్టపరమైన చర్యలను ఎదుర్కొంటున్నారు. ఢిల్లీ మద్యం పాలసీకి సంబంధించిన కేసులో సిసోడియా, మనీ లాండరింగ్ ఆరోపణలపై సత్యేందర్ జైన్ లు జైలుకు వెళ్లి వచ్చారు. ప్రస్తుతం ఈ ఇద్దరు నేతలు బెయిల్ పై బయట ఉన్నారు. ఈ పరిస్థితుల్లో వారిపై తాజా ఆరోపణలు, కేసు నమోదు కావడం ఆప్ వర్గాల్లో కలకలం రేపుతోంది.

# సలహాబోర్డు పునరుద్ధరణ

>> (సిసిఎస్) సమావేశం జరిగింది. అంతకుముందు ఏప్రిల్ 23న ఓసారి జరిగింది. జమ్ముకశ్మీర్‌లో విజయంతంగా ఎన్నికలు నిర్వ హించడం, అక్కడ అభివృద్ధి, ఆర్థిక వృద్ధి, స్థిరమైన పురోగతిని ఓర్వలేకే ముష్కరులు పహల్గాంలో రెచ్చిపోయారని అభిప్రాయపడ్డారు. ఆ తర్వాత పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదానికి మద్దతు ఇస్తుందని, సింధూ జలాల ఒప్పందాల రద్దు సహా పలు కఠిన నిర్ణయాలు తీసుకున్నారు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో మంగళవారం కీలక భద్రత సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌లో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్, డిఫెన్స్ స్టాఫ్ చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్‌తో పాటు త్రివిధ దళాల అధిపతులు పాల్గొన్నారు. ఈ క్రమంలో భారత సాయుధ దళాల సామర్థ్యంపై పూర్తి విశ్వాసం ఉందని ప్రధాని మోదీ తెలిపారు. ఉగ్రవాదాన్ని అణచివేసే విషయంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని ప్రకటించారు.

# కులగణనకు కాంగ్రెస్ మద్దతు

>> విజయవంతమవుతుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని, అయితే దీని అమలుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక, కాలపరిమితి అవసరమని నొక్కి చెప్పారు.ఇటీవల తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేను రాహుల్ గాంధీ ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా చేపట్టే కులగణనకు తెలంగాణ సర్వే ఒక నమూనా లాంటిదని ఆయన అన్నారు. 'కులగణన అనేది సామాజిక న్యాయం దిశగా ఒక నూతన అభివృద్ధి నమూనా. ఇది మా దార్శనికతే. కేంద్రం దీనిని స్వీకరించడం స్వాగతించదగ్గ పరిణామం' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# 'సిట్' అదుపులో టిటిడి ఉద్యోగులు

>> ఆదేశించడంతో నెల్లూరు కోర్టుకు తరలించారు.ఈ కేసులో టిటిడి మార్కెటింగ్ విభాగం ఉద్యోగులు నాగేందర్, శేఖర్‌లను సిట్ విచారణ చేసింది. వారి విచారణలో కల్తీనెయ్యి సరఫరాకు సంబంధించిన అంశాలు రాబట్టారనేది తెలుస్తోంది. తిరుమల లడ్డూ తయారీలో కీలకమైన ఆవునెయ్యి సరఫరాలో జంతువుల కొవ్వునూనె కలిపి, నాసిరకం నెయ్యి టిటిడికి అందించిన కేసులో ఇప్పటికే ప్రధాన ముద్దాయిలు ఆరుగురుతమిళనాడు ఏఆర్ డైరీ ఎండి రాజశేఖరన్, సరఫరా దారులు ఉత్తరప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కీ బోలేబాబా డైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, పోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పూనంబాక) సిఇఒ అపూర్వవినయ్‌కాంత్‌చావ్డా, ఆశిష్‌అగర్వాల్, హరిమోహన్‌లను సిబిఐ సిట్ అధికారులు అన్ని కోణాల్లో విచారణ చేసి సమాధానాలు రాబట్టారు. టిటిడికి నెయ్యి సరఫరాపేరుతో అడుగడుగునా గత మూడేళ్ళలో నిబంధనలు ఉల్లంఘించారనేది సిబిఐ అధికారులకు అందిన సమాచారం. తిరుపతిలోని భూదేవికాంప్లెక్స్‌లోని సిట్ కార్యాలయంలో మరింత లోతుగా టిటిడి ఉద్యోగు లను విచారణ చేస్తున్న సిట్ అధికారులు కీలక సమాచారం సేకరిస్తున్నారు.

**కల్తీనెయ్యి ఆధారాలతో నివేదికలు:**

తిరుమల వెంకన్న లడ్డూల తయారీకి గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వంలోని టిటిడి గత పాలకమండళ్ల ఛైర్మన్లు ఏకంగా నెయ్యి సరఫరాను ఇతర రాష్ట్రాలకు చెందిన డైరీలకు టెండర్లు కేటాయించడం, ఆ టెండర్లు మళ్లీ రెండవవ్యక్తి చేతులుమారడంతో కల్తీనెయ్యి సరఫరాజరిగింది. గత ఏడాది జూన్‌లో కల్తీ నెయ్యి బాగోతం వెలుగుచూడటం, ఇప్పుడు విచారణ 11నెలలు కావస్తుం డటంతో త్వరగా ముగించాలని తెలుస్తోంది. దాదాపు 10మంది టిటిడి ఉద్యోగుల ప్రమేయం ఉందనేది సిట్ తేల్చే పనిలో ఉంది.

తిరుమలకు లడ్డూల తయారీలో కల్తీనెయ్యి సరఫరా పాపంలో దోషులెవరనేది తేల్చే పనిలో ఢిల్లీనుండి, విశాఖపట్నం నుండి వచ్చిన నలుగురు సిబిఐ డిఎస్పీ స్థాయి అధికారులు,తిరుపతిలో జిల్లా అదనపు ఎస్పీతో కలసి సిట్ బృందం నిమగ్నమై ఆధారాలతో ముందుకు కదులుతున్నారు. గత పాలకమండళ్ళ కొనుగోలు కమిటీలో సభ్యులను, అధికారులను కూడా సిబిఐ విచారణ చేసి తదుపరి,వారందరికీ నోటీసులు జారీచేయనున్నారనేది సమాచారం.

## వారం - వర్జ్యం

తేది : 01-05-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
చవితి ఉ.11.28
మృగశిర మ.2.26
వర్జ్యం ఉ.10.18-11.49
దు.ఉ.9.58-10.49, 2) మ.3.03-3.54
శుభసమయం : ఉ.7.45-8.15
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ఆశ్చర్యకర విషయాలు తెలుసు కుంటారు. వస్తులాభం.

**వృషభం :** విద్యార్థులు కొత్త అవకాశాలు పొందుతారు. స్థిరాస్థి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**మిథునం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**కర్కాటకం :** ఉద్యోగాలలో మీదే పైచేయిగా వుంటుంది. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు.

**సింహం:** నిరుద్యోగుల యత్నాలు ఫలించవు. ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు వద్దు. వ్యయ ప్రయాసలు.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో తొందర పాటు వద్దు. ఉద్యోగాలలో కొత్త సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**తుల :** చేపట్టిన పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. గృహ నిర్మాణ ఆలోచనలు స్థిరంగా ఉండవు.

**వృశ్చికం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ఉద్యోగాలలో కొన్ని చిక్కులు ఎదురువుతాయి.

**ధనుస్సు:** దూర ప్రాంతాల నుండి వచ్చిన వార్త కొంత ఊరట పొందుతారు. శ్రమకు ఫలితం కనిపించదు

**మకరం:** పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. కీలక నిర్ణయా లలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం.

**మీనం:** ఉద్యోగాలలో వ్యతిరేక పరిస్థితులు ఏర్పడతాయి. యుక్తితో సమస్యల నుండి బయటపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జనగణనతో పాటే కులగణన

>> చేర్చాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు.

జనాభాగణనలో ప్రతి వ్యక్తినుంచి డేటాను సేకరి స్తారని, అయితే సర్వేలో జనాభా నమూనా లేదా ఉపవిభాగాలనుంచి మాత్రమే డేటాను సేకరిస్తారని మంత్రి ఆరోపించారు. జనాభా, కులగణన అనేది కేంద్రం పరిధిలోనిది అయినాకూడా కొన్ని రాష్ట్రాలు సర్వేలపేరిటచేసి పారదర్శకత పాటించలేదని విమర్శించారు. భారత రాజ్యాంగంలోని 246 అధికరణం ప్రకారం జనాభాగణన ఏడవ షెడ్యూలు లోని యూనియన్ జాబితాలో 69వ స్థానంలో ఉందని గుర్తుచేసారు. కొన్ని రాష్ట్రాలు కులాలను లెక్కించేందుకు సర్వేలునిర్వహించాయని, మరికొన్ని రాష్ట్రాలు సత్ఫలితాలు సాధించాయన్నారు. కొవిడ్19 తర్వాత జనాభా గణన 2021లో వాయిదాపడింది. నాలుగేళ్ల తర్వాత ఆలస్యం తర్వాత ఈ ఏడాది కేంద్రం జాతీయ జనాభాగణను తిరిగి ప్రారంభిస్తోందని ఇప్పటికే 1951నుంచి ప్రతి దశాబ్దంలోనిర్వహిస్తున్న జనాభా గణన గణనీయమైన మార్పులు జరిగినట్లు మంత్రి వివరించారు. ఇతర వెనుకబడిన తరగతుల ఒబిసి జనాభా గురించి స్పష్టమైన అవగాహనకోసం కాంగ్రెస్‌తో సహా రాజకీయ పార్టీలు కుల ఆధారిత జనాభా గణనకోసం వాదిస్తున్నాయి. కులగణనతోపాటే 2025 సీజన్‌లో చెరకు కనీస మద్దతుధరను 4.41శాతంపెంచి క్వింటాలుకు 3.55కి పెంచింది. అలాగే భూగర్భజలాలను పెంపొందించేందుకుగాను పిఎం కెఎస్‌వై కింద పైపులద్వారా పొలాలకు నీటిసరఫరాకోసం 1600 కోట్ల పథకాన్ని కూడా ఆమోదించింది. మూడు రాష్ట్రాల్లో 18,658 కోట్ల విలువైన నాలుగు రైలుప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

# పర్యటనకు ట్రాఫిక్ మళ్లింపు

>> పెనుమూడి వంతెన,అవనిగడ్డ,పామర్రు,గుడివాడ,హనుమాన్‌జంక్షన్ మీదుగా మళ్ళిస్తారు.

- గుంటూరు నండి విశాఖపట్నం వైపు వెళ్ళే వాహనాలను బుడంపాడు క్రాస్ నుండి తెనాలి, వేమూరు, కొల్లూరు,వెల్లటూరు జంక్షన్,పెనుమూడి వంతెన, అవనిగడ్డ, పామర్రు, గుడివాడ, హనుమాన్ జంక్షన్ మీదుగా మళ్ళిస్తారు.
- గన్నవరం వైపు నుండి హైదరాబాద్‌కు వెళ్ళే వాహనాలు అగిరిపల్లి, శోభనాపురం, గణపవరం, మైలవరం,జి.కొండూరు,ఇబ్రహీంపట్నం మీదుగా వెళ్లాల్సి ఉంటుంది.
- విశాఖపట్నం నుండి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు హనుమాన్‌జంక్షన్ నుండి నూజివీడు, మైలవరం, జి.కొండూరు,ఇబ్రహీంపట్నం మీదుగా వెళ్లాలి. హైదరాబాద్ నుండి విశాఖపట్నం వైపు వెళ్ళే వాహనాలు కూడ ఇదే మార్గంలో ప్రయాణించాల్సి ఉంటుంది.

**మల్టీ యాక్సిల్ రవాణా వాహనాలు నిలిపివేత**

మల్టీ యాక్సిల్ సరకు రవాణా వాహనాలకు ఈ మళ్లింపు మార్గాలు వర్తించవు. వాటిని నిర్ధేశిత ప్రదేశాల్లో నిలిపివేస్తారు. మే 2న రాత్రి 9 గంటల తర్వాతే వాటిని ముందుకు కదలటానికి అనుమతిస్తారు. చెన్నై నుండి విశాఖపట్నం వైపు వెళ్లే వాహనాలను చిలకలూరిపేట,ఒంగోలు,నెల్లూరు వద్ద జాతీయ రహదారి వద్ద నిలిపివేస్తారు. విశాఖపట్నం నుండి చెన్నై వైపు వెళ్లే వాహనాలను హనుమాన్ జంక్షన్, పొట్టిపాడు టోల్‌గేట్ వద్ద జాతీయ రహదారి వద్ద ఆపేస్తారు.

**రాజధాని సభకు బొట్టుపెట్టి ఆహ్వానం**

అమరావతి పనుల పునఃప్రారంభ సభకు రాజధాని రైతులను ప్రభుత్వ ప్రత్యేకంగా ఆహ్వానిస్తోంది. వంశపారంపర్యంగా వచ్చిన భూములను రాష్ట్ర హితం కోసం రాజధాని నిర్మాణానికి త్యాగం చేసిన రైతులను తగిన రీతిలో గౌరవిస్తోంది. గత వైఎస్సార్సీ హయాంలో గడ్డు పరిస్థితులు ఎదుర్కొన్న వీరికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్య ఇస్తోంది. ప్రధాని మోడీ పాల్గొనే సభకు కుటుంబ సమేతంగా రావాలంటూ భూములిచ్చిన రైతుల ఇంటికెళ్లి మరీ సిఆర్‌డిఏ సిబ్బంది ప్రత్యేక ఆహ్వాన పత్రికలు అందచేస్తున్నారు. ఈ పత్రికలపై అమరావతి రైతు అని ముద్రించారు. సభలో పాటించాల్సిన సూచనలూ అందులో పేర్కొన్నారు. మధ్యాహ్నం 2 గంటల్లోపు వచ్చి కేటాయించిన స్థానాల్లో కూర్చోవాలని, పత్రికతో పాటు తప్పనిసరిగా ఫొటో గుర్తింపు కార్డునూ తీసుకురావాలని పేర్కొన్నారు. మంగళవారం రాజధాని గ్రామాల్లో ఈ ఆహ్వాన పత్రికల పంపిణీ చేపట్టారు. పలుచోట్ల బొట్టు పెట్టి మరీ ఆహ్వానిస్తున్నారు. సోమవారం ఉండవల్లి లోని సిఎం నివాసంలో రైతులతో జరిగిన సమావేశంలో కుటుంబంతో సహా రావాలని చంద్రబాబు కోరారు. సభా వేదిక వద్ద కూడ రైతులకే ప్రత్యేకంగా 3 గ్యాలరీలు కేటాయించారు.

# నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

>> ద్వితీయ సంవత్సరం మెడికో విద్యార్థులు రెండు కార్లలో బుధవారం తమ సహచర విద్యార్థి అక్క నిశ్చితార్థ కార్యక్రమానికి బుచ్చిరెడ్డిపాలెంకు వెళ్లారు. తీరా అక్కడ కార్యక్రమాన్ని చూసుకుని తిరుగు ప్రయాణంలో రెండు కార్లు బయలుదేరాయి. ఈ నేపథ్యంలో ముందుకు ప్రయాణిస్తున్న కారులో సంగం మండలం సిద్ధిపురం గ్రామానికి చెందిన జి.జీవన్ చంద్రారెడ్డి(20) కారు డ్రైవింగ్ చేస్తుండగా.. అనంతరం గ్రామానికి చెందిన కె.అభిషేక్ రాజు(20), ధర్మరవంకు చెందిన ఎల్.నరేష్ నాయక్(20), తిరుపతికి చెందిన జి.అభిషీ పురుషోత్తం (20), ప్రకాశం జిల్లాకు చెందిన జి.యగ్నేష్(20), కడపకు చెందిన నవనీత్ శంకర్‌లు ప్రయాణిస్తున్నారు. వెనుక వస్తున్న కారులో మరో 5 మంది మెడికో విద్యార్థులు ఉన్నారు. పోతిరెడ్డిపాలెం గంగవరం కాలువ దగ్గరకు వచ్చే సరికి వీరు ప్రయాణిస్తున్న కారు మితిమీరిన వేగంతో ఉంది. ఈ నేపథ్యంలో అదుపు తప్పిన ఈ కారు రోడ్డు పక్కనే వ్యాపారం చేసుకుంటున్న వెంకటరమణయ్య షాపును అతివేగంగా ఢీకొంది. ఈ సంఘటనలో షాపు ముందు భాగం పూర్తిగా ధ్వంసం కాగా ఆ ప్రాంతంలో ఉన్న ఫ్రిజ్ అక్కడ నుంచి దూరంగా పడిపో యింది. ఈ సంఘటనలో షాపులో కూర్చుని ఉన్న వెంకటరమణయ్య (55) తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతిచెందారు. ఈ నేపథ్యంలో వెనుక వస్తున్న కారులో వారు ప్రమాదంలో గాయపడిన ఆరు మందిని తమ కారులో తీసుకుని హుటాహుటిన నెల్లూరుకు బయలుదేరారు. వీరిలో జీవన్ చంద్రారెడ్డి, అభిషేక్ రాజు నెల్లూరులోని ఒక ఆస్పత్రిలో మృతిచెందగా.. నరేష్ నాయక్, అభిషీ, యగ్నేష్‌లు తీవ్రగాయాలపాలై మరో ఆస్పత్రిలో మృతిచెందారు. వీరిలో కడపకు చెందిన నవనీత్‌శంకర్ తీవ్రగాయాల పాలై ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. రమణయ్య మృతదేహం నెల్లూరులోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఉంది.

**సంఘటనా స్థలంలో..**

ప్రమాదం జరిగిన తీరు తెలుసుకున్న కోవూరు సీఐ వి. సుధాకర్‌రెడ్డి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ మేరకు ట్రాఫిక్‌కు అంతరాయంగా ఉన్న కారును పక్కకు తరలించేలా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదానికి గల కారణాలను పరిశీలిస్తున్నామని, అసలు జాతీయ రహదారిలో మితిమీరిన వేగంతో ప్రయాణించడం ఎప్పటికైనా ప్రమాదమేనని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ప్రమాదం జరిగిన తీరును పరిశీలిస్తే కారు అతివేగంగా ప్రయాణిస్తున్నట్లు తెలుస్తుందన్నారు. కారు ముందు సీట్‌లో ఉన్న ఎయిర్ బ్యాగ్ సైతం ధ్వంసం కావడం ఈ వేగానికి నిదర్శనమన్నారు. ఈ మేరకు సంఘటనా స్థలంలో ఏఎస్సై సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ సతీష్, కానిస్టేబుల్స్ వేణు, రమేష్‌లు ట్రాఫిక్‌ను క్రమబద్ధీ కరించేలా చర్యలు చేపట్టారు.

# విఐపి దర్శనాలు పూర్తిగా రద్దు!

>> నేటి నుండి జులై 15వరకు నిరంతరాయంగా అమలుచేయనున్నారు. ఇందుకు అవసరమైన అన్ని ప్రణాళికలను టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, ఆలయ వర్గాలు అమలుచేసేందుకు నిర్ణయించారు. గురువారం ఉదయం నుండి పూర్తిగా సిఫార్సు లేఖలపై విఐపి బ్రేక్ దర్శనాలు, ఇతర ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలను పూర్తిగా రద్దుచేశారు. రానున్న రెండున్నర నెలరోజులు ప్రోటోకాల్ పరిధిలోని విఐపిలకే స్వయంగా వస్తేనే బ్రేక్ దర్శనాలు కల్పించేలా నిర్ణయించి అమలుచేయనున్నారు. సామాన్యభక్తులకే ఏడుకొండల వెంకన్న దర్శనం చేయించాలనే ఆలోచనతో నూతన విధానం అమలుకు శ్రీకారం చుడుతున్నారు. గతంలో వేసవిసెలవుల్లో కేవలం వారాంతంలో శుక్ర, శని, ఆదివారాల్లో మాత్రమే సిఫార్సులేఖలు రద్దుచేసేవారు. అయితే అందుకు భిన్నంగా ప్రస్తుత టిటిడి అధికారులు మంచి నిర్ణయంతో ముందుకు కదిలారు.

**నేటినుండి పూర్తిగా సిఫార్సులు రద్దు:**

వేసవిసెలవుల్లో ఇష్టదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వస్తున్న భక్తుల రద్దీ అనూహ్యంగా పెరగడంతో విఐపి బ్రేక్ దర్శనాలను టిటిడి పూర్తిగా రద్దుచేసింది. మేనెల 1వతేదీ నుండి జులై 15వతేదీ వరకు పూర్తిగా సిఫార్సులేఖలపై విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేయడమేగాక ఇందుకు సహక రించాలని ప్రముఖులకు, ప్రజాప్రతినిధులకు చివరకు ట్రస్టుబోర్డు సభ్యులకు విజ్ఞప్తి చేశారు. టిటిడి అధికారుల వినూత్న నిర్ణయాన్ని బోర్డు కూడా స్వాగతి స్తోంది. ప్రస్తుతం ఉదయం 8గంటల నుండి ఏకంగా మధ్యాహ్నం 1గంట వరకు పూర్తిగా విఐపి బ్రేక్‌దర్శనాలకే సమయం సరిపోతోంది, దీనివల్ల సామాన్య భక్తులు కంపార్టుమెంట్లలో గంటల తరబడి వేచివుండి ఇబ్బంది పడుతున్నారు. ఆలయంలో పూర్తిగా మహాలఘు విధానం అమలుచేస్తున్నారు. గంటకు 4,500మంది భక్తులకు దర్శనం చేయిస్తున్నా 70వేలమందికి మించి దర్శనాలు చేయించలేని పరిస్థితి. ఇందుకు విఐపి బ్రేక్ దర్శనాలు, సిఫార్సులు రద్దుతో ఆ సమయం పూర్తిగా సామాన్యభక్తులకే కేటాయించనున్నారు. తిరుమలలో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరగడంతో సామాన్యభక్తులు టైమ్‌స్లాట్ దర్శనాలకు వచ్చే వారు టోకెన్‌పై నిర్దేశించిన సమాయనికి వైకుంఠం క్యూలైన్లోకి ప్రవేశించాలని టిటిడి పేర్కొంది. వేసవిరద్దీతో క్యూలైన్లలో ప్రవేశించే అన్ని దర్శనాల టిక్కెట్లు, టోకెన్లు కలిగిన భక్తులకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నారు. ముందుగా వచ్చి తిరుమలలో ఇబ్బంది పడవద్దని, సమయానికి వచ్చి క్యూలైన్లో ప్రవేశిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని ప్రచారంచేస్తున్నారు. క్యూలైన్లలో భక్తులకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారు.



## సింహాచలం చందనోత్సవంలో గోడ కూలిన ఘటన బాధాకరం - ప్రధానమంత్రి నరేంద్రమోడీ

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సింహాచలం చందనోత్సవం సందర్భంగా గోడ కూలిన ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పందించారు. ప్రాణనష్టం జరగడం చాలా బాధాకరమని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. మృతుల కుటుంబాలకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుండి రూ. 2 లక్షల పరిహారం ప్రకటించారు. అలాగే గాయపడిన వారికి రూ. 50,000 అందజేస్తామని ప్రధాని మోదీ వెల్లడించారు. ఘటన పట్ల విచారాన్ని వ్యక్తం చేసిన విపక్షనేత రాహుల్‌గాంధీ సింహాచలం ఆలయ ప్రాంగణంలో గోడ కూలి.. పలువురు మృతిచెందిన ఘటనపై పార్లమెంట్ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. పలువురు మృతి చెందడం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు.మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేసినట్లు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఆయన పేర్కొన్నారు.

## వీలైనంత త్వరగా చేనేత సహకార ఎన్నికలు

### జౌళి మంత్రి సవిత

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్తప్రతినిధి:** చేనేత సహకార సంఘాల ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. ఇటీవల చేనేత జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన ఆర్పీ సోసిడియా మర్యాపూర్వకంగా అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను ఆమె కార్యాలయంలో బుధవారం కలిశారు. ఈ సందర్భంగా చేనేతల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. మంత్రి సవిత మాట్లాడుతూ, చేనేతలకు 365 రోజుల పాటు పని కల్పించడంతో పాటు ఆత్మగౌరవంతో జీవనం సాగించడమే సీఎం చంద్రబాబునాయుడు ధ్యేయమన్నారు. ఇందుకనుగుణంగా పలు పథకాలను రూపొందించారన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నుంచి వీలైనంత ఎక్కువ ప్రాజెక్టులు, నిధులు రాబట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆప్కో ద్వారా విక్రయాలు పెంచండి.ఆప్కోలో ప్రక్షాళన చేపట్టాలని, చేనేత వస్త్రాలు విక్రయాలు పెరిగేలా చేనేత బజార్లు విస్తృతంగా నిర్వహించాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పీ సిసోడియాకు మంత్రి సూచించారు. ప్రభుత్వ డిపార్ట్ మెంట్ల ఆర్డర్ల మేరకు త్వరితగతిన ఆప్కో ద్వారా క్లాత్ సప్లయ్ చేయాలన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే సాంఘిక, గిరిజన సంక్షేమ హాస్టళ్లకు దుప్పట్లు, టవళ్లు, ఇతర అవసరాలకు అవసరమయ్యే క్లాత్ ను అందజేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన క్లాత్ కు సంబంధించి ఆర్డర్లు సేకరించి, ఆప్కో ద్వారా సప్లయ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంతో పాటు జాతీయ స్థాయిలో పెద్ద పెద్ద నగరాల్లో చేనేత బజార్లు నిర్వహించారు. రాష్ట్రంలో క్లస్టర్ల ఏర్పాటుకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. చేనేత సహకార సంఘాల ఎన్నికలు వీలైనంత త్వరగా నిర్వహణకు సిద్ధమవ్వాలన్నారు. ఇందుకు కోసం సొసైటీ బలోపేతంపై దృష్టి పెట్టాలన్నారు. చేనేతలు ఆత్మ గౌవరంతో జీవనం సాగించాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమని, ఆయన ఆశయ సాధనకు ప్రాధాన్యమివ్వాలని మంత్రి సవిత స్పష్టం చేశారు. రాష్ట్రంలో హస్త కళల అభివృద్ధికి ప్రభుత్వం పీట వేస్తోందని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా లేపాక్షిని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని తెలిపారు. కస్టమర్లకు ఆకట్టుకునేలా హస్త కళారూపాల తయారీకి కళాకారులను అవసరమైన నైపుణ్య శిక్షణ అందజేయాలన్నారు. ముఖ్యంగా వెదురు, అరటి ఫైబర్ తో తయ్యారయ్యే కళారూపాలను నేటి అభిరుచులకు అనుగుణంగా రూపొదించేలా చూడాలని మంత్రి సవిత ఆదేశించారు.



## సింహాచలం ఘటన దురదృష్టకరం : మాజీ సీఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్ 30,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ జిల్లా సింహాద్రి అప్పన్న స్వామి చందనోత్సవంలో గోడ కుప్పకూలి యాత్రికులు మృతి చెందడంపై వైకాంగ్రెస్‌పార్టీఅధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వైఎస్.జగన్ ఈరోజు మధ్యాహ్నం విశాఖ కు వెళ్లి సింహాచలం ఘటనలో బాధిత కుటుంబాలను పరామర్శించనున్నారు.చందనోత్సవం సందర్భంగా రూ.300 టికెట్ క్యూలైన్ పై గోడ కుప్పకూలి ప్రజలు మృత్యువాత పడటంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో యాత్రికులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని, మరణించినవారి తరపు కుటుంబాలను ఆదుకోవాలని జగన్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటనలో చోటు చేసుకున్న అంశాలపై ప్రభుత్వం గోప్యతను పాటించకుండా,వాస్తవాలను వెల్లడించాలన్నారు.ఇటీవల నిర్మించిన గోడ అత్యంత లోపభూయిష్టంగా ఉందన్నారు. చిన్నపాటి వర్షానికే గోడ కూలి పోయిందంటే ఇందులో ఎంత అవినీతి జరిగిందో అధికారుల, ప్రభుత్వం పాత్ర ఎంత ఉందో అర్థం అవుతుందన్నారు. తక్షణమే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చనిపోయినవారి కుటుంబానికి భారీ నష్ట పరిహారం, ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నా, ప్రభుత్వం తగిన భద్రతా చర్యలు చేపట్టకపోవడం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఇలాంటివి నిత్య కృత్యమయ్యాయన్నారు. మొన్న తిరుపతి ఘటన మరవకముందే సింహాచలంలో ఇటువంటి ఘటన జరగడం దురదృష్టకరమన్నారు.తిరుపతి ఘటన నుంచి ప్రభుత్వం ఏమాత్రం గుణపాఠం తీసుకోలేదని అర్థమవుతుందన్నారు.

## బుడమేరు మరమ్మత్తులకు టెండర్ల ప్రక్రియ పూర్తి: మంత్రి నిమ్మల

**విజయవాడ ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి సచివాలయంలో బుడమేరు ఆధునీకరణ పోలవరం ఎడమ కాలువ పనులపై ఇరిగేషన్ అధికారులతో మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష. హాజరైన ఈఎన్సీ ఎం.వెంకటేశ్వరరావు ఆయా ప్రాజెక్టుల సీఈలు, ఎస్ఈలు, ఈఈలు, ఏజెన్సీల ప్రతినిధులు మరియు ఇతర ఉన్నతాధికారులు, బుడమేరు మూడు గండ్లు మరమ్మత్తుల కోసం టెండర్ల ప్రక్రియ పూర్తవ్వడంతో , పనులు వెంటనే మొదలు పెట్టి, సీజన్ మొదలయ్యేలోగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశం. బుడమేరు డైవర్షన్ కెనాల్‌ను 37,500 క్యూసెక్కులకు పెంచేలా పెండింగ్ పనులు పూర్తి చేయడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి. బుడమేరు వరద ఎనికేపాడు మీదుగా కొల్లేరు, ఉప్పుటేరు నుండి సముద్రంలో కలిసేలా డీపీఆర్ తయారు చేసి నివేదిక అందించాలని అధికారులకు ఆదేశం. బుడమేరు ఓల్డ్ ఛానెల్‌కు సమాంతరంగా మరొక కొత్త ఛానెల్ ను కూడా 10 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు, బుడమేరు వరదల నియంత్రణకు డిజాస్టర్ మానేజ్మెంట్ కింద, కేంద్రం సహకారంతో ముందుకు వెళ్ళేలా ప్రపోజల్స్ తయారు చేసాం.

## నెల్లూరు కారు ప్రమాదంలో ఆరుగురి మృతిపై సీఎం విచారం..

**విజయవాడ ఏప్రిల్ 30,ప్రభాతవార్త ప్రతినిధి:** నెల్లూరు జిల్లా కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం వద్ద ఇంట్లోకి కారు దూసుకెళ్లిన ఘటనలో ఆరుగురు మృత్యువాత పడటంపై సీఎం చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో మృతుల కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని వెల్లడించారు.

## ఆల్ ది బెస్ట్ దుర్గేష్ సీఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ గారికి ఆల్ ది బెస్ట్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు.వియత్నాంలో జరిగే బుద్ధ భగవానుని అవశేషాల ప్రదర్శన కార్యక్రమ నిర్వహణ బాధ్యతను కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు, మంత్రి కందుల దుర్గేష్ కి అప్పగిస్తూ పీఎంవో ఆదేశాలు జారీ చేసింది.

సెంట్రల్ సిల్క్ టెక్నాలజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్
సెంట్రల్ సిల్క్ బోర్డ్
చేనేత, జౌళి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం
BTM లేఅవుట్, మాడివాల, బెంగళూరు-560 068, కర్నాటక
ఫోన్: 080-26282325/2326, ఫ్యాక్స్: 080-26680435, ఇ-మెయిల్: cstriban.csb@nic.in

CSB/CSTRI/35(42)/2024 STORES/VSRD/LSSML — ఇ-టెండర్ ప్రకటన — తేది: 29.04.2025

విషయం: బెంగలూరు, CSTRI కొరకు "లేబొరేటరీ స్పన్ సిల్క్ మెషీనరీ లైన్"కు మెషీనరీలు యొక్క సరఫరా-గురించి

బెంగలూరు, CSTRI కొరకు "లేబొరేటరీ స్పన్ సిల్క్ మెషీనరీ లైన్" యొక్క స్థాపన నిమిత్తం మెషీనరీల సరఫరా కొరకు అధీకృత డీలర్లు/సరఫరాదారులు లేదా పేరొందిన ఉత్పత్తిదారుల నుండి టు బిడ్ పద్ధతి క్రింద eprocure.gov.in ఇ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ ద్వారా బిడ్స్ CSTRI, సెంట్రల్ సిల్క్ బోర్డ్, బెంగలూరు ఆహ్వానిస్తోంది. (సుమారు. టెండరు విలువ: 1.80 కోట్లు)
ఆసక్తిగల పార్టీలు సాంకేతిక ప్రత్యేక వివరణలు, T & C మరియు ఇతర వివరాలను వెబ్‌సైట్స్: eprocure.gov.in, www.cstri.res.in, csb.gov.in, eprocure.gov.in/epublish/app నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును మరియు వారి బిడ్స్‌ను ఇ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్: eprocure.gov.in ద్వారా అప్‌లోడ్ చేసుకొనవచ్చును.
దాఖలు యొక్క చివరి తేది: 23.05.2025-మ.1.00 గం.
బిడ్స్ యొక్క తెరచు తేది: 24.05.2025-మ.1.00 గం.
CBC 41109/12/0003/2526 — డైరెక్టర్

## కమ్మవారి సేవాసమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడిగా మండవ మురళీకృష్ణ ఏకగ్రీవ ఎన్నిక

**ఒంగోలు, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్మ పెద్దలు మంగళగిరిలోని రాయల్ బ్యాంకెట్ హాలులో బుధవారం సమావేశము ఏర్పాటు చేసారు. ఈ సమావేశములో రాష్ట్ర కమ్మ సామజిక వర్గం అవసరాలు దృష్ట్యా కమ్మవారి సేవా సమాఖ్యఆ ంధ్రప్రదేశ్ " పేరిట ఒకట్రస్టును కమ్మ వారి సేవా సమాఖ్య ఆంధ్రప్రదేశ్" ఏర్పాటు చేశారు. ఆ ట్రస్టుకు గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ గని భాస్కరరావుని, అధ్యక్షులుగా మండవ మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కొత్త పల్లి రమేష్ చంద్ర, కోశాధికారిగా గూడూరి నాగ నాగ కోటేశ్వరరావు, కార్యదర్శిగా సూరపనేని స్వరూపరాణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ట్రస్టును ఏర్పాటు చేసిన గూడూరు సత్యనారాయణకు రాష్ట్ర కమ్మ సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో మందలపు జగదీష్, టిటిడి అక్కిన ముని కోటేశ్వరరావు, గ్రేటర్ విజయవాడ కమ్మవారి సేవాసమితినడున్నారు.

## నిర్లక్ష్యం వహించిన మంత్రులు అధికారులపై చర్యలు తీసుకోవాలి : మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి

**విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త** చందనోత్సవంలో గోడ కూలి మరణించిన వారి కుటుంబ సభ్యులను వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పరామర్శించారు.మధురవాడ సమీపంలోని చంద్రంపాలెం గ్రామానికి చెందిన ఉమామహేష్, శైలజ భౌతికకాయాలను సందర్శించి నివాళులు అర్పించారు.మృతుల కుటుంబాలను ఓదార్చి.. వారికి ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లక్షల మంది భక్తులు వస్తారని తెలిసిన భద్రత ఏర్పాట్లు నిర్లక్ష్యం వహించారని ఆయన ఆరోపించారు. గతంలో తిరపతి సంఘటన నేడు సింహాచలం సంఘటన ఇదే కోవలో కనిపిస్తుందని వైయస్ జగన్ చెప్పారు. వారం రోజుల క్రితం గోడ కట్టి మొదలు పెట్టారని రెండు రోజుల క్రితం పూర్తి చేశారని పది అడుగులు ఎత్తు 70 అడుగులు వెడల్పు నిర్మాణం చేసిన ఎక్కడ నిబంధనలు పాటించలేదని ప్రశ్నించారు. కాంక్రీట్ గోడ నిర్మించవలసిన చోట సిమెంట్ ఇటుకులతో నిర్మించి టెండర్లు లేకుండా అవినీతికి పాల్పడ్డారని అన్నారు. చందనోత్సవం ఎప్పుడు జరుగుతుందో చంద్రబాబుకు తెలియదా అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుందనడానికి ఇదొక సంఘటన కనిపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ,ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ ,మాజీ మంత్రి కురసాల కన్న బాబు ,మాజీ మంత్రి అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ ,శాసనమండలి సభ్యురాలు వైఎస్ఆర్సీపి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి ,విజయనగరం జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, జిల్లా పార్టీ అధ్యక్షులు

మజ్జీ శ్రీనువాసురావు(చిన్న శ్రీను),ఎమ్మెల్సీ డా.కుంభారవిబాబు ,విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర ,విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు, మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా వైఎస్సార్సీ

### - రాజ్యసభ సభ్యుడు వైవి సుబ్బారెడ్డి



**మద్దిపాడు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం కళ్లు మూసుకుపోయి రైతులను పట్టించుకోకుండా గాలికి వదిలివేసిందని రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం ఆయన ప్రకాశం జిల్లా మండలంలోని వెల్లంపల్లి గ్రామంలోని పొగాకు వేలం కేంద్రానికి వచ్చి అక్కడ పొగాకు కొనుగోళ్లు జరుగుతున్న తీరును ప్రత్యక్షంగా పరిశీలించి రైతులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పొగాకు రైతులు పడుతున్న ఇబ్బందులను చూసి మరి ముఖ్యంగా కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత పొగాకు రైతులే కాకుండా, వరి పండించిన రైతులు, మిర్చి పంట వేసిన రైతులు శనగలు పంట వేసిన రైతులు చాలా కష్టాలు పడుతున్నారని, కూటమి ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో వైఫల్యం చెందినందువలన రైతులు నష్టపోతున్నారని అన్నారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పొగాకు రైతులు పడుతున్న కష్టాలను గత సంవత్సరం పొగాకు కొనుగోళ్లు ఏ విధంగా జరిగాయి. ప్రస్తుతం ఏ విధంగా జరుగుతున్నాయి అన్న అంశాలను రైతులతో మాట్లాడి తెలుసుకోవడానికి వెల్లంపల్లి వేలం కేంద్రానికి రావడం జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. కోస్తా జిల్లాలో వరి పంట వేసిన రైతులు కానీ, పత్తి పంట వేసిన రైతులు గాని మిర్చి రైతులు కానీ పొగాకు పంట వేసిన రైతులు కానీ, కంది పంట వేసిన రైతులు కాని ఏ ఒక్కరూ ప్రశాంతంగా లేరని అన్నారు. ఏ పంటకు గిట్టుబాటు ధర రాకపోగా ఆదుకోవాల్సిన కూటమి ప్రభుత్వం రైతులను గాలికి వదిలేసిందన్నారు. ఈ పరిస్థితుల్లో ఆయా పంటల రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన అన్నారు. ఈ క్రమంలో ప్రకాశం, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలలో పొగాకు పంట వేసిన రైతులకు అదే పరిస్థితి వచ్చిందని అన్నారు. అందుకే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన నిలిచి కూటమి ప్రభుత్వం కళ్లు తెరిపించి పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు తమ పార్టీ నిలిచిందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా ప్రతి పక్షంలో ఉన్నా ఎల్లప్పుడూ రైతుల పక్షాన నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం పొగాకు పంట దిగుబడి 150 మిలియన్ కేజీల పొగాకు పంట పండిందని ఈ రోజుకు ఒక్క మిలియన్ కేజీలు కూడా కంపెనీలు కొనని పరిస్థితులు నెలకొన్నాయన్నారు.

గత సంవత్సరం కేజీ పొగాకు ధర రూ.360 రూపాయలు ఉంటే ఈ సంవత్సరం కేవలం రూ.250 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ఒక్క ఎకరా పొగాకు పంటకు సుమారుగా రెండున్నర నుండి మూడు లక్షల రూపాయలు వరకు ఖర్చులు అవుతాయని కౌలుకు తీసుకున్న రైతుకైతే మరో యాభైవేల రూపాయలు అదనంగా అవుతాయని అన్నారు.

## సింహాచలం ఘటన దురదృష్టకరం - మంత్రి కొలుసు పార్థసారధి

**విజయవాడ,ఏప్రిల్ 30,ప్రభాతవార్తప్రతినిధి:** సింహాచలం శ్రీ లక్ష్మీ వరాహ నరసింహ స్వామి ఆలయంలో గోడ కూలి ఎనిమిది మంది భక్తులు మరణించిన ఘటన దిగ్భ్రాంతికరమని రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి వర్యులు కొలుసు పార్థసారథి వ్యాఖ్యానించారుఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఈ ఘటనలో గాయపడిన వారికి ప్రభుత్వం పూర్తిస్థాయి వైద్య సేవలు అందిస్తోందన్నారు.
పవిత్రమైన చందనోత్సవంలో పాల్గొనడానికి వేలాది మంది భక్తులు ఉత్సాహంగా వస్తున్న వేళ ఇటువంటి ఘటన జరగటం బాధాకరం.
ప్రభుత్వం బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలియచేసారు.

## సింహాచలం ఘటనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విచారం

**విశాఖపట్టణం, ఏప్రిల్ 30: ప్రభాతవార్త** సింహాచలం ఆలయ ప్రాంగణంలో గోడ కూలిన ఘటనలో పలువురు మృతి చెందిన ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. పవిత్రమైన అక్షయతృతీయ సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు రావడం, ఈ సందర్భంలో గోడ కూలి ప్రాణనష్టం జరగడం విచారకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని కిషన్ రెడ్డి అన్నారు.

### సింహాచలం ఘటన స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తీవ్ర దిగ్భ్రాంతి

శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో సింహాచలంలోని రూ. 300 క్యూ లైన్ లో జరిగిన దుర్ఘటనపై స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు.
మంగళవారం కురిసిన భారీ వర్షానికి గోడకూలి ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం మరి కొంతమందికి గాయాలు అవ్వడం అత్యంత దురదృష్టకరమన్నారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు. గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు..

## సింహాచలం దుర్ఘటన దురదృష్టకరం

### - డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

సింహాచలంలో గోడ కూలడం మూలంగా క్యూ లైన్ లో ఉన్న ఎనిమిది మంది భక్తులు మృతి చెందారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యానట్లు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు.ఆ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు. చందనోత్సవ సమయాన ఈ దుర్ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది. విశాఖపట్నం జిల్లా అధికారుల నుంచి ఈ ఘటన వివరాలు తెలుసుకున్నాను. భారీ వర్షాల మూలంగా గోడ కూలిందని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించాను.

## సింహాచలంలో గోడకూలిన ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేసిన హోంమంత్రి అనిత

**సచివాలయం,ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** గోడ కూలిన ఘటన జరిగిన వేంటనే హుటాహుటిన రంగంలోకి దిగిన హోంమంత్రి వంగలపూడి అనిత,రాత్రి 3గంటల సమయంలో మృతదేహాలు వెలికి తీసేందుకు స్వయంగా రంగంలోనికి దిగిన మంత్రి అనిత,సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశాలిస్తూ స్వయంగా పర్యవేక్షణ చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, లోకేష్ ఆదేశాలతో పర్యవేక్షిస్తున్నారు.

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్‌జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/అపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(12-05-25) అనకపల్లి - భార్గవి ప్లాజా; PBV8SGL11008386, 1105074, 1145534, 1183977, 1204490, 1345370, 1364508. అనంతపుర్ - కల్యాణ్‌దుర్గ్ రోడ్; PIV9SGL11197632. అనంతపుర్ - సుభాష్ రోడ్; PGA7SGL11148942, 1286394, 1331480, 1359014. భీమవరం - ప్రకాష్ చౌక్; PEG7SGL11253267. బొబ్బిలి - పెద్ద బజార్ మైన్ రోడ్; PKI4SGL10995340, 1123414, 1251082, 1341877. చీరాల - సంత బజార్; PEJ9SGL11024484, 1055918, 1315230, 1315516. ఏలూరు - వసంత మహల్ స్ట్రీట్; PEG8SGL10958165, 1107541, 1127341, 1157889, 1202555. (13-05-25) గుడివాడ - బీజీఎల్; P563SGL6282590, 1266535. గూడూర్; P5N7SGL10115490, 0801855, 0940907, 1077555. గుంటూర్ - కొత్తపేట; P73FSGL11075820. హిందూపూర్ - ధన లక్ష్మి రోడ్; PEG4SGL10986772, 1041509, 1133288, 1253220, 1330652, 1360677. జంగారెడ్డిగూడెం - ఏలూరు మెయిన్ రోడ్; PGH1SGL11226281. కదిరి - ఎన్‌టీఆర్ సర్కిల్; PIW8SGL11059932, 1088912, 1086579, 1147519, 1208616, 1200661. కాకినాడ - జగన్నాయకపుర్; PBW1SGL10957188, 1054829, 1311141, 1324215, 1359516. (14-05-25) మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కిల్; PEG6SGL11042378, 1042214, 1075704, 1076035, 1126604, 1134598, 1151242, 1191296, 1225087. మార్కాపుర్; PW03SGL10853131. నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; PEO1SGL10934972, 0961334, 0974377, 0975582, 0975186, 0974882, 0989122, 1018883, 1174036, 1285465, 1284035, 1323744, 1343303, 1342474, 1366138. నరసరావుపేట్ - అరుండేల్‌పేట్; PEO2SGL11021850, 1108937, 1129636. నర్సీపట్నం - మైన్ రోడ్; PIW7SGL11307172. నెల్లూర్ - బీజీఎల్; P468SGL10954933, 1187639. నెల్లూర్ - కనకమహల్ సెంటర్; P19ISGL11085439, 1202505, 1233711. (15-05-25) నెల్లూర్ - నవాబ్‌పేట్; PXB4SGL11051299, 1086033, 1295394. నెల్లూర్ - వేదయపాలెం; PXB5SGL10956691, 0996297, 1134771, 1133629, 1137882, 1133900, 1134295, 1229054, 1285565, 1348911. ఒంగోలె అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; PEJ8SGL11150436, 1247676, 1265460, 1365857, 1365441. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PGC5SGL10941205, 0935582, 0937784, 0934165, 0959823, 0974069, 0973682, 1038417, 1125533, 1123568, 1206213, 1233411, 1273757. రాయచోటి - బంగ్లా రోడ్; PBW4SGL10853386, 0852756, 0935605, 0989252, 1099599, 1185280, 1198202, 1227049, 1266573, 1273383, 1291393, 1293434, 1327808, 1341439. శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్; PBW5SGL11085425, 1201291, 1311913. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PGC6SGL11103887, 1190989, 1236014, 1366593. (16-05-25) Srungavarapu - Kota; శృంగవరపు - కోట; PBW6SGL10980102, 0974103, 1027594, 1068275. సూళ్ళూర్‌పేట - పాండు రంగ స్ట్రీట్; PBW7SGL10939348, 1205310. తాడిపత్రి - యల్లనూర్ రోడ్; PBW8SGL11041175, 1032770, 1091777, 1091408, 1360615, 1361068. తణుకు - వేల్పూరు రోడ్; P6I4SGL10990861. తేనాలి - గాంధీ చౌక్; PEK2SGL11284845. తగరపువలస - భీమిలి రోడ్; PIW6SGL11062227, 1129123. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL10943911, 1039256, 1204878, 1358134. (17-05-25) తిరుపతి - బీజీఎల్; P442SGL11190218, 1209332, 1307919. తిరుపతి - ఆర్‌సి రోడ్; PNB2SGL11024377, 1024754. తిరుపతి - తిలక్ రోడ్; PMB9SGL11277639. తుని - సినిమా రోడ్; PBW9SGL10961531, 0979681, 1107413, 1320237. విజయవాడ - అజిత్ సింగ్ నగర్; PLB9SGL11165731, 1185473, 1252710, 1291870. విజయవాడ - భవానిపురం; PMB1SGL10782490, 1306679, 1325602, 1346473. విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL11171442, 1227509, 1257540, 1257841, 1295723, 1311505. (19-05-25): విజయవాడ - ఏలూరు రోడ్; PMB2SGL11290616. విజయవాడ - ఇబ్రహీంపట్నం; PMB6SGL10601477, 0776789, 0818874, 0955584, 0992343, 0991884, 0992103, 1094366, 1234268, 1250973. విజయవాడ - మొగల్‌రాజ్‌పురం; PGA8SGL10969938, 0970248, 0988337, 1061977. విజయవాడ - సత్యనారాయణపురం; PMB4SGL11313213, 1303642. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL11124678, 1301825, 1328942, 1342294. వైజాగ్ - బీజీఎల్; P408SGL10962399, 1171969, 1312753. వైజాగ్ - దాబాగార్డెన్స్; PI55SGL11234110, 1363658. (20-05-25) వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL11037300, 1087515, 1257288, 1275151, 1329568. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL10702634, 0979471, 1041887, 1197132, 1272714, 1315616, 1303990. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL11093470, 1117213, 1257198, 1295943. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL11012629, 1012445, 1016966, 1073582, 1292039, 1305544, 1304507, 1362093. వైజాగ్ - మధురవాడ; PI93SGL11086246. వైజాగ్ - మర్రిపాలెం; PI94SGL10937831, 1246171, 1347971. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL10986237, 1075462, 1367692. (21-05-25) అమలాపురం - మెయిన్ రోడ్; PGC2SGL10937708, 1109391, 1151775. వైజాగ్ - పెద్దవాల్తేర్; PI56SGL10992815, 1021435, 1061911, 1169582, 1273448, 1286995, 1359124. వైజాగ్ - పెందుర్తి; PI92SGL11008201, 1041718, 1071101, 1070434, 1147543, 1276130, 1312346, 1363682, 1363478, 1363870. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL10995287, 1007597, 1170806, 1328448, 1328270, 1322063, 1339002. విజయనగరం - ఫోర్ట్ ఏ జ రోడ్; PBX1SGL10585025, 0661026, 0971212, 0994622, 0994906, 0989129, 0994244, 1006995, 1076817, 1137196, 1137549, 1361004. విజయనగరం - ఎంత రోడ్; PCZ4SGL11227577, 1343794.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

నాయ్యం గెలవడానికి ఒక్క కారణం చాలు.
అన్యాయం నిలవడానికి సవాలక్ష సాకులు కావాలి.

-తిరుక్కురళ్

# అష్ట దిగ్బంధం !


దాయాది దేశాల మధ్య యుద్ధం తథ్యమని దాదాపు ఖాయమని తేలిపోయింది. భారత్‌తో తలపడక తప్పదని ముందస్తుగానే పాక్ యుద్ధ వ్యూహాన్ని అమలు చేస్తోంది. సిమ్లా ఒప్పందం రద్దు చేసుకున్నట్లు ప్రకటించింది. సరిహద్దుల్లో సైన్యాన్ని మొహరించింది. వాటి కవ్వింపు చర్యలను భారత్ నిలువరిస్తోంది. ఫిరంగులు గర్జిస్తున్నాయి. పాక్ దుష్కృత్యాలకు ఎదురు వ్యూహం చేయడం భారత్‌కు తప్పలేదు. ఒకవైపు పాక్‌కు భయాందోళనలు ఉన్నా మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. పాక్ ఆర్మీ చీఫ్ భారత్‌ను రెచ్చగొట్టే ప్రసంగం మానలేదు. పహల్గాంలో ఉగ్రవాదుల దుశ్చర్యలను దాదాపు అగ్రదేశాలు సైతం ఖండించాయి. చైనా ఒకటే వారి పట్ల మెతక వైఖరి వహిస్తోంది. పహల్గాం దుశ్చర్యకు దీటైన సమాధానం ఇచ్చేందుకు ప్రధాని మోడీ భేటీలో త్రివిధ దళాలు సర్వసన్నద్ధులవుతున్నారు. సైన్యానికి పూర్తి స్వేచ్ఛనిస్తూ ప్రధాని నిర్ణయం తీసుకున్నారు. తాజా వ్యవహారంలోనూ శత్రు దేశం ఉగ్రవాదం జోలికి పోబోమని రాజీకి వచ్చే వరకు భారత్ పట్టు విడచేటట్లులేదు. దేనికైనా సిద్ధమన్న పాక్ అధినేత షహబాజ్ ఒకపక్క బింకం ప్రదర్శిస్తూనే, మరో పక్క ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనీ గుటెరస్ జోక్యం కోరుతున్నారు. ఆయన అంగీకరించారు కూడా. దేశ జనులంతా ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్న ఈ దశలో ఎవరేం చెప్పినా భారత్ వెనుకడుగు వేసే పరిస్థితి. కేంద్ర హోం సెక్రటరీ పారా మిలటరీ చీఫ్‌తో కూడా సమాయత్తత గురించి భేటీ అయ్యారు. సరిహద్దు గ్రామాల ప్రజల భద్రత కోసం బంకర్లు నిర్మించారు. బ్రిటన్ పార్లమెంటు, కొన్ని దేశాల పార్లమెంట్లు, కాశ్మీర్ అసెంబ్లీతోసహా చాలా దేశాలు మున్నటి ఉగ్రవాద చర్యలను ఖండించాయి. భారత్ తన ప్రతీకార చర్యలను ముమ్మరం చేసింది. గగనతల నిషేధం, భారత్‌లో పాక్ పౌరుల ఏరివేత, అట్టారీ వాఘా సరిహద్దుల మూసివేత వంటి చర్యలు చేపట్టింది. ఒకపక్క యుద్ధ వ్యూహం అమలు చేస్తూనే మరోపక్క పాక్‌ను ఆర్థికంగా బలపడనీయకుండా ప్రయత్నాలు చేస్తోంది. పాక్‌కి మంజూరు చేసిన 7 మిలియన్ డాలర్ల ప్యాకేజీని బెయిల్ ఔట్ చేయొద్దని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థకు భారత్ విజ్ఞప్తి చేసింది. సదరు నిధులను పాక్ ఉగ్రవాద విస్తరణ కార్యకలాపాలకే వినియోగిస్తోం దని స్పష్టం చేసింది. ఇంత క్రితం ఉగ్రవాద నివారణ కోసం అమెరికా అందించిన నిధులను పాక్ ఉగ్రవాద కార్యకలాపాలకే వినియోగిస్తోందని తెలిసి ఆ నిధులను ఆపేసిందన్న విషయాన్ని ఏకరువు పెట్టారు. ఇదిలా ఉంటే ఇన్నాళ్లూ అమెరికా పశ్చిమ దేశాల కోసమే తాను ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్నట్లు, చెత్త పనులు చేస్తున్నట్లు పాక్ రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ బహిరంగంగానే అంగీకరించారు. ఆది నుంచిఉగ్రవాదుల శిక్షణ విషయమై అనేక సార్లు, అనేక సందర్భాల్లో బుకాయించిన పాక్ భారత్ కత్తి ఎత్తి పెట్టేసరికి పాక్ నేతల నోటినుంచి నిజాలు తన్నుకుంటూ వచ్చేసాయి. ఆ నేపథ్యంలోనే నెల రోజుల క్రితం ముజా హిదిన్‌లు కాశ్మీర్‌పై దాడిచేసే అవకాశం ఉందన్న హెచ్చరికలు ఆ దేశ ఆర్మీ పాక్‌చీఫ్ నోట వినవచ్చాయి. ఆ తర్వాత కాశ్మీర్ తమ వశమవుతుందనికూడా ఆ హెచ్చరికల్లో ఉంది. దాదాపు చాలా దేశాలు భారత్‌లో జరిగిన పెహల్గాం దుశ్చర్యను ఖండిస్తుంటే, కొన్నిదేశాలు మాత్రమే అవకాశవాదంతో మాట్లాడుతున్నాయి. నియంత్రణరేఖకు ఆవల పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రవాద శిక్షణ శిబిరాలు నిర్వహిస్తోందని పాక్‌కు వ్యతిరేకంగా భారత్ ఏనాడో ఆరోపించింది. కానీ ఎటూస్పందన లేదు. తమ వద్దనున్న 130అణు బాంబులు భారత్ పై ఎక్కుపెట్టామని, ఎటు పక్కనుంచి ఇటు పక్కకు ఏ నిమిషంలో పేలుతాయో చెప్పలేమన్న ధోరణిలో పాక్ మంత్రి హనీఫ్ అబ్బనీ బాహటంగానే హెచ్చరించారు. పరోక్షంగా భారత్ పై కాలు దువ్వుతున్నట్లుగానే కనపడుతోంది. సీమాంతర ఉగ్రవా దాన్ని ప్రోత్సహిస్తున్న పాక్‌ను చూసి క్షమించే పరిస్థితి లేదు. దానికితోడు ఇప్పుడు విపక్షాలతో సహా ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు లభించింది. ఉగ్రవాదం పై పోరాటంలో జవాన్లకు పూర్తిస్వేచ్ఛగా వ్యవహరించాలని ప్రధాని ఆదేశించారు. ఉగ్రవాదులకు జన్మలో మర్చిపోలేని గుణపాఠం చెప్పితీరాల్సిందే. ఇది ఇప్పుడు అందరి నోట వినిపిస్తున్న మాట. ఇదే సందర్భంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కూడా మోడీతో సమావేశం అయ్యారు. పాక్‌తో పోరులో ఏమాత్రం తగ్గవలసిన అవసరం లేదని సూచించినట్లు తెలుస్తోంది. ప్రధానితో బిఎస్ఎఫ్, ఎస్ ఎస్బీ ,అస్సాం రైఫిల్స్, కీలక దళాలు కూడా ఈ భేటీలో పాల్గొనడం విశేషం. భారత్ నుంచి పాక్‌ను ఎదుర్కొనే తరుణం లాంటి దౌత్యపరమైన చర్చలు జరగలేదు. కాశ్మీర్‌లో 45 పర్యాటక ప్రాంతాలు దాదాపు మూసివేసారు. బుధవారం ఉదయంనుంచీ వరుసగా జరిగిన జాతీయ భద్రతా వ్యవ హారాల కేబినెట్ సమావేశాల్లో భవిష్యత్ కార్యాచరణ మీదనే చర్చ సాగినా పాలనాసంబంధిత వివరాలనే బయటకు విడుదల చేయడం వెనుక సస్పెన్స్ ఉందని అర్థమవుతుంది. జూలైలో జరిగే అమర్‌నాథ్ యాత్రకు ముందే ఉగ్ర చర్యలకు చెక్ పెట్టాలనే యోచన చేస్తున్నట్లు సమాచారం. కాశ్మీర్‌లో మరిన్ని ఉగ్రవాద దాడులు జరిగే అవకాశముందని నిఘా వర్గాలు వెల్లడి చేస్తున్నందున ఆ సందర్భంలోనే యుద్ధవ్యూహాలు అమలు చేసేందుకు భారత్ సైన్యం ముందుకురుకుతోంది. భారత నావికాదళం అయితే తమ ప్రతాపం చూపించేందుకు ఆరాటపడుతోంది.

గొప్ప లక్ష్యాన్ని సాధించాలని ప్రయత్నించి విఫలం కావడం నేరం కాదు. గొప్ప లక్ష్యం లేకపోవడం నేరం.



లోవెల్

మనలో చాలా మందికి ఏమీ తెలియదు. తెలిసిన కొద్దిపాటి జ్ఞానంతో మనల్ని మనం గొప్పగా ఊహించుకుంటాం. ఇదే మన అజ్ఞానం.



సోక్రటీస్

## ప్రజావాక్కు



### ఐక్యరాజ్యసమితి జోక్యం అవసరం

భారత ప్రభుత్వం పహల్గామ్ దాడికి కారణమైన వారిపై కఠినంగా బదులు తీర్చుకునేందుకుత్రివిధ దళాధిపతులకు సంపూర్ణ స్వేచ్ఛను ఇచ్చింది. వీరు కార్యాచరణను ఎప్పుడు మొదలు పెడతారో ఇంకా నిర్ణయం తీసుకోవాలి. అటు పాకిస్థాన్ కూడాయుద్ధానికి సన్నాహాలు చేస్తోంది. చైనా, తుర్కియే దేశాలు ఇప్పటికే పాక్ కు అండగా ఉంటాయని హామీలు ఇచ్చాయి. యుద్ధం అంటే మాటలుకాదు. ప్రాణ నష్టం, ఆస్తినష్టం అపారంగా ఉంటుంది. ఆర్థిక వ్యవస్థలు తీవ్రంగా కుంటుపడతాయి. మిగిలిన స్నేహ బంధం ఉంటే అదికూడాతెగిపోతుంది. అణుయుద్ధ పర్యవసానాలు ఎంత ఘోరంగాఉంటాయో జపాన్‌లోనిహీరోషిమా, నాగసాకిలు ప్రత్యక్ష సాక్షులు. భారత్ మన సైనికులకు యుద్ధానికి సంబంధించి పూర్తి అధికారాలు యిచ్చినా, ఫలితాల బాధ్యత అంతా ప్రభుత్వానిదే. యుద్ధాలలో గెలుపు ఓటమిలను పక్కన పెడితే అయ్యేది మాత్రం సర్వనాశనమే.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### అబల కాదు సబల

దేశ స్వాతంత్ర్యం కోసం వీరనారీమణులు ప్రాణాలు సైతం పణంగా పెట్టిన సందర్భాలు అనేకం. ఇంటా బయటా పెను సవాళ్లను ఎదుర్కొని పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం కూడా అమ్మాయిలదే పై చేయిగా ఉంటోంది. మగవారి విజయం వెనుక స్త్రీ పాత్ర ఉంటుందన్న విషయం జగమెరిగిన సత్యం. ఇక కుటుంబ వ్యవహారాల్లో కూడా ఓర్పు, నేర్పు, సహనం, చాకచాక్యంగా నిర్ణయాలు తీసుకోవడంలో అబలకాదు, సబల అని నిరూపించుకుంటున్నారు.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

### శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేయాలి

వేసవిలో ఉష్ణోగ్రతల తాకిడికి, వడగాలులు వంటి వాటి నుండి వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవడానికి ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా విజ్ఞానానికి సంబంధించిన వినోదానికి సృజనాత్మకతకు, సంస్కృతిక కార్యక్రమాలు, ఆటలుపాటలు డ్రాయింగ్ వంటిసబ్జెక్టులను కొంత జ్ఞానం సంపాదించడానికి గాను ప్రత్యేకక్లాసులు అవసరం. విద్యార్థులకు ఆసక్తికలిగిన నైపుణ్యాలను పెంచుకోవడానికి ప్రతి గ్రామంలో వేసవి శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

### ఆదర్శ నేతలు అవసరం

నిజమే లోక్‌సభ స్పీకర్‌గా విధులు నిర్వర్తించిన సోమ్‌నాథ్ చటర్జీ లాంటి నేతల అవసరం ఉంది. ప్రస్తుత ఉపరాష్ట్రపతి సుప్రీంఅధికారాలను వికట్టహాసం చేస్తూ మాట్లాడారు. తమిళనాడు ప్రభుత్వం గవర్నర్ ఆర్ఎన్ రవి వ్యవహారం ముదిరి పాకానపడడంతో సుప్రీం తమసంపూర్ణ అధికారాలను ఉపయోగించుకొని బిల్లులు పాస్ అయ్యేట్లు చూసారు. అందులో తప్పేమీ రాజ్యాంగం తమకు కల్పించిన అధికారాలను వాడుకోవడం కూడా ఉప రాష్ట్రపతి మనసులో తప్పు అయితే ఎట్లా పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా పని చేసినప్పుడు కూడా ఇదే రాజకీయ పోకడలకు ఉపరాష్ట్రపతి శ్రీకారంచుట్టారు. అయితే ఇక్కడ గమనించవలసిన అంశం ఏమిటి? ఉపరాష్ట్రపతి కానీ గవర్నర్ కానీ ప్రభుత్వానికి మార్గదర్శకంగా ఉండాలి తప్ప రాజకీయ పోకడలకు పోకూడదు. ఆదర్శ భావాలు కలిగిన నేతలను ఈ దేశం చూసింది కావున ఇప్పుడు అలాంటి నేతల అవసరం ఉంది.

- భారత అవినాష్, జనగామ

### ఉద్యోగుల విన్నపం

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం సమ్మర్‌లో విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం సమ్మర్ కోచింగ్ క్యాంపులు ఏర్పాటు చేస్తుంది. వికలాంగులైనలెక్చరర్స్, టీచర్స్ గురుకులాలలోనూ పాఠశాల కళాశాలలోనూ సబ్జెక్టులు బోధిస్తున్నారు. ఇంటర్మీడియేట్ ఫెయిల్ అయిన వారికి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ గురుకులాలలో సమ్మర్ క్యాంపలలో వేసవి సెలవులలో అదనపు విధులు నిర్వహిస్తున్న వికలాంగులైన లెక్చరర్స్ టీచర్స్‌కు అదనపు విధుల కింద పరిక నుంచి అదనపు ఎర్నుడు లీవ్స్‌లలో వీరికి టీఏ, డీఏలు, అదనపు అలవెన్స్‌లు మంజూరు చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

### పెరుగుతున్న అపరిష్కృత కేసులు

ఏపి రాష్ట్ర హైకోర్టు, ఏఎన్‌యు నిర్వహించిన కార్యకలాపాల వివరాల ప్రకారం దేశంలో అపరిష్కృత కేసుల సంఖ్య ఐదు కోట్లకుదాటడం ఆందోళన కలిగిస్తుంది. సమాజంలో వ్యక్తుల మధ్య సంఘీభావం పూర్తిగా కొరవడటం, ప్రతీకారధోరణి, ఆధిపత్య ధోరణి, అమానుష చర్యలు చాలా వరకు కేసుల పెరుగుదలకు కారణం. గ్రామ స్థాయిలోనే పెద్దల సమక్షంలో వివాదం తేల్చుకోవచ్చు. పంతాలు, పట్టింపులు ఎక్కువై పైస్థాయికి వెళ్తున్నారు. ధనం, కాలం, శ్రమపూర్తిగా ఇరుపక్షాలకు నష్టమే. వివాదం లేకుండా ప్రవర్తించడం సమస్యను జటిలం చేస్తుంది.

-కె.రామకృష్ణ, హైదరాబాద్

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఉపాధి పనుల నిధుల్లో కోత

*లిబ్టెక్ ఇండియా సంస్థ 2024ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు చేసిన సర్వే రాష్ట్రంలోని 27 జిల్లాలకు గాను 17 జిల్లాల్లో ఉపాధిపని తగ్గిందని, ప్రతికుటుంబం సగటున 6 శాతం పనిదినాలు కోల్పోయింది. ఇదేపరిస్థితి అనేక రాష్ట్రాల్లో ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల ఫలితంగా ఉపాధిపనుల ఎడల కూలీల్లో విముఖత ఏర్పడి, పనులకు వెళ్లేవారి సంఖ్య తగ్గుతూ ఉంది. కేంద్ర ప్రభుత్వానికి కావాల్సింది ఇదే. ఉపాధి కూలీల వెడల కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ, జాబ్కార్డుకి దరఖాస్తు చేసుకున్న అందరికీ పనులు కల్పించాలి. కనీస వేతనం 500 రూపాయలు ఇవ్వాలి. పనిచేసే ప్రదేశాల్లో కనీస వసతులు కల్పించాలి. స్త్రీ కూలీల అవసరాలకు అనుగుణంగా వారికి ఏర్పాట్లు చేయాలి. ప్రతివారం వేతనాలు చెల్లించాలి. ఇందుకోసం ఉపాధి కూలీలు ఉద్యమించాలి.*

**బొల్లిముంత సాంబశివరావు**

పేదల ఆర్థిక పరిస్థితులను మెరుగుపర్చి వారి జీవితాల్లో వెలుగును నింపేందుకు మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిపథకాన్ని ప్రవేశపెట్టి అమలు జరుపుతున్నట్లు యూపీఏ, ఎన్డీఏ కూటమి పార్టీలు ప్రచారం చేసుకుంటున్నాయి. ఆచరణలో మాత్రం పథకాన్ని నిర్వీర్యం చేసే విధానాలనే అమలు చేశాయి, చేస్తున్నాయి. యూపీఏ ప్రభుత్వంతో ప్రారంభమైన ఈవిధానం, ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో తీవ్రమైంది. మోడీ నాయకత్వాన ఉన్న కూటమి ప్రభుత్వం పని దినాలు తగ్గించటం, బడ్జెట్ కేటాయింపుల్లో కోత విధించటం, కూలీలకు వేతన బకాయిలుపెట్టటం, కూలీల హాజరుకు నిబంధనలు వంటి చర్యలతో ఉపాధి పనులనుంచి కూలీలు తప్పుకునేలా చేసిపథకాన్ని నిర్వీర్యం చేయదలచింది. దేశవ్యాప్తంగా గ్రామీణ ఉపాధి పథకం జాబ్ కార్డులు కలిగిన కుటుంబాలు 15కోట్ల, 3లక్షలమంది. యాక్టివ్ కార్డులు కలిగిన వారు 8కోట్ల, 18లక్షలమంది. మొత్తం కూలీలు 25 కోట్ల, 92లక్షలమంది. యాక్టివ్కూలీలు11 కోట్ల, 66 లక్షలు. ఈ పథకం ద్వారా గ్రామీణ పేదలకు కొంతమేర పనులు దొరుకుతున్నాయి. ఈపథకం పనుల్లో 45శాతం మహిళలు ఉపాధి పొందుతున్నారు. కోవిడ్ కాలంలో పట్టణాల నుంచి గ్రామాలకు వచ్చిన పేదలకు ఈపథకమే ఉపాధి పనులు కల్పించింది. పథకం ప్రారంభమైన దగ్గర నుంచి, దాన్ని నీరుకార్చే విధానాలు పాలకులు చేపట్టారు. నేడు ఎన్డీఏ ప్రభుత్వం ఒకపద్ధతి ప్రకారం పథకాన్ని బలహీనపర్చటానికి అన్నివిధాల ప్రయత్నిస్తున్నది. సమయానికి వేతనాలు జమచేయటం లేదు. చట్టప్రకారం 15 రోజుల్లో వేతనాలు జమచేయకపోతే, రోజువారి లెక్కలప్రకారం పరిహారం ఇవ్వాలి. దీన్ని అమలు జరపటంలేదు. ఆధార్ నంబర్ లాంటి సాంకేతిక అంశాలను అడ్డుపెట్టుకుని పథకాన్ని నీరుగారుస్తున్నది. జాబ్‌కార్డుకి, బ్యాంకు అకౌంట్‌కి ఆధార్ అనుసంధానం చేయటం, పేర్లు, పుట్టిన తేదీల్లోని వివరాలు సరిపోకపోవటం లేదంటూ 6కోట్ల, 70 లక్షల మందిని ఉపాధి పథకానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం దూరం చేసింది. చాలామందికి తమ పేర్లు జాబితాలో ఎందుకు లేదో కూడా తెలియదు. 71 శాతం మంది కూలీలకు సరైన సమయంలో వేతనాలు అందించలేకపోయింది. బెంగాల్ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా ఉపాధి పనులు నిలిచిపోయాయి. ఈ పథకం అమలు కోసం రాష్ట్రాలకు నిధుల విడుదలలో కేంద్రం వివక్షచూపుతున్నది. ఎన్డీఏకి వ్యతిరేకమైన తెలంగాణ, తమిళనాడు, బెంగాల్, కేరళ రాష్ట్రాలకు నిధుల విడుదలలో తీవ్రజాప్యం చేస్తున్నది. బెంగాల్ రాష్ట్రానికి గత మూడు సంవత్సరాలుగా ఒక్కరూపాయి విడుదలచేయలేదు. పథకానికి కూడా నిధులు తగ్గిస్తూఉంది. 2021-22బడ్జెట్లో 98 కోట్లు కేటాయించిన కేంద్రం, 2022-23 బడ్జెట్లో 73 వేల కోట్లు, 2023-24లో 61కోట్లు మాత్రమే కేటాయించింది. సాధారణ ఎన్నికల దృష్ట్యా ప్రయోజనం పొందేందుకు 2024-25లో 86వేలకోట్లు కేటాయించింది. నిధులు తగ్గింపు ద్వారా ఉపాధి పథకాన్ని అడ్డుకోవాలనిచూస్తున్నది. గ్రామీణ ఉపాధిహామీ పథకం పనిదినాల్లో కేంద్రప్రభుత్వం భారీగా కోతపెడుతున్నది. 2025-26 ఆర్థికసంవత్సరానికి12 కోట్లపనిదినాలు కేటాయించాలని తెలంగాణ ప్రభు



త్వం కోరగా, 6.5కోట్లపని దినాలు మంజూరు చేసింది. గత ఆర్థికసంవత్సరం 8కోట్ల పనిదినాల కేటాయింపు జరిగింది. దీన్ని గమనిస్తే పనులు పెంచకపోగా తగ్గించటం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 2023-24లో 21.50 కోట్ల పని దినాలు కేటాయించగా, 2024-25లో 8కోట్ల పనిదినాలు మాత్రమే కేంద్రం కేటాయించింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి 12 కోట్ల పనిదినాలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపగా, 6.5 కోట్లపనిదినాలనే మంజూరు చేసింది. భారీగా రెండు రాష్ట్రాల్లో ఉపాధి పని దినాలు తగ్గిపోయాయి. కేంద్రం నుండి రాష్ట్రాలకు రావాల్సిన ఉపాధి పనుల బకాయిలు 26 వేలకోట్లు. దీన్ని రాజ్యసభలో సిపియం సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్రగ్రామీణ అభివృద్ధి మంత్రిత్వశాఖ ఇచ్చిన సమాధానంలో చెప్పటం జరిగింది. ఈమొత్తంలో కార్మికుల వేతనాల కింద 15,277 కోట్లు, పాలనాపరమైన ఖర్చులకింద 10,820 కోట్లుగాఉంది. 2025 మార్చి21 నాటికి కేంద్రం రాష్ట్రాలకు ఇవ్వాల్సిన బకాయిల వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు 2,030.47 కోట్లు, కేరళ 1,055.82 కోట్లు, రాజస్థాన్‌కు 2,129.51 కోట్లు, ఉత్తరప్రదేశ్‌కు 3,668.29కోట్లు, మధ్యప్రదేశ్‌కు 1,151.35 కోట్లు, తమిళనాడుకి3,725.11 కోట్లు, మహారాష్ట్రకి 2,825.46కోట్లు, కర్ణాటకకి 609.98 కోట్లు, ఒడిశాకు 586.68 కోట్లు, బీహార్కి 2,849.35 కోట్లు, జార్ఖండ్‌కి 662.88 కోట్లు, తెలంగాణ 577.89 కోట్లు, అస్సాంకి 538.47కోట్లు, ఛత్తీస్‌గఢ్‌కి 586.82 కోట్లు, పంజాబ్‌కి 243.84కోట్లు, హిమాచల్‌ప్రదేశ్‌కి 292.13 కోట్లు, హర్యానాకి 161.34 కోట్లు కేంద్రం ఇవ్వవలసిన బకాయిలున్నాయి. కనీస వేతనచట్టంలో వ్యవసాయ కూలీలకు ఇచ్చేవేతనాలు ఉపాధికూలీలకు ఇవ్వటం లేదు. 2024 25 సంవత్సరంలో కనీస ఉపాధి కూలి 300 రూపాయలు కాగా, 2025-26 సంవత్సరంలో 307 రూపాయలుగా ఉంది. పెరుగుదల 7రూపాయలు మాత్రమే. నేటి నిత్యావసర ధరల దృష్ట్యా ఈవేతనం సరిపోదు. కనీసం 500 రూపాయల వేతనం ఉండాలి. దేశంలోని చాలారాష్ట్రాల్లో నెలలతరబడి కూలీలకు వేతనాలు అందక కుటుంబ పోషణ కష్టంగా మారింది. ఆంధ్రప్రదేశ్లో 47 లక్షల కుటుంబాలకు చెందిన 75 లక్షల మందికి ఉపాధి పనులే జీవనాధారం. వీరికి 60 రోజులపైగా వేతనాలు అందలేదు. ఇన్నిరోజులు వేతనాలు అందకపోవటంతో కూలీల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతూ వేతనాల కోసం ఎదురుచూస్తున్నారు. లిబ్టెక్ ఇండియా సంస్థ 2024ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు చేసిన సర్వే రాష్ట్రంలోని 27 జిల్లాలకు గాను 17 జిల్లాల్లో ఉపాధిపని తగ్గిందని, ప్రతికుటుంబం సగటున 6 శాతం పనిదినాలు కోల్పోయింది. ఇదేపరిస్థితి అనేక రాష్ట్రాల్లో ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల ఫలితంగా ఉపాధిపనుల ఎడల కూలీల్లో విముఖత ఏర్పడి, పనులకు వెళ్లేవారి సంఖ్యతగ్గుతూ ఉంది. కేంద్రప్రభుత్వానికి కావాల్సింది ఇదే. ఉపాధికూలీల వెడల కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ, జాబ్కార్డుకి దరఖాస్తు చేసుకున్న అందరికీ పనులు కల్పించాలి. కనీస వేతనం 500రూపాయలు ఇవ్వాలి. పనిచేసే ప్రదేశాల్లో కనీస వసతులు కల్పించాలి. స్త్రీకూలీల అవసరాలకు అనుగుణంగా వారికి ఏర్పాట్లు చేయాలి. ప్రతివారం వేతనాలు చెల్లించాలి. ఇందుకోసం ఉపాధికూలీలు ఉద్యమించాలి. •

# తాగునీటి కష్టాలు తీరేదెన్నడు?

**డాక్టర్ మోటె చిరంజీవి**

ఒకప్పుడు ఊళ్లో ఉన్నటువంటి ప్రజలంతా మంచినీళ్ల బాయి కాడికి వెళ్లి, బాయినీళ్లు తాగే వాళ్లం. తర్వాత నల్లా నీళ్లు తాగడం ఆరంభించాం. తరువాత మినరల్ వాటర్‌కి అలవాటుపడ్డారు. ఇప్పటికీ కొన్నిచోట్ల నల్లా ద్వారా వచ్చే నీటినే పట్టుకొని మంచినీటిగా తాగుతున్నారు ప్రజలు. చాలావరకు గ్రామాలలో మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకొని, వాటిద్వారా మినరల్ వాటర్‌ను తాగుతున్నారు. అంతలా మినరల్ వాటర్‌కు అలవాటు పడ్డారు. క్యాన్ల ద్వారా తీసుకపోయే వాటర్‌పోయి, వాటర్ బాటిల్స్ ద్వారా నీటిని తాగుతున్నారు. ఈ బాటిల్స్‌కూడా 200 ఎంఎల్, 500 ఎంఎల్, 1లీటర్, 2లీటర్స్, 5లీటర్స్, 20లీటర్స్‌గా అందుబాటులో ఉన్నాయి. ఆయా కంపెనీలను బట్టి మినరల్ వాటర్ లీటర్‌కు రూ.20 నుండి రూ.1500 వరకు ప్రజలు కొనుక్కొని తాగుతున్నారు. నీటి వ్యాపారం కాసుల వర్షం కురిపిస్తుంది. విచ్చలవిడిగా ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేసి నీటిశుద్ధి పేరుతో సాధారణ నీటిని నింపి ప్రజల గొంతును తడుపుతున్నారు. నిబంధనలకు నీళ్లు వదిలి ప్రమాణాలకు పాతరేస్తున్నారు. అత్యధిక శాతం కుటుంబాలు మినరల్ వాటర్ తాగడానికి అలవాటు పడడం వ్యాపారులకు వరంగా మారింది. గ్రామస్థాయి నుండి పట్టణస్థాయి వరకు ప్రతి ఒక్కరూ మినరల్ వాటర్‌నే తాగుతున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సుమారు 1000 నుంచి ఈ 2000 లీటర్ల సామర్థ్యం కలిగిన ఆర్ఓ ప్లాంట్లు గ్రామీణ స్థాయిలో తక్కువగాను, పట్టణ స్థాయిలలో ఎక్కువగానుఉన్నాయి. నీటి శుద్ధి పేరుతో గ్రామస్థాయిలో అయితే రూ.10మించకుండా, పట్టణాల్లో అయితే లీటర్‌కు రూ.15 చొప్పున సరఫరా చేయగా వేసవిలో రూ.20కి పెంచి విక్రయించారు. పట్టణ ప్రాంతాల్లో ప్రతి వార్డుకు, ప్రతి డివిజన్‌కు పదుల సంఖ్యలో ఆర్వో ప్లాంట్‌లు పుట్టుకొచ్చి నీటి వ్యాపారం జరుపుతున్నారు. చాలా చోట్ల అనుమతి లేకుండానే నీటిని విక్రయిస్తున్నారు. నీటి శుద్ధి పేరిట వ్యాపారం చేస్తున్నటువంటి వారిపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని అంటున్నారు జనం. ఆర్వో (రివర్స్ అస్మసిస్) ప్లాంట్ల నిర్వాహకులు నిబంధనలు పాటించకుండా శుద్ధ నీటిపేరుతో మోసం చేస్తున్నారు. మైక్రో బయాలజీ, కెమిస్ట్రీ అర్హతకలిగిన వారిని టెక్నీషియన్‌గా నియమించాలి. పీహెచ్ (పొటెన్షియల్ ఆఫ్ హైడ్రోజన్) స్థాయి పదికంటే తగ్గకుండా చూడడంతో పాటు క్యాల్షియం, మెగ్నీషియం ఎంత మోతాదులో ఉందో గమనించా




లి. శుద్ధి చేసిన నీటిలో టీడీఎస్ (టోటల్ డిజాల్వ్ సాలిడ్స్) స్థాయి గరిష్టంగా లీటర్‌కు 500 మిల్లీ గ్రాములలోపు ఉండాలి. టీడీఎస్ సమతుల్యత పాటించకుండా నిర్దేశిత స్థాయిలో నీటిశుద్ధి చేయకుండానే నీటిని అమ్ముతున్నారు. తాగునీటిలో టీడీఎస్‌లో లెడ్, ఫ్లోరిన్, నైట్రేట్, క్లోరైడ్ వంటివి స్థాయి ఎక్కువగా ఉంటే దీర్ఘకాలంలో కాలేయం, జీర్ణకోశ, నరాల సంబంధిత వ్యాధులు వచ్చేప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. గత 70 సంవత్సరాల్లో ప్రపంచ జనాభా మూడు రెట్లు పెరగగా, నీటి వాడకం ఆరు రెట్లు పెరిగింది. ప్రైవేటు కంపెనీలు అత్యధిక లాభాలకు నీటిని అమ్మడం అంటే అది మానవ జీవనానికి ఇబ్బందే. 75శాతం వరకు నీటి వ్యాపారం కొన్ని యూరోపియన్ దేశాలు, అమెరికా బహుళ జాతి కంపెనీల అదుపులో ఉంది. ఈ కంపెనీలు వివిధ దేశాల ప్రభుత్వాలపై నీటిని, నీటి నిర్వహణను ప్రైవేట్ పరం చేయాలని ఒత్తిడి తీసుకువచ్చి విజయం సాధించాయి. 2002లో భారత ప్రభుత్వం జాతీయ జల విధానాన్ని అమల్లోకి తెచ్చింది. జల విధానం రాకముందే భారత దేశంలో 1990లో జలవనరుల ప్రైవేటీకరణ ప్రారంభమైంది. ఇదే సంవత్సరం పార్లే కంపెనీ మన దేశంలో బిస్లరీ పేరుతో వాటర్ బాటిల్స్‌ను ప్రవేశపెట్టింది. ప్రస్తుతం మనదేశంలో సుమారు 3000 వరకు అనుమతి పొందిన ,12 వేలవరకు అనుమతి పొందని వాటర్ బాటిల్ కంపెనీలు ఉన్నాయని అంచనా ఉంది. ఇవేకాక పెప్సీ, కోకోకోల వంటి బహుళ జాతి కంపెనీలు బ్రాండ్లతో నీటి వ్యాపారం చేస్తున్నారు. 2022 సంవత్సరంలో రూ.43,663 కోట్ల నీటి వ్యాపారం జరగగా, 2024 నాటికి రూ.50వేల కోట్లకు పైగా నీటివ్యాపారం జరుగుతుందని అంచనాఉంది. ప్రకృతి సహజమైన నీరు సకల ప్రాణులకు ఏ విధంగా లభిస్తుందో, వాటర్ ప్లాంట్ ద్వారా కూడా సహజ సిద్ధమైన వాటర్ మాదిరిగా లభించేలా ఆర్వో ప్లాంట్ల పైన అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలి. వాటర్ ప్లాంట్ ద్వారా తాగునీటిని అధికరేట్లకు సరఫరా చేస్తున్నటువంటి వారిపై ఫిర్యాదు చేస్తే తగిన చర్యలు తీసుకున్నప్పుడే శుద్ధమైన నీటిని ప్రజలకు అందించగలుగుతాం. పాలకులు కూడా గ్రామ, పట్టణ ప్రాంతాలలో తాగునీటి సమస్యను అధిగమించడానికి ఉచితంగా మంచినీటిని సరఫరా చేసేందుకు ఉచితంగా సరఫరా చేసే మినరల్ వాటర్‌ప్లాంట్లను ఏర్పాటు చేయాలి. నల్లాల ద్వారా విడుదల చేసేటువంటి నీటిని శుద్ధిచేసి ప్రతి ఇంటికి సరఫరా చేయాలి. అధికంగా మొక్కలు పెంచుతూ, పర్యావరణాన్ని కాపాడుకున్నప్పుడు మాత్రమే నీటికాలుష్యం తగ్గి, శుద్ధ మైన నీరు ప్రజలకు అందుతుంది. •

# కార్మికుల హక్కుల విజయం మేడే

**వీరబోయిన రామాంజనేయులు యాదవ్**

శ్రామికులు శ్రమ దోపిడీకి చరమగీతం పాడి, కార్మికులు తమ హక్కుల కోసం చేసిన సుదీర్ఘ, నిరంతర పోరాటాల త్యాగాల విజయం ఈ మేడే. శతాబ్దాల తరబడి అణచివేతకు గురైన శ్రామికవర్గం 20 గంటల పని భారం విముక్తి నుండి 8గంటల పనిదినాలు సాధించి తమ హక్కులు సాధించుకున్న విజయాల సందర్భంగా ప్రపంచ కార్మిక లోకం మొత్తం మే 1వ తేదీని ప్రపంచ కార్మిక దినోత్సవంగా జరుపుకుంటుంది. 19వ శతాబ్దంలో పారిశ్రామిక విప్లవం కారణంగా అమెరికా, ఐరోపా దేశాల్లో అనేక పెద్ద పరిశ్రమలు స్థాపించబడ్డాయి. దీంతో పెట్టుబడిదారులు, కార్మికులు రెండు వర్గాలుగా ఏర్పడ్డాయి. 'ప్రపంచ కార్మికులారా ఏకంకండి.. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప' అని కార్ల్‌మార్క్స్ ఇచ్చిన నినాదం యావత్ ప్రపంచం మొత్తం కార్మికులను ఉత్తేజపరిచి పోరాటాన్ని మరింత ముందుకు నడిపించింది. అమెరికా చికాగో నగరం, హేమార్కెట్ స్క్వేర్లో 1886 మే 1న పెద్దఎత్తున కార్మికులు సమ్మె చేపట్టి పని గంటలు 20నుండి 8 గంటలకు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆగ్రహించిన పెట్టుబడిదారులు, పోలీసులతో కలిసి మే 4న కార్మికులపై కాల్పులు జరపగా కార్మికులు కొందరు ప్రాణాలు వదిలారు. దీనితో ప్రపంచ కార్మికులు మొత్తం ఉద్యమించారు. 1889 పారిస్లో జరిగిన రెండవ అంతర్జాతీయ సమావేశంలో హే మార్కెట్ అల్లర్లలో ప్రాణాలు కోల్పోయిన కార్మికులకు గుర్తుగా 'అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా' గుర్తించారు. చికాగోలో హే మార్కెట్ స్క్వేర్లో కార్మికుల స్మారక చిహ్నం ఏర్పాటు చేశారు. భారత దేశంలో 1923 మే 1 మద్రాస్లో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం జరిపారు. భారతదేశంలో కార్మికుల హక్కులను పరిరక్షించడానికి అనేక చట్టాలు వచ్చాయి అవి: కనీస వేతన చట్టం (1948), వేతనాల చెల్లింపుల చట్టం (1936), పారిశ్రామిక వివాదాల చట్టం (1947), కార్మిక సంఘాల చట్టం (1926), పారిశ్రామిక ఉపాధి చట్టం (1946), వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలన చట్టం (1976), బాల కార్మిక నిరోధక చట్టం (1996), మెటర్నిటీ బెనిఫిట్ చట్టం (1961), కార్మాగారాల చట్టం (1948), ప్లాంటేషన్ కార్మికుల చట్టం (1951), గనుల చట్టం (1951), బోనస్ చెల్లింపుల చట్టం (1965), అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టం (1979), మోటార్ రవాణా కార్మిక చట్టం (1961). భారత రాజ్యాంగంలోని నాలుగో భాగంలో ఉన్న ఆదేశిక సూత్రాలు/ నిర్దేశిక నియమాల్లో కార్మికుల సంక్షేమం గురించి




చి పేర్కొన్నారు. ఆర్టికల్ 39 (డి) స్త్రీ పురుషులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి. ఆర్టికల్ 39 (ఇ) కార్మికులు వారి శారీరక దారుఢ్యానికి మించి పని చేయకుండా చూడాలి. ఆర్టికల్ 42 కార్మికులకు పని ప్రదేశాలలో గౌరవప్రదమైన వాతావరణాన్ని కల్పించాలి. భారత దేశంలో ముఖ్యంగా 12 ట్రేడ్ యూనియన్లు కేంద్ర ప్రభుత్వంచే గుర్తించబడ్డాయి. బి.ఎం. ఎస్., ఐ.ఎన్.టి.యు.సి., ఎ.ఐ.టి.యు.సి, హెచ్.ఎం.ఎస్. సి.ఐ.టి.యు.సి, ఎ.ఐ.యు.టి.యు.ఎ.సి., టి.యు.సి.సి., యస్.ఇ.వి.ఎ., ఎ.ఐ.సి.సి.టి.యు., ఎల్.పి.ఎఫ్., యు.టి.యు.సి., ఎన్.ఎఫ్.ఐటి.యు., వీటితో పాటు రైల్వే కార్మిక సంఘాలు, బ్యాంకు ఉద్యోగుల సంఘాలు, పారిశ్రామిక కార్మిక సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు పని చేస్తున్నాయి. కార్మికులకు అనారోగ్యం, ప్రసూతి, ఉద్యోగం కారణంగా గాయపడిన సందర్భాలలో కొన్ని కొన్ని ప్రయోజనాలను అందించడానికి రూపొందించబడిన చట్టం. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లు భారత దేశంలోని కార్మిక చట్టాలను ఏకీకృతం చేయడానికి క్రమబద్ధీకరించడానికి ఉద్దేశించబడ్డాయి. ఇవి కార్మికుల, యాజమాన్యాల మధ్య సంబంధాలను నియంత్రిస్తాయి. ఈకోడ్లు కార్మికులపై వివిధ రకాల ప్రభావం చూపుతాయి. కొన్ని అనుకూలమైనవిగా, మరికొన్ని ప్రతికూలమైనవిగా ప్రభావం చూపుతాయి. 29 పాత కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్లనుప్రవేశ పెట్టడం జరిగింది. అవి వేతనాల కోడ్ (2019), పారిశ్రామిక సంబంధాల కోడ్(2020), సామాజిక భద్రత కోడ్(2020), వృత్తి పరమైన భద్రత, ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ (2020). ఈ కోడ్లు కార్మిక చట్టాలను సరలీకృతం చేయడం ద్వారా వ్యాపారం సులభతరం చేయడమే కాకుండా, కార్మిక హక్కులను కూడా పరిరక్షిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. అయితే కొన్ని కార్మిక సంఘాలు ఈకోడ్లలోని కొన్ని నిబంధనలు కార్మికులకు వ్యతిరేకంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్రప్రభుత్వం కార్మికుల కోసంవారి సామాజిక భద్రత, ఆరోగ్యం, విద్య, నైపుణ్యాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ ద్వారా ప్రవేశపెట్టింది. అవి ప్రధాన మంత్రి శ్రమ యోగిమాన్ ధన్ యోజన పథకం, నేషనల్ పెన్షన్ స్కీం ఫర్ ట్రేడర్స్ సెల్ఫ్ ఎంప్లాయిడ్ పర్సన్స్, ఎంప్లాయిడ్ పెన్షన్స్ స్కీం, అటల్ బీమ్ వ్యక్తి కళ్యాణ్ యోజన, ఈశ్రామ్ పోర్టల్, ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్., ఆయుష్మాన్ భారత్, గరీబ్ కళ్యాణ్ రోజ్ గార్ అభియాన్. కార్మికుల సంక్షేమం, ఉపాధి కల్పన కోసం రికార్డ్‌స్థాయిలో 32,646 కోట్లు కేటాయించబడ్డాయి. వీటిని గిరి కార్మికులకు సామాజిక భద్రత కల్పించడం, పట్టణ కార్మికుల కోసం జీవనోపాధిని మెరుగుపరచడం కోసం ఉపయోగించారు. ఈ మే డే సందర్భంగా కార్మికుల తరపున వారి హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేద్దాం, పోరాడుదాం, వారి త్యాగాలను స్మరించుకుందాం. పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటునందిద్దాం. •

1-5Pg5exHNWMJQE.qxd:1-5Pg5exHNWMJQE.qxd 1/1/02 5:48 AM Page 1





## భాక్రా మిగులునీటిని మాకిచ్చేయండి

### పంజాబ్‌కు హర్యానా సర్కారు విజ్ఞప్తి

**చండీఘర్, ఏప్రిల్ 30:** పంజాబ్‌వద్ద భాక్రా రిజర్వాయర్‌లో అదనంగా మిగిలిపోయిన తాగునీరు తమకు ఇవ్వాలని హర్యానా అభ్యర్థిస్తోంది. లేకపోతే ఆ నీరు పాకిస్థాన్‌కు వెళ్లడం మినహా ప్రయోజనం ఉండదని వెల్లడించింది. భారత్ సింధూజలాల ఒప్పందం నిలిపివేత క్రమంలో హర్యానా సిఎం నాయబ్‌సింగ్ సైనీ కీలకప్రకటనచేసారు. సింధుజలాల ఒప్పందంపరిధిలోని అతిపెద్ద ఆనకట్టల్లో భాక్రా ఒకటి. జూన్‌నాటికి భాక్రానంగల్ ఆనకట్టను ఖాళీ చేయడం అవసరం. అప్పుడే వర్షాకాలంలో నదీజలాలు నిల్వచేసుకోవచ్చు. రిజర్వాయరులో నీరులేకపోతే అదనపు జలాలు హరి-కె-పట్టాన్‌నుంచి పాకిస్థాన్‌లోకి వెళ్లిపోతాయని, అటు పంజాబ్ ఇటు హర్యానాకు ఎలాంటి మేలు జరగదని నాయ్‌సింగ్ చెప్పారు. ఢిల్లీలో ఆమ్ ఆద్మీపార్టీ అధికారంలో ఉన్నరోజులన్నీ నీటి విడుదలకు పంజాబ్ ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరాలులేవు. ప్రస్తుతం అక్కడ ఆప్‌ప్రభుత్వం లేదు. అలాంటి సమయంలో ఢిల్లీప్రజలను శిక్షించేలా అలాంటిప్రకటనలు ఎందుకుచేస్తున్నారు. అసలు హర్యానాకు రావాల్సిన వాటా జలాలే అందుబాటులోకి రాలేదు. గతనెల భాక్రాబేస్‌మేనేజ్‌మెంట్‌బోర్డు విడుదలచేసిన నీటిలో పంజాబ్, రాజస్థాన్, ఢిల్లీకి పోగా హరియానాకు మిగిలింది కేవలం 6800 క్యూసెక్కులుమాత్రమే ఉంది. ఇక న్యాయంగా హర్యానాకు వాటా ఇచ్చినా అది భాక్రా ప్రాజెక్టులో నిల్వ ఉండే నీటిలో 0.0001శాతంతో సమానం అని నాయబ్‌సింగ్ అన్నారు.

### మోస్ట్‌వాంటెడ్ హాఫీజ్ సయీద్‌కు

# పాక్ పటిష్టభద్రత!





**లాహోర్, ఏప్రిల్ 30:** జమ్ము కశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతం పెహల్‌గామ్ ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్‌కు చెందిన నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా టాప్ కమాండర్ హాఫీజ్ సయీద్ హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దాడికి పాల్పడింది తామే అని 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్)' ప్రకటించినప్పటికీ.. దీని వెనుక హాఫీజ్ హస్తం ఉందని ఇప్పటికే పలు కథనాలు వెలుగులోకి వచ్చాయి. అయితే, ఈ కరుడు గట్టిన ఉగ్రవాదికి పాకిస్థాన్ ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతను కల్పిస్తుండటం గమనార్హం. హాఫీజ్ మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది అయినప్పటికీ రహస్య ప్రదేశంలో కాకుండా లాహోం లోని జోరమ్ తౌమ్ అనే అత్యంత రద్దీ ప్రాంతంలో తన ఫ్యామిలీతో కలిసి నివాసం ఉంటున్నాడు. అతడికి పాక్ ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతను కల్పిస్తుండటం గమనార్హం. హాఫీజ్ నివాసం వద్ద పాక్ ప్రభుత్వానికి చెందిన సెక్యూరిటీ సిబ్బంది నిరంతరం భద్రత కల్పిస్తున్నట్లు నిఘా సంస్థలు గుర్తించాయి. ఇందుకు సంబంధించిన ఉపగ్రహ చిత్రాలు కూడా ప్రస్తుతం బయటకు వచ్చాయి. హాఫీజ్ ఇంటి వద్ద 24 గంటలూ ప్రభుత్వం భద్రత కల్పిస్తున్నట్లు సమాచారం. అతని ఇంటి వద్ద పార్క్, మసీదు, మదర్సాలు కూడా ఉన్నట్లు ఉపగ్రహ చిత్రాల ద్వారా తెలుస్తోంది. భవనం కింద ఓ బంకర్ కూడా ఉందని నిఘా సంస్థలు పసిగట్టాయి. అయితే పాక్ ప్రభుత్వం మాత్రం హాఫీజ్ జైల్లో ఉన్నాడంటూ బుకాయిస్తుండటం ఆందోళన కలిగించే విషయం. ఉగ్ర సంస్థకు నిధులు సమకూర్చిన కేసులో అతడికి 31 ఏళ్ల జైలు శిక్ష పడిందని, అతడు జైల్లోనే ఉన్నాడని వాదిస్తోంది. కానీ, హాఫీజ్ మాత్రం చాలా ఏళ్లుగా బహిరంగంగా ప్రజల మధ్యలోనే స్వేచ్ఛగా తిరుగుతున్నట్లు నిఘా సంస్థలు చెపుతున్నాయి. లష్కరే తోయిబాకు అనుబంధంగా ఉండే కరుడుగట్టిన ఉగ్రవాదుల బృందం ఈనెల 22న బైసరాన్‌లో నిర్దాక్షిణ్యంగా 26 మంది అమాయకులను పొట్టనపెట్టుకున్న విషయం తెలిసిందే. నిఘా వర్గాల సమాచారం ప్రకారం ఆ బృందంలో ప్రధానంగా విదేశీ ఉగ్రవాదులు ఉంటారు. ఆ ఉగ్రవాదులకు స్థానిక ఉగ్రవాదులతోపాటు కశ్మీర్‌లో మద్దతుదారులు కొందరు సహకరించినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పాకిస్థాన్ ప్రభుత్వ మద్దతుతో హాఫీజ్ సయీద్, అతడి ముఖ్య అనుచరులు ఈ ఉగ్రమూకలకు నేరుగా సాయపడి ఉండవచ్చని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. ముంబైలో 26/11 దాడికి కారకుడైన హాఫీజ్ సయీద్ ఈ దాడిలో పాల్గొన్న టెరరిస్టులకు కూడా అన్ని రకాలుగా సహాయసహకారాలు అందించి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉగ్రదాడికి పాల్పడిన బృందం చాలాకాలంగా కశ్మీర్ లోయలో క్రియాశీలకంగా ఉన్నట్టు నిఘా వర్గాలు చెబుతున్నాయి. గత ఏడాది సోనామార్గ్, బూతాపత్రీ, గందేర్బల్ దాడుల్లో ఈ బృందమే పాలుపంచుకున్నట్లు తెలిసింది. గత అక్టోబర్‌లో బూతాపత్రిలో జరిగిన దాడిలో ఇద్దరు ఆర్మీ జవాన్లు సహా మొత్తం నలుగురు మృతి చెందారు. అదే నెలలో సోనామార్గ్ టెన్నెల్ కార్మికులను టార్గెట్ చేస్తూ జరిగిన దాడిలో ఆరుగురు కార్మికులతో పాటు ఓ డాక్టర్ మరణించారు. ఇక సయీద్‌ను భారత్ మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్‌గా ప్రకటించింది. ఐక్యరాజ్య సమితి కూడా అతడిని అంతర్జా తీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. అతడి తలపై అమెరికా 10 మిలియన్ డాలర్ల రివార్డ్ ప్రకటించింది.



## వారంరోజులుగా సరిహద్దుల్లో పాక్ కవ్వింపు కాల్పులు

### తిప్పికొడుతున్న భారత్ బలగాలు

**శ్రీనగర్, ఏప్రిల్ 30:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్, భారత్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో సంయవనం పాటించాల్సిన పాకిస్థాన్ సరిహద్దులో వక్రబుద్ధిని ప్రదర్శిస్తోంది. నియంత్రణ రేఖ వద్ద దుశ్చర్యకు పాల్పడుతోంది. గత ఐదు రోజులపాటు సరిహద్దులోకాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన దాయాది దేశం తాజాగా బుధవారం 6వ రోజు కూడా భారత సైన్యంపై కాల్పులకు తెగబడింది. దీంతో పాక్‌భారత్ సరిహద్దులో రెండు దేశాల మధ్య ఏం జరుగుతోందో అన్న భయాందోళనలు నెలకొన్నాయి. గతఅర్ధరాత్రి జమ్ముకశ్మీర్‌లోని నాలుగు సరిహద్దు జిల్లాల్లో పలు సెక్టార్లలో భారత సైన్యం పైకి కాల్పులు జరిపింది. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఉన్న పరగ్వాల్ సెక్టార్‌తో పాటు రాజౌరీ జిల్లాలోని సుందర్‌బనీ, నౌషెరా, అఖ్నూర్ సెక్టార్లలో పాక్ సైన్యం కాల్పులు జరిపినట్లు సైనిక వర్గాలు తెలిపాయి. అయితే భారత సైన్యాన్ని లక్ష్యంగా చేసుకొని పాకిస్థాన్ కాల్పులకు పాల్పడినట్లుగా పేర్కొన్నాయి. అటూ బారాముల్లా, కుప్వారా జిల్లాల్లోనూ కవ్వింపు చర్యలకు దిగినట్లుగా తెలుస్తోంది. శత్రువుల దాడికి మన బలగాలు సమర్థమంతంగా తిప్పికొట్టాయని సైనిక వర్గాలు తెలిపాయి. ఏప్రిల్ 24 అర్ధరాత్రి నుంచి వరుసగా ప్రతిరోజూ పాక్ సైన్యం భారత దళాలపై ఎల్ఓసీ వెంబడి కాల్పులు జరుపుతున్నాయి. దీటుగా భారత్ ఆర్మీ బదులిస్తోంది. బుధవారం అర్ధరాత్రి అనేక రౌండ్ల కాల్పులు జరిగినట్లు శబ్దాలు వినిపించాయని పరగ్వాల్ స్థానికులు చెబుతున్నారు. దాదాపు 1012 రౌండ్ల కాల్పులు జరిగాయని, అందుకు భారత సైన్యం ప్రతీకారం తీర్చుకుందని పరగ్వాల్ నివాసి అంకుర్ సింగ్ తెలిపారు. అయితే దాదాపు 78 సంవత్సరాల తర్వాత ఈ రకమైన కాల్పుల విరమణ ఉల్లంఘన జరగడం చూశామని తెలిపారు. ప్రస్తుతం మేం హై అలర్ట్‌లో ఉన్నామని తెలిపారు.

## మాదేశంపై సైనిక చర్యకు భారత్ కుట్రలు

### పాక్ మంత్రి అతవుల్లా తరార్



**ఇస్లామాబాద్, ఏప్రిల్ 30:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ పాక్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ఇప్పటికే సింధూ జలాలను నిలిపివేసిన మోడీ సర్కారు ఏ క్షణమైనా ఉగ్రమూకలకు సహకరించిన వారికి బుద్ధిచెప్పాలని భావిస్తోంది. మరోవైపు ఉగ్రవాదాన్ని అణచివేసే విషయంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని ప్రధాని నరేంద్రమోడీ ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే పాకిస్థాన్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. రానున్న 24 గంటల్లో తమ దేశంపై భారత్ సైనిక చర్య చేపట్టేందుకు ప్రణాళికలు రచిస్తోందని పాకిస్థాన్ సమాచార మంత్రి అతవుల్లా తరార్ పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ సైనిక చర్య తీసుకునేందుకు భారత్ ప్రణాళికలు రచిస్తోంది. అందుకు కచ్చితమైన నిఘా సమాచారం మా దగ్గరఉంది. రానున్న 24నుంచి 36 గంటల్లో సైనిక చర్యలు తీసుకుంటుంది. మేంకుడా ఉగ్రవాద బాధితు లమే. బాధ్యతయుతమై దేశంగా పహల్గాం దాడికి సంబంధించి వాస్తవాలను తెలుసుకునేందుకు తటస్థ, పారదర్శక, స్వతంత్ర దర్యాప్తునకు సహకరిస్తామని ఇప్ప టికే చెప్పాం. అయినా సరే మా దేశంపై భారత్ సైనిక చర్యకు సిద్ధమవుతోంది. ఒకవేళ దాడికి పాల్పడితే ప్రతి చర్య తీవ్రంగా ఉంటుంది. దానికి భారత్ పూర్తి బాధ్యత వహిస్తుంది అని తరార్ వ్యాఖ్యలు చేశారు.

పహల్గామ్ ఉగ్రదాడి త్వరాత భారత్‌పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను తీవ్రతరంచేయవద్దని అమెరికా పిలుపు నిచ్చింది. కశ్మీర్ పరిస్థితులపై మాట్లాడేందుకు అమెరికా, భారత్‌పాక్ రెండు దేశాలను సంప్రదిస్తున్నట్లు అమెరికా విదేశాంగ ప్రతినిధి టామీ బ్రూస్ తెలిపారు. వచ్చే రెండు రోజుల్లో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత్, పాకిస్థాన్‌కు సంబంధించిన విదేశాంగ మంత్రులతో మాట్లాడతారని తెలిపారు. ప్రస్తుతం పరిణామాలను ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉన్నామని అన్నారు.

మరోవైపు యూకే ప్రభుత్వం కూడా భారత్, పాకిస్థాన్ ప్రశాంతంగా ఉండి, రెండు దేశాల చర్చల ద్వారా ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని పిలుపునిచ్చింది. పహల్గాంలో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో భారత్, పాక్ మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. ఈ క్రమంలోనే పలు కీలకనిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడం, పాక్ పౌరులు భారత్‌ను విడిచి వెళ్లాలని గడువు విధించడం వంటి చేసింది. ఈ చర్యలతో పాకిస్థాన్ అక్కసు వెళ్లగక్కింది. సిమ్లా ఒప్పందంతో పాటు మిగిలిన ద్వైపాక్షిక ఒప్పందాలను పక్కనబెడుతున్నట్లు ప్రకటించింది. తమ గగనతలంలో భారత్‌కు చెందిన విమానాలకు అను మతిని నిలిపేస్తున్నట్లు వెల్లడించింది.



## ప్రపంచ ఆధ్యాత్మిక చార్‌ధామ్ యాత్ర ప్రారంభం

**డెహ్రాడూన్, ఏప్రిల్ 30:** ప్రఖ్యాత ఆధ్యాత్మిక యాత్ర చార్ ధామ్ ప్రారంభమైంది. అక్షయ తృతీయను పురస్కరించుకొని గంగోత్రి, యమునోత్రి ధామ్‌ల తలుపులు తెరవడం వల్ల చార్ ధామ్ యాత్ర అధికారికంగా ప్రారంభించినట్లయింది. గంగోత్రి ధామ్ తలుపులు ఉదయం 10:30 గంటలు తెరుచుకోగా, యమునోత్రి ధామ్ తలుపులు ఉదయం 11:55 గంటలకు పూజారులు ఓపెన్ చేశారు. అనంతరం రెండు పుణ్యక్షేత్రాల్లో పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. యాత్రను పురస్కరించుకొని రెండు ఆలయాలను పూల దండలతో అలంకరించారు. యమునా దేవి శీతాకాల నివాసం ఖర్సాలి నుంచి పల్లకీని యమునోత్రి ధామ్‌కు తీసుకొచ్చారు. యమున మాతా పల్లకీ ఉదయం 8.30 గంటలకు చేరుకునున్నది. పూజ కార్యక్రమాల అనంతరం 11.55 గంటలకు ఆలయ తలుపులు తెరుచుకున్నాయి. అంతకుముందు పల్లకీ భైరవ ఆలయం నుంచి గంగాదేవీ పల్లకీ ఉదయం 8:30 గంటలకు గంగోత్రికి వచ్చింది. పూజ కార్యక్రమాల తర్వాత ఉదయం 10:30 గంటలకు వేద మంత్రాల నడుమ ఆలయ తలుపులు తెరిచారు. ఉత్తరాఖండ్‌లోని నాలుగు ప్రముఖ ఆలయాలైన గంగోత్రి, యమునోత్రి ఆలయాలు బుధవారం తెరుచుకున్నాయి.

ఇక కేదార్‌నాథ్ ఆలయం మే 2న, బద్రీనాథ్ ఆలయం మే 4న తెరుచుకోనున్నాయి. శీతాకాలం సందర్భంగా ఆరు నెలల పాటు ఆలయాల తలుపులు మూసివేశారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఈసారి చార్‌ధామ్ యాత్ర కోసం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. భారత్ నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా ప్రతి సంవత్సరం భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. భక్తుల ప్రయాణం, దర్శనం సజావుగా, సురక్షితంగా సాగేలా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. భక్తుల యాత్ర సజావుగా జరిగేందుకు వివిధ ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలను అమర్చారు. అంతేకాకుండా ట్రాఫిక్‌ను నిర్మూలించేందుకు డ్రోన్లు కూడా ఉపయోగిస్తున్నారు. ఈ ప్రాంతాన్ని జోన్లు, సెక్టార్లుగా విభజించి భారీగా పోలీసు బలగాలను మోహరించినట్లు అధికారులు తెలిపారు. భక్తులకు సాయం చేసేందుకు అదనంగా ఐదు పర్యటక పోలీసు కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు.

## కోల్‌కతా హోటల్‌లో భారీ అగ్నిప్రమాదం

### 14 మంది మృతి, పలువురికి గాయాలు

**కోల్‌కతా, ఏప్రిల్ 30:** బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఓ హోటల్‌లో మంగళవారం రాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో 14మంది మృతి చెందినట్లు ఓ సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. మరికొంత మందిని రెస్క్యూ బృందాలు రక్షించినట్లు పేర్కొన్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, ఫల్పట్టి మచ్చువ అనే ప్రాంతంలో ఉన్న రితురాజ్ హోటల్‌లో మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో అగ్నిప్రమాదం సంభవిం చింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే 10 అగ్నిమాపక యంత్రాలు ఘటనాస్థలికి చేరి 8 గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. అనేక మంది రక్షించారు. ఈ ఘటనలో దాదాపు 14మరణిం చగా, 13మంది గాయపడ్డారు. మృతుల్లో హోటల్ సిబ్బంది, మహిళ, ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు సమా చారం. సహాయక చర్యలు ఇంకా కొనసాగు తున్నాయని కోల్‌కతా పోలీసు కమిషనర్ మనోజ్ కుమార్ వర్మ తెలిపారు.

## భారత్‌లో ఐస్‌క్రీమ్‌లు అమ్ముకుంటున్న పాక్‌మాజీ ఎంపి

**ఫతేబాద్(హర్యానా), ఏప్రిల్ 30:** పాకిస్థాన్ మాజీ ఎంపీ ప్రస్తుతం భారత్‌లో ఐస్‌క్రీములు అమ్ముకుంటున్నారు. పాక్ మాజీప్రధాని బెనజీర్ భుట్టో ప్రభుత్వ హయాంలో ఎంపీగా ఉన్న దివాయా రామ్, హరియాణాలోని ఫతేబాద్‌లో ఐస్‌క్రీమ్ వ్యాపారం చేసుకుంటున్నారు. 25ఏళ్ల క్రితం భారత్‌కు వచ్చిన ఆయన ఇక్కడే స్థిరపడిపోయారు. తాజాగా భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో వీసాలు రద్దు చేయగా ఈయన వ్యవహారం ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. పాకిస్థాన్‌కు చెందిన దివాయా రామ్ 1989లో మైనార్టీల రిజర్వ్ స్థానంలో ఎంపీగా ఎన్నికయ్యారు. అయితే, పార్లమెంట్ సభ్యులుగా ఉన్నా ఆయన కుటుంబంపై దాడులు మాత్రం ఆగలేదు. ఒకసారి దివాయా రామ్ కూతురిని కిడ్నాప్ చేసినా, ఆయన ఏం చేయలేకపోయారు. దీంతో ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, ఎంపీ పదవికి రాజీనామా చేసి కుటుంబంతో సహా భారత్‌కు వచ్చేశారు. భార్య రాజో రాణి, 8మంది కుమారులు, ఇద్దరు కూతుళ్లు సహా 13 మంది వచ్చారు. ఆ తర్వాత ఒక కుమార్తె జన్మించగా, ప్రస్తుతం వీరి కుటుంబ సభ్యుల సంఖ్య 30కి చేరింది. తొలుత నెల రోజుల టూరిస్ట్ వీసాతోవచ్చిన ఆయన, తర్వాత ప్రతి ఏడాది రెన్యూవల్ చేసుకుంటూ వస్తున్నారు. అనంతరం ఐదేళ్లకు ఆయన వీసాను 2018 వరకు పొడిగించారు. 2018 వరకు వీసాతో ఉన్న దివాయా రామ్ కుటుంబం శరణార్థిగా భారత్‌లోనే ఉంటున్నారు. అనంతరం 2018లో వీసా గడువు పెంపునకు దరఖాస్తు చేసుకున్నారు. ఆ తర్వాత తన వీసాగడువు పెంచడానికి స్థానిక నేతలతో పాటు అందరిచూట్టూ తిరిగారు. భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకుని ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం వీరి దరఖాస్తులు పరిశీలనలో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. బిజెపి నేతలనుకలిసి రామ్ ఈ నేపథ్యంలోనే పౌరసత్వం కోసం దివాయా రామ్ బీజేపీ అధ్యక్షుడు మోహన్‌లాల్ బరోలిని కలిశారు. తన కుటుంబం పాకిస్థాన్ తిరిగి వెళ్లేందుకు సిద్ధంగా లేదని పౌరసత్వం ఇప్పించేందుకు సాయం చేయాలని కోరారు. అక్కడికి వెళ్తే తన కుటుంబాన్ని అక్కడి ముస్లింలు వేధిస్తారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వాణిజ్య ఒప్పందం దిశగా భారత్ యుఎస్ చర్చలు

**వాషింగ్టన్, ఏప్రిల్ 30:** యూఎస్, భారత్ మధ్య వాణిజ్య సుంకాలపై చర్చలు చాలా బాగా జరుగుతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. త్వరలో భారత్‌తో వాణిజ్య ఒప్పందం జరిగే అవకాశం ఉందన్నారు. వైట్‌హౌస్ వద్ద విలేకరులతో సమావేశంలో సుంకాలు, భారత్ అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం గురించి ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు భారత్‌తో సుంకాల చర్చలు బాగా జరుగుతున్నాయి. ఇండియాతో వాణిజ్య ఒప్పందం ఉంటుందని భావిస్తున్నాను. భారత ప్రధాని నరేంద్ర మోడీ మూడు వారాల క్రితం అమెరికాకు వచ్చారు. ఆ సమయంలో సుంకాలపై ఒక ఒప్పందం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఏమి జరుగుతుందో చూద్దాం అని ట్రంప్ వ్యాఖ్యానించారు. మరోవైపు, భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందంపై అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ స్పందించారు. ఇరుదేశాల మధ్య టారిఫ్ చర్చల్లో పురోగతి కనిపిస్తోందని తెలిపారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి కుదుర్చుకోవడానికి అమెరికా చాలా దగ్గరగా ఉందన్నారు. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత పర్యటనలో ప్రధాని మోడీతో వాణిజ్య చర్చలు జరిగాయని పేర్కొన్నారు. దీనిపై త్వరలో దిల్లీ ఒక ప్రకటన చేసే అవకాశం ఉందన్నారు. ఇతర దేశాలతో పోలిస్తే ఇండియా వంటి సానుకూలమైన దేశాలతో చర్చలు జరపడం సులభమని కొనియాడారు. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్ పర్యటన తర్వాత అమెరికా ఇండియా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం జరిగిన చర్చల్లో గణనీయమైన పురోగతి లభించిందని వాన్స్ కార్యాలయం ప్రకటించింది. చర్చల కోసం నిబంధనలను ఖరారు చేస్తున్నట్లు ప్రకటించింది. ఉమ్మడి ఆర్థిక ప్రాధాన్యతల గురించి మరిన్ని చర్చలకు రోడ్ మ్యాప్‌ను కూడా నిర్దేశించింది. పరస్పర ప్రయోజనకరమైన రీతిలో ద్వైపాక్షిక వాణిజ్యంపై చర్చలు జరుగుతాయని వెల్లడించింది.ఏప్రిల్ ప్రారంభంలో ట్రంప్ పలు దేశాలపై టారిఫ్‌ల మోత మోగించారు. అయితే 90 రోజుల పాటు ఈ సుంకాల అమలుకు అమెరికా బ్రేక్ ఇచ్చింది. ట్రంప్ విధించిన సుంకాలపై చాలా దేశాలు ప్రతీకార చర్యలకు దిగాయి. అయితే, భారత్ మాత్రం ఆచితూచి వ్యవహరించింది. ప్రతీకార సుంకాలకు బదులుగా అగ్రరాజ్యంతో ద్వైపాక్షిక ఒప్పందం కుదుర్చుకోవడంపై దృష్టి పెట్టింది. ఇటీవల ప్రధాని మోడీ అమెరికా పర్యటన సందర్భంగా ఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి అడుగులు పడ్డాయి.

## పాక్‌లో 50 డిగ్రీలకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు



**ఇస్లామాబాద్, ఏప్రిల్ 30:** పొరుగు దేశం పాకిస్థాన్‌లో ఎండలు మండిపోతున్నాయి. ఈ వారం ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో 50 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకోవచ్చని, ఇది ఏప్రిల్ నెలకు సంబంధించి ప్రపంచ రికార్డును బద్దలు కొట్టవచ్చని అంచనాలు వెలువడుతున్నాయి. పాకి స్థాన్ వాతావరణ శాఖ ఇప్పటికే ఏప్రిల్ 26 నుంచి 30 వరకు దేశంలో తీవ్ర వడగాల్పుల పరిస్థితులు నెలకొంటా యని హెచ్చరికలు జారీ చేసింది. గత వారాంతంలోనే పాకిస్థాన్‌లోని మధ్య, దక్షిణ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 48 డిగ్రీల సెల్సియస్‌ను తాకాయి. బుధ, గురువారాల్లో ఇది 49 డిగ్రీల సెల్సియస్‌కు పెరిగే అవకాశం ఉందని ప్రముఖ ఇసిఎండబ్ల్యూఎఫ్ వాతావరణ నమూనా అంచనా వేస్తోంది. అయితే, గత వారాంతపు ఉష్ణోగ్రతలను ఇదే మోడల్ సుమారు 2 నుంచి 3 డిగ్రీలు తక్కువగా అంచనా వేసిందని, అందువల్ల వాస్తవ గరిష్ట ఉష్ణోగ్రత 50 డిగ్రీల మార్కును దాటే అవకాశం ఉందని అంతర్జాతీయ ఆంగ్లపత్రిక ప్రత్యేక కథనం ప్రచురించింది. ప్రజలు అత్యవసర మైతేతప్ప బయటకు రావొద్దని, తగిన జాగ్రత్తలు తీసుకో వాలని పాకిస్థాన్ వాతావరణశాఖ పిఎండి సూచించింది. ఈ తీవ్రమైన వేడి ప్రభావం కేవలం పాకిస్థాన్‌కే పరిమితం కాలేదని తెలుస్తోంది. ఈ వారం పాకిస్థాన్‌తో పాటు భారత్, ఇరాన్, కువైట్, సౌదీఅరేబియా, ఇరాక్, ఖతార్, సుడాన్, యూఏఈ, ఒమన్, దక్షిణసుడాన్, బహ్రె యిన్, మాలి, సెనెగల్, చాద్, ఇథియోపియా, నైగర్, ఎరిత్రియా, నైజీరియా, బుర్కినా ఫాసో సహా మొత్తం 21 దేశాల్లో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీల సెల్సియస్ అంటే 110డిగ్రీల ఫారెన్‌హీట్ కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశంఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## పహల్గాం దాడి సూత్రధారి లష్కరే కమాండర్ ఫరూఖ్



**శ్రీనగర్; ఏప్రిల్ 30:** జమ్ముకశ్మీర్‌లోని పెహల్‌గాంలో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరాన్ వ్యాలీలో ఉగ్రవాదులు నరమేధం సృష్టించిన విషయం తెలిసిందే. టూరిస్ట్‌లే లక్ష్యంగా విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై దర్యాప్తు ముమ్మరంచేసిన ఎన్ఐఎ (జాతీయ దర్యాప్తు సంస్థ)కు కీలక విషయాలు వెల్లడవుతున్నాయి. తాజాగా పెహల్‌గామ్ ఉగ్రదాడి వెనుక లష్కరే తోయిబా కమాండర్ ఫరూక్ అహ్మద్ కీలక పాత్ర పోషించినట్లు ఎన్ఐఏ అనుమానిస్తోంది. పెహల్‌గామ్ దాడి తర్వాత కశ్మీర్ లోయలో భద్రతా బలగాలు ఉగ్రవాదుల కోసం వేట మొదలు పెట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా పలు జిల్లాల్లోని ఉగ్రవాదులు, అనుమానితుల ఇళ్లను బాంబులతో పేల్చేస్తున్నాయి. కుప్వారాలోని ఫరూక్ అహ్మద్ ఇంటిని కూడా భద్రతా దళాలు ఇటీవలే కూల్చేశాయి. అహ్మద్ ప్రస్తుతం పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్నట్లు తెలుస్తోంది.

తన స్లీపర్ సెల్ నెట్‌వర్క్ ద్వారా గత రెండేళ్లుగా కశ్మీర్‌లో పలు ఉగ్రదాడులు నిర్వహించడంలో అహ్మద్ కీలక పాత్ర పోషించినట్లు ఎన్ఐఏ గుర్తించింది. వీటిలో తాజాగా జరిగిన పెహల్‌గామ్ దాడి ఒకటి. ఇక పాకిస్థాన్‌లోని మూడు సెక్టార్ల నుంచి కశ్మీర్‌లోకి ఉగ్రవాదులు చొరబడేందుకు అహ్మద్ సహకరిస్తున్నట్టు ఎన్ఐఏ వర్గాలు తెలిపాయి. ఈ లష్కర్ కమాండర్‌కు లోయలోని పర్వత మార్గాల గురించి విస్తృతమైన పరిజ్ఞానం ఉందని పేర్కొన్నాయి. నిఘా వర్గాల అంచనాల ప్రకారం అహ్మద్ 1990 నుంచి 2016 వరకూ పాక్ – భారత్ మధ్య పలుమార్లు ప్రయాణించినట్లు గుర్తించారు. పెహల్‌గామ్ దాడి తర్వాత ఫరూక్ అహ్మద్ సహాయకులను భద్రతా దళాలు అదుపులోకి తీసుకున్నాయి. గత రెండేళ్లుగా అహ్మద్ పాకిస్థాన్ నుంచి పనిచేస్తూ కశ్మీర్‌లోని తన నెట్‌వర్క్‌ను సంప్రదించడానికి సురక్షిత కమ్యూనికేషన్ యాప్‌లను ఉపయోగిస్తున్నట్లు కూడా నిఘా వర్గాలు తెలిపాయి.

1-5Pg6exHMNWJQE.qxd:1-5Pg6exHMNWJQE.qxd 1/1/02 7:06 AM Page 1



# రాష్ట్రంలో ప్రశాంతంగా పాలిసెట్‌పరీక్ష

## -1,57,482 మందికి 1,39,749మంది హాజరు
## -2 న ప్రాథమిక కీ విడుదల -10న ఫలితాలు

**గుంటూరు విద్య,ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో పట్టణ ప్రాంతాల్లో జరిగినపాలిసెట్ 2025పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు అధికారులు వెల్లడించారు.రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాల్లో వివిధ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన ఈ పరీక్షకు మొత్తం 1,57,485 మందికి గాను 1,39,749 మంది హాజరయ్యారు. 2న ప్రాథమిక కీ విడుదల చేస్తామని,10న నిర్దిష్ట షెడ్యూల్ ప్రకారం ఫలితాలు వెల్లడిస్తామని అధికారులు పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 430పరీక్షా కేంద్రాల్లో ఉదయం 11నుంచి మధ్యాహ్నం 1.00వరకు అన్‌లైన్ పద్దతితో పరీక్ష జరిగింది.94,512మంది బాలురకు గాను 84,961మంది హాజరయ్యారు.62,970మంది బాలికలకు గాను 54,788మంది హాజరయ్యారు.మొత్తంగా రాష్ట్రవ్యాప్త హాజరు 88.74శాతం గా నమోదైంది.అనకాపల్లి,విశాఖపట్నం జిల్లాల విద్యార్థుల హాజరు 94శాతం గా నమోదై రాష్ట్రంలోనే టాప్‌స్థాయిలో నిలిచారు.పరీక్ష ప్రశాంతంగా జరగటానికి సహకరించిన జిల్లా కలెక్టర్లు,పోలీస్ అధికారులకు, వైద్య శాఖాధికారులకు,విద్యుత్,రవాణా,విశ్వవిద్యాలయ ,ఉన్నత విద్యామండలి అధికారులకు,కళాశాల విద్యాధికారులకు,ఆర్టీసీ ఇతరప్రభుత్వ ఏజెన్సీలకు,పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్స్‌కు ఎస్‌బిటిఈటి చైర్మన్,డైరెక్టర్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.జిల్లాల వారీగా పాలిసెట్‌కు హాజరైన విద్యార్థుల సంఖ్య శ్రీకాకుళం 13372మందికి గాను 10216మంది హాజరయ్యారు.విజయనగరం 8,133కి 6,938, పార్వతీపురం మన్యం 1680 కి 1160, విశాఖపట్నం 13,187 కి 12,363, ఏఎస్ఆర్ 2442 కి 1791. అనకాపల్లి 9049కి 8511, కాకినాడ 9558 కి 8845, ఈస్ట్ గోదావరి 5762 కి 5180, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ 4377కి 4026 మంది హాజరయ్యారు. ఏలూరు 4312 కి 3673, వెస్ట్ గోదావరి 7271 కి 6489,

ఎన్టీఆర్ జిల్లా 7661 కి 6803, కృష్ణా 4562 కి 4084, గుంటూరు 4856 కి 4128, పల్నాడు 4074కి 3552, బాపట్ల 2996 కి 2610,ప్రకాశం 4600 కి 3950,ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు 4081 కి 3528 మంది హాజరయ్యారు.తిరుపతి 5299 కి 4640, చిత్తూరు 2214 కి 1808, వైఎస్సార్ కడప 8272 కి 7271.

అన్నమయ్య 4433 కి 3982,అనంతపురం 8910 కి 7908

,శ్రీసత్యసాయి 5332 కి 4724, కర్నూలు 7366 కి 6442, నంద్యాల జిల్లా 5682కి 5123 మంది హాజరైనట్లు అధికారులు వెల్లడించారు.

# ఆర్డీటి సమస్య పరిష్కారానికి కేంద్ర హోం మంత్రిని కలిసిన రాష్ట్ర మంత్రి సత్యకుమార్



**ధర్మవరం రూరల్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఆర్డీటీ సంస్థ ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యువల్ పునరుద్ధరించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేస్తున్న కృషికి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీ సంస్థకు అనుకూలంగా చర్యలు తీసుకుంటోంది. ఎఫ్.సీ.ఆర్.ఏ కోసం ఆర్డీటీ తాజాగా దరఖాస్తు చేసుకుంటే తగినవిధంగా అనుకూలంగా స్పందిస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పినట్లు సత్య కుమార్ తెలిపారు. ఆర్డీటీ సంస్థ ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యువల్ ను పునరుద్ధరించి ఆర్డీటీ సేవలను కొనసాగేలా చూడాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, హోం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ కి గతంలో (12/08/24) లేఖలు రాశారు. అప్పటినుండి ఆర్డీటి సేవల పునరుద్ధరణ కోసం కేంద్ర ప్రభుత్వ పెద్దలతో, అధికారులతో సత్యకుమార్ అనునిత్యం సంప్రదింపులు జరుపుతున్నారు. ఆర్డీటీ సంస్థ డైరెక్టర్ మాంచో ఫెర్రర్ ను గతంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వద్దకు తీసుకెళ్లిన సంగతి ని మంత్రి గుర్తుకు చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో దాదాపు 3891 గ్రామాల్లోని 4.50 లక్షల కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన కల్పించడంతోపాటు , కరువు కారణంగా అల్లాడుతున్న ప్రజలకు ఆర్డిటి సంస్థ ఉచిత గృహాలు నిర్మించడం, స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడం, నీటి వనరుల కోసం చెక్ డ్యాములు నిర్మించడం, అధునాతన సేవలతో వైద్యం అందించడం, పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను ఉచితంగా అందించడం , పర్యావరణ పరిరక్షణా కార్యక్రమాలు నిర్వహించడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతోందని చెప్పారు. ఆర్డీటీ సంస్థ ప్రభుత్వ సహకారంతో ప్రతి ఏటా 5 వేలకు పైగా ఇళ్ళను , స్వచ్ఛభారత్ లో భాగంగా 40,000 మరుగుదొడ్లను పేదల కోసం నిర్మిస్తోందని, అయితే ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యువల్ కాకపోవడంతో ఆర్డీటీ సంస్థ సేవలకు ఆటంకం కలుగుతున్నాయని , దీని కారణంగా పలు సేవా కార్యక్రమాలు రద్దయ్యే ప్రమాదంలో ఉన్నాయని ఆయన చెప్పారు. కుల మతాలు , రాజకీయాలకతీతంగా నిస్వార్థంతో సేవలందిస్తున్న ఆర్ డి టి చేపడుతున్న కార్యక్రమాలకు అంతరాయం లేకుండా చూడాల్సిందిగా మంత్రి కోరారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రులు ఇంటెలిజెన్స్ వర్గాలు పలు స్వచ్ఛంద సేవా సంస్థల విషయంలో అభ్యంతరాలు తెలియజేయడంతో ఆర్డీటీ సంస్థ రెన్యువల్ విషయంలో కూడా సమస్య ఏర్పడిందని, అయితే ఆర్డీటీ సంస్థ కొత్తగా ఎఫ్.సీ.ఆర్.ఏ కు దరఖాస్తు చేసుకుంటే తగినవిధంగా అనుకూలంగా స్పందిస్తామని హామీ ఇచ్చినట్లు మంత్రిగారు తెలిపారు.

## సింహాచలం ప్రమాదంలో ఇంటీరియర్ డిజైనర్ సహా స్నేహితుడు మృతి

**విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త** సింహాచలం అప్పన్న సన్నిధిలో జరిగిన ప్రమాదంలో ఇంటీరియర్ డిజైనర్ పతి దుర్గ స్వామి నాయుడు (32) సహా అతని స్నేహితుడు కుంపట్ల మణికంఠ ఈశ్వర శేషారావు (29) ప్రాణాలు కోల్పోయారు. దీంతో విశాఖ కేజీహెచ్ దగ్గర బంధువుల రోదనలు మిన్నంటాయి. గుండెలు పగిలేలా విలపిస్తున్నారు. ఎంత మంది ఓదార్చినా.. ఎవరి తరం కావడం లేదు. అంతగా కన్నీటి పర్యంతం అవుతున్నారు. చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోయారంటూ బంధువులు రోదిస్తున్నారు. పతి దుర్గ స్వామి నాయుడు గత మూడేళ్లుగా విశాఖలోని సీతమ్మదారలో నివాసం ఉంటున్నాడు. మృతుడు స్వగ్రామం డాక్టర్ బీఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కొర్లపాటివారిపాలెం వాసి. ప్రస్తుతం సీతమ్మదారలో ఇంటీరియర్ డిజైన్ షాపు ఉంది. కుంపట్ల మణికంఠ ఈశ్వర శేషారావు, పత్తి దుర్గా స్వామినాయుడు స్నేహితులు. ఇద్దరూ కలిసి మంగళవారం సింహాచలం సింహాద్రి అప్పన్న చందనోత్సవం కార్యక్రమానికి హాజరయ్యారు. అర్ధరాత్రి కురిసిన వర్షానికి గోడ కూలి ఇద్దరూ కూడా ప్రాణాలు వదిలారు. దీంతో కొర్లపాటివారిపాలెంలో విషాదఛాయలు అలుముకున్నాయి.ఇక మృతుల కుటుంబాలు కేజీహెచ్ దగ్గర ఆందోళన చేపట్టారు. మృతుల కుటుంబాలకు రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేస్తుర్నున్నా. లేదంటే పోస్టుమార్టాన్ని అడ్డుకుంటామని ఆందోళన చేపట్టారు. మృతులు వివరాలు : 1. పత్తి దుర్గా స్వామి నాయుడు (29), మాచవరం, అంబాజీపేట, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా2. కుమ్మపట్ల మణికంఠ ఈశ్వర శేషారావు (28). మాచవరం, అంబాజీపేట, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా3. ఎడ్ల వెంకటరావు (60) అడవివరం, విశా4. పిల్లా మహేశ్ (30), చంద్రమపాలెం, మధురవాడ. విశా5. పిల్లా శైలజ (29) చంద్రమపాలెం, మధురవాడ. విశా 6. పైలా వెంకట రత్నం ఇసుక తోట, విశా7. గుజ్జార మహాలక్ష్మి (65) ఇసుక తోట, విశాఖ.గాయపడిన వారి వివరాలు: పైలా ప్రవీణ్ కుమార్ బాలాజీ నగర్,ఆరిలోవ.

## రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం సిఎం, డిప్యూటీ సిఎం చొరవ చూపాలి
### సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

**గూడూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త** అక్రమ మైనింగ్‌లో టీడీపీ, వైసిపి ప్రభుత్వాలు వైఖరి ఒకటే అని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ వెల్లడించారు. గూడూరు పట్టణం రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌లు చొరవ చూపాలని సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ పేర్కొన్నారు. బుధవారం గూడూరు పట్టణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ మాట్లాడుతూ మోడీ పర్యటన కోసం రాష్ట్రంలో ఉన్న టీడీపీ, జనసేన ఎమ్మెల్యేలు, మంత్రులు విజయవాడ చుట్టూ చకోరి పక్షుల్లా నిరీక్షిస్తున్నారని అన్నారు. మోడీ శంకుస్థాపన చేసి పది ఏళ్ళు గడిచి అమరావతి స్మశానంలా మారిందని తెలిపారు. మోడీ దగ్గర చంద్రబాబు కన్నా పవన్ కళ్యాణ్‌కు ప్రాధాన్యత ఎక్కువ గా ఉందని పేర్కొన్నారు. మోడీ అమరావతి కోసం ఆనాడు ఢిల్లీ నుండి నీరు, మట్టి తెచ్చి చంద్రబాబు మొహంపై కొట్టారన్నారు. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇవ్వాల్సిన అవసరం కేంద్ర ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. ప్రత్యేక హోదా ఇస్తే మోడీని బిక్షం అడగాల్సిన అవసరం లేదని ఎద్దేవా చేశారు. ప్రత్యేక హోదా విషయంలో మోడీని చంద్రబాబు ఎందుకు ప్రశ్నించడం లేదో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. జమ్మూకాశ్మీర్ లోని పహల్గాం ఘటనలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. ఈ ఘటన జరిగిన జరిగిన మరుసటి రోజే బీహార్‌కి వెళ్లి మరో రెండు నెలల్లో జరగనున్న ఎన్నికల ప్రచారానికి వెళ్లడం సిగ్గు చేటు అన్నారు. సింధు జలాలను పాక్ కు వెళ్లకుండా మోడీ ప్రభుత్వం అడ్డుకోలేదన్నారు. టెర్రరిజన్ని అణిచివేయడానికి మోడీ ప్రభుత్వానికి సీపీఐ పార్టీ పూర్తి మద్దతు తెలియజేశామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో అక్రమ మైనింగ్ చేస్తున్న వారే ఈ టీడీపీ ప్రభుత్వం లో చేస్తున్నారని ఇద్దరూ ఇద్దరే అని వ్యాఖ్యానించారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు మాట్లాడుతూ చిల్లకూరు మండలంలోని క్రిస్ సిటి సెజ్ లో భూములను 2016 , 2017 సంవత్సరంలో ప్రభుత్వం సర్వే చేసిందన్నారు. 267 ఎకరాలు సాగుబడిలో ఉన్న రైతులకు ఎలాంటి పత్రాలు లేవనే సాకుతో అధికారులు నష్ట పరిహారం చెల్లించక పోవడం దారుణమన్నారు. ప్రస్తుతం అధికారులు చేతికి వచ్చిన పంటలను ధ్వంసం చేయడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు.సుప్రీం కోర్టు, 2013లో భూ సేకరణ చట్ట ప్రకారం పట్ట కలిగిన రైతులకు ఎలాంటి పరిహారం ఇస్తున్నారు.

## సింహాద్రినాధునికి భక్త నీరాజనం - కిటకిటలాడిన సింహాగిరి



**సింహాచలం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త** శ్రీ వరాహలక్ష్మి నరసింహా స్వామి వారి నిజరూప దర్శనం బుధవారం వైభవంగా ప్రారంభమైంది. హరినామ స్మరణ తో సింహగిరి మారు మ్రోగిపోయింది. వరాహ వదనంతో మానవ శరీరం తో సింహ కాలంలో వీక్షణ మూర్తిగా దర్శనమిచ్చిన నరసింహుని చూసి భక్తులు పులకరించిపోయారు. ఆలయ సాంప్రదాయాన్ని అనుసరించి అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక గజపతి రాజు కుటుంబ సమేతంగా హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు, ఈవో కే సుబ్బారావు ధర్మకర్త కుటుంబానికి స్వాగతం పలికి ఆలయ మర్యాదలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున రెవెన్యూ మంత్రి తిరుమల తిరుపతి దేవస్థానం తరుపున పండితులు వరాహ నరసింహుడు కి పట్టు వస్త్రాలు సమర్పించి దర్శనం చేసుకున్నారు. సుమారు రెండున్నర గంటలు సమయంలో ధర్మకర్త కుటుంబానికి తొలి దర్శనం కాగా అనంతరం క్యూలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. హోం మంత్రి వంగలపూడి అనిత, ఇన్‌చార్జ్ మంత్రి డోలా వీరాంజనేయ స్వామి డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణంరాజు, ప్రభుత్వ విప్ గుంబాబు పలువురు ప్రముఖులు హాజరై నిజరూప దర్శనం చేసుకున్న వారిలో ఉన్నారు. ఉత్సవంలో భాగంగా అర్ధ రాత్రి దాటిన తర్వాత సుప్రభాతంతో అర్చక స్వాములు స్వామివారిని మేల్కొల్పారు. పంచరాత్ర ఆగమశాస్త్రాన్ని అనుసరించి పూజాదికాలు నిర్వహించారు. నాలుగు వేదాలు పురాణ ఇతిహాసాలు క్షేత్ర మహత్యం పారాయణం జరుగుతుండగా వైదిక పెద్దలు ఆలయంలోకి వెళ్లి మూలవిరాటుపై ఉన్న శ్రీ గంధాన్ని తొలగించారు. సుమారు అర్ధగంట పాటు అత్యంత నియమ నిష్టలతో వేదికలు పవిత్ర కార్యాన్ని జరిపి చందనాచిత్తుడైన వరహా నరసింహుని నిజరూపంలోకి వచ్చిన వెంటనే భారీ వర్షం కురిసింది. చందన స్వామి నిజరూప దర్శనం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది దుర్ఘటనతో అధికారులు మధ్య లోపం కొరవడింది.

## ఆత్మహత్య చేసుకున్న కుమారుడు
## జీర్ణించుకోలేక తండ్రి కూడా ఆత్మహత్య!

**గంగవరం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** ఒకే ఇంట్లో 90 రోజుల్లో మనస్థాపంతో తండ్రి, కొడుకు బలవన్మరణంకు పాల్పడిన విషాద సంఘటన పలమనేరు నియోజకవర్గం చిత్తూరు జిల్లా గంగవరం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి.. మృతుని కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలిలా.. పలమనేరు మున్సిపాల్టీ మారెమ్మగుడి వద్ద నివాసం ఉంటున్న వెంకటరమణ,వనజమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, చిన్న కుమారుడు కిరణ్‌కుమార్(27) వైద్య వృత్తిని అభ్యసించి కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో దంత వైద్యుడిగా స్థిరపడిన అతను ఒ అమ్మాయిని ప్రేమించి ప్రేమ విఫలం కావడంతో మూడు నెలల క్రితం బెంగళూరులో తాను ఉంటున్న గదిలోనే ఆత్మహత్య చేసుకున్నాడు.ఎన్నో కష్టాలు పడి కొడుకుని వైద్యున్ని చేస్తే అతను బలవన్మరణంకు పాల్పడ్డాడు.చిన్న కొడుకే జీవితంగా భావించిన తండ్రి కొడుకు మరణాన్ని జీర్ణించుకోలేక మూడు నెలలుగా మతిస్థిమితం కోల్పోయి మనోవేదనతో నిర్జీవమైనాడు.ఈ నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం భార్యకు చిన్నూరు గ్రామం వరకు వెళ్ళి వస్తానని చెప్పి తన ద్విచక్రవాహనంలో మండలంలోని దండపల్లె,శంకర్రాయల్‌పేట రహదారిలోని కొండిన్య నది సమీపంలోని చింత చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.స్థానికుల ద్వారా విషయం తెలుకున్న గంగవరం అర్బన్ సిఐ ప్రసాద్ ఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దుర్గమ్మ ఆలయంలో వైభవంగా మహాలక్ష్మి యాగం



**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త** దుర్గమ్మ వారి ఆలయంలో అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా బుధవారం శ్రీమహాలక్ష్మి యాగం నిర్వహించారు. అనంతరం వేదోక్తంగా పూర్ణాహుతులు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అదికారులు, సిబ్బంది, అర్చకస్వాములు పాల్గొన్నారు. జగద్గురు ఆదిశంకరాచార్య జయంతి సందర్భంగా మే 2న ఉదయం 8 గంటలనుండి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఇఒ కె రామచంద్రమోహన్ తెలిపారు. నూతనంగా నిర్మించిన పూజామండపంలో జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా సాయంత్రం 5 గంటలకు మహామండపం నుండి నగరోత్సవం జరుగుతుందన్నారు. అర్జునవీధి, రథం సెంటర్, కెనాల్‌రోడ్, వినాయక ఆలయం మీదుగా ఈ నగరోత్సవం తిరిగి దేవస్థానం చేరుతుందన్నారు. కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొని ఆదిశంకరాచార్య స్వామి వారి కృపకు పాత్రులవ్వాలన్నారు.

## కాటేజి నిర్మాణ పథకానికి 6.50 లక్షలు విరాళం



**కాణిపాకం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** కాణిపాకం వరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న కాటేజి నిర్మాణ పథకానికి ఓ భక్తుడు బుధవారం 6.50 లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు. తూర్పు గోదావరి జిల్లా కోరుకొండకు చెందిన వెంకట లక్ష్మీ, నరసింహాస్వామిలు కాటేజి నిర్మాణ పథకానికి 6.50 లక్షల రూపాయలను డీడీ ద్వారా విరాళంగా అందజేశారు. దాతలు కుటుంబ సభ్యులతో కలసి విరాళ మొత్తాన్ని ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడులకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు.

## చున్నీ మెడకు చుట్టేసి యువతి మృతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 30( ప్రభాతవార్త):** తూర్పుగోదావరి జిల్లా,కేసన కుర్రుకు చెందిన కళ్యాణపు రామదుర్గ (28)కు మోహన్ కృష్ణతో 9 నెలల క్రితం వివాహమయింది.మోహన్ కృష్ణకు ఈ మధ్యే అచ్యుతాపురం సెజ్‌లో ఉద్యోగం రావడంతో వారి జీవితం మారిపోయిందని ఆనంద పడ్డారు.

# తిరుమల సమాచారం

## వేడుకగా భృగుమహర్షి,శ్రీనివాస మఖితిరునక్షత్రం



**తిరుమల,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పుణ్యక్షేత్రంలో బుధవారం వైఖానస ఆచార్యులు భృగుమహర్షి,శ్రీనివాసమఖి తిరునక్షత్రోత్సవాలు జరిగాయి. ఆస్థానమండపంలో ఆళ్వార్ దివ్యప్రబంధప్రాజెక్టు ,వైఖానస దివ్యసిద్దాంత వర్ధినీ సభ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజల్లో ఆగమపండితుడు ప్రభాకరాచార్యులు, దివ్యసిద్దాంత వర్ధనీ సభ అధ్యక్షుడు రాఘవదీక్షితులు, కార్యదర్శి శ్రీనివాసదీక్షితులు, ఇద్దరూ మహానుభావులు చేసిన సేవలను గుర్తుచేశారు.

## మే6నుండి పద్మావతిపరిణయోత్సవాలు




**తిరుమల,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠం నుండి భూలోకానికి శ్రీమహావిష్ణువు శ్రీనివాసుడుగా వేంచేసిన తొలిరోజుల్లో నారాయణవనంలోని పద్మావతిదేవిని వివాహమాడిన ఘట్టాన్ని తలపిస్తూ తిరుమలలో మూడురోజులు పద్మావతిపరిణయోత్సవాలు నిర్వహించడం పరిపాటి. మేనెల 6వతేదీ నుండి 8వతేదీ వరకు మూడురోజులు తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనాల్లో పరిణయోత్సవమండపంలో ఈ వేడుకలు జరిపిస్తారు. పరిణయోత్సవాల్లో తొలిరోజు మలయప్పస్వామి గజవాహనంపై, రెండవరోజు అశ్వవాహనంపై. మూడోరోజు గరుడవాహనంపై పరిణయమండపానికి వేంచేపుచేస్తారు. మనోవైపు శ్రీదేవిభూదేవి ఉభయనాంచారులు ప్రత్యేక పల్లకీలలో పరిణయమండపం చేరుకుంటారు. అక్కడ కల్యాణోత్సవ ఘట్టం,పూబంతులాట, నివేదనలు, కొత్తవస్త్రాలు ధరింపజేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా మూడురోజులు పాటు శ్రీవారి ఆలయంలో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలను టిటిడి రద్దుచేసింది.

## తిరుమలేశుని అనుగ్రహంతో శుభాలు కలగాలి



**తిరుమల,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వకస్వామి అనుగ్రహంతో అందరికీ శుభాలు కలగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. బుధవారం ఉదయం తెలంగాణ ఎంఎల్ఏ రాజాసింగ్, ఆర్‌సిబి కేప్టెన్ రంజిత్ పడిదర్, యంకపాటిల్, జితేందర్‌శర్మలు,ఛత్రపతి శివాజీకుటుంబసభ్యులు ఆలయంలోనికి చేరుకుని శ్రీవారి ఆశీస్సులందుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి దర్శనం ఆనందం
### - తిరుమలలో శ్రీలంక మాజీఅధ్యక్షుడు గోటబయరాజపక్సే



**తిరుమల,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు ఆనందంగా ఉందని శ్రీలంక మాజీఅధ్యక్షుడు నందసేనగోటబయరాజపక్సే విశ్వాసం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం ఆయన ఆలయం వద్దకు విచ్చేయడంతో టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని మహద్వారంకు మొక్కారు. ఆనందనిలయంలోని శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మాంగళ్యపూజ పేరుతో భక్తులను మోసంచేస్తున్న టిటిడి ఉద్యోగి అరెస్టు



**తిరుమల,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** వైశాఖమాసంలో తిరుమలలో మఠంలో మాంగల్యపూజ పేరుతో మహిళలను బురిడీకొట్టించి నమ్మించి నగదు తీసుకుని మోసం చేసిన తమిళనాడు నిందితుడ్ని తిరుమల పోలీసులు అరెస్టు చేశారు. ఏకంగా టిటిడి ఉద్యోగినంటూ నమ్మించి మాంగళ్యపూజ తిరుమలలో చేస్తానని నమ్మబలికాడు. చాలామంది అమాయక మహిళలను మోసం చేయడంతో వెలుగుచూసింది. నాగరాజు అనే వ్యక్తి టిటిడి ఉద్యోగి పేరుతో తిరుమలలో ఆలయం వద్ద, అఖిలాండం వద్ద ఉండే అమాయక మహిళలను నమ్మించేవాడు. అంతేగాక కుటుంబంలో సంతోషం, సమస్యలు తొలగిపోయి సంతోషంగా ఉంటారని నమ్మించి ఇందుకు తిరుమలలోనే మాంగల్యపూజ చేస్తానని తమిళనాడు ఉచిమహాళీ, కోయంబత్తూరు శరణ్య, తిరువళ్ళూరుకు చెందిన లక్ష్మిఅనే మహిళలను పూజల పేరుతో నమిమంచి బంగారు,నగదు కాజేశాడు, మాంగల్యపూజ పేరుతో పూజలు చేస్తే మీకు టిటిడి ఉద్యోగాలు వస్తాయని నమ్మించాడు. అందిన ఫిర్యాదులతో నిందితుడు నాగరాజును సాంకేతిక పరిజ్ఞానంతో తిరుమల 2టౌన్ సిఐ రాముడు సిబ్బంది అరెస్టు చేశారు. అతని నుండి 132గ్రాముల బంగారు ఆభరణాలు, సుమారు 13లక్షలు రూపాయలు విలువైనవి, కొంత నగదును స్వాధీనం చేసుకున్నార. తమిళనాడులో కూడా అతనిపై 20కిపైగా కేసులు ఉన్నాయని తిరుమల డిఎస్పీ విజయశేఖర్ తెలిపారు.నిందితుడ్ని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించినట్లు సిఐ రాముడు తెలిపారు.

## పర్యాటక, స్వయం ఉపాధిరంగంలో రాణించేందుకు శిక్షణ - మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్ భరత్

**విజయవాడ ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగం అభివృద్ధికి ఇస్తున్న ప్రాధాన్యతఇస్తున్నట్లు మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్ భరత్ తెలిపారు.రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు,పురపాలన పట్టణాభ్రివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ పర్యవేక్షణలో దృష్ట్యా మెప్మా స్వయం సహాయక సంఘ సభ్యులు వారికుటుంబ సభ్యులు పలురకాల జీవనోపాదులు ద్వారా పర్యాటక రంగంలో ఉపాధి కల్పనలకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో పర్యాటక రంగంలో 4000 వేల మంది సంఘ సభ్యులకు ఉపాధి కల్పించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు,.బుధవారం స్వయం సహాయక సంఘ సభ్యులు టూర్ గైడ్, ఫెసిలేటర్, హౌస్ కీపింగ్, పారిశుద్యం క్లీనింగ్ నిర్వహణ, తృప్తి కాంటీన్స్, హోమ్‌స్ట్రే ఫోటో గ్రఫీ, వీడియో గ్రఫీ, స్వయం సహాయక సంఘాలు ఉత్పత్తుల ప్రదర్శనలు మరియు అమ్మకాలు, మహిళా మార్ట్, ఫుడ్ ట్రక్ గెస్ట్ హౌస్ కేర్ టకేర్, ఫ్రంట్ ఆఫీసు మేనేజ్మెంట్, ఫుడ్ అండ్ బేరరేజీ సర్వీసెస్, స్ట్రీట్ ఫుడ్ వెండర్ నాచురలిస్ట్, వెహికల్ పార్కింగ్ నిర్వహణ, కార్యకలాపాలను చేపట్టేందులో స్వయం సహాయక సబ్యులకు మెప్మా సిబ్బందికి ఈ రోజు మెప్మా ప్రధాన కార్యాలయంలో ట్రైనింగ్ ఇవ్వడం ఇచ్చారు. మెప్మా మిషన్ డైరెక్టర్ స్వయం సహాయక సంఘ సభ్యులకు బ్యాంక్ ఋణాలు ఇప్పించడం తో పాటు ఆసక్తి వున్నవారికి ఈ పర్యాటక రంగంలో ఉపాధి కొరకు ట్రైనింగ్ ఇచ్చిన హ్యాండ్ హోల్డింగ్ సపోర్ట్ అందజేయడం జరుగుతుంది.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
గురువారం 01 మే 2025




- గోడ కూలడంతో ఏడుగురు భక్తులు మృతి
- ముగ్గురు మహిళలు, నలుగురు పురుషులు
- ఘటనలో ఐటీ ఉద్యోగులైన దంపతుల దుర్మరణం
- ఒకే కుటుంబంలో నలుగురు
- కోనసీమ జిల్లాకు చెందిన ఇద్దరు స్నేహితులు మృతి

# అప్పన్న చందనోత్సవంలో.. అపశృతి..

విశాఖపట్నం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

సింహాచలంలో జరిగిన చందనోత్సవములో అపశృతి చోటు చేసుకుంది. స్వామి వారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు 300 రూపాయల లైన్లో ఉన్న సమయంలో గోడ కూలడంతో ఏడుగురు మృతిచెందగా పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులలో ముగ్గురు మహిళలు నలుగురు పురుషులు ఉన్నారు. బుధవారం వేకువ జామున 3 గంటల సమయంలో ఒక్కసారిగా గాలితో కూడిన భారీ వర్షం పడింది. దీంతో భక్తులు వర్షంలో తడిచిపోకుండా అవకాశం ఉన్నంతవరకు పరుగులు తీసి తలదాచుకున్నారు. అయితే షాపింగ్ మాల్ వెనక నుండి 300 రూపాయల దర్శనానికి ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. దీంతో ఆ టికెట్లు ఉన్నవారు ఆ లైన్ క్యూ లైన్ లోకి వెళ్లారు భారీ వర్షం కారణంగా ఆ సిమెంట్ గోడ కూలి భక్తులపై పడింది . దీంతో అప్రమత్తమైనా ఆలయ అధికారులు పోలీసులు క్షతగాత్రులకు వైద్య సేవ నిమిత్తం అంబులెన్సుకు సహాయార్థం ఎన్ డి ఎఫ్ ఏ సిబ్బంది సహాయం తీసుకున్నారు. హెూంమంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ ,

- మిగతా 8లో..



## తీవ్ర ఆవేదనకు గురి అయ్యా...

### రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్

విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాత వార్త : సింహాచలం లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద జరిగిన దుర్ఘటన నన్ను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారికి విశాఖ కేజీ హెచ్ ఆసుపత్రిలో చికిత్స జరుగుతోందని, బాధితులకు మెరుగైన చికిత్స కోసం అవసరమైతే ప్రైవేటు ఆసుపత్రులకు తరలించాల్సిందిగా యంత్రాంగాన్ని ఆదేశించామని చెప్పారు. పోలీసులు, ఎస్డీఆర్ ఎఫ్ బృందాలు సహాయ చర్యల్లో పాల్గొంటున్నాయని, మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని, వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు.



## అత్యంత దురదృష్టకరం

### స్పీకర్ అయ్యన్నపాత్రుడు

విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాత వార్త : శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో, సింహాచలంలోని ఘాట్ రోడ్డులో జరిగిన దుర్ఘటనపై స్పీకర్ అయ్యన్న పాత్రుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి గోడకూలి ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం మరి కొంతమందికి గాయాలు అవ్వడం అత్యంత దురదృష్టకరని అన్నారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని అన్నారు. గాయపడిన వారికీ తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశామని, బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.



సింహాచలంలో ఏడుగురు భక్తుల మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

8 లో..



దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రెవెన్యూ మంత్రి సత్యప్రసాద్

8 లో..



సింహాచలం ఘటన మనసును

**తీవ్రంగా కలచి వేసింది**

విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయుల

8 లో..



బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం

విశాఖ ఎంపీ శ్రీభరత్

వివరాలు 8లో..

## అత్యంత బాధాకరం

వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్

వివరాలు 8లో..





బాధితుల కుటుంబాలకు

## అండగా ఉంటాం

మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల నష్ట పరిహారం

హెూంమంత్రి అనిత



## బాధితుల కుటుంబాలకు అండగా ఉంటాం

బాధ్యులపై చర్యలు తీసుకుంటాం

భీమిలి ఎమ్మెల్యే గంటా

8 లో



విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాత వార్త : సింహాచలం కొండపై గోడ కూలి మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఘటనా స్థలంలో.. అలాగే కేజీహెచ్ వద్ద బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఈ సంఘటన దురదృష్టకరమని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. దుర్ఘటన జరిగిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా ప్రతినిధులను, ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారన్నారు. సహాయ చర్యలు వేగవంతం చేశామని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సౌకర్యం అందిస్తున్నామని వెల్లడించారు. గోడ ఇటీవల కాలంలో నిర్మించినదిగా అర్థమవుతుందని, భారీవర్షం వల్ల పడిపోయినట్టుగా తెలుస్తుందన్నారు. నిర్దిష్ట కారణాలు తెలుసుకోవడానికి ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీ నియమించిందని చెప్పారు.

బాధ్యులైన వారిపై కఠిన చర్యలు

తరువాయి 8లో..

సింహాచలం ప్రమాద ఘటనపై

## సీఎం చంద్రబాబు సమీక్ష



వివరాలు 8లో..

సింహాద్రినాధునికి..

# భక్త నీరాజనం

కిటకిటలాడిన సింహగిరి

హరి నామ స్మరణతో మారుమోగిన సింహగిరి



సింహాచలం ప్రభాతవార్త ఏప్రిల్ 30 . శ్రీ వరహాలక్ష్మి నరసింహ స్వామి వారి నిజరూప దర్శనం బుధవారం వైభవంగా ప్రారంభమైంది .హరినామ స్మరణ తో సింహగిరి మారు మ్రోగిపోయింది. వరాహ వదనంతో మానవ శరీరం తో సింహ కాలంలో వీక్షణ మూర్తిగా దర్శనమిచ్చిన నరసింహుని చూసి భక్తులు పులకరించిపోయారు. ఆలయ సాంప్రదాయాన్ని అనుసరించి అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక గజపతి రాజు కుటుంబ సమేతంగా హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు, ఈవో కే సుబ్బారావు ధర్మకర్త కుటుంబానికి స్వాగతం పలికి ఆలయ

తరువాయి 8లో..

నియోజకవర్గం ఇంచార్జ్, పరిశీలకులు రాష్ట్ర నాయకులు లేకుండా నియమించిన

## ఏ కమిటీలు చెల్లవు

నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు



అనకాపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ప్రతి కమిటీ రద్దు అయినట్లు ఎలమంచిలి నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. మహానాడుకు ముందు నియోజకవర్గ, మండల అధ్యక్షులు ,మండల కమిటీ గ్రామ

తరువాయి 8లో..



## మృతుల కుటుంబీకులను పరామర్శించిన నాదేండ్ల మనోహర్

విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాత వార్త : సింహాచలంలో గోడ కూలడం మూలంగా మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పరామర్శించారు. వారిని ఓదార్చారు. దుర్ఘటనపై వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. నాదెండ్ల మనోహర్ తోపాటు రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్ బాబు, లోకం నాగ మాధవి ఉన్నారు.

## సింహాచలం ప్రమాద ఘటనపై
# సీఎం చంద్రబాబు సమీక్ష

**విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాత వార్త :**

సింహాచలం ప్రమాద ఘటనపై ఉన్నతాధికారులు, మంత్రులతో సిఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రులు ఆనం, డోలా బాల వీరాంజనేయ స్వామి, అనిత, అనగాని సత్యప్రసాద్, ఎంపి భరత్, సింహాచల దేవాలయ ధర్మకర్త అశోక్ గజపతి రాజు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా అధికారులతో మాట్లాడి ఘటన జరిగిన తీరు, క్షతగాత్రులకు అందుతున్న వైద్య సాయం వివరాలు తెలుసుకున్నారు. గోడ కూలిన ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణకు సిఎం ఆదేశం ఆదేశించారు. చనిపోయిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల చొప్పున పరిహారం, గాయపడిన వారికి రూ.3 లక్షల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయంగా ప్రకటించారు. బాధిత కుటుంబ సభ్యులకు దేవాదాయ శాఖలో పరిధిలోని ఆలయాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అలాగే సింహాచలం ఘటనపై ముఖ్యమంత్రి ఉండవల్లిలోని తన నివాసంలో డీజీపీ, ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

## బాధితుల కుటుంబాలకు అండగా ఉంటాం
### భీమిలి ఎమ్మెల్యే గంటా

**విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాత వార్త :**

సింహాచలం కొండపై గోడ కూలి మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఘటనా స్థలంలో.. అలాగే కేజీహెచ్ వద్ద బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఈ సంఘటన దురదృష్టకరమని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. దుర్ఘటన జరిగిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా ప్రతినిధులను, ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారన్నారు. సహాయ చర్యలు వేగవంతం చేశామని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సౌకర్యం అందిస్తున్నామని వెల్లడించారు. గోడ ఇటీవల కాలంలో నిర్మించినదిగా అర్థమవుతుందని, భారీవర్షం వల్ల పడిపోయినట్టుగా తెలుస్తుందన్నారు. నిర్దిష్ట కారణాలు తెలుసుకోవడానికి ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీ నియమించిందని చెప్పారు. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడులతో కలిసి సింహాచలం కొండపై జరుగుతున్న నిర్మాణపు పనుల నాణ్యతను గంటా పరిశీలించారు. గోడ కూలిన ప్రాంతాన్ని చూశారు. స్థానిక కార్పొరేటర్ పి.వి. నరసింహం తదితరులు వెంట ఉన్నారు. అనంతరం కేజీహెచ్ దగ్గర మృతుల కుటుంబీకులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మృతుల్లో నలుగురు భీమిలి నియోజకవర్గంలోని చంద్రంపాలెం, మధురవాడకు చెందిన వారన్న విషయం తెలిసిందే.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం
### మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల నష్ట పరిహారం
### హోంమంత్రి అనిత



(7వ పేజీ నుంచి తరువాయి)

తీసుకుంటామన్నారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడులతో కలిసి సింహాచలం కొండపై జరుగుతున్న నిర్మాణపు పనుల నాణ్యతను గంటా పరిశీలించారు. గోడ కూలిన ప్రాంతాన్ని చూశారు. స్థానిక కార్పొరేటర్ పి.వి. నరసింహం తదితరులు వెంట ఉన్నారు. అనంతరం కేజీహెచ్ దగ్గర మృతుల కుటుంబీకులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మృతుల్లో నలుగురు భీమిలి నియోజకవర్గంలోని చంద్రంపాలెం, మధురవాడకు చెందిన వారన్న విషయం తెలిసిందే.

### నియోజకవర్గం ఇంచార్జ్, పరిశీలకులు రాష్ట్ర నాయకులు లేకుండా నియమించిన
# ఏ కమిటీలు చెల్లవు
### నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు

(7వ పేజీ నుంచి తరువాయి)

కమిటీలు మొత్తం రద్దు అవుతాయని తెలిపారు. ఎలమంచిలి నియోజకవర్గంలో కొత్త కమిటీల నిర్మాణం మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు , పార్లమెంట్ సంస్థగత ఎన్నికల పరిశీలకులు షరీఫ్ , జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు ,రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ , ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు , మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లాలం భవాని భాస్కర్ , రాష్ట్ర కార్యదర్శి నియోజవర్గ పరిశీలకులు బొండా జగన్నాథం.(జగన్) , రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ , రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ , రాష్ట్ర కార్యదర్శి యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ దూళి రంగనాయకులు పరిశీలించి కొత్త కమిటీల నిర్మాణం చేస్తారని తెలిపారు. కొన్ని గ్రామాలలో కొంతమంది నాయకులు గ్రామాలలో పర్యటించి కమిటీలు నిర్మాణం చేపడుతున్నారని, అటువంటి కమిటీలు పరిగణలోనికి తీసుకోబడవని స్పష్టం చేశారు. కావున తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా కమిటీ నియమాకం చేపడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు కూడా తీసుకొనబడతాయని హెచ్చరించారు.

# సింహాద్రినాధునికి..
# భక్త నీరాజనం

(7వ పేజీ నుంచి తరువాయి)

మర్యాదలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున రెవెన్యూ మంత్రి తిరుమల తిరుపతి దేవస్థానం తరుపున పండితులు వరాహ నరసింహుడు కి పట్టు వస్త్రాలు సమర్పించి దర్శనం చేసుకున్నారు. సుమారు రెండున్నర గంటలు సమయంలో ధర్మకర్త కుటుంబానికి తొలి దర్శనం కాగా అనంతరం క్యూలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. హోం మంత్రి వంగలపూడి అనిత, ఇన్ చార్జ్ మంత్రి డోలా వీరాంజనేయ స్వామి డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణంరాజు, ప్రభుత్వ విప్ గుంబాబు పలువురు ప్రముఖులు హాజరై నిజరూప దర్శనం చేసుకున్న వారిలో ఉన్నారు. ఉత్సవంలో భాగంగా అర్ధ రాత్రి దాటిన తర్వాత సుప్రభాతంతో అర్చక స్వాములు స్వామివారిని మేల్కొల్పారు .పంచరాత్ర ఆగమశాస్త్రాన్ని అనుసరించి పూజాదికాలు నిర్వహించారు . నాలుగు వేదాలు పురాణ ఇతిహాసాలు క్షేత్ర మహత్యం పారాయణం జరుగుతుండగా వైదిక పెద్దలు ఆలయంలోకి వెళ్లి మూలవిరాటుపై ఉన్న శ్రీ గంధాన్ని తొలగించారు . సుమారు అర్ధగంట పాటు అత్యంత నియమ నిష్టలతో వేదికలు పవిత్ర కార్యాన్ని జరిపి చందనాచిత్తుడైన వరహా నరసింహుని నిజరూపంలోకి వచ్చిన వెంటనే భారీ వర్షం కురిసింది. చందన స్వామి నిజరూప దర్శనం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది అనుకోకుండా జరిగిన దుర్ఘటన తో అధికారులు మధ్య సమన్వయం లోపం కొరవడింది అధికార యంత్రాంగం దృష్టి అంత దుర్ఘటన వైపు దారి తీయడంతో పరిస్థితి అదుపు తప్పింది ప్రధానంగా కొండ దిగువ నుండి వాహనాలను పంపించడంలో అధికారులు సోహం విఫలమైంది దీంతో భక్తులంతా కొండ దిగిన ఉండిపోవాల్సి వచ్చింది గంటల సమయం భక్తులు బస్సుల్లో గడిపారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో కొండ పైన చాలా క్యూలలో తక్కువ భక్తులు తో కనిపించాయి. రెండు గంటల 40 నిమిషాలు సాధారణ భక్తులకు దర్శనము కాగా 12 గంటలలో 50 వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నారు.

# అప్పన్న చందనోత్సవములో అపశృతి

(7వ పేజీ నుంచి తరువాయి)

పోలీస్ కమిషనర్ సహాయ చర్యలను పర్యవేక్షించారు. మృతదేహాలను కేజీహెచ్ మాచురికి తరలించి, క్షతగాత్రులను వైద్య సేవ నిమిత్తం ఆస్పత్రులకు పంపించారు.

**పెళ్లయిన 3 సంవత్సరాలకే నూరేళ్లు నిండిపోయాయి...**
**ఇద్దరు ఐటి కంపెనీ ఉద్యోగులే**

శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పరిసరాల్లో బుధవారం తెల్లవారుజామున జరిగిన గోడ కూలిన దుర్ఘటనలో విశాఖపట్నానికి చెందిన నవ దంపతులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర విచారాన్ని నింపింది. మృతులను విశాఖపట్నం మధురవాడ సమీపంలోని చంద్రంపాలెం గ్రామానికి చెందిన పిళ్లా ఉమామహేశ్వరరావు (30), ఆయన భార్య శైలజ (26)గా అధికారులు గుర్తించారు. అధికారులు అందించిన వివరాల ప్రకారం, ఉమామహేశ్వరరావు, శైలజ ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా హైదరాబాద్‌లోని వేర్వేరు సంస్థల్లో పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఇద్దరూ ఇంటి నుంచే (వర్క్ ఫ్రమ్ హోం) విధులు నిర్వర్తిస్తున్నారు. వీరికి మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. స్వామివారి దర్శనం కోసం తెల్లవారుజామున 2 గంటల సమయంలో రూ. 300 ప్రత్యేక దర్శనం క్యూలైన్‌లో వీరు వేచి ఉన్నారు. అదే సమయంలో అక్కడున్న ఒక గోడ ఒక్కసారిగా కూలి వారిపై పడటంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందారు. ఉమామహేశ్వరరావు, శైలజ దంపతులు ఎంతో అన్యోన్యంగా ఉండేవారని, అందరితో కలివిడిగా మెలిగేవారని స్థానికులు, బంధువులు చెబుతున్నారు. ఉన్నత చదువులు చదివి, మంచి ఉద్యోగాలు చేస్తూ స్థిరపడుతున్న సమయంలో ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడం వారి కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. వారి స్వగ్రామమైన చంద్రంపాలెంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ దురదృష్టకర సంఘటనపై పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రమాదంలో ఇంటీరియర్ డిజైనర్ సహా స్నేహితుడు మృతి.....**

సింహాచలం అప్పన్న సన్నిధి లో జరిగిన ప్రమాదంలో ఇంటీరియర్ డిజైనర్ పతి దుర్గ స్వామి నాయుడు (32) సహా అతని స్నేహితుడు కుంపట్ల మణికంఠ ఈశ్వర శేషారావు (29) ప్రాణాలు కోల్పోయారు దీంతో విశాఖ కేజీహెచ్ దగ్గర బంధువుల రోదనలు మిన్నంటాయి. గుండెలు పగిలేలా విలపిస్తున్నారు ఎంత మంది ఓదార్చినా ఎవరి తరం కావడం లేదు అంతగా కన్నీటి పర్యంతం అవుతున్నారు. చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోయారంటూ బంధువులు రోదిస్తున్నారు పతి దుర్గ స్వామి నాయుడు గత మూడేళ్లుగా విశాఖలోని సీతమ్మదారలో నివాసం ఉంటున్నాడు మృతుడు స్వగ్రామం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొర్లపాటివారిపాలెం వాసి. ప్రస్తుతం సీతమ్మదారలో ఇంటీరియర్ డిజైన్ షాపు ఉంది కుంపట్ల మణికంఠ ఈశ్వర శేషారావు,పత్తి దుర్గా స్వామినాయుడు స్నేహితులు ఇద్దరూ కలిసి మంగళవారం సింహాచలం సింహాద్రి అప్పన్న చంద నోత్సవం కార్యక్రమానికి హాజ రయ్యారు అర్ధరాత్రి కురిసిన వర్షానికి గోడ కూలి ఇద్దరూ కూడా ప్రాణాలు వదిలారు. దీంతో కొర్లపాటివారిపాలెంలో విషాదఛాయలు అలుము కున్నాయి ఇక మృతుల కుటుంబాలు కేజీహెచ్ దగ్గర ఆందోళన చేపట్టారు మృతుల కుటుంబాలకు రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ప్రక టించాలని డిమాండ్ చేస్తున్నారు లేదంటే పోస్ట్‌మార్టాన్ని అడ్డుకుంటా మని ఆందోళన చేపట్టారు.

**అంబేద్కర్ కోనసీమ జిల్లా వాసులు ఇద్దరు మృతి....**

సింహాద్రి అప్పన్న చందనోత్సవంలో భారీ వర్షానికి గోడ కూలిన ఘటనలో ఇద్దరు అంబేద్కర్ నగర్ కోనసీమ వాసులు మృతి చెందారు. ఈ ప్రమాదంలో అంబాజీపేట కొర్లపాటి వారి పాలెంకు చెందిన కుంపట్ల మణికంఠ ఈశ్వర శేషారావు (26), పత్తి దుర్గాస్వామి నాయుడు (33) మృతి చెందారు. అంబాజీపేటలో తీవ్ర విషాదం నెలకొంది. మృతుడు పత్తి దుర్గా స్వామి నాయుడు జనసేన నాయకుడు పత్తి దత్తుడు చిన్న కుమారుడుగా గుర్తమచారు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సింహాచలంలో ఏడుగురు భక్తుల మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాత వార్త :**

సింహాచలంలో గోడ కూలి మృతి చెందిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నానని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. భారీ వర్షాలు, ఈదురుగాలులతో గోడ కూలి 7 గురు భక్తులు చనిపోవడం, పలువురు గాయపడడం అత్యంత దురదృష్టకరమన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయమందిస్తున్నామని తెలిపారు.

## దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రెవెన్యూ మంత్రి సత్యప్రసాద్

**విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాత వార్త :**

సింహాచలంలో గోడకూలిన ఘటన పై రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భారీ వర్షాలు, ఈదురుగాలులకు గోడ కూలి 7 గురు భక్తులు చనిపోవడం, పలువురు గాయపడడం తీవ్రంగా బాధించిందని అన్నారు. గోడ కూలిన ప్రాంతంలో సహాయక చర్యలను మంత్రులు, అధికారులతో కలిసి పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. చనిపోయిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందిస్తున్నామని చెప్పారు. భక్తులు భయపడాల్సిన అవసరం లేదని, అధికారులు పెద్ద ఎత్తున సహాయక చర్యలు నిర్వహిస్తున్నారని తెలిపారు.

## సింహాచలం ఘటన మనసును తీవ్రంగా కలచి వేసింది
### విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయులు

**విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాత వార్త :**

సింహాచలం ఘటన నా మనసును తీవ్రంగా కలచివేసిందని విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయులు అన్నారు. గోడ కూలి 7 మంది భక్తులు మృతి చెందడం బాధాకరమని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని, అధికారులు నెల రోజులపాటు శ్రమించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించినా అకాల వర్షానికి ఈ ఘటన జరగడం దురదృష్టకరమని, ఇటువంటి ఘటన పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# అత్యంత బాధాకరం
### వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్

**విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాత వార్త :**

శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ఆలయం వద్ద ప్రమాదం జరగటం అత్యంత బాధాకరమని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ అన్నారు. భారీ వర్షానికి గోడకూలి ఎనిమిది మంది భక్తులు ప్రాణాలు కోల్పోవడం మరి కొంతమందికి గాయాలు అవ్వడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడిన వారికీ తక్షణమే మెరుగైన వైద్యం అందించటం జరుగుతోందని అన్నారు. చందనోత్సవం విజయవంతం చేయాలని ప్రభుత్వం పటిష్ఠ చర్యలు చేపట్టినా, భారీ వర్షం కురవటంతో ఈ దురదృష్టకర సంఘటన జరిగిందని, బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం..
### బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం
### విశాఖ ఎంపీ శ్రీభరత్

**విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాత వార్త :**

సింహాచలం దేవస్థానంలో బుధవారం ఉదయం చోటు చేసుకున్న ఘోర ప్రమాదంపై విశాఖ ఎంపీ శ్రీభరత్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన భక్తుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి పట్ల రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై త్రిసభ్య కమిటీ ద్వారా సమగ్రంగా దర్యాప్తు జరుపుతున్నట్లు వెల్లడించారు. గాయపడిన భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా తక్షణ చర్యలు చేపట్టినట్టు తెలిపారు. సహాయ కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. దుర్ఘటనకు గల నిర్దిష్ట కారణాలను తెలుసుకునేందుకు ప్రభుత్వం ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసిందని ఎంపీ తెలిపారు. ఈ కమిటీ నివేదిక ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల భద్రతే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత అని అన్నారు.

## బాలల అభివృద్ధికి అంతా కృషి చేయాలి



**గాజువాక,ఏప్రిల్ 30 ప్రభాతవార్త :**

నేటి బాలలే రేపటి పౌరులు మరియు నాయకులు అని, వారి అభివృద్ధికి అంతా కృషి చేయాలని కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ సామాజిక బాధ్యత విభాగపు డిప్యూటీ మేనేజర్ ఎస్.వెంకటరమణ అన్నారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరంలో బుధవారం ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ- బాలలపై చేసే ఖర్చు దేశాభివృద్ధికి పెట్టే పెట్టుబడి అని అన్నారు. గ్రంథాలయాభివృద్ధికి కోరమాండల్ సామాజిక బాధ్యత క్రింద నిధులను వచ్చేలా చూస్తానని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గ్రంథాలయ అధికారి వి.అజయ్ కుమార్ మాట్లాడుతూ - బాలలంతా క్రమశిక్షణతో వేసవి శిబిరంలో పాల్గొనడం చాలా ఆనందించదగ్గ విషయం అని అన్నారు. అనంతరం గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన ను వాళ్లకు పరిచయం చేశారు. జాతీయ సేవా పథక వాలంటీర్ జ్యోతిర్మయి శారీరక వ్యాయామంపై, యోగ పై బాలలకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బాలలు పాల్గొన్నారు.

## చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి
### జ్యోతిరావు పూలే ఆల్ ఇండియా ఓబిసి జాతీయ అధ్యక్షులు పోతల ప్రసాద్ నాయుడు

**విశాఖపట్నం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త**



చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని జ్యోతిరావు పూలే ఆల్ ఇండియా ఓబిసి జాతీయ అధ్యక్షులు పోతల ప్రసాద్ నాయుడు డిమాండ్ చేశారు. బీసీ కులగణన దేశవ్యాప్తంగా జరగాలని స్థానిక సంస్థల రిజర్వేషన్లు బీసీలకు 34శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. ఢిల్లీలోజి పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా బుధవారం జ్యోతిరావు పూలే ఆల్ ఇండియా ఓబిసి అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్ల కార్డ్స్ తో ప్రదర్శన చేపట్టారు. ఢిల్లీలో బిసి సమస్యలపై రాజకీయాలకు అతీతంగా చట్టసభల్లో పార్లమెంట్ సభ్యులు అందరూ తమ వాదన వినిపించాలని పోతల ప్రసాద్ నాయుడు డిమాండ్ చేశారు. బీసీలకు రాజ్యాధికారం కావాలంటే చట్టసభల్లో బీసీలకు తప్పనిసరి 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. అలాగే బీసీ కులగణన దేశవ్యాప్తంగా చేపట్టాలని ఈ విషయంలో ప్రభుత్వం నిశితంగా పరిశీలించి తుది నిర్ణయం తీసుకోవాలన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లు బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించేలా చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు క్రిమిలేయర్ పరిదిని 18 లక్షల వరకు పెంచాలన్నారు. అలాగే తమ ఇతర డిమాండ్లను కూడా ప్రభుత్వం పరిశీలించి వాటి పరిష్కారానికి తగు చర్యలు తక్షణమే చేపట్టాలని విన్నవించారు. పై సమస్యలపై రాజకీయ పార్టీలకతీతంగా అన్ని పార్టీల పార్లమెంట్ సభ్యులు బీసీల సమస్యపై పోరాడాలని అన్నారు. జ్యోతిరావు పూలే ఆల్ ఇండియా ఓబిసి జాతీయ అధ్యక్షులు పోతల ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రదర్శనలో ఉత్తరప్రదేశ్ ,మధ్యప్రదేశ్, రాజస్థాన్, కేరళ, ఢిల్లీ వివిధ రాష్ట్రాల జాతీయ బీసీ నాయకులు పాల్గొన్నారు.

### ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం
# నూతన కార్యవర్గం ఎన్నిక
### ఉపాధ్యక్షులుగా మట్టపర్తి గణేష్



(విశాఖపట్నం - ప్రభాతవార్త)

ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ నూతన సంఘం ఎన్నిక అయ్యింది..జోనల్ అధ్యక్షులుగా వ్యవస్థాపక అధ్యక్షులు జంగం జోషి , విశాఖ జిల్లా అధ్యక్షులుగా ఆకుల శ్రీనివాసరావు , విశాఖ జిల్లా ఉపాధ్యక్షులుగా మట్టపర్తి గణేష్, విశాఖ జిల్లా సెక్రెటరీగా ఆళ్ల ప్రసాదరావు జాయింట్ సెక్రెటరీ గా మల్లేశ్వరి ఎన్నిక అయ్యారు

## ఎన్ఆర్ఐ విద్యార్థి అనుమానస్పద మృతి
### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన.
### ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎన్ఆర్ఐ విద్యార్థి అనుమానస్పద మృతి.

**విశాఖపట్నం, ఏప్రిల్ 30 ప్రభాస్ వార్త**



ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతున్న ఎన్ఆర్ఐ విద్యార్థి అనుమానాస్పద గా మృతి చెందారు. కొరియా చెందిన ఎంబిఏ 1 ఇయర్ విద్యార్థి అనుమానస్పద మృతిచెందనం కలకలం రేపింది. మృతుడు లార్తప్ ఇవన్నీ ఓబింగ్ (29) గా గుర్తించిన పోలీసులు. లార్తప్ ఇవన్నీ ఓబింగ్ వైఎంసీఏ హాస్టల్ రూమ్ నెంబర్ 401 వద్ద ఉంటున్నాడు. వైఎంసీఏ హాస్టల్ రూమ్ ఫిట్స్ రావడంతో అతని రూమ్ లో ఉన్న తోటి విద్యార్థి రామ్ నగర్ అపోలో హాస్పిటల్ కి తీసుకెళ్లి జాయిన్ చేయగా. మరల అక్కడ నుండి కేజీహెచ్ హాస్పిటల్ కి తీసుకుని వెళుతుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజిహెచ్ మార్చురీ తరలింపు. కేసు నమోదు చేసిన విచారిస్తున్న 3వ పట్నం పోలీసులు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# ఉమామహేశ్వర్ పాడె మోసిన రవితేజ

**మధురవాడ, ఏప్రిల్ 30, ప్రభాత వార్త :**

సింహాచలం కొండపై గోడ కూలిన సంఘటన దురదృష్టకరమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో మృతి చెందిన చంద్రపాలెం కు చెందిన సాఫ్ట్ వేర్ దంపతులు పిల్లా ఉమామహేశ్వర్, పిల్లా శైలజ కుటుంబాలను బుధవారం పరామర్శించారు. ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని ఈ సందర్భంగా రవితేజ చెప్పారు. అనంతరం ఉమామహేశ్వర్ పాడె మోసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ పేరు సవరణ నేను, సంజయ్ కుమార్ జైన్, లేట్ బి.ఎల్. జైన్ యొక్క కుమారుడు, వెంకటేశ్వర కాలనీ, శీలానగర్, విశాఖపట్నం నివాసి, ప్రకటిస్తున్నాను. నా కుమారుని జనన ధ్రువీకరణ పత్రం (నంబర్: B-2021-20-04551-005074, తేదీ: 28-10-2021, జారీ చేసిన వారు: కమ్యూనిటీ హెల్త్ సెంటర్, బారహరా) లో పేరు పొరపాటుగా ఆయుష్మాన్ జైనా ముద్రించబడింది. సరైన పేరు అనిరుధ్ జైన్. సంబంధిత అధికారులూ మరియు ప్రజలు గమనించగలరు. (Ro.No.3884)

★ పేరు సవరణ నేను, సంజయ్ కుమార్ జైన్, లేట్ బి.ఎల్. జైన్ యొక్క కుమారుడు, వెంకటేశ్వర కాలనీ, శీలానగర్, విశాఖపట్నం నివాసి, ప్రకటిస్తున్నాను. నా కుమారుని జనన ధ్రువీకరణ పత్రం (నంబర్: B-2018-28-90221-001496, తేదీ: 03-12-2018, జారీ చేసిన వారు: GVMC, జోన్-1, విశాఖపట్నం) లో పేరు పొరపాటుగా అభినందన్ జైనా ముద్రించబడింది. సరైన పేరు అనీష్ జైన్. సంబంధిత అధికారులూ మరియు ప్రజలు గమనించగలరు. (Ro.No.3885)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## ఆదివాసీ స్పెషల్ డీఏస్సీ కోసం ఆమరణ నిరాహారదీక్ష

### - రెండవరోజుకొనసాగిస్తున్న డాక్టర్ టీ. సురేష్ కుమార్

**పాడేరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



అల్లూరిసీతారా మరాజు జిల్లా పాడేరు ఐటీడీఏ కార్యాలయం ఎదురుగా ఆదివాసీలకు సోషల్ డిఎస్సీ ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ గిరిజన నిరుద్యోగ సంఘం రాష్ట్ర కన్వీనర్ డా. తేడాబారికి సురేష్ కుమార్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష రెండవ రోజు కూడా ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు, ఆదివాసీ గిరిజన నిరుద్యోగుల ప్రత్యేక డీఎస్సీ కోసం ఆమరణ నిరాహార దీక్ష ఆదివాసీ నిరుద్యోగులకు న్యాయం జరగాలని, స్పెషల్ డీఏస్సీ పోస్టు తీసి 100 గిరిజన నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేసారు... ఆమరణ నిరహార దీక్ష చేపట్టిన డాక్టర్ సురేష్ కుమార్ కు పలు సంఘ నాయకులుసంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు ఆదివాసి సాధన కమిటీ సభ్యులు మరియు నిరుద్యోగులు, నిరుద్యోగ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

## గ్రామంలోకి చేరిన వర్షపు నీరు



**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని పలుచోట్ల బుధవారం సాయంత్రం మోస్తారు వర్షం కురిసింది. ఈ వర్షానికి మండలంలోని రమణయ్యపేట గ్రామ సమీపంలో ఉన్న పోలవరం కాలువ వద్ద మట్టి అధికంగా ఉండటం వలన కురిసిన వర్షం నీరు గ్రామంలోనికి చేరిపోయింది. ఆ మట్టి దెబ్బల వలన కాలువలోకి వెళ్లాల్సి న వర్షం నీరు గ్రామంలోకి చేరింది. ఈ చేరిన వర్షపు నీరు వలన గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## ఐటిడిఏఏపీవో ప్రభాకర్‌రావు సేవలు మార్గదర్శకం

**పాడేరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) వి ఎస్ ప్రభాకర్ రావు సేవలు మార్గదర్శకం అని ఏపీఓ పిటిజి ఎం . వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఐటీడీఏ సమావేశ మందిరంలో బుధవారం ఏపీఓ ప్రభాకర్ రావు పదవీ విరమణ ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. వీడ్కోలు సమావేశానికి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని గిరిజన సంక్షేమ శాఖలో మూడు దశాబ్దాల పాటు మచ్చలేని అధికారిగా విస్తృత సేవలు అందించారని కొనియా



డారు. విశిష్టమైన సేవలు అందిస్తూ అందరి మన్ననలు పొందారని అన్నారు. మిషన్ కనెక్ట్ పాడేరు డేటా సమీకరణలో కీలక పాత్ర పోషించారని చెప్పారు. 50 మంది ఐఏఎస్ అధికారుల సారథ్యంలో పనిచేశారని పేర్కొన్నారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాలు అమలులో కీలకంగా వ్యవహరించారని చెప్పారు. తోటి సిబ్బందికి చక్కని సలహాలు సూచనలు అందిస్తూ తోడ్పాటును అందించే వారిని చెప్పారు. ఐటీడీఏలో మొట్టమొదటిసారిగా కంప్యూటర్లను వినియోగించడంలో ఆయనే మొట్టమొదటి వ్యక్తిని అన్నారు. సన్మాన గ్రహీత వి ఎస్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలో పనిచేసే గిరిజనులకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు.

## గంటాను కలిసిన డీసీఎంఎస్ ఛైర్మన్ బాలాజీ

**అనకాపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



జిల్లా డీసీఎంఎస్ ఛైర్మన్ గా నియమితులైన కోట్నీ బాలాజీ భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ను బుధవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కష్టపడిన యువతకు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో నామినేటెడ్ పదవుల్లో పెద్దపీట వేస్తున్నారని గంటా పేర్కొన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు వచ్చేలా పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా బాలాజీని శాలువా కప్పి సన్మానించారు.

## అప్పన్న సన్నిధిలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పద్మజ దంపతులు


**విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



సింహాచలం లో చందనోత్సవం సందర్భంగా జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ సింహాద్రి అప్పన్న స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారి దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ స్వామి గారి చల్లని కరుణ కృప ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. స్వామి వారి దర్శన భాగ్యం కలగడం ఎన్నో జన్మల పుణ్యఫలం అని అన్నారు.కార్యక్రమంలో ఆలయ అధికారులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## మోడీ బహిరంగ సభకు పామర్రు నుంచి లక్ష మంది

**అనకాపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గం ఒక లక్ష మంది మోడీ బహిరంగ సభకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని పామర్రు ఇంచార్జ్ మాజీ శాసన మండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు తెలిపారు. బుధవారం ఉదయం శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో సమావేశం తోట్ల ఉళ్ళూరు మండలం లో జరిగింది. మే 2 న అమరావతి లో జరిగే భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ సభ విజయవంతం చేసే దిశ గా కూటమి నాయకులు పాల్గొన్నారు. ఐదు సంవత్సరాలు అమరావతి విధ్వంసం తర్వాత అమరావతి రైతులు కలలో సాకారం, ప్రజలు అదృష్టం మేరకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరుతో నూతన ఉత్సాహంతో ఉన్న ప్రజలు పార్టీ శ్రేణులు మోడీ బహిరంగ సభకు ఉరకల వేసి ఉత్సాహంగా పాల్గొనడానికి ముందుకు వస్తున్నారని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రామలింగేశ్వరరావు ఎక్స్ ఎంపీపీ తాత నారాయణరావు జనసేన తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సింహాచలం ఘటనలో ఐటీ ఉద్యోగులైన దంపతుల దుర్మరణం

### - మృతులు మధురవాడ చంద్రంపాలెం వాసులు
### - మూడేళ్ల క్రితం వివాహం



**విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పరిసరాల్లో ఈ తెల్లవారుజామున జరిగిన గోడ కూలిన దుర్ఘటనలో విశాఖపట్నానికి చెందిన నవ దంపతులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర విచారాన్ని నింపింది. మృతులను విశాఖపట్నం మధురవాడ సమీపంలోని చంద్రంపాలెం గ్రామానికి చెందిన పిళ్లా ఉమామహేశ్వరరావు (30), ఆయన భార్య శైలజ (26)గా అధికారులు గుర్తించారు.అధికారులు అందించిన వివరాల ప్రకారం, ఉమామహేశ్వరరావు, శైలజ ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా హైదరాబాద్‌లోని వేర్వేరు సంస్థల్లో పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఇద్దరూ ఇంటి నుంచే (వర్క్ ఫ్రమ్ హోం) విధులు నిర్వర్తిస్తున్నారు. వీరికి మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. స్వామివారి దర్శనం కోసం తెల్లవారుజామున 2 గంటల సమయంలో రూ. 300 ప్రత్యేక దర్శనం క్యూలైన్‌లో వీరు వేచి ఉన్నారు. అదే సమయంలో అక్కడున్న ఒక గోడ ఒక్కసారిగా కూలి వారిపై పడటంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందారు.

# హరి నామస్మరణతో మారుమోగిన సింహగిరి









# జీవో నెంబర్ 3కు ప్రత్యామ్నాయం త్వరితగతిన చూపండి

### - ఆదివాసి నిరుద్యోగుల కోసం స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వండి
### - టిడిపి గ్రీవెన్స్ లో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌కు వినతి
### - జనసేన ఇంచార్జి డాక్టర్ వంపూరు గంగులయ్య

**పాడేరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరకులో నిర్వహించిన "రా కదలిరా" ఎన్నికల సభలో జీవో నెంబర్ 3ను పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని లేదా త్వరితగతిన ప్రత్యామ్నాయం చూపాలని జనసేన పాడేరు అసెంబ్లీ అరకు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య కోరారు. జీవో నెంబర్ 3కు ప్రత్యామ్నాయం చూపాలని గిరిజన యువతకు స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ ఇవ్వాలని కోరుతూ సోమవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇంచార్జి డా.వంపూరు గంగులయ్య పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. రాష్ట్రాణధ్యక్షులు శ్రీనివాసరావు సానుకూలంగా స్పందించారు. మానవ వనరులు మరియు ఐటీ శాఖ నారా లోకేష్ దృష్టికి సమస్యను తీసుకెళ్తామని పల్లా శ్రీనివాస్ తనకు హామీ ఇచ్చినట్టు అయన తెలిపారు.ఈ సందర్భంగా గంగులయ్య మాట్లాడుతూ అప్పటివరకు గిరిజన నిరుద్యోగ యువతకి కల్పతరువుగా ఉండే జీవో నెంబర్ 3 పై కొందరు స్వార్థపరులు సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే దానిని కొట్టివేసిందని దీన్ని సవాల్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పిటిషన్ కూడా వేయకపోవడంతో గిరిజన నిరుద్యోగ యువత ఈరోజు ఇబ్బందుల్లో పడిందన్నారు. జీవో నెంబర్ 3ను పునరుద్ధరించాలి అంటే కోర్టులో ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించి సాధించుకోవాలని లేదా ఆంధ్రప్రదేశ్ చట్టసభల్లో తీర్మానం చేసి కేంద్రానికి పంపించి పునరుదించుకోవాలని ఈ రెండే రెండు మార్గాలు ఉన్నాయని అయన తెలిపారు. ఈ రెండు మార్గాలను వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కనీసం గిరిజనుల హక్కులు ఉల్లంఘనకు గురవుతుందని తెలిసిన ఎస్టీ కమిషన్ గాని ఎస్టీ కమిషన్ సభ్యులు గానీ ఆ ఐదేళ్లపాటు దాని ఊసెత్త లేదన్నారు. నాడు ఎస్టీ కమిషన్ సభ్యులుగా ఉన్న వ్యక్తులే నేడు శాసనసభ్యులుగా ఉండి కూటమి ప్రభుత్వం ఏదో గిరిజన యువతను మోసం చేసింది అన్నట్టు నానాయాగి చేస్తుండడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నిజంగానే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు జీవో నెంబర్ 3 అమలు పట్ల చిత్తశుద్ధి ఉంటే కనీసం ఒక్క రోజైనా అసెంబ్లీకి వెళ్లి ఈ అంశంపై ప్రస్తావించే వారిని ఆయన అన్నారు. ఆనాడైనా సరే చట్టసభల్లో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించే వారని తెలిపారు. వారు అధికారంలో ఉన్నప్పుడు కోర్టులోనూ వాదించలేదు చట్టసభల్లో కూడా తీర్మానం చేయకపోవడం దుర్మార్గం అన్నారు. ఈరోజు వాళ్లు చేసిన తప్పులు వల్ల గిరిజన యువత నష్టపోయిందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే అంటే 2017లో మాత్రమే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని ఏటా జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తాం డిఎస్సీ రిలీజ్ చేస్తామని ఎన్నికల హామీ ఇచ్చిన జగన్ ప్రభుత్వం తన ఐదేళ్ల పదవీకాలంలో ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకపోవడం దుర్మార్గం అన్నారు. ఈరోజు కూటమి ప్రభుత్వం మెగాడిఎస్సి నోటిఫికేషన్ ఇస్తే దాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తుండడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వయసుపై పడుతున్న వారు ఎంతోమంది నిరుద్యోగి యువత ఉద్యోగులకోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో ఈ నోటిఫికేషన్ కూడా నిలుపుదల చేసి దీన్ని కూడా రాజకీయంగా ఉపయోగించుకోవాలని దురుద్దేశాలు సరికాదని దీనికి రాజకీయ



రంగులు అంటించొద్దని ఆయన వైసీపీ నాయకులకు గంగులయ్య సూచించారు. జీవో నెంబర్ 3ను పునరుద్ధరణ, స్పెషల్ డిఎస్సి కోసం తాము ప్రభుత్వంతో చేస్తున్న పోరాటానికి ఫలితం లభిస్తుందని త్వరలోనే దేనికి సంబంధించిన తీపి కబురు వినే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు దీనిపై ప్రత్యేక దృష్టి సారించారని కచ్చితంగా ఆలోచనలు చేయడము త్వరితగతిని జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# పద్మ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం: జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**పాడేరు,ఏప్రిల్30, ప్రభాతవార్త:**

భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హోమ్ ఎఫైర్స్ వారు జనవరి 26న భారత రిపబ్లిక్ డే దినోత్సవం పురస్కరించుకుని వివిద రంగాలలో (ఆర్ట్, సోషల్ వర్క్, పబ్లిక్ ఎఫైర్స్, సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ, మెడిసన్, లిటరేచర్ అండ్ ఎడ్యుకేషన్, సివిల్ సర్వీసు, స్పోర్ట్సు) అత్యున్నత కృషి, సేవలను అందించిన విశిష్ట ప్రతిభావంతుల నుండి పద్మ అవార్డుల కొరకు నామినేషన్‌లు/ దరఖాస్తు లను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత, ఆసక్తి గల దరఖాస్తు చేయ దలచినవారు "ఆన్ లైన్" పద్ధతిన మాత్రమే నిర్ణీత నమూనాలో, వెబ్ సైట్ లో తెలిపిన విధంగా ఆయా రంగాలలో చేసిన సేవలను ఆదారిత డాక్యుమెంటేషన్‌తో, పొందుపరుస్తూ నామినేషన్‌లు / దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఆయా రంగాలలో, అత్యున్నత కృషి స్వచ్ఛందంగా విశేష సేవలు అందించి జాతీయ, రాష్ట్రీయ అవార్డులు పొందిన, జిల్లా యువత వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఆన్లైన్ లో చేసిన దరఖాస్తు ప్రతిపాదనల జిరాక్స్ కాపీతో బాటు సాఫ్ట్ కాపీ విశాఖపట్నంలో ఉన్న జిల్లా యువజన సంక్షేమ అధికారి/ముఖ్యకార్యనిర్వాహణ అధికారి, సెట్విస్ కార్యాలయము, యువజన భవన్, మహారాణిపేట, వార్కి జూన్ పదవ తేదీలోగా సమర్పించాలని కోరారు. ఇతర వివరములకు కార్యాలయము పనివేళల్లో సెట్విస్ కార్యాలయంలో సంప్రదించవచ్చన్నారు.



# చందనోత్సవంలో అపశృతి.. గోడ కూలి ఏడుగురు దుర్మరణం








# ఏజెన్సీ డీఎస్సీ కై ఆర్డినెన్స్ జారీ చేయాలి





- మెగాడీఎస్సీలో ఏజెన్సీ ప్రాంత టీచర్స్ పోస్టులకు మినహాయింపు ఇవ్వాలి
- మే 2 నుండి నిరవధిక రాష్ట్ర మన్యం బంద్‌ను జయప్రదం చేయండి
- పాడేరు ఐ.టి.డి. ఏ ధర్నాల్లో గిరిజన ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు కుడుముల కాంతారావు పిలుపు

**పాడేరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

ఏజెన్సీ డీఎస్సీ నోటిఫికేషన్ కై ఆర్డినెన్స్ జారీ చేయాలని గిరిజన ఉద్యోగుల సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు కుడుముల కాంతారావు డిమాండ్ చేశారు. పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి ఆలయ ప్రాంగణం నుండి అంబేద్కర్ జంక్షన్, మెయిన్ రోడ్డు మీదుగా, ఐ.టి.డి.ఏ వద్దకు భారీ ర్యాలీతో వస్తుండగా పోలీసులు ఈ ర్యాలీని అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు నిరుద్యోగులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకోగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. అంతేకాకుండా పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తోసుకుంటూ ఐ.టి.డి.ఏ గెట్ వరకు నిరుద్యోగులు వెళ్లారు. ఐ.టి.డి.ఏ గెట్ వద్ద సుమారు గంటపాటు గిరిజన నిరుద్యోగులు స్పెషల్ డీఎస్సి ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. అనంతరం మెయిన్ రోడ్డు కు అడ్డంగా ఆందోళనకారులు బైఠాయించి ధర్నా నిర్వహిస్తూ వాహన రాకపోకలను స్తంభింపజేసారు. ఈ ధర్నాలో ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ , గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధ కృష్ణ అధ్యక్షత వహించారు. ధర్నాలో గిరిజన ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు కుడుముల కాంతారావు మాట్లాడుతూ నూరు శాతం రిజర్వేషన్ ఆదివాసీలకు ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, అమలు కోసమే పోరాటం సాగిస్తున్నారని అన్నారు. ఏజెన్సీ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసేవరకు ఉద్యమం చేస్తామని ఉద్రిక్తత చేస్తామని హెచ్చరించారు. గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పల నరస మాట్లాడుతూ 2025 ఏప్రిల్ 20న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా నిరుద్యోగులకు కానుకగా మెగా డీఎస్సీ నీ ప్రకటించి ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నీ మరిచారని, చంద్రబాబు నాయుడు పుట్టిన రోజున ఆదివాసీలకు తీవ్ర అన్యాయం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. మెగా డీఎస్సీ లో 5వ షెడ్యూల్డ్ ఏరియాలో 100 శాతం రిజర్వేషన్ అమలుపై స్పష్టత ఇవ్వలేదాని, రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయడం వల్ల ఆదివాసీ యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీలో గిరిజన సంక్షేమ శాఖ టీచర్స్ పోస్టు 781లో పోస్టులకు గాను ఎస్టీలకు కేవలం 42 పోస్టులు మాత్రమే కేటాయించారాని, ఆదివాసీలకు 6శాతం, నాన్ ట్రైబు 94 పోస్టులు కేటాయించడం ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన అన్నారు. ఆదివాసులకు 100 శాతం ఉద్యోగ రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పిస్తామని 2024 అరకు ఎన్నికల సభలోనూ, ప్రపం చఆదివాసీ దినోత్సవం ఆగస్టు 9న మరియు ఫిబ్రవరి 6వ తేదీన ముఖ్యమంత్రి బహిరంగ మీడియా ప్రకటన ద్వారా హామిచ్చి వున్నారు. కానీ పునరుద్ధరణకు కనీసం ఎటువంటి చర్యలు నేటికి ఉపక్రమించకపోవడంతో ఆదివాసీ యువతకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. డి. ఈ . ఓ కేంద్ర కమిటీ ప్రతినిధి ఎస్. మాణిక్యం మాట్లాడుతూ ప్రభుత్వం పునర్ పరిశీల నచేయాలని డిఎస్సీ సాధన కమిటీ విజ్ఞప్తి చేస్తుందాని, ఏప్రిల్ 30నాటికి ప్రభుత్వ ప్రకటన చేయాలని ఆదివాసీ సమాచారం కోరిన నేటికి స్పందన లేదని అన్నారు. 5వ షెడ్యూల్డ్ క్లాజ్ 2 ప్రకారం టిఏసీ రూపొందించిన రెగ్యులేషన్ 1 ఆఫ్ 21 ఆన్ రూల్ ఆఫ్ రిజర్వేషన్పై రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకొనే ప్రక్రి యకొనసాగుతున్నప్పుడు 2025 మెగా డిఎస్సీ నోటిఫికేషన్ జారీచేసి ఏజెన్సీ ప్రాంత గిరిజన నిరుద్యోగులకు అన్యాయం జరిగింది. కనీసం టిఏసి అభిప్రాయాన్ని కూడా పరిగణనలో తీసుకోలేదనీ అయన అన్నారు. ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సురేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ చర్య వల్ల జనరల్ డిఎస్సీ నోటిఫికేషన్తో ఆదివాసీ నిరుద్యోగులకు తీవ్రమైన అభద్రత భావం, ఆందోళన కలిగిస్తోంది. రాజ్యాంగంలో 5వ షెడ్యూల్ ఏరియాలో ఆదివాసులకు భద్రత, రక్షణ, పరిపాలన బాధ్యత గూర్చి స్పష్టంగా పేర్కొనబడినది. రాష్ట్రప్రభుత్వం జారీ చేసే ఏ ఉత్తర్వులైనా 5వ షెడ్యూల్ క్లాజ్ (1)(2) ప్రకారం గవర్నర్, టి.ఏ.సి అనుమతి తప్పకుండా తీసుకోవాలని, మెగా డీఎస్సీ లో యిటువంటి ప్రక్రియా లేకుండా ప్రకటించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ సభ్యులు పి.అప్పల నరస, కె . సురేంద్ర, పి. బల్ దేవ్, ధర్మాన పడల్, కుడుముల కాంతారావు, వల్ల సలీం, ఎస్.మాణిక్యం, వయబరికి మహేశ్వరరావు, వల్ల పి.దేముడు, కూడ సుబ్రహ్మణ్యం, కూడ రాధాకృష్ణ, వంతల నాగేశ్వరావు, వంతల దాస్, సింహాద్రి, వై కుమార్, దన్నేటి పలాస శంకర్, పాత్రుడు రాధా, మత్య రస వెంకట రాజు, రబ్బ ప్రశాంత్ కుమార్, మొండిపల్లి చిరంజీవి, కోర్ర చిన్నారి, పిట్ట నరేష్, సోమేలి బాలరాజు, భాను, ఏం లక్ష్మణరావు, ఎస్ లక్ష్మణరావు, జీవన్, కార్తీక్, దీసరి గంగరాజు, చిన్నస్వామి, చట్టు మోహన్, బి రాంబాబు, టి కృష్ణారావు, ఎస్ కొండలరావు, కెజియరాని, తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం దుర్ఘటనపై స్పీకర్ అయ్యన్న దిగ్భ్రాంతి

**నర్సీపట్నం,ఏప్రిల్ 30,ప్రభాతవార్త**



సింహాచలం శ్రీవరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో వద్ద జరిగిన దుర్ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభస్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం కురిసిన భారీ వర్షానికి గోడకూలి ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం, మరి కొంతమందికి గాయాలు అవ్వడం అత్యంత దురదృష్టకరమన్నారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు. గాయపడిన వారికీ తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్, అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు.

## కోన తాతారావుకు ఘన స్వాగతం ..

- సత్కరించిన జనసేన కార్యకర్తలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



డీసీసీబీ చైర్మన్‌గా నియమితులైన విజయవాడ నుండి విశాఖపట్నం రోడ్ మార్గమున విశాఖకు వెళుతున్న కోన తాతారావు కి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు నాయకత్వంలో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పార్టీ కార్యాలయంలో చైర్మన్ తాతారావును ఘనంగా సత్కరించారు. పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. పార్టీని నమ్ముకుంటే ఎటువంటి గుర్తింపు వస్తుంది అనడానికి చైర్మన్ తాతారావు వే నిదర్శనమని జనసేన పార్టీ జిల్లా నాయకులు ఆకేటి గోవిందరావు, కురందాసు అప్పలరాజు, ఉపమాక గ్రామ పార్టీ అధ్యక్షులు పాము గణేశ్వరరావులు అన్నారు. సత్కరించిన వారిలో ఎల మంచిలి చందర్రావు ,నక్కపల్లి రాజు,గోవిందు, తులసి రావు, రాము, ఏ. శ్రీను, చిన్న, బంగారి రాజు, సతీష్, పిక్కి గోవిందు, రాజు, జనసైనికు తోపాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

## కనీస జాగ్రత్తలతో వడదెబ్బ నుంచి ఉపశమనం

**నక్కపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



వేసవిలో ఎండతీవ్రత, వడదెబ్బ తలకుండా పిల్లల నుంచి పెద్దల వరకూ కనీస జాగ్రత్తలు తీసుకోవాలని వేంపాడు ఆయుర్వేద ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ కె.రఘు సూచించారు. బుధవారం వేంపాడు ఆయుష్ ఆస్పత్రిలో పలువురు రోగులకు ఎండ తీవ్రత, వ డదెబ్బ తగలకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పించారు. పిల్లల నుంచి పె ద్దల వరకూ ప్రతీరోజు పల్చని కాటన్ దుస్తులను ధరించాలని, తలకు టోపీ ధరించి, ఉప్పు కలిపిన మజ్జిగ లేదా గ్లూకోజ్, కొబ్బరినీరు తాగాలని సూచించారు. తల తిరగడం, విపరీతమైన తలనొప్పి, మత్తు నిద్ర, కలవరింతలు, ఫిట్స్ లేదా అపస్మారక స్థితి వడదెబ్బ లక్షణాలన్నారు. వడదెబ్బకు గురైన వ్యక్తిని చల్లని నీడ వున్న ప్రదేశానికి తీసుకెళ్లి, శరీరమంతా తడిగుడ్డతో తుడవాలన్నారు. మరో రెండు నెలలు బయటకు వెళ్లేటప్పుడు గొడుగులు తీసుకెళ్లాలని, నలుపురంగు వస్త్రాలు, దలసరి వస్త్రాలు ధరించకూడదన్నారు. వడదెబ్బ లక్షణాలున్నప్పుడు స్థానికంగా వున్న ప్రభుత్వాసుపత్రులకు వెళ్లడం మంచిదని డాక్టర్ రఘు సూచించారు.

## కార్మిక దినోత్సవానికి" దార్ల "ప్రత్యేక రూపం

**నక్కపల్లి ప్రభాతవార్త**




అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలుపుతూ మండలంలోని చిన్న దొడ్డిగల్లు గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు దార్ల రవి కార్మికుల చిహ్నమైన రూపాన్ని చెక్కతో తయారు చేశాడు. ఇది తయారు చేయడానికి గంట సమయం పట్టిందని రవి తెలిపారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పింఛను మంజూరు చేయాలి: సిపిఎం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం కాలపరిమితి పెట్టి 0112 2023 నుండి 31102024 మధ్య కాలములో చనిపోయిన భర్తల యొక్కభార్యలకు మాత్రమే పింఛను మంజూరు చెయ్యడాన్ని సిపిఎం పార్టీగా ఖండిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం. అప్పలరాజు అన్నారు. బుధవారం స్థానిక విలేకరులు ఆయన మాట్లాడుతూ వితంతు పింఛను మంజూరు చెయ్యడానికి అస్సలు కాలపరిమితి పెట్టడం సరైన నిబంధన కాదని అన్నారు. భర్తలను కోల్పోయి, పుట్టుడు దుఃఖం లో ఉంటూ, కుటుంబాన్ని పోసించలేక సతమతమవుతున్న మహిళలను ఆదుకోవాల్సింది పోయి ఈ విధముగా ఈ కాలములో చనిపోయిన వారికీ మాత్రమే ఇవ్వడం నిబంధనలకు విరుద్ధమని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం తన వైఖరి మార్చుకోవాలని భర్త ను కోల్పోయిన ప్రతి మహిళకు వితంతు పింఛను మంజూరు చెయ్యాలని డిమాండు చేసారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం 50 సంవత్సరాలు నిండిన బీసీ లకు వెంటనే పింఛను ఇవ్వాలని, ఎన్నికల హామీని అమలు చెయ్యాలని డిమాండ్ చేసారు. అనంతరం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పింఛను మంజూరు చెయ్యాలని సిపిఎం ఆధ్వర్యంలో ఎంపీడీఓ దెందుకూరి సీతారామరాజు కి వినతిపత్రం అందజేశారు. ఎండిఓ ని కలసిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి ఎం. రాజేష్, బేత నరేష్, చల్లపల్లి రామలక్ష్మి, తదితరులు ఉన్నారు.

## పింఛన్ పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు ఎదురు కాకూడదు: ప్రత్యేక అధికారి "ప్రసాద్"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ఒకటో తేదీన పంపిణీ చేసే పింఛను పంపిణీకి సంబంధించి ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొకుండా గౌరవప్రదంగా ప్రతి ఒక్కరికి అందేటట్లు ప్రతి ఒక్క సచివాలయం ఉద్యోగి పనిచేయాలని మండల పరిషత్ ప్రత్యేక అధికారి బి. ప్రసాద్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సచివాలయ ఉద్యోగులతో సమావేశం అయ్యారు. ఉదయం 6 గంటలకే పింఛిన దారులు ఇళ్లకు వెళ్లి పంపిణీ చేయాలని ఆదేశించారు. ఏ ఒక్కరు నిర్లక్ష్యం వద్దని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎండిఓ దెందుకూరు సీతారామరాజు మాట్లాడుతూ మండలానికి ఈనెల నూతనంగా 14 పింఛన్లు మంజూరయ్యాని చెప్పారు. ఈ సమావేశంలో ఎంఈఓ నరేష్, ఆర్డబ్ల్యూఎస్ జేఈ అరుగుల నాగభూషణం, వెలుగు ఎపిఎం శ్రీనివాసరావు, ఎన్ ఆర్ జి ఎస్ ఏపీవో భాగ్యలక్ష్మి, ఈవో ఆర్ డి మజ్జి శ్రీనివాసరావు, కార్యదర్శులు పివిపి రాజశేఖర్, మూర్తి, సిహెచ్. జయప్రకాష్ తదితరులు ఉన్నారు.





## 2వ తేదీన పాడేరు డివిజన్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పాడేరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

మే2వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలు నుండి మధ్యాహ్నం 2 గంటలు వరకు పాడేరుడివిజన్ లోని జి.మాడుగుల సబ్ స్టేషన్ లో జి.మాడుగుల మండల హెడ్ క్వార్టర్ ఫీడర్ మరమ్మతులు నిమిత్తం జి.మాడుగుల, పాత జి.మాడుగుల, జి.మాడుగుల కొత్తూరు, గాంధీ నగర్ గ్రామాలకు అరకు సబ్ స్టేషన్ లోని సుంకరమెట్ట ఫీడర్ మరమ్మతులు నిమిత్తం సొంపి,మదగడ, శిరగం, సుంకరమెట్ట, కొతబల్ల గూడ గ్రామాలకు, పెదబయలు సబ్ స్టేషన్ లో రుడకోట ఫీడర్ మరమత్తులు నిమిత్తం విద్యుత్ అంతరాయం ఏర్పడనుందని పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎవిఎన్ ఏం అప్పారావు ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. అలాగే పడబయలు మండలం రుడకోట, తమరాడ, వడ్డెపుట్టు బొంగరం గ్రామాలకు, డుంబ్రిగుడ సబ్ స్టేషన్ లో కురిడి ఫీడర్ మరమత్తులు నిమిత్తం సాగర, గసబ, కొల్లాపుట్టు, కురిడి కొయ్యూరు సెక్షన్ లో కేడి పేట సబ్ స్టేషన్ లోని నాగాపురం ఫీడర్ మరమ్మతులు నిమిత్తం తోటలూరు, కితలోవ, కొప్పుకొండ, వై ఎన్ పాకలు, బొయుట కొత్తవీధి గ్రామాలకు, దారకొండ సబ్‌స్టేషన్‌లో దారకొండ ఫీడర్ మరమతులు నిమిత్తం దారకొండ, ధర్మాపురం, పీటరాయి, అగ్రహారం గ్రామాలకు అంతరాయం ఉంతుందన్నారు. కావునా విద్యుత్ వినియోగదా రులు గమనించి సహకరించవల సిందిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు కోరారు.

## అకాల వర్షాలకు మునిగి పోయిన డొంకాడ ఎస్.సీ కాలనీ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి మండలం,డొంకాడ ఎస్ సీ కాలనీ బుధవారం సాయంత్రం వచ్చిన అకాల వర్షానికి డ్రైనేజీ కాలువలు పూడిక పోవడం వలన నీరు బయటకు పోయే మార్గం లేక ఎస్.సీ కాలనీ లో ఇళ్ళల్లో కి నీరు పోవడం తో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఆ వీధులన్నీ నీరు తో మునిగి పోయాయి. దీని కారణంగా కాలనీ వాసుల తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరి స్థితిని గమనించిన సిపిఎం నాయకులు వెంటనే అధికారులు స్పందించి నీరు పోయే మార్గం చూడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యు లు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం. రాజేష్,నాయకులు యూ.ఆనందరావు, ఎన్. సత్యనారాయణ,నానిబాబు,లోవరాజు కోరారు.



## రూ.500 కోట్లతో పరిశ్రమల పార్కులు ఏర్పాటు

- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్‌కుమార్

**పాడేరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



జిల్లాలో రూ.500 కోట్లతో పరిశ్రమల పార్కులు ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం జిల్లా పరిశ్రమల అధికారులు, వ్యవసాయ, ఉద్యాన వనశాఖ ట్రాన్స్కో, అధికారులతో పరిశ్రమల ఏర్పాటుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొలుగొండ మండలంలో పరిశ్రమల పార్కు ఏర్పాటు చేయడానికి అనకాపల్లి జిల్లా కలెక్టర్ 250 ఎకరాలను గుర్తించడం జరిగిందన్నారు. డుంబ్రిగుడ మండలం అరకులో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంపెక్స్ నిర్మాణానికి మే 1వ తేదీన శంకుస్థాపనకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్లో అరకు బ్రాండ్ పేరున కాఫీ, మిరియాలు, పసుపు, చిరుధ్యాన్యాలు, ఇతర గిరజన ఉత్పత్తులను ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. ఎం ఎస్ ఎం ఇలను ప్రోత్సహిస్తామన్నారు. పి.యం. విశ్వకర్మ, ఎం ఎస్ ఎం ఇ సర్వే, పి ఎంఇ జి.ఎ, దరఖాస్తులు స్వీకరణ, పథకాలు మంజూరు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలపై సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి జి. రవి శంకర్, సహాయ సంచాలకులు రమణారావు, వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్.సంద్, జిల్లా ఉద్యానవన అధికారి పి.రమేష్ కుమార్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## లింగాయత్ సంప్రదాయాన్ని రూపొందించడంలో బసవేశ్వరుడు కీలక పాత్ర పోషించాడు: కలెక్టర్ విజయక్రిష్ణన్

**అనకాపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



లింగాయత్ సంప్రదాయాన్ని రూపొందించడంలో బసవేశ్వరుడు కీలక పాత్ర పోషించాడని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ మీటింగ్ హాల్ నందు 894వ బసవేశ్వరుని జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లింగ వివక్షతను వ్యతిరేకించిన అభ్యుదయ వాది మహాత్మ శ్రీ బసవేశ్వరునడని అన్నారు. హైందవ మతాన్ని సంస్కరించిన ప్రముఖులలో బసవేశ్వరుడు ఒక్కడు. ఇతనిని బసవన్న, బసవుడు. విశ్వ గురువుని పిలుస్తారు. అన్నమయ్య, వేమన, వీర బ్రహ్మం భావాలలో విప్లవాత్మక మార్పులు రావడానికి పరోక్షంగా బసవేశ్వరుని కారణమని తెలిపారు. పాల్కురికి సోమనాథుడు రచించిన బసవ పురాణం తెలుగు సాహిత్యంలో ప్రసిద్ధమయ్యింది, దేవుడికి ప్రజలకు మధ్య పూజారులు అవసరం లేదు, భక్తి కన్నా సత్ప్రవర్తనే ముఖ్యం అని చాటి చెప్పారన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే రీతిగా వచనాలు రాశాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఇంచార్జి ఏవో వాసు నాయుడు, కలెక్టరేట్ సెక్షన్ల సూపరిండెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## "మీ సేవలు చిరస్మరణ్యం" :జిల్లా అదనపు ఎస్పీ దేవప్రసాద్

**అనకాపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

ఎలమంచిలి టౌన్ పోలీస్ స్టేషన్‌లో అదనపు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న షేక్ రవీద్ భాష పదవీ విరమణ పొందిన సందర్భంగా, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తరఫున ఘన సన్మానం నిర్వహించబడింది. జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన ఈ వీడ్కోలు కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు, పోలీసు అధికారులు, సహచరులు పాల్గొని ఆయన




చేసిన విశేష సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ మాట్లాడుతూ "38 సంవత్సరాల సుదీర్ఘ పోలీస్ సేవలో షేక్ రవీద్ భాష చూపిన అంకితభావం, నిబద్ధత, పట్టుదల పోలీసు శాఖకు ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ప్రజలకు సేవ చేయడంలో మీరు చూపిన తపన ప్రతి పోలీసు సిబ్బందికి ప్రేరణగా నిలుస్తుందన్నారు. పదవీ విరమణ అనంతరం మీరు ఆరోగ్యంగా, కుటుంబంతో ఆనందంగా జీవించాలని కోరుకుంటున్నామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సమయానికి అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ఎస్సై షేక్ రవీద్ భాష మాట్లాడుతూ "ఇంత ఘనంగా వీడ్కోలు పలకడం, సేవలను గుర్తించి సత్కరించడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందని, ఈ సంఘటన నా జీవితంలో మరపురాని ఘట్టంగా నిలిచిపోతుంది," అని భావోద్వేగంతో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ఏ.రామ కుమార్, సీఐలు లక్ష్మణమూర్తి, బెండి వెంకట్రావు, లక్ష్మీ మరియు ఎస్సై లు వెంకన్న, సురేష్ బాబు, విశ్వనాథం, శేషగిరిరావు, పోలీసు అధికారులు, పదవీ విరమణ పొందిన ఎస్సై కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పరారీలో ఉన్న గంజాయి నిందితుడు అరెస్ట్!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



గంజాయితో పట్టుబడే సమయంలో పరారైన ఒక నిందతుడిని నక్కపల్లి పోలీసులు బుధవారం పట్టుకున్న సంఘటన.! నక్కపల్లి స్టేషన్ పరిధిలో 2022 సంవత్సరంలో 180 కేజీలతో ఆరుగురు గంజాయి తరలిస్తుండగా పట్టుబడిన సంఘటన తెలిసినదే.! అందులో రావికమతం మండలం గొల్లల పాలెం గ్రామానికి చెందిన ములు కుర్తి నూకరాజు తప్పించుకొని పోలీసులు దొరక్కుండా తిరుగుతున్నాడు. అప్పటినుంచి నిఘా వేసిన నక్కపల్లి పోలీసులు నిందితుడు నూకరాజు మండలంలోని వేంపాడు టోల్‌ప్లాజా సమీపంలో సిఐ కె. కుమారస్వామి తన కదలికలను బుధవారం ఉదయం గమనించి పట్టుకున్నారు. పట్టుబడిన నూకరాజును అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ కుమారస్వామి తెలిపారు. ఆయనతో పాటు ఎస్సై సన్నిబాబు హెడ్ కానిస్టేబుల్ శ్రీను తదితరులు ఉన్నారు.

1-5P□g7exHMNWJQE.qxd:1-5P□g7exHMNWJQE.qxd 1/1/02 7:17 AM Page 1



### గిగ్, ప్లాట్ ఫాం వర్కర్స్ సంక్షేమ బిల్లు త్వరలో తీసుకొస్తాం

# మే డే సందర్భంగా కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్30:** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వ పాలనలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ స్ఫూర్తి అన్ని రంగాలకు విస్తరిస్తుందని, కార్మికులకు సముచిత గౌరవం లభిస్తుందని అన్నారు. శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వామ్యులని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే నూతన పారిశ్రామిక విధానం శ్రామికుల అభ్యున్నతికి దోహదపడుతుందని అన్నారు. కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. మే డే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. అధికారం చేపట్టిన వెంటనే అసంఘటిత రంగంలో పని చేస్తున్న గిగ్ వర్కర్ల కోసం రూ.5 లక్షల ప్రమాద బీమా అమలు చేసిందన్నారు. తెలంగాణ గిగ్, ప్లాట్ ఫాం వర్కర్స్ సంక్షేమ బిల్లు-2025 త్వరలో తీసుకవస్తామన్నారు. ఉత్పత్తి, సేవారంగాలను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానం, ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలను అందుకుంటూ విజయవంతంగా అమలవుతుందని చెప్పారు. కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తున్నదని సీఎం పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ప్రభుత్వ శాఖల్లో పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను భర్తీ చేశామన్నారు. రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ దేశానికే తలమానికంగా ఉన్న సింగరేణి కార్మికులకు, దసరా, దీపావళి పండుగలకు ముందే బోనస్ చెల్లించడం జరిగిందన్నారు. సింగరేణి చరిత్రలో తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5 వేలు చొప్పున బోనస్ ఇవ్వడంతో పాటు, పలు బ్యాంకుల సహకారంతో కార్మికులకు కోటి రూపాయల బీమా సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. గల్ఫ్ దేశాల్లో పని చేసే తెలంగాణ కార్మికుల సంక్షేమానికి ప్రవాసీ ప్రజా వాణి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. తెలంగాణ కార్మికులు ఆయా దేశాల్లో ఏ కారణంతో మరణించినా వారి కుటుంబ సభ్యులకు రూ.5లక్షల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు. చేనేత కార్మిక కుటుంబాలను ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేందుకు రుణమాఫీ అమలు చేశామన్నారు.

# సింగరేణి అభివృద్ధికి తోడ్పాటునివ్వండి

### సిఎస్ రామకృష్ణారావుకు సింగరేణి సీఎండీ బలరామ్ విజ్ఞప్తి



**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహాయ, సహకారాలు అందివ్వాలని రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు ఆ సంస్థ సిఎండి ఎన్ బలరామ్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణారావును బుధవారం సాయంత్రం బలరామ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సింగరేణి తరపున ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రామకృష్ణారావు ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఉంటూ సింగరేణి సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు ఒకరిగా వ్యవహరించిన సమ యంలో సంస్థ అభివృద్ధికి ఎంతగానో సహకరించారని ఈ సందర్భంగా బలరామ్ తెలిపారు. అదే విధంగా ఇప్పుడు కూడా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సంస్థ అభివృద్ధికి తోడ్పాటును అందిం చవలసిందిగా విజ్ఞప్తి చేశారు.



బుధవారం సికింద్రాబాద్ ఆర్టీఓ కార్యాలయంలో సారధి పోర్టల్‌ను ప్రారంభిస్తున్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, రవాణా శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ వికాస్ రాజ్

# రవాణా భద్రతకు సారధి పోర్టల్: మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (కంటోన్మెంట్),ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రవాణా భద్రతను ఆధునీక రించేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని రాష్ట్ర రవాణా, బిసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం సాయం త్రం సికింద్రాబాద్ తిరుమలగిరిలోని ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సారధి పోర్టల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొన్నం మాట్లాడుతూ కేంద్ర రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ నిర్దేశకత్వంలో ఏర్పాటు చేసిన నేషనల్ ఇన్ఫర్ మేటిక్ సెంటర్ ద్వారా అభివృద్ధి చేసిన డిజిటల్ సేవలు అయినా సారధి పోర్టల్‌తో ఎన్నో ప్రయో జనాలు ఉన్నాయన్నారు. రవాణా శాఖలో ఎన్నో మార్పులు వచ్చాయన్నారు. తెలంగాణ రాష్ట్రానికి సాంకేతిక పరమైన మార్పులతో రోడ్డు ప్రమా దాల్లో మృత్యువాత పడకుండా, అంగవైకల్యం జరుగకుండా చూసుకోవాలన్నారు. రవాణా, రోడ్డు భద్రతలపట్ల డ్రైవర్లకు అవగాహన కల్పించాల న్నారు. కాలుష్యాన్ని నివారించేందుకు తెలంగా ణలో ఇవీ పాలసీ తెచ్చామన్నారు. రవాణా శాఖ నియమ నిబంధనలు పాటించాల న్నారు. లైసెన్ రెనువల్ స్ లో, వాహనాల రిజిస్ట్రేషన్‌లో బ్రోకర్లకు తావులేకుండా చేయాలన్నారు. బిసీ కులగణన 42 శాతం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమాల్ యాదవ్, రవాణా శాఖ ప్రిని స్పాల్ ఎసెక్రటరీ వికాస్ రాజ్, కమీషనర్ సురేంద్రమోహన్, హైదరాబాద్ జిలా ్ల కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సికింద్రాబాద్ ఆర్‌డిఓ ఎర్రి స్వామి, కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్, బోర్డు మెంబర్ బానుక నర్మధ మల్లికార్జున్, బోయిన్‌పల్లి మార్కెట్ చైర్మన్ ఆర్. ఆనంద్ బాబులతో పాటు రవాణా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అగ్ని వీరులకు డ్రైవింగ్ లైసెన్ స్లు, హెల్మెట్లను అందజేశారు.



అధికారుల ఎదుట పురుగులమందుతో నిరసన వ్యక్తం చేస్తున్న మహిళ

# అవగాహన సదస్సులో మహిళ ఆత్మహత్యాయత్నం

**చింతలపాలెం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** చింతలపాలెం మండలంలో భూభారతి అవగాహన సదస్సు జరుగుతుండగా దొంగల నాగరాజు పెట్రోల్ బాటిల్ తో తల్లి వీరమ్మ పురుగుల మందు డబ్బాతో ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించారు. భూ సమస్యల పై సమావేశం జరుగుతుండగా తమ భూసమస్యను పరిష్క రించాలని ఎన్నో ఏళ్లుగా రెవిన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అదికారులు పట్టించుకో వడంలేదని ఆరోపించారు. దీంతో పోలీసులు, రైతులు అడ్డుపడి తల్లి కొడుకులకు నచ్చచె ప్పారు. తమ భూమి విషయంలో ఎన్ని సార్లు అధికారుల వద్దకు తిరుగుతున్న భూ సమస్య పరిష్కారం కావడం లేదని అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ స్పందించి, భూ భారతి చట్టం ద్వారా తప్పకుండా న్యాయం జరుగుతుందని, తమ భూసమస్యలో పూర్తిస్థాయి విచారణ జరిపి న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# కేంద్ర క్యాబినెట్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

### ఇది బిసిల పోరాట విజయం : జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** దేశవ్యా ప్తంగా కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఇది బీసీల పోరాట విజయమని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఒక్రప్రక టనలో తెలిపారు. ఆలస్యంగానైనా కులగననణపై చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కులగణన చేపట్టాలని, జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచాలని దశాబ్దాలుగా బీసీలు ఉద్యమిస్తున్నారని, ముఖ్యంగా ఏప్రిల్ రెండవ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీల పోరుగర్జన పేరుతో మహా ధర్నా చేపట్టడం జరిగిందని, దేశవ్యాప్తంగా వేలాది మంది పాల్గొన్న ఈ ధర్నకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనడం జరిగిం దని, దీనితో కులగనణ డిమాండ్ దేశవ్యాప్తంగా చర్చ జరగడమే కాకుండా, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచినట్లుగా తాము భావిస్తున్నామని జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఇదే కాకుండా దేశవ్యాప్తంగా బీహార్, తెలంగాణ రాష్ట్రాలు ఇప్పటికే కూలగణన చేపట్టాయని దీంతో కేంద్ర ప్రభుత్వం కూడా అనివార్యంగా కులగనణ చేపట్టాల్సి న పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సైతం దేశవ్యాప్తంగా కులగనణ డిమాండ్‌ను జాతీయస్థాయిలో ఒకఎజెండాగా తీసుకొచ్చారనిఈసందర్భంగా రాహుల్ కూడా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు జాజుల పేర్కొన్నారు.

# రైతుకు భరోసా..భూభారతి చట్టం

### ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సంక్షేమం: రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి






బుధవారం భూభారతి అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, హాజరైన ప్రజలు

చిన్న చింతకుంట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : రైతన్నకు సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి 2025 చట్టంతో రైతులకు భరోసాగా నిలుస్తుందని రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు బుధవారం మండలంలోని శ్రీ కురుమూర్తి దేవస్థానం వద్ద చిన్న చింతకుంట కౌకుంట్ల మండలాలకు సంబంధించిన రైతులకు భూభారతి అవగాహన సదస్సు ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల అభిప్రాయం లేకుండానే నాలుగు గోడల మధ్య నలుగురు వ్యక్తులతో తీసుకొచ్చిన ధరణి చట్టంతో రైతులు ఎన్నో అవస్థలు పడ్డారని ఆయన దుయ్యబట్టారు ఈ భూభారతి చట్టాన్ని తీసుకురావడానికి దేశంలోని 18 రాష్ట్రాలలో అధికారుల బృందం పర్యటించి అక్కడి వ్యవసాయ చట్టాలను అధ్యయనం చేసి భూభారతి చట్టాన్ని రూపొందించామని ఆయన తెలిపారు ధరణిలో భూ సమస్యల పరిష్కారానికి గాను అధికారుల చుట్టూ తిరగలేక రైతన్నలు ఎన్నో అవస్థలు పడ్డారని అలాంటి అవస్థలను పడకుండా రైతులకు సంబంధించిన భూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకుంటే అక్కడనే పరిష్కారం లభిస్తుందని ఇది రైతులకు ఎంతో ఊరటనిస్తుందని ఆయన తెలిపారు. ఈ భూభారతి చట్టంలో 18 అంశాలను పొందుపరిచామని ఈ అంశాలతో భూ సమస్యలను పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు. ఈనెల 14న భూభాగ చట్టాన్ని నాలుగు జిల్లాలలో అవగాహన సదస్సుల పేరిట రైతులకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని ఇకపై నేరుగా రెవిన్యూ అధికారులే గ్రామాలలోకి వెళ్లి గ్రామ ప్రజలకు రైతులకు ఈ చట్టం పై అవగాహన కల్పిస్తారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ సర్వేయర్లు 300 పైగా ఉన్నారని వీటిని 1000 కి పెంచుతామని మంత్రి తెలిపారు. ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి 2025 చట్టం చారిత్రాత్మకమని ఈ చట్టం ద్వారా రైతన్న భూమికి భద్రత నిస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో దేవరకద్ర కొత్తకోట మండలాలలో సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని అదేవిధంగా నూతనంగా ఏర్పడిన కౌకుంట్ల మండలంలో రెవిన్యూ కార్యాలయము ఏర్పాటు చేయాలని ఇందిరమ్మ ఇండ్ల సంఖ్యను పెంచాలని మంత్రికి విన్నవించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతితో రైతుల కష్టాలు తొలుగుతాయని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి తెలిపారు. అంతకుముందు హెలిప్యాడ్ వద్ద మంత్రికి ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ ఘన స్వాగతం పలికి సభ వద్దకు తీసుకువచ్చారు. అక్కడ జ్యోతి ప్రజ్వలనతో సదస్సు ప్రారంభమైంది. ఈ సభలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, స్థానిక సంస్థల డిప్యూటీ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఆర్డిఓ నవీన్ కుమార్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కతలప్ప, విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, సిసి కుంట కౌకుంట్ల మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, తహసిల్దార్ ఎల్లన్న ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ 10వ తరగతి ఫలితాల్లో శ్రీచైతన్య విజయభేరి




**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** 2024-25 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యధిక మార్కులు 594 సాధించి విజయకేతనం ఎగురవేశామని శ్రీచైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ తెలిపారు. 593 ఆపైన మార్కులు సాధించిన విద్యార్థులు ముగ్గురు, 580 ఆపైన మార్కులు సాధించిన విద్యార్థులు 374 మంది, 550 ఆపైన మార్కులు సాధించిన వారు 3969 మంది విద్యార్థులు ఉన్నారని ఆమె తెలిపారు. ఇంగ్లీషులో 10866 మంది విద్యార్థులు ఏ గ్రేడ్లు, సోషల్లో 10320 మంది ఏగ్రేడ్, సెకండ్ లాంగ్వేజ్‌లో 10158 మంది విద్యార్థులు ఏ గ్రేడ్లు, సైన్స్‌లో 9983 మంది ఏ గ్రేడ్, మ్యాథ్స్‌లో 9898 మంది విద్యార్థులు ఏ గ్రేడ్లు, ఫస్ట్ లాంగ్వేజ్‌లో 9786మంది ఏ గ్రేడ్ సాధించారని తెలిపారు. అదేవిధంగా మొత్తం 11482 మంది విద్యార్థులకుగాను శ్రీ చైతన్య స్కూల్ సగటు మార్కు 600కుగాను 531, ఓవరాల్ పాస్ పర్సంటేజ్ 99.3 శాతం. అత్యధిక బ్రాంచ్‌లు నూటికి నూరుశాతం ఫలితాలు సాధించాయని తెలిపారు. ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 1వ ర్యాంకు, 100 లోపు ర్యాంకులు 19 మంది, 1000 లోపు ర్యాంకులు 123 మంది శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు సాధించారని తెలిపారు.

శ్రీచైతన్య సాధించిన ఇంతటి ఘనవిజయాలకు దరిదాపుల్లో దేశంలోగాని, రాష్ట్రంలోగాని మరే ఇతర విద్యా సంస్థ లేదని శ్రీచైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ తెలియజేశారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, రీసెర్చ్ ఓరియెంటెడ్ టీచింగ్ మెథడాలజీ, సిఓఐపియల్, సిఐపియల్, యమ్‌పియల్, ఐకాన్, సిబ్యాచ్, యస్‌బ్యాచ్, టెక్నో వంటి పటిష్టమైన అకడమిక్ ప్రోగ్రామ్స్, మైక్రో లెవల్ టీచింగ్ సిస్టమ్,అంకిత భావంతో పనిచేసే అధ్యాపకులు వలన మాత్రమే ఇలాంటి అద్భుత ఫలితాలు సాధ్యమవుతున్నా యని శ్రీచైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ తెలిపారు. ఇంతటి అనితర సాధ్యమైన విజ యానికి కారణమైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ నాగేంద్ర అభినందనలు తెలియజేశారు.

### కేంద్ర నిర్ణయం

## చారిత్రాత్మకం: ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించడం చారిత్రాత్మక నిర్ణయం అని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య ఓ ప్రకటన తెలిపారు. బీసీ సంఘాలు, బీసీ ప్రజల మనోభావాలను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గుర్తించి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకోవడం పట్ల వ్యక్తం చేస్తున్నామన్నారు. కుల గణన తర్వాత బీసీలకు చట్టసభలలో 50రిజర్వేషన్లు, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ రిజర్వేషన్ల పెంపు వంటి నిర్ణయాలు కూడా తీసుకుంటారని కృష్ణయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీల ఆశలకు ఆశయాలకు అలాగే డిమాండ్లకు అనుగుణంగా ప్రధానమంత్రి నిర్ణయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే జనగణనలో కులగణన చేయాలని గతంలో సుప్రీం కోర్టులో జాతీయ బి.సి సంక్షేమ సంఘం వేసిన కేసును ఉపసంహరించుకోవాలని నిర్ణయించామనికృష్ణయ్య తెలిపారు.

## కులగణన పేరుతో కాంగ్రెస్, మిత్రపక్షాలు స్వార్థపూరిత రాజకీయాలు

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** కుల గణన పేరుతో కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు స్వార్థపూరిత రాజకీయాలకు తెరలేపాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఈ మేరకు కేంద్ర మంత్రి మాట్లాడుతూ కులగణను రాజకీయ అస్త్రంగా వాడుకుని ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేందుకు ప్రయత్నించాయన్నారు. జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేయడంతో పాటు ప్రధానమంత్రి నరేంద్రమోడీ హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నానని అన్నారు. ప్రజాప్రయోజనాలను కాపాడే విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందన్నారు. గతంలో మోడీ సర్కారు అగ్రవర్ణ పేదలకోసం 10 ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు తీసుకుని వచ్చిందన్నారు. 1881 నుంచి 1931 కులగణన జరిగేది, కానీ స్వాతంత్ర్యానంతరం కులగణన జరగకూడదని కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దీని ప్రకారం 1951 నుంచి నేటివరకు ఏనాడూ కులగణన జరగలేదన్నారు. 1951లో జరిగిన కులగణనలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన గణాంకాలను మాత్రమే లెక్కించారని అన్నారు. ఇది ఇవాళ కేంద్రప్రభుత్వం సడన్‌గా తీసుకున్న నిర్ణయం కాదు. 18 సెప్టెంబర్ 2024. కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ కులగణనపై సరైన సమయంలో అందరికీ తెలియజేస్తామని చెప్పారు. తదనుగుణంగానే ఇవాళ కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం వెల్లడించిందన్నారు.

## నీట్ అడ్మిట్ కార్డులు విడుదల చేసిన ఎన్‌టిఏ

### 4న మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు పరీక్ష

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** దేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో ఎంబిబిఎస్‌తోపాటు బిడిఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయస్థాయిలో నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)-2025 యూజీ పరీక్షకి సంబంధించిన అడ్మిట్ కార్డులను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) బుధవారం విడుదల చేసింది. ఈ నెల 4న దేశ వ్యాప్తంగా నీట్-2025 పరీక్ష జరగనున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా విద్యార్థులకి సంబంధించిన అడ్మిట్ కార్డులను ఎన్‌టిఏ విడుదల చేసింది. దీంతో విద్యార్థులు తమకు ఎక్కడ పరీక్షా కేంద్రం వచ్చిందో తెలుసుకొని అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించింది. మే 4న నీట్ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనుంది. అడ్మిట్ కార్డు కోసం .. విద్యార్థులు తమ అప్లికేషన్ నంబర్, పాస్ వర్డ్, క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# టెన్త్ ఫలితాల్లో గురుకులాల హవా

### 97.79 శాతంతో బిసి గురుకులాలు

### 97.71 శాతం ఉత్తీర్ణత సాధించిన ఎస్సీ గురుకులాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** బుధవారం ప్రకటించిన 10వ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలోని గురుకులాలు ఉత్తీర్ణత సత్తా చాటాయి. 97.79 శాతంతో రెండో స్థానంలో బిసి గురుకులాల విద్యార్థులు సాధించారు. 17431 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా వారిలో 17046మంది ఉత్తీర్ణత సాధించారు. 243 గురుకులాల్లో వందశాతం ఉత్తీర్ణతను 143 పాఠశాలలు సాధించాయి. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను, సిబ్బందిని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బిసి సంక్షేమ శాఖ కార్య దర్శి శ్రీధర్, ఎంజేపీ కార్యదర్శి బడుగు సైదులు అభినందించారు. **97.71 శాతం ఉత్తీర్ణత సాధించిన ఎస్సీ గురుకులాలు:** 10వ తరగతి ఫలితాల్లో ఎస్సీ గురుకులాలు 97 .71 శాతం ఉత్తీర్ణత సాధిం చాయి. గురుకులాల్లోని 113 విద్యాలయాల్లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించినట్టు గురుకుల సొసైటీ కార్యదర్శి డాక్టర్ విఎస్ అలగు వర్షిణి తెలిపారు. ఈ ఏడాది మార్చిలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్) లో చదువుతున్న విద్యార్థులు 10 వ తరగతి ఫలితాల్లో మెరుగైన ఫలితాలను సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 235 పాఠశాలలో 2024-25 విద్యాసం వత్సరానికి గాను మొత్తం 17,712 మంది విద్యా ర్థులు పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 17,307 మంది విద్యార్థులు ఉత్తీర్ణుల య్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉత్తీర్ణత శాతం 92.78శాతం కాగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలసంస్థలో నమోదైన ఉత్తీర్ణత శాతం 97.71శాతం. 113 గురుకులాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. 99 శాతం 95 శాతం వరకు 88, 95 శాతానికి దిగువగా ఫలితాలను సాధించిన గురుకులాలు 34.

# ప్రతిధ్వనించిన నారాయణ స్కూల్స్ విజయశంఖారావం

### 594/600 మార్కులతో స్టేట్ టాప్ మార్కుతో మరోసారి సత్తాచాటిన నారాయణ.

### అన్ని సబ్జెక్టుల్లో ఏ గ్రేడ్స్ సాధించిన విద్యార్థులు 36876



**హైదరాబాద్, ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** తెలంగాణ ఎస్.ఎస్.సి 2025 ఫలితాల్లో నారాయణ హవా కొనసాగింది. ఎప్పటిలాగే నారాయణ విద్యార్థులు తమ ప్రతిభతో పైచేయి సాధించారు. స్టేట్లోనే అత్యధిక మార్కులతో నారాయణ విద్యార్థిని శ్రీమారెడ్డి (హెచ్.టి.నెం: 2521108194) 594 మార్కులతో చరిత్ర సృష్టించింది. అదేవిధంగా 593, 583, 592 వంటి టాప్ మార్కులతో పాటు 590 ఆపైన మార్కులు 22 మంది విద్యార్థులు సాధించారని నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్ డా పి, సింధూర నారాయణ, పి. శరణి నారాయణ మరియు నారాయణ విద్యా సంస్థల కోర్ కమిటీ సభ్యురాలు శ్రీమతి రమా నారాయణ తెలిపారు. మ్యాథ్స్ సబ్జెక్టులో ఎ గ్రేడ్ సాధించిన విద్యార్థులు 5909, సైన్స్ సబ్జెక్టులో ఎ గ్రేడ్ సాధించిన విద్యార్థులు 5702, సోషల్ సబ్జెక్టులో ఎ గ్రేడ్లు సాధించిన విద్యార్థులు 6485, ఇంగ్లీష్ సబ్జెక్టులో ఎ గ్రేడ్ సాధించిన విద్యార్థులు 7124, ఫస్ట్‌ల్యాంగ్వేజ్ ఎ గ్రేమ్లు సాధిం చిన విద్యార్థులు 5789, సెకండ్ లాంగ్వేజ్‌లో ఎ గ్రేడ్ సాధించిన విద్యార్థులు 5867 మొత్తంగా ఏ గ్రేడ్‌లు 36876మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. నారాయణ మొత్తం విద్యార్థుల సగటు మార్కు 517గా ఉండన్నారు. తెలంగాణలో 517 సగటు మార్కు సాధించిన ఏకైక విద్యాసంస్థ నారాయణ మాత్రమే అని పేర్కొన్నారు. తెలంగాణలో 8059 మంది విద్యార్థులలో 99.4 ఉత్తీర్ణతా శాతం సాధించిన ఘనత ఒక్క నారాయణకే దక్కిందన్నారు. 66 బ్రాంచీలలో 100 పాస్ పర్సంటేజ్ సాధించినట్లు తెలిపారు. అదే సమయంలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పోటీపరీక్షలకు సంబంధించిన సిలబస్ ను తమ రోజు వారిసిలబస్‌లో భాగంగా బోధించటం ద్వారా నారాయణ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. నారాయణ సీఓస్పార్క్, ఒలింపియాడ్, ఈటెక్నో,మెడిస్పార్క్ ప్రోగ్రామ్స్ బోధన చేయటం కారణంగానే ఘనవిజయాలను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. అదే విధంగా గ్రేడ్ పాయింట్స్ అయినా లేక మార్కుల్లోనైనా పదవ తరగతి ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల్లో ఎల్లప్పుడూ నారాయణే నెం.1 స్థానంలో నిలుస్తుందని నారాయణ స్కూల్స్ డైరెక్టర్ డా పి. సింధూర నారాయణ పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, పటిష్టమైన ఆకథమిక్ ప్రోగ్రామ్స్, ప్రధాన సబ్జెక్టులపై స్ట్రాంగ్ ఫౌండేషన్, సబ్జెక్టులోని కాన్సెప్టులను ఇట్టే అర్థం చేసుకునేలా టీచింగ్ మెథడాలజీ నారాయణ విజయానికి అసలైన రహస్యాలని పేర్కొన్నారు. కోర్ కమిటీ సభ్యురాలు రమా నారాయణ మాట్లాడుతూ నేటి పోటీప్రపంచంలో ఎగ్జామ్స్ అన్ని ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నందున నారాయణ సంస్థ కూడా తన విద్యార్థుల కోసం స్కూల్ స్థాయి నుండే ఆన్‌లైన్ ఎగ్జామ్స్‌పై శిక్షణ అందించేందు ఎన్‌బెర్న్ ప్లాట్ఫామ్ ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ ప్లాట్ ఫామ్లో ముఖ్యంగా అంశాల వారీగా, అధ్యాయాల వారీగా పాఠ్యాంశాలపై పట్టు కోసం పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే పరీక్షా సమయంలో ఆందోళనకు గురైయ్యే విద్యార్థుల కోసం దిశ ప్రోగ్రామ్ ను ప్రవేశపెట్టిననట్లు తెలిపారు. ఏదేని కారణం చేత విద్యార్థులు ఒత్తిడికి గురి అయ్యి ప్రవర్తనలో విపరీతమైన మార్పులు వచ్చినట్లయితే వారి కోసం ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించి, వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించటమే దిశ ప్రోగ్రామ్ లక్ష్యమన్నారు. నారాయణ డైరెక్టర్ శరణి నారాయణ మాట్లా డుతూ విద్యార్థుల్లో ప్రతిభ మెరుగు పరిచేందుకు నారాయణ అధ్వాన్స్ గా ఆలోచిస్తుందన్నారు. పక్కా ప్లానింగ్‌తో బోర్డ్ పరీక్షలతో పాటు ఒలింపియాడ్, ఇతర పోటీపరీక్షలకు సన్నద్ధం చేయటం నారాయణ ప్రత్యేకత అని తెలియ జేశారు. డైలీ ప్రాక్టీస్ టెస్టు (డి.పి.టి) పార్ట్ టెస్ట్లు, స్కిల్ టెస్ట్లు మరియు ప్రత్యేకమైన కాలిగ్రఫీ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిస్క్రిప్టివ్ ఎగ్జామ్స్ పై ప్రత్యేక వర్క్ షాప్స్ నిర్వహణతో విద్యార్థుల్లో ఆత్మవి శ్వాసం నింపుతున్నామన్నారు. ఇంతటి అనితరసాధ్యమైన విజయానికి కారణం అయిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందాన్ని నారాయణ విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.పునీత్ ప్రత్యేకంగా అభినందించారు.

## భక్తుల మృతిపై దిగ్భ్రాంతి :మాజీ ఎంపీ బెల్లాన



చీపురుపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

సింహాచలం చందనోత్సవంలో భక్తుల మృతిపై విజయనగరం జిల్లా మాజీ పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రమాద ఘటన పైన విచారం వ్యక్తం చేశారు. విశాఖ జిల్లా సింహాద్రి అప్పన్న స్వామి చందనోత్సవంలో గోడ కుప్పకూలి భక్తులు మృతి చెందడం బాధ కలిగిస్తుంది అన్నారు. అదేవిధంగా చీపురుపల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు ఇప్పిలి వెంకటనర్సమ్మ కూడా ప్రమాద సంఘటన పైన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చందనోత్సవం సందర్భంగా రూ.300 టికెట్ క్యూలైన్ పై గోడ కుప్పకూలి భక్తులు మృత్యువాత పడటంపై తీవ్రవిచారం వ్యక్తం చేశారు. స్వామివారి నిజరూప దర్శనానికి వచ్చిన భక్తులు ఇటువంటి దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని, మరణించిన భక్తుల కుటుంబాలను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## కరాటేలో సత్తా చాటిన విద్యార్థులు

శృంగవరపుకోట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



మలేషియాలోని కౌలాలంపూర్ లో ఎప్రిల్ 25నుంచి 27వరకు నిర్వహించిన హయాషిహ్ పోర్టీన్త్ సైలెంట్ నైట్ కరాటే కప్-25పోటీల్లో ఎస్.కోట విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచి పతకాలు సాధించారు. ఎస్.కోటకు చెందిన కరాటే బ్లాక్ బెల్ట్ ఫిఫ్త్ డాన్ కోచ్ వి.శ్రీను వాసరావు వద్ద శిక్షణ పొందిన వి.హర్దిక్ వినయ్,బి.వినయ్‌లు పోటీల్లో తమ సత్తాను నిరూపించుకున్నారు. అండర్-10గ్రూపులో బి.వినయ్ స్వర్ణ పతాకాన్ని కైవసం చేసుకున్నాడు.అలాగే అండర్-13గ్రూపులో వి.హర్దిక్ వినయ్ రజత పతాకాన్ని సాధించాడు.ఈసందర్భంగా పతకాలు సాధించిన విజేతలకు ఏపీ కరాటే అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కొండ్రు కీర్తన్,సెక్రటరీ వి.నరేంద్ర దుర్గా ప్రవీణ్‌లు విజేతలకు పతకాలు అందజేసి అభినందనలు తెలిపారు. అదేవిధంగా కోచ్ శ్రీనివాసరావును కూడా వారు అభినందించారు.

## విద్యుత్ సర్క్యూట్‌తో మూడు ఆవులు మృతి



పాచిపెంట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

గత రెండు రోజుల క్రితం గాలి వర్షం వల్ల విద్యుత్ స్తంభాలు వైర్లు పంట పొలాల్లో పడి పోవడంతో మేతకు వెళ్ళిన ఆవులు విద్యుత్ సర్కుట్తో బుధవారం మృతి చెందాయి. ఈ విషయం తెలుసుకున్న రైతు ఎం . సురేష ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో గోగాడవలస సమీపన ఈ సంఘటన చోటు చేసుకుంది. ఈ మూడు ఆవులు విలువ సుమారు రెండు లక్షల రూపాయలు , గత మూడు రోజుల క్రితం వీసిన గాలులకు విద్యుత్ వైర్లు పడి ఉన్నాయి. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి నా పట్టించుకోలేదని రైతును బోరును విలపిస్తున్నారు. సంబంధిత అధికారులు చేసుకొని మృతి చెందిన ఆవులు నష్టపరిహారం చెల్లించాలని రైతు సురేష్ కోరుతున్నారు.

## సింహాచలం దుర్ఘటన బాధాకరం-ఎమ్మెల్యే



శృంగవరపుకోట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

సింహాచలం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వద్ద మంగళవారం రాత్రి గోడ కూలిపోయి ఏడుగురు భక్తులు మృతి చెందిన సంఘటన బాధాకరమని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతునుని ప్రార్థిస్తున్నానని ఈసందర్భంగా ఆమె దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

## గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యంపై అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు : డి.జి.పి.ఓ.కొండలరావు



పాచిపెంట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

మండలంలో గల 29 గ్రామపంచాయతీ పరిధిలో సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాల్లో పారిశుధ్యంపై దృష్టి సారించి గ్రామాల్లో పరిశు భ్రంగా ఉంచుకోవాలని అలా లేనియెడల పారిశుధ్యం పై అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని గ్రామపంచాయతీ కార్యదర్శులకు జిల్లా గ్రామీణ పంచాయతీ అధికారి టి కొండలరావు హెచ్చరించారు. మండల కేంద్రమైన పాచిపెంటలో బుధవారం చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రం వద్ద కార్యదర్శితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనర్ పంచాయతీ రాజ్ వారి ఆదేశములు మేరకు 15 మండలాల్లో అత్యధిక జనాభా ఉన్న గ్రామ పంచాయతీలు యొక్క ఎస్ డబ్ల్యూ పి సి షెడ్స్ పరిశీలించారు. కార్యదర్శులు అందరు కూడా తమ సూచనలు అమలు చేయాలని సూచించారు. ఈ ఓ పి ఆర్ డి మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రంలో విరిగిన చెట్టు

దత్తిరాజేరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



మండల కేంద్రంమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం రాత్రి గాలి కురిసిన వర్షానికి హాస్పిటల్లో ఉన్న చెట్టు ప్రహరీ గోడమీద పడి గోడ.కూలిపోయింది ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు స్థానికులు తెలిపారు. ఆపక్కనే వరుసగా మూడు. విద్యుత్ స్తంభాలు నేలమట్టం అయ్యాయి. విరిగిన విద్యుత్ స్తంభాలను విద్యుత్ సిబ్బంది. వెంటనే స్పందించి పనులు పూర్తి చేశారు ప్రభుత్వ కార్యాలయాలకు ఎటువంటి అంతరాయం లేకుండా విద్యుత్ అధికారులు పనులు పూర్తి చేశారన్నారు.

## గుంతల రహదారికో దండం ....అడుగడుగునా గండం...!



కొమరాడ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

అసలే గోతులు ఆపై కురుస్తున్న వర్షాలకు మండలం లో అంతర్రాష్ట్ర రహదారి అధ్వానంగా తయారయింది. వైసిపి ఐదేళ్ల పాలనలో రహదారులపై దృష్టి సారించక పోవడంతో గోతులు మయంగా ఉన్న రహదారులు తాజా వర్షాలతో మరింత దారుణంగా ఉన్నాయి. నాలుగు రాష్ట్రాలకు నిత్యం వందలాది భారీ వాహనాలు ప్రతిరోజు రాకపోకలు సాగించే పార్వతీపురం- కూనేరు రహదారి దుస్థితి ఇది. గత ఐదేళ్లలో వైకాపా పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఈ రహదారి పూర్తిగా గోతులుమయం అయింది. అడుగుకో గొయ్యిచందంగా తయారయింది దీంతో ఈ రహదారిపై ప్రయాణం దినదిన గండంగా తయారైందని వాహన చోదకులు వాపోతున్నారు రహదారిపై ఏర్పడిన భారీ గుంతలకి తోడుగా వర్షపు నీరు చేరడంతో వాహన చోదకులు మరింత ఇబ్బందులకు గురవుతున్నారు ముఖ్యంగా ఇందిరానగరం, చొల్లపదం గ్రామల సమీపంలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది.ఇక్కడ వర్షపు నీరు గుంతలలో భారీగా చేరడంతో ద్విచక్ర వాహనాలు కార్లు ఆటోలు వెళ్లాలంటే సాహసం చేయవలసిందేనని వాహన చోదకులు చెబుతున్నారు ఈ రహదారి గుండా ఒడిస్సా, ఛత్తీస్గఢ్, జార్ఖండ్ ,మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు ప్రతినిత్యం వందలాది లారీలు సరుకులను రవాణా చేస్తుంటాయి. అందులోనూ పరిమితికి మించి వాహనాలు రాకపోకలు సాగించడం వల్ల రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది.తక్షణమే కూటమి ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ స్పందించి రహదారికి కనీసం మరమత్తు పనులైనా చేపట్టాలని ప్రయాణికులు, వాహనచోదకులు కోరుతున్నారు.

## కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యల పరిష్కారానికి వినతి

పార్వతీపురం, ఏప్రిల్30, ప్రభాతవార్త



వైద్య ఆరోగ్యశాఖ ఎన్ హెచ్ ఎం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ద్వారా ప్రజారోగ్య వ్యవస్థలో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న మా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలను మీరే పరిష్కరించాలని ఏపీఎంసీఏ నాయకులు ఎమ్మెల్యే బోనెల విజయచంద్రను కోరారు. బుధవారం స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు మాట్లాడుతూ 2019 నుంచి గ్రామీణ ప్రాంతాల్లో గల ఆరోగ్య ఉప కేంద్రాల్లో బిఎస్సి నర్సింగ్ పట్టభద్రులను కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా నియమించారని, అప్పటినుంచి ఆరోగ్య వ్యవస్థను బలపరుస్తూ ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలను అందిస్తున్నామన్నారు. నేటికి ఆరేళ్లు పూర్తి చేసుకున్నప్పటికీ ఇంతవరకు మాకు ఉద్యోగ భద్రత, ఆర్థిక భద్రత కల్పించలేదన్నారు. గత ఏడు నెలలుగా మాకు జీతభత్యాలు, క్లినిక్ అద్దెలు చెల్లించకపోవడంతో ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మా ఉద్యోగులను ప్రభుత్వం ఆదుకునే విధంగా మీరు కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఉపాధ్యాయ వృత్తి ఉత్కృష్టమైనది : ఎంఎల్సీ డాక్టర్ సురేష్ బాబు



నెల్లిమర్ల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

ఉపాధ్యాయ వృత్తి ఉత్కృష్టమైనదని ఎంఎల్సి డాక్టర్ పివివిసూర్యనారాయణరాజు (సురేష్ బాబు ) అన్నారు. నెల్లిమర్ల మండల విద్యాశాఖాధికారి -2 ఈపు విజయ్ కుమార్ ఉద్యోగ విరమణ ను పురస్కరించుకుని మండలంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో జరజాపుపేటలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో బుధవారం ఎంఇఓ 1 యుఎస్ఎన్ మూర్తి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఎంఎల్సీ డాక్టర్ సురేష్ బాబు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు అన్ని వృత్తుల్లో ఉపాధ్యాయ వృత్తి గౌరవ ప్రదమైనదని అన్నారు. వృత్తిలో అంకిత భావం ప్రదర్శించిన వారికి ప్రజల్లో ఎల్లపుడూ ఆదరణ, గుర్తింపు ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయ ఎంఎల్సీ గాదె శ్రీనివాసులునాయుడు మాట్లాడుతూ విజయకుమార్ మాస్టారు ఉపాధ్యాయ వృత్తితో పాటు కళా రంగంలో కూడా నైపుణ్యం ప్రదర్శించి రాష్ట్ర జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్టలు తెచ్చుకున్నారని అన్నారు. మాస్టార్ని మిగిలిన ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ తో పాటు మాజీ ఉపాధ్యాయ ఎంఎల్సె పాకలపాటి రమువర్మ , నగర పంచాయితీ చైర్పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, జిల్లా విద్యాశాఖాధికారి యమాణిక్యం నాయుడు. ఉప విద్యాశాఖాధికారులు రమణ, మోహనరావు ఎంఇఓ లు శ్రీనివాసరావు . ప్రముఖ దర్శకుడు రచయిత,నటుడు కెకెఎల్ స్వామి. ఎంపిడీ ఓ రామకృష్ణరాజు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కడలి సత్య సాయి గణేష్ మద్దుల సన్యాసిరావు, ఉండు శ్రీనివాసరావు, పతివాడ త్రినాధరావు, మద్దిల సత్యనారాయణ, తాలాడ మహేష్, కొత్తకోట రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ సరుకులు ఇవ్వను ఎవ్వరికైనా చెప్పుకొండి ...!

సాలూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త




సాలూరు మండలం దలైవలస పరిధిలో ఉన్న గ్రామ ల గిరిజనులు రేషన్ సరుకులు అందక ఇబ్బందులు పడుతున్నారు. రేషన్ సరుకులు అడిగితే సేల్స్ మాన్ నిర్ల క్ష్యంగా ఇవ్వనని చెబుతూ ఎవరికి చెబుతారో చెప్పుకోండి అని అనడంతో పట్టణ తాసిల్దార్ కు చెప్పుకుందామని కార్యాలయం ఎదుట బుధవారం నిరసన చేపట్టారు. వారు మాట్లాడుతూ దలైవలస జిసిసి డిపో పరిధిలో 250 రేషన్ కార్డులు ఉండగా గత 2 నెలలుగా సేల్స్ మేన్ రేషన్ సరుకులు పంపిణీ చేయడం లేదన్నారు. దీనివలన మా కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నామని రేషన్ అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడమే కాకుండా ఎరికి చెప్పుకుంటారో చెప్పు కోండని అన్నాడన్నారు. అంతేకాకుండా రేషన్ సరుకులు అందేవిధంగా అలాగే సేల్స్ మెన్ పై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం.శ్రీనువాసరావు, ఈశ్వరరావు, వెంకట్రావు,అజయ్, నాగేశ్వరరావు, జగ్గారావు,రాము తదితరులు పాల్గొన్నారు.

## కొత్త మంచి నీటి ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన



గజపతినగరం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

గజపతినగరం మేజర్ పంచాయతీ పరిధిలో మరో రక్షిత మంచినీటి పథకం ట్యాంక్ నిర్మాణ పనులకు సర్పంచ్ నరవ కొండమ్మ బుధవారం శంకుస్థాపన చేశారు. పాత ట్యాంకు స్థానంలో ఈ కొత్త నిర్మాణ పనులు జలజీవన్ మిషన్ నిధులు నుంచి చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఉప సర్పంచ్ కర్రీ రామునాయుడు, ఎంపీటీసీ కర్రీ కళావతి, పంచాయతీ ఈవో జనార్ధన్ రావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పదవుల కన్నా ప్రజాభిమానం గొప్పది... డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున..

చీపురుపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



పదవుల కన్నా ప్రజాభిమానం గొప్పదని. డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. బుధవారం చీపురుపల్లిలో శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. చైర్మన్ పదవిని దక్కించుకున్న అనంతరం కార్యకర్తలు, అభిమానులతో స్థానిక మూడు రోడ్ల కూడలి నుండి భారీ ఎత్తున బాణాసంచా సామాగ్రిని కాల్చి చీపురుపల్లి మండలం గ్రామం నందు వేంచేసియున్న శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు. గత ఆరు ఏడు సంవత్సరాలుగా పార్టీ బలోపేతానికి తన వంతు శక్తి సామర్థ్యలతో కృషి జరిపాను అన్నారు. తనకు లభించే ఈ పదవి కన్నా ప్రజాభిమానం గొప్పదని నాగార్జున గుర్తు చేశారు. ఈ పదవితో చీపురుపల్లికే కాకుండా జిల్లాకి కూడా తీసుకొస్తానని నాగార్జున అన్నారు.ఆలయ కమిటీ ఈవో బి శ్రీనివాస్ అమ్మవారి చిత్రపటానితో నాగార్జునను సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం నాయకులు ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, బీసీ సెల్ అధ్యక్షులు ముల్లు రమణ, ఇల్లాపు ఆదినారాయణ, పాల్గొన్నారు.

## ఆ మూడు యూపీ స్కూళ్ళు ఇక నుండి హైస్కూళ్ళు

గరివిడి ఏప్రిల్ 30 ప్రభాతవార్త

మండలంలోని అర్థమూరు,కె.పాలవలస, గోట్నంది ప్రాథమికోన్నత పాఠశాలలుఉన్నత పాఠశాలలు గా అప్ గ్రేడ్ కానున్నాయి.ఇప్పటికే విద్యాశాఖ అధికారులు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించారు. ఈ విద్యా సంవత్సరం నుండి ఈ మూడు పాఠశాలలు హైస్కూళ్ళు గా మారనున్నాయి. 117 అలెటర్నేటివ్ జి.ఓ ప్రకారం పాఠశాలలు అప్ గ్రేడ్ కానున్నాయి. త్వరలో అధికారికంగా జి.ఓ రానుంది. ఒక్కో పాఠశాలలో 6,7,8 తరగతుల్లో 56 మందికి పైగా విద్యార్థులు ఉన్న నేపథ్యంలో కొత్తగా మంజూరు కానున్న ఉన్నత పాఠశాలలకు హెచ్.ఎం.,. ,పి.డి పోస్టులు మంజూరు చేయరు..75 మంది కి పైగా విద్యార్థులు ఉన్న పరిస్థితిలో ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పోస్టులు మంజూరు కానున్నాయి. ఎంతోకాలంగా నిరీక్షిస్తున్న విద్యార్థుల కు ఉన్నత పాఠశాల లు మంజూరు కానుండటం తో వారిలో ఆనందం తొణికిస లాడుతోంది. తమ పిల్లలు సొంతూరు లొనే ఉన్నత విద్య అభ్యసించేందుకు అవకాశం కలుగుతుండటం పట్ల విద్యార్థులు తల్లిదండ్రుల్లో ఆనందం వెల్లివిరిస్తోంది. ఈ మేరకు విద్యాశాఖ అధికారులు కి,ప్రజాప్రతినిధులు కి ఆయా గ్రామాల ప్రజానీకం అభినందనలు తెలుపు కుంటున్నారు.

## ఆహారమే - ఆరోగ్యం : జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు( డిపిఎం) పి. షణ్ముఖరాజు



గరుగుబిల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:

గరుగుబిల్లి మండలంలోని నందివానివలస, తోటపల్లి గ్రామాలలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులతో విత్తనబంతులు తయారు చేయించడం మరియు పలు పంటలు పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ మనం తినే ఆహారం ఏ విధమైన రసాయనికి ఎరువులు- పురుగు మందులు ఉపయోగించకుండా సహజ వనరులను ఉపయోగించుకుని పండించే పంటల ఉత్పాదకాలు వినియోగించడం వలన ఆరోగ్యకరంగా ఉంటామని, విష పదార్థాలు పంటలపై ఉపయోగించిన ఆహార పదార్థాలు తినడం వలన అనారోగ్యం గురికావాల్సి వస్తుందని, ఆరోగ్యంగా ఉండాలన్న - అనారోగ్యంగా ఉండాలన్న అది మన చేతులలో ఉందని అందుకు ప్రతి ఒక్కరు కూడా ప్రకృతి వ్యవసాయ విధానాలు ఆచరించి ఆరోగ్యాలను కాపాడుకోవడమే కాకుండా భావితరాలకు మంచి వాతావరణాన్ని, సారవంతమైన భూమిని,ప్రకృతిని కాపాడుకునేటట్లు చేయాలన్నారు. పలు రకాల విత్తనాలను బీజామృతంతో విత్తన శుద్ధి చేసి, ఒండ్రు మట్టి మరియు ఘనజీవామృతం పొడి, కట్టెల బూడిద ను పొరలు పొరలుగా పట్టించడం వలన విత్తనం గుండ్రని బంతివలే ఏర్పడుతుందని పొలంలో నేరుగా జల్లుకోవడం వలన, పక్షులు మరియు సూక్ష్మ క్రిములు నుంచి నష్టం కలగకుండా ఉంటుందని, వర్షాలు పడిన తక్షణమే మొలక శాతం ఎక్కువగా వస్తాయని, ఏ విధమైన ఖర్చు లేకుండా పంటలు బాగా పండి దిగుబడులు పెరుగుతాయని, జిల్లాలోని 15 మండలాల్లో ఈ విత్తన బంతులు తయారుచేయ కార్యక్రమం కార్యకర్తలు, రైతులకు అందుబాటులో ఉండి తయారు చేపించడం జరుగుతుందన్నారు, ఎన్ఎఫ్ఏ జి. అన్నపూర్ణ, సిబ్బంది డి. వెంకట నాయుడు,జి.లత రైతులు అంబటి రమేష్, గంగు నాయుడు, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుకు బాలుడు మృతి



శృంగవరపుకోట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:

పిడుగు పాటుకు బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలోని కొండ ప్రాంతంలో ఉన్న దారపర్తి పంచాయతీ పొర్లు గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది.ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కేరంగి కిరణ్(11) తన స్నేహితులతో కలిసి ఉదయం గ్రామ సమీపంలో క్రికెట్ ఆడుతుండగా పెద్ద మెరుపులుతో వర్షం మొదలైంది.దీంతో కిరణ్ పక్కన ఉన్న పనస చెట్టు వద్దకు పరుగులు తీశాడు.ఒక్క సారిగా పెద్ద శబ్దంతో పనస చెట్టుపై పిడుగు పడడంతో చెట్టు కింద ఉన్న కిరణ్ అపస్మారక స్థితిలోకి వెళ్లి పోయిడు.ఈవిషయం తెలుసుకున్న కుటుంభ సభ్యులు వెంటనే కిరణ్ ను ఎస్.కోట ప్రభుత్వ ఆశుపత్రికి తరలించారు.అయితే కిరణ్ అప్పటికే మృతి చెందినట్లు తెలుస్తుంది.కిరణ్ వేపాడ మండలం గంగుపూడి పాఠశాలలో స్కూల్లో మూడవ తరగతి చదువుతున్నాడు. అలాగే గ్రామానికి చెందిన బోయిన అనీల్ ఆప్రాంతం సమీపంలో ఉండడంతో పిడుగు పాటుకు తీవ్రంగా గాయపడ్డాడు.అనీల్ ను కూడా స్థానికులు వెంటనే ప్రభుత్వ ఆశుపత్రికి తరలించారు.ప్రస్తుతం అనీల్ చికిత్స పొందుతున్నాడు.అలాగే పిడుగు పాటుకు రెండు గోవులు కూడా మృతి చెందాయి.ఈవిషయం తెలుసుకున్న దారపర్తి సర్పంచ్ బట్నాని సన్యాసి ఆశుపత్రికి వెళ్లి మృతిని కుటుంభాలను పరామర్శించారు.ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.



## తెర్లాం ఏఎస్ఐగా భాస్కర్ రావు

తెర్లాం ఏప్రిల్ 30, ప్రభాతవార్త

తెర్లాం పోలీస్ స్టేషన్ ఏఎస్ఐగా జి.భాస్కరరావు ఇటీవల నియమితులయ్యారు. బొబ్బిలి పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా పని చేసిన ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. బుధవారం ఆయన పదవి బాధ్యతలు చేపట్టారు. ఎస్ఐ ఆదేశాల మేరకు మండలంలో శాంతి భద్రతలు పరిరక్షణకు, రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## టిడిపి జిల్లా అధ్యక్షుడు నాగార్జునకు అప్పలనారాయణ శుభాకాంక్షలు

నెల్లిమర్ల ఏప్రిల్ 30 ప్రభాతవార్త



జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ నూతన చైర్మన్గా నియమితులైన తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున కు నెల్లిమర్ల నియోజకవర్గం డెంకాడ మండలం టిడిపి నేత, మాజీ జడ్పిటిసి పతివాడ అప్పలనారాయణ, పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. నాగార్జునకు డిసిసిబి చైర్మన్గా పదవి లభించిన సందర్భం పురస్కరించుకొని డెంకాడ మండల నాయకులు ఆయనను కలుసుకొని గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అప్పలనారాయణ మాట్లాడుతూ నాగార్జున హయాంలో జిల్లా రైతులకు ఇతోదికంగా న్యాయం జరుగుతుందని అన్నారు. రైతు కుటుంబాల ఆర్థిక పరిపుష్ట పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పతివాడ అప్పలనారాయణతోపాటు, తెలుగు యువత రాష్ట్ర నాయకుడు పతివాడ విద్యాసాగర్నాయుడు, మహిళా నాయకురాలు చిల్ల పద్మావతి, చీకటి సుహాసిని అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ స్కూల్‌కు హడ్కోవారి ఫర్నిచర్ వితరణ

సాలూరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త




సాలూరు పట్టణ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు విజయవాడ రీజనల్ ఆఫీస్ హడ్కో ప్రాంతీయ కార్యాలయం ప్రధాన అధికారి బి.ఎస్.ఎ. మూర్తి స్కూలుకు సంబంధించిన ఫర్నిచర్ ను వితరణ చేశారని హెచ్ఎం దత్తి అప్ప లనాయుడు ఇంకా స్టాఫ్ సెక్రటరీ కేవీ సత్యనారాయణ తెలిపారు.బుధవారం ఉదయం పాఠశాల ఆవరణలో ఈ ఫర్నిచర్‌లో ఎంఈఓ రాజకుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లక్ష 50వేల విలువైన ఫర్నిచర్ ఆఫీస్ టేబుల్14, ఎస్ టైప్ కుర్చీలు 50, టేబుల్స్14 అలాగే ట్యూబ్ లైట్లు 25 స్కూలుకి అందజేశారని చెప్పారు. ఈ సందర్భంగా హడ్కో రీజనల్ ఆఫీస్ వారికి రాజ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని మృతి



మక్కువ ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

మండలంలోని తూరు మామిడి నుండి శాంతిస్వరం వస్తుండగా ప్రమాదం జరిగింది. మక్కువ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు తెలిపిన వివరాలు ప్రకారం మక్కువ మండలంలోని తూరుమామిడి గ్రామ సమీపంలో ఉన్న రోడ్డు పై స్కూటీని ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో స్కూటీ పై వెనుక భాగాన కూర్చుని వస్తున్న కురసాని నూకమ్మ ట్రాక్టర్ టైర్ కిందపడి అక్కడికక్కడే మృతి చెందింది. ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్ వెంకట బైరిపురం కు చెందిన సింహాచలం ను అదుపులోకి తీసుకున్నట్లు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని సాలూరు తరలించారు. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా
బైంక్ ఆఫ్ బడౌదా Bank of Baroda
కొత్తగ్రహారం (మెయిన్) బ్రాంచ్,
ఎన్‌సిఎస్ థియేటర్ దగ్గర, విజయనగరం జిల్లా - 535002, ఆంధ్ర ప్రదేశ్.
ఫోన్: 08922 - 224060, మొబైల్ : 7995565169

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క 8 (6) రూలు SARFAESI చట్టం 2002 నందు నిర్ధారించిన పరిధిలో 30 రోజుల నోటీసు.

బ్యాంక్ ఆఫ్ బరోడా, కొత్త అగ్రహారం బ్రాంచ్, విజయనగరం తరపున ఈ దిగువ తెలిపిన సంబంధిత రుణఖాతాలకు సంబంధించి సంబంధిత ఋణగ్రహీతలు, హామీదారులు, తనఖాదారులకు క్రింద తెలియజేసిన మొత్తములు చెల్లించవలసినదిగా దిగువ ఇవ్వబడిన తేదీలలో కొత్త అగ్రహారం బ్రాంచ్, విజయనగరం యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీ చేసినారని మీ అందరూ గమనించగలరు.

అటు తర్వాత, బ్యాంక్ ఆఫ్ బరోడా, కొత్త అగ్రహారం బ్రాంచ్, విజయనగరంకు చెల్లించవలసిన బకాయిలకు సంబంధించి చట్టంనకు లోబడి 13(4) విభాగం నియమావళి పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులను బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీనత తీసుకోవటమైనది మరియు SARFAESI చట్టం పరిధిలో ప్రాంతీయ భాష మరియు ఇంగ్లీషు వార్తా పత్రికలలో ఆయా తేదీలలో సదరు స్వాధీనతా ప్రకటన కూడా ప్రచురించటమైనది.

కనుక, చట్టంనకు లోబడి మరియు అందలి రూల్సు యొక్క నియమావళి ననుసరించి, అమ్మకమునకు ముందుగా దిగువ వివరించిన సంబంధిత తేదీలలో పూర్తి బకాయి మొత్తములు చెల్లించవలసినదిగా సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8(6) నిబంధన క్రింద నేను 30 రోజుల నోటీసు కూడా పంపటమైనది.

మీ అందరికి ఈ నోటీసు తేదీ నుండి 30 దినములలోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి, బ్యాంకు స్వాధీనంలో నున్న ఆస్తులను విడిపించుకోవలసినదిగా చిట్ట చివరి అవకాశం ఇవ్వటమైనది. అట్లు చేయుటలో విఫలమైనచో, ఏదైన ఈ క్రింది పద్ధతి ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగంవాటిల్లకుండా పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయటమైనది.

ఋణగ్రహీతల వివరములు : ఋణగ్రహీత: శ్రీ అగురు వెంకటరావు, తండ్రి : అగురు సన్యాసప్పడు, ఫ్లాట్ నెం.ఎఫ్2, ఆర్.కె. రెసిడెన్సీ, వినాయక నగర్, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ - 535001. వేరొక చిరునామా : శ్రీ అగురు వెంకటరావు, తండ్రి : అగురు సన్యాసప్పడు, డి.నెం.20-21-18, ఫ్లాట్ నెం. ఎస్-3, రెండవ ఫ్లోర్, ఆర్.కె. రెసిడెన్సీ, ప్లాట్ నెం.లు 17 & 18, సర్వే నెం.89/12, నాయుడు కాలనీ, వినాయక నగర్, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ - 535001. ప్రస్తుత చిరునామా : శ్రీ అగురు వెంకటరావు, తండ్రి : అగురు సన్యాసప్పడు, ఫ్లాట్ నెం.ఎస్-1, ఆర్.కె. రెసిడెన్సీ, వినాయక నగర్, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ - 535001. (Term Loans (Housing & Top-Up)

| డిమాండ్ నోటీసు తేది: | స్వాధీనత నోటీసు తేది: | స్వాధీనత నోటీసు ప్రచురించిన తేది: | రూల్ 8(6) నోటీసు తేది: |
|---|---|---|---|
| 07-06-2022 | 01-09-2022 | 06-09-2022 | 23-04-2025 |

చెల్లించవలసిన మొత్తం: తేది.05.05.2022 నాటికి రూ.15,07,571/- + అన్ సర్వీస్డ్ వడ్డీ రూ.40,690/- + ఇంకా విధించని వడ్డీ రూ.9,345.82/- + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి.

స్థిరాస్తి వివరములు:

షెడ్యూలు-ఎ: విజయనగరం జిల్లా, విజయనగరం సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, విజయనగరం మున్సిపాలిటీ, విజయనగరం 1వ బిట్, ఎస్.నెం.89/21 పార్ట్ లోని డోర్ నెం.20-21-18తో గల ప్లాట్ నెం.17 & 18లలో గల భూమి యావత్తు ఆస్తి కొలతలు మరియు హద్దులు: ప్లాట్ నెం.17 కొలతలు: తూర్పు నుండి పడమర: 50 అ॥లు (15.24 మీ॥లు), ఉత్తరం నుండి దక్షిణం: 25 అ॥లు (7.63 మీ॥లు). దక్షిణం వైపు ప్రక్కన: తూర్పు వైపు : 82 అ॥లు (25.00 మీ॥లు), పడమర వైపు : 65 అ॥లు(19.81 మీ॥లు), ఉత్తరం వైపు : 50 అ॥లు(15.24 మీ॥లు), దక్షిణం వైపు : కొలతలు లేవు. మొత్తం విస్తీర్ణం : 320 చ॥గ॥లు (267.52 చ॥మీ॥లు). హద్దులు: తూర్పు : కాలువ, పడమర : ప్లాట్ నెం.18, ఉత్తరం : 33 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, దక్షిణం : కాలువ. ప్లాట్ నెం.18 కొలతలు: తూర్పు నుండి పడమర: 40 అ॥లు (12.19 మీ॥లు), ఉత్తరం నుండి దక్షిణం: 90 అ॥లు (27.45 మీ॥లు). మొత్తం విస్తీర్ణం : 400 చ॥గ॥లు (334.401 చ॥మీ॥లు). హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.17, పడమర : ప్లాట్ నెం.19, ఉత్తరం : 33 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, దక్షిణం : కరణం జనార్ధనరావు గారికి చెందిన స్థలం.

పైన తెలిపిన మొత్తం స్థలం 720 చ॥గ॥ల విస్తీర్ణంలో 60 చ॥గ॥లు (50.16 చ॥మీ॥లు) గల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థలం.

షెడ్యూలు-బి: పైన తెలిపిన 'ఎ' షెడ్యూలు మొత్తం స్థలంలో నిర్మించిన "ఆర్.కె. రెసిడెన్సీ" (ఫ్లాట్ అసెస్మెంట్ నెం.1093032778, ఎలక్ట్రికల్ ఎస్.సి.నెం.45004) అను పేరు గల ఆర్‌సిసి స్లాబ్ భవనం రెండవ అంతస్తు నందు 1010 చ॥అ॥లు (అన్నీ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా) ప్లింత్ ఏరియాతో గల ఆర్‌సిసి నివాస ఫ్లాట్ నెం.ఎస్-3 ఆస్తి. ఫ్లాట్ హద్దులు: తూర్పు : ఓపెన్ టు స్కై ఆ తరువాత ఫ్లాట్ నెం.ఎస్-4, పడమర : ఓపెన్ టు స్కై కొంతమేర ఆ తరువాత ఫ్లాట్ నెం.ఎస్-2, ఉత్తరం : అపార్ట్‌మెంట్ ఖాళీ స్థలం మీది ఓపెన్ టు స్కై, దక్షిణం : శివానంద అపార్ట్‌మెంట్ ప్రహరీ గోడ మీద ఓపెన్ టు స్కై.

ఈ ఆస్తి సేల్ డీడ్ నెం.664/2015, తేది.05.02.2015 ప్రకారం శ్రీ అగురు వెంకటరావు, తండ్రి : సన్యాసప్పడు గారిచే తనఖా పెట్టబడినది.

తేది : 23-04-2025
ప్రదేశం : విజయనగరం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

శ్రీకాకుళం వార్త



## ఆకట్టుకుంటున్న మే పుష్పాలు



కంచిలి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

సోంపేటలోని అయ్యప్ప గుడి దగ్గరలో మే పుష్పాలు చూపరులకు ఆకట్టుకున్నాయి. గ్రామానికి చెందిన నిరంజన్ మాస్టారు చిన్నపాటి తోటలో ఇవి విరబూసాయి. ఏటా మే నెలలో పూతకు వచ్చే ఈ పుష్పాలు ఈ ఏడాది ఏప్రిల్ చివరి రోజు పూయడం విశేషం. అరుదుగా కనిపించే వీటిని స్థానికంగా చెంగల్వపూలుగా పిలుస్తారు. భక్తులు శివునికి ఈ పుష్పాలతో ప్రీతిగా కొలుస్తారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆముదాలవలస, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

ఆముదాలవలస మండలం తోటాడ, దూసి, అక్కివరం, వంజంగి గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గ్రామాల్లో చెట్ల కొమ్మలు తొలగించుట, విద్యుత్ లైన్ల నిర్వహణ కొరకు శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలియజేశారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని తెలిపారు. అలాగే సరుబుజ్జిలి మండలం 11 కెవి పరిధిలో యరగం ఫీడర్లో గోనిపాడు,బొప్పడం, కేజే పేట, కాగితాపల్లి, తెలికిపెంట, పాతపాడు, సుబ్బపేట, పెద్ద సవలాపురం, తదితర గ్రామాలకు విద్యుత్ ఉదయం 8 నుండి మధ్యాహ్నం నాలుగు గంటల వరకు సరఫరా నిలిపివేయబడునని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు.

## నేడు ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు పంపిణీ
### డిఆర్‌డిఏ పీడీ సుధారాణి వెల్లడి

వీరఘట్టం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

పార్వతీపురం మన్యం జిల్లా వ్యాప్తంగా నేడు ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు పంపిణీ జరుగుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎం.సుధారాణి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. పేదల సేవలో భాగంగా జిల్లాలోని 1,39,752 మందికి రూ.59.72 కోట్ల నిధులను పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె చెప్పారు. ఒకటవ తేదీ ఉదయం 6.30 గం.లకు పింఛన్ల పంపిణీ ప్రారంభం అవుతుందని తెలిపారు. మొదటి రోజునే శత శాతం పింఛన్లు పంపిణీకి చర్యలు చేపట్టాలని ఆమె సంబంధిత అధికారులను కోరారు. కురుపాం మండలంలో 6,750 పింఛన్లకు గాను రూ.28.44 లక్షలు, పాలకొండలో 7,204 (రూ.29.89 లక్షలు), మక్కువ 8,270 (రూ.36.45 లక్షలు), సీతానగరం 11,100 (రూ.47.28 లక్షలు), పార్వతీపురం (అర్బన్) 5,400 (రూ.23.79 లక్షలు), పార్వతీపురం 10,675 (రూ.46.13 లక్షలు), సీతంపేట 7,884 (రూ.32.97 లక్షలు), భామిని 6,846 (రూ.29.30 లక్షలు), జియ్యమ్మవలస 8,759 (రూ.37.52 లక్షలు), గుమ్మలక్ష్మీపురం 6,495 (రూ.26.95 లక్షలు), సాలూరు 8,217 (రూ.35.10 లక్షలు), బలిజిపేట 10,615 (రూ.45.93 లక్షలు), గరుగుబిల్లి 8,022 (రూ.33.76 లక్షలు), పాలకొండ (అర్బన్) 3,349 (రూ.14.37 లక్షలు), పాచిపెంట 6,663 (రూ.28.22 లక్షలు), వీరఘట్టం 9,613 (రూ.41.23 లక్షలు), సాలూరు (అర్బన్) 5,632 (రూ.24.38 లక్షలు), కొమరాడ 8,258 (రూ.35.52 లక్షలు) పంపిణీ కానుందని ఆమె ఆ ప్రకటనలో వెల్లడించారు. మండల ప్రత్యేక అధికారులు పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించి నివేదికను కలెక్టరు కార్యాలయానికి అందజేయాలని ఆమె తెలిపారు. పబ్లిక్ పర్సెప్షన్‌లో జిల్లా ముందంజలో ఉండేలా అధికారులు కృషి చేయాలని ఆమె ఆ ప్రకటనలో వివరించారు.

## ఘనంగా వరాహలక్ష్మీ నరసింహస్వామి జయంతి వేడుకలు

కవిటి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



మండలం బొరివంక గ్రామంలో వెలిసి ఉన్న వరాహ లక్ష్మీనరసింహస్వామి జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలానే మండలానికి చెందిన వందలాది మంది భక్తులు పాల్గొని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెందాళం శ్రీరాంప్రసాద్, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విధుల్లో అంకితభావం గుర్తింపు నిస్తుంది

కవిటి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



విధుల్లో అంకితభావం గుర్తింపు నిస్తుందని ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్, జడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్‌తో పాటు పలువురు వక్తలు అన్నారు. బుధవారం కవిటి మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహించి పదవి విరమణ చెందిన ఈవోపిఆర్‌డి శివాజీ పాణిగ్రాహికి ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ శివాజీ పాణిగ్రాహి విధి నిర్వహణలో అంకితభావంతో ఉంటూ రాజకీయాలకు అతీతంగా విధులు నిర్వహించారని అన్నారు. కార్పొరేషన్ డైరెక్టర్ లోళ్ళ రాజేష్, మాజీ జెడ్పిటిసి బెందాళం రమేష్, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, తాహశీల్దార్ మురళి, మాజీ ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డి, ఎంఈఓ ధనుంజయ మజ్జి, డాక్టర్ రాంజీ, సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మాజీ సర్పంచులు పాండవ చంద్రశేఖర్, ఆరంగి మధు, ఈవో వీరభద్రంస్వామి, సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్, సర్పంచులు ఎంపీటీసీలు, కార్యదర్శులు, క్షేత్రస్థాయి ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కనకదుర్గమ్మతల్లి ఆలయ 10వ వార్షికోత్సవం

నందిగాం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:



నందిగాం మండలం పాతినివాని పేట గ్రామంలోని కనకదుర్గమ్మ తల్లి ఆలయ 10వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, వైయస్సార్సీపి జిల్లా ప్రధాన కార్యదర్శి కురమాన బాలకృష్ణారావు, వైయస్సార్సీపి నాయకులు చిన్ని జోగారావు యాదవ్, పోలాకి మోహనరావు, కనితి గిరిబాబు, కంచరాన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.


## పురుగుల మందు తాగి మహిళ మృతి

కోటబొమ్మాళి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

మండలం చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు గ్రామానికి చెందిన పినిమింటి లక్ష్మి (37) చీమలమందు తాగి బుధవారం శ్రీకాకుళం రిమ్స్‌లో మృతి చెందింది. వివరాల్లోకి వెళితే మృతురాలు లక్ష్మి భర్త పినిమింటి రామారావు రోజు మద్యం సేవించి భార్య, పిల్లలతో గొడవలు పడేవాడు. మృతురాలు లక్ష్మి ఇంట్లో దాచిపెట్టిన డబ్బులను ఈ నెల 27న తీసుకుపోయి ఫుల్‌గా రోజంతా తాగి సాయంత్రం ఇంటికి వచ్చి గొడవకు దిగడంతో మనస్థాపం గురై లక్ష్మి ఇంట్లో ఉన్న చీమల మందును నీటిలో కలుపుకొని తాగింది. ఈ విషయం తెలుసుకున్న చుట్టుపక్కల ఇళ్లవారు వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం రిమ్స్‌కు రిఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం లక్ష్మి మృతి చెందింది. మృతురాలుకు కుమార్తె జగదీశ్వరి, కుమారుడు శ్యామ్‌లు ఉన్నారు.

## శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వాములు
### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:



శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వాములని, ప్రజాపాలనలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ స్ఫూర్తి అన్ని రంగాలకు విస్తరిస్తోందని, కార్మికులకు సముచిత గౌరవం లభిస్తోందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మండలం నిమ్మాడ మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అలుపెరగకుండా శ్రమిస్తున్న కార్మికులందరికి మేడే సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వాములని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే నూతన పారిశ్రామిక విధానం వారి అభ్యున్నతికి తప్పకుండా దోహదపడుతుందని చెప్పారు. కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. కార్మికుల శ్రమ వల్లే సమస్త సంపదలు సమకూరుతాయని చెప్పారు. వారికి శుభం చేకూరాలని మనసారా ఆకాంక్షిస్తున్నట్లు ఆయన ప్రకటనలో తెలిపారు.

## పూజారి దంపతుల కుమార్తె వివాహానికి రూ.10వేలు ఆర్థికసాయం



కంచిలి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

మండలంలో మకరాంపురం గ్రామంలో రౌలో వీధికి చెందిన శివాలయం పూజారి గోవింద్ లక్ష్మి రౌలో దంపతులు రెండో కుమార్తె వివాహానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం కంచిలికి చెందిన ట్రూ హ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులు జుత్తు శ్రీనివాస్, కాళి, రంజన్‌కుమార్ మరియు గ్రామస్థులు అందించారు. కార్యక్రమంలో ట్రూ హ్యాండ్స్ వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణంరాజు మాట్లాడుతూ ప్రతీ నెలా సహాయ కార్యక్రమాలు, అవేర్నెస్ మరియు ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు.

## టెన్త్ పరీక్షల్లో ఉత్తీర్ణులు కాని వారికి ప్రత్యేక తరగతులు

సీతంపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:



10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణులు కాని 137 మంది విద్యార్థులకు ప్రాజెక్ట్ అధికారి బాలికలకు ఆశ్రమ పాఠశాల సీతంపేటలోను బాలురకు బాలుర ఆశ్రమ పాఠశాల సీతంపేటలోను శిక్షణ తరగతులను ఏపీఓ చిన్నబాబు, డిడి అన్నదొర, ఉప విద్యాశాఖ అధికారి కేఆర్‌పి కుమార్ పీఎంఆర్‌సి సిబ్బంది ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ విద్యార్థులకు ఇది మంచి అవకాశమని విషయ నిపుణుల ద్వారా తమ సందేహాలను నివృత్తి చేసుకుంటూ మే 19 నుండి జరగబోయే సప్లిమెంటరీ పరీక్షల్లో చక్కగా వ్రాసి ఉత్తీర్ణత సాధించాల్సిందిగా కోరారు. ఈ శిక్షణ తరగతుల్లో ఏఎంఓ కోటిబాబు, సిఎంఓ చిరంజీవిలు, రాములమ్మ, జిసిడిఓ రాములమ్మ, ప్రధానోపాధ్యాయులు చంద్రరావు వసంతలక్ష్మి, వేణుగోపాల్, కామేశ్వరరావు, ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కోసం అల్లాడుతుంటే అధికారులకు పట్టదా?
### అధికారులను నిలదీసిన కౌన్సిలర్లు





ఇచ్ఛాపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

గత 20 రోజులుగా మున్సిపాలిటీలో తాగునీరు లేక ప్రజలు అల్లాడుతుంటే మున్సిపల్ అధికారులకు కనీసం పట్టదా అంటూ వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతి దివ్యతో పాటు కౌన్సిలర్లు గేదెల శేఖర్, ఆశి లీలారాణి, పల్లంటి మధుమూర్తి, పొన్నపువ్వుల తేజేశ్వరరావు తదితరులు అధికారులను నిలదీశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే బెందాళం అశోక్‌లు సమీక్ష నిర్వహించి ఆదేశాలిచ్చిన ఎందుకు పట్టించుకోవడం లేదంటూ కమిషనర్ ఎన్.రమేష్‌ను నిలదీశారు. దీనిపై కమీషనర్ మాట్లాడుతూ తమ వంతు శాయశక్తులా ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. బాహుదానదిలో ఇసుకను తవ్వడం వల్లే నీటి సమస్య ఉత్పన్నమైందని వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య అన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ మొదట నీటి సరఫరాకు అంగీకరించి తర్వాత రిపేర్‌లో ఉన్నాయని దాటవేసినట్లు చెప్పారు. అదనపు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కౌన్సిలర్లు కోరగా అదనపు ట్యాంకర్లు వేయడం వల్ల నీటి సమస్య తీరదని చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి బదులిచ్చారు. మున్సిపాలిటీ మొత్తానికి ఒకటే బోరు ఉందని, ఉన్న ఆరు ట్యాంకర్లు నిండేందుకు ఒక్కొక్కటి గంటన్నర సమయం పడుతుందని, అదనపు ట్యాంకర్లు వేస్తే నీరు నింపేందుకు అవకాశం లేదని అన్నారు. వార్డుల్లో షెడ్యూలు ప్రకారం ప్రాధాన్యత క్రమంలో అన్ని వార్డులకు నీటి సరఫరా చేయాలని కౌన్సిలర్లు కోరారు. పురుషోత్తపురంనకు 20 రోజులుగా ఒక్క ట్యాంక్ ద్వారా మాత్రమే నీరు అందిస్తున్నారని కౌన్సిలర్ సుగ్గు ప్రేమ్‌కుమార్ చెప్పారు. మున్సిపాలిటీలో ఇదే పరిస్థితి కొనసాగితే చాలా మంది అద్దెకున్నవారు వేరే ప్రాంతాలకు వలస వెళ్లిపోతారని సొంత ఇల్లు ఉన్న వారు కూడా వేసవిలో మూడు నెలలు నీటి సౌకర్యం ఉన్న ప్రాంతాలకు తరలిపోయే ప్రమాదం ఉందని కౌన్సిలర్ మధుమూర్తి చెప్పారు. మూడు నెలల పాటు నీటి పన్ను రద్దు చేయాలని కోరగా ఇదే విషయమై అధికారులతో పరిశీలించి చర్యలు తీసుకుంటామని చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అన్నారు. కోఆప్షన్ సభ్యుడు ప్రత్తి విజయ్‌కుమార్ తన వద్ద 5వేల లీటర్ల ట్యాంక్‌ను మున్సిపాలిటీ వినియోగానికి అందిస్తున్నట్లు ప్రకటించారు. మున్సిపాలిటీలో మూడు ఏసీల కొనుగోలుకు 2.30లక్షల రూపాయలు నిధులు కేటాయించడంపై వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య ఆక్షేపణ వ్యక్తం చేశారు. ఒక్కో ఏసీ ఖరీదు ఎంత ఉంటుందో మొబైల్ ఉన్న ప్రతి ఒక్కరికి తెలుస్తోందని చెప్పారు. కౌన్సిల్ హాల్‌కు కాకుండా మూడు ఏసీల కొనుగోలు ఎందుకని ప్రశ్నించారు. మున్సిపల్ బాలికోన్నత పాఠశాల ప్రక్కనున్న షాపింగ్ కాంప్లెక్స్ లీజు గడువు ముగియడంతో నాలుగు షాపులను జనరల్ కేటగిరిలో వేలం పాట వేసేందుకు కౌన్సిల్ ఆమోదం తెల్పింది. అలాగే షరాబువీధి పక్కనున్న ఆరు షాపులను కూడా లీజు గడువు ముగియడంతో వేలం పాటలు వేసేందుకు కౌన్సిల్ ఆమోదం తెల్పింది. ఇటీవల బెల్లుపడలో జరిగిన యజ్ఞం కార్యక్రమానికి మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి 75వేల రూపాయల నిధులు కేటాయిస్తూ కౌన్సిల్ ఆమోదం తెల్పింది. ఈ విషయమై వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య మాట్లాడుతూ ఒక్క ప్రాంతానికే జరిగిన కార్యక్రమానికి అసలే జనరల్ ఫండ్ నిధులు తక్కువగా ఉన్నప్పుడు మున్సిపల్ నిధులు కేటాయించడం భావ్యం కాదని ప్రతి ప్రాంతంలో ఏదో ఒక ఉత్సవం జరుగుతూనే ఉంటుందని అందరికీ అలా ఇవ్వడం సాధ్యం కాదని అన్నారు. 1వ వార్డు కౌన్సిలర్ సుగ్గుప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ మే నెలలో పురుషోత్తపురం గ్రామయజ్ఞం ఉండడంతో తమ గ్రామానికి ఇదే తరహాలో నిధులు వెచ్చించాలని కోరారు. శిధిలావస్థలో ఉన్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ను మరమ్మతులు చేయాలని లేదా పడగొట్టి నూతనంగా నిర్మించాలని కౌన్సిలర్ ఆశి లీలారాణి, సుగ్గుప్రేమ్‌కుమార్‌లు కోరారు. 10లక్షల రూపాయలు కేటాయించినప్పటికీ టెండర్‌దారులు ఎవరూ ముందుకు రాకపోవడంతో పెండింగ్‌లో ఉందని చెప్పారు. బెల్లుపడ యజ్ఞం కోసం కల్వర్టు నిర్మాణానికి 90వేల రూపాయలతో నామినేషన్ పద్ధతిన పనులు కేటాయించేందుకు కౌన్సిల్ ఆమోదం తెల్పింది. క్లోరినేషన్‌కు 6.50లక్షల రూపాయలు అదనపు వాటర్ ట్యాంకర్లకు 2.80లక్షల రూపాయలు కేటాయిస్తూ కౌన్సిల్ ఆమోదం తెల్పింది. మున్సిపల్ డైలీ మార్కెట్‌ను పడగొట్టి నూతనంగా నిర్మించేందుకు డిపిఆర్ తయారు చేసేందుకు దాఖలైన సింగిల్ టెండర్‌ను కౌన్సిల్ ఆమోదించింది. హైకోర్టులో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గౌరవ వేతనం నెలకు 50వేల రూపాయలు చొప్పున పెంచుతూ కౌన్సిల్ ఆమోదం తెల్పింది.

## సయ్యద్‌ఖాన్ చెరువు అభివృద్ధి చేయండి

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



బెల్లుపడ కాలనీ తారకేశ్వర ఆలయం ఆనుకుని ఉన్న సయ్యద్‌ఖాన్ చెరువును అభివృద్ధి చేయాలని తారకేశ్వర ఆలయ అభివృద్ధి కమిటీ కోరింది. ఈ మేరకు ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాళం అశోక్‌కు వినతిపత్రం అందజేశారు. 7, 8 మరియు 9 వార్డులు, 4, 6 మరియు 23 వార్డుల ప్రజలు చెరువుపై ఆధారపడుతున్నారని గతంలో మంచినీరు చెరువుగా వినియోగించేవారని, గుర్రపుడెక్క పేరుకుపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని కోరారు. ఉప్పలవీధి, పప్పలవీధి, కొండివీధి, బెల్లుపడకాలనీ ప్రజల అభ్యర్ధన మేరకు అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## సాంకేతికంగా వైస్ చైర్‌పర్సన్‌గా కొనసాగే హక్కులేదు

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

వేటుకు గురైన వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి సాంకేతికంగా ఇంకా వైస్‌చైర్‌పర్సన్‌నే అన్న ప్రకటన విరుద్ధమని, సత్యదూరమని మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె అనర్హతను కౌన్సిల్ ఆమోదిస్తూ తీర్మానించిందని కౌన్సిల్ తీర్మానాన్ని రెండు నెలల వ్యవధిలోపు సవాల్ చేస్తూ జిల్లా కోర్టుకు ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. సమావేశం జరిగిన 48 గంటల్లోపు మున్సిపల్ చైర్‌పర్సన్ లేదా కమిషనర్‌కు డీసెంట్ నోట్ ఇవ్వాలని కౌన్సిలర్ అటువంటి నోటీసు ఏమీ అందివ్వ లేదని అన్నారు. మున్సిపల్ చట్టంకు లోబడి ఆమె అనర్హురాలేనని పత్రికాముఖంగా ఖండించారు.

## శ్రీ శ్యామలంబ పండగలో పటిష్ట బందోబస్తు : జిల్లా ఎస్పీ

సాలూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



సాలూరు పట్టణంలో మే నెల 18,19,20 జరగబో శ్రీ శ్యామలంబ అమ్మవారి పండగ లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దర్శనం అలాగే భద్రత ఏర్పాట్లపై ఉత్సవ కమిటీకి అలాగే పోలీస్ శాఖ సంబంధించిన అధికారులకు జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి దిశ నిర్దేశం చేశారు. బుధవారం ఉదయం జిల్లా ఎస్పీ సాలూరు పర్యటనలో భాగంగా శ్రీ శ్యామలాంబ అమ్మవారి దేవాలయానికి వచ్చి దర్శించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ సిరిమాను అలాగే అమ్మవారి ఘటాలు తిరిగే ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచనలు సలహాలు ఇచ్చారు.భక్తులవ్యక్తిగత భద్రతను దష్టిలో పెట్టుకుని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.పురాతన అలాగే శిధిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి హెచ్చర్లకు హెచ్చరికలు జారీ చేయాలని ఆదేశించారు. పాలకొండ డిఎస్పి రాంబాబు, టౌన్ అప్పలనాయుడు, రూరల్ సీఐ రామకృష్ణ,ఎస్.ఐ.లు సురేష్,వెంకటరమణ, దేవదయశాఖ, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అధికారులతో సమీక్షించిన పియుసి చైర్మన్ కూన



ఆమదాలవలస, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

ఎమ్మెల్యే, శాసనసభ పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ వివిధ ప్రభుత్వ రంగ సంస్థలకు సంబంధించి అధికారులతో కలిసి రాజధాని అమరావతిలోని అసెంబ్లీ కమిటీ హాలులో పియుసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ సెక్రటరీ సుబ్బా రెడ్డి, అకౌంటెంట్ జనరల్, పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్ పద్మజ, ఆఫ్ ప్రిన్సిపల్ సెక్రటరీ, సంబంధిత అధికారులతో సమావేశాన్ని నిర్వహించి సంస్థలు పనితీరుపై సమీక్షించారు.

## గాలివానకు నేలకూలిన చెట్లు, విద్యుత్‌స్తంభాలు



సంతకవిటి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

మండలంలో బూరాడపేట, హంజరాం గ్రామాల్లో గత రాత్రి రెండు గంటల ప్రాంతంలో బీభత్సం సృష్టించిన గాలివానకు చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. స్తంభాలు నేల కూలడంతో రెండు గంటల నుండి ఉదయం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. అక్కడక్కడ వర్షాలు పడడం వల్ల వాతావరణం చల్లబడడంతో ప్రజలకు ఎండ నుండి ఉపసమనం కలిగింది. ఆకుమల్లు దున్నుటకు అనుకూలంగా ఉన్నందుకు రైతులు సంతోషపడుతున్నారు.

## భక్తిశ్రద్ధలతో తారకనామ యజ్ఞం



కవిటి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

మండలం చిన్నకర్రివానిపాలెం గ్రామంలో వెలసియున్న శ్రీకాశీవిశ్వనాథ సింహ ద్వార ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా బుధవారం తారకనామ మహామంత్ర నామ యజ్ఞం ఎంతో ఘనంగా ప్రారంభమైంది. అనంతరం యాగశాల ప్రవేశం, గణపతిపూజ, శాల సంస్కరణ, రుత్వీక వరుణ, నవగ్రహ వాస్తు పూజలు వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ పాల్గొన్నారు.

## ఈదురు గాలులతో నేలకొరిగిన అరటి తోటలు
### - భారీగా నష్టపోయన రైతులు

రణస్థలం, ఏప్రిల్ 30ప్రభాతవార్త



ఆకాల వర్షం ఈదురు గాలులు అన్నదాతను నట్టేట ముంచాయి. పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి కన్నెర్ర చేసింది. రైతుల కష్టం ఈదురు గాలులతో ఆవిరై పోయింది. రణస్థలం మండలంలోని మంగళవారం రాత్రి బలంగా వీచిన ఈదురు గాలుల కారణంగా వందల ఎకరాల అరటి తోటలు ధ్వంసమయ్యాయి. ఈదురు గాలులు కారణంగా నారువ, మెంటాడ, బోయపాలేం తదితరల గ్రామాల్లో వందల ఎకరాలు అరటి తోటలు ధ్వంసమయ్యాయి. బీజేపీ సీనియర్ నాయకులు స్వగ్రామమైన నారువలో కూడా పెద్దఎత్తున అరటి తోటలు దెబ్బతిన్నాయి. ఉద్యానవన శాఖాధికారులు వెంటనే అరటితోటల నష్టాన్ని పరిశీలించి నష్ట పోయిన రైతులు వివరాలను సేకరించి సాయం అందేలా చూడాలని ఆయన కోరారు.

## కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన ఈడీ



రణస్థలం, ఏప్రిల్ 30ప్రభాతవార్త

రణస్థలం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ కేంద్రాన్ని బుధవారం బీసీ కార్పోరేషన్ ఈడీ ఆర్ గడ్డెమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుట్టుమిషన్ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పరిశీలనలో ఎంపీడీఓ ఎం ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.

## డీసీసీబీ చైర్మన్ నాగార్జునను కలిసిన డైరెక్టర్ రాము

రణస్థలం, ఏప్రిల్ 30ప్రభాతవార్త



విజయనగరం జిల్లా తెదేపా అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్‌గా నూతనంగా పదవి చేపట్టిన కిమిడి నాగార్జునను చీపురుపల్లి శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి సన్నిధిలో రాష్ట్ర రజక కార్పోరేషన్ డైరెక్టర్ గురజాపు రాము బుధవారం మర్యాధ పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా నాగార్జునకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు రజక సంఘన నాయకులు ఉన్నారు.

## మట్టి నమూనాల సేకరణకు రైతులు సహకరించాలి
### వ్యవసాయాధికారి వెంకటయ్య

రామభద్రపురం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



మట్టి నమూనాల సేకరణకు రైతులు సహకరించాలని మండల వ్యవసాయాధికారి వి. వెంకటయ్య కోరారు. మండల వ్యవసాయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ మండలంలో 110 మట్టి నమూనాలు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆ దిశగా వివిధ గ్రామాల్లో ఈ మట్టి నమూనాలు సేకరిసు న్నామని తెలిపారు. ఖరీఫ్ సీజన్ కు ముందే ఈ మట్టి నమూనాలను ల్యాబ్కు పంపించి భూసార పరీక్షలు చేపట్టి కార్డులను రైతులకు పంపిణీ చేస్తామని తెలిపారు. దీనివలన మట్టిలో సూక్ష్మ పోషకాలు, నైట్రోజన్, పొటాషియం, ఫాస్టరస్, కార్బన్ శాతం ఏ శాతంలో ఉన్నాయో తెలుసుకోవచ్చునని, దాని ఆధారంగా ఎరువుల వినియోగం, పంటల యాజమాన్యంతో సాగుచేయడం వలన అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. ఇప్పటివరకు రైతు సేవా కేంద్రాల వారీగా ఈ మట్టి నమూనాలను విరివిగా సేకరిస్తున్నామని తెలిపారు. రావివలస, రామభద్రపురం, ఆరికతోట తదితర గ్రామాల్లో మట్టి నమూనాల సేకరణ చేపట్టామని తెలిపారు. ఈ సమావేశంలో తారాపురం ఏఈవో పి. వెంకటరమణ, రామభద్రపురం ఏఈవో సునీత, ఏఏవో కాం దలరావు పాల్గొన్నారు.

# మనసు తేలికైతే పని సులువు!

ఇంట్లో అమ్మానాన్నతో మాత్రమే కాదు, అన్నా, చెల్లి, అక్కా, తమ్ముడు ఇంకా వదిన ఇలా ఎవరితోనైనా కలిసిపోవాలి. వారితో సంతోషాలను పంచుకోవాలి. చదువుతున్నా, లేదా ఉద్యోగం చేస్తున్నా ఇంట్లో వాళ్లతో కలిసి మెలిసి ఉండాలి. వారితో రోజువారీ వ్యవహారాల్లో ఏం జరుగుతుందో తెలుసుకోవాలి. ఏం చేయగలమో చూడాలి. అంతేగాని ఏదో నామానాన నేను అన్నట్లుగా మన పని చూసుకోవడం. తినడం, పడుకోవడం, ఆఫీసుకు వెళ్లడం. అలా చేయడం వల్ల సమాజంలో ఎలా ఉండాలి అన్న ఆలోచన భయపెడుతుంది. అలా కాకుండా ఇంట్లో చిన్నా, పెద్దవారితో కలిసి మాట్లాడటం, బయటికి వెళ్లడం, కుదిరినప్పుడు వారితో కలిసి పనులు చేయడం వంటివి చేస్తుంటే ఇంట్లోనే కాదు ఆఫీసులో కూడా అంతే ఉత్సాహంగా కొలీగ్స్‌తో కలిసిపోయి పనులు చేయవచ్చు. అలా చేయడం వల్ల రోజంతా హాయిగా అనిపిస్తుంది. ఆఫీస్‌కు వెళ్లాలన్న ఉత్సాహం పెరుగుతుంది. కెరీర్‌పరంగా అభివృద్ధికి దోహదం చేస్తుంది. మనసు ఎంత ప్రశాతంగా ఉంటే అంత చురుగ్గా పనులు చేయగలం. ఇలాంటప్పుడే కొత్తకొత్త ఆలోచనలు వస్తుంటాయి. ఇలాంటి క్రియేటివిటీ చేసే పనికి అవసరం.



మనసు ప్రశాంతంగా ఉండాలంటే మనవారితోనే కాదు బయటివారితోనూ స్నేహంగా మెదలాలి. కలుపుగోలుగా ఉంటే మంచి ఆలోచనలు వచ్చి వాటిని ఆచరణలో పెడితే మనలోని నైపుణ్యాలు, ప్రత్యేకతలతో పనిలో మెరుగుదల కనిపిస్తుంది. మంచి పేరు పొందే అవకాశం ఉంటుంది. ఇది కెరీర్ అభ్యున్నతికి దోహదం చేస్తుంది. కొలీగ్స్‌తో స్నేహంగా ఉంటూనే వారి కంటే మరింత మెరుగ్గా పని చేయాలన్న పోటీతత్వాన్ని పని ప్రదేశంలో పెంచుకుంటే చక్కటి అవుట్‌పుట్‌ను సంస్థకు అందించవచ్చు. అయితే నా కంటే వాళ్లు బాగా చేస్తున్నారన్న అసూయ, ద్వేషాలకు తావు లేకుండా అవతలి వారిని ప్రశంసిస్తూ, బెస్ట్‌గా నిరూపించుకోవడం వల్ల పని ప్రదేశంలో ఆరోగ్యకరమైన పోటీతత్వం నెలకొంటుంది. ఇది మనమున్న గ్రూప్‌కు, సంస్థకు మేలు చేస్తుంది. ఎలాంటి ఉద్యోగమైనా పనులు పూర్తిచేయడం అనుకున్నంత సులభం కాదు. ఎందులో ఉండే ఒత్తిళ్లు అందులో ఉంటాయి. వాటిని అధిగమించినప్పుడే పని కష్టమైనదైనా ఇతరుల సహకారంతో సులభంగా పూర్తి చేయవచ్చు. ఇది సాధ్యం కావాలంటే ఇతరులతో సఖ్యంగా ఉంటే వారి సహకారం అందుతుంది. గ్రూప్‌లో ఉన్న వారితో కలిసి ఉండటం వల్ల పని విషయంలో ఏ విషయంలో ఒకరి అభిప్రాయాలు ఒకరు పంచుకోవడం. ఒకరి ఆలోచనలో ఒకరికి చెప్పుకోవడం వల్ల పనిలో లోపాల్ని సరిచేసుకోవచ్చు. పాజిటివ్‌గా వాటిని స్వీకరించవచ్చు. అప్పుడే ఎలాంటి ఒత్తిడి లేకుండా పనిని పూర్తిచేయగలుగుతాం.

ఉద్యోగుల మధ్య మంచి సంబంధాలు నెలకొనాలంటే సంస్థలు తమ వంతుగా కృషి చేస్తే మంచి వాతావరణం ఏర్పడుతుంది. ఉద్యోగులకు కొన్నిసార్లు ఉత్సాహపరిచే కార్యక్రమాలు ఏర్పాటు చేస్తే వారు పని ఒత్తిడిన అధిగమించి హుషారుగా ఉండగలుగుతారు. ఆటలు, పాటలు, డిబేట్స్ వంటి ఇందుకు దోహదం చేస్తాయి.

## చెలి చిట్కా

- కర్పూరం దగ్గుకు, కలరాకు బాగా పనిచేస్తుంది.
- గాట్లు, దెబ్బలు, కోతలకు తేనె పూస్తే త్వరగా గాయాలు నయమవుతాయి.

# అల్లా అచ్చా కరేగా!


అల్లా అచ్చా కరేగా! ఎంతటి మహనీయుడైనా చేసే అజ్ఞానపు పని అంటూ ఉంటే తన గురువును గూర్చి రాయటమే. ఇది సాయిబాబా విషయంలో అందరకూ అనుభవమవుతున్న యదార్థ విషయం. సాయిబాబా గత శతాబ్దపు విలక్షణమూర్తి. ఈ శతాబ్దిలో గూడా మహామహిమాన్వితులుగా విశ్వఖ్యాతిని, భక్తి ప్రేమలను పొందిన కారుణ్యమూర్తి, ప్రజల మనిషి. మనిషికి ఎన్ని జన్మలో అన్ని కథలను తన చుట్టూ అల్లుకున్నాడు. అల్లింప చేసుకున్నాడు. అదంతా ఒక సాలెగూడు లాంటిదే. ఆ గూటిలో ఒక్కొక్కదారం ఒక్కొక్క జన్మ. ఆ జన్మలో మనమందరమూ ఉంటాము. అయితే తన స్వభావానికి తగిన కథ అది చూపే మార్గాన్ని పాటిస్తే చాలు. సాయినాథుని అసాధారణ లక్షణాలలో ఒకటి అందరకూ ఎల్ల వేళలా అందుబాటులో ఉండటం. రాత్రింబవళ్లు అందరిపై శ్రద్ధ చూపేవాడాయన. ఈ శ్రద్ధను మానవులకే పరిమితం చేయలేదు. సర్వప్రాణులకు, తన ప్రేమను పంచి ఇచ్చాడు. గురువులకు, దైవానికి సేవ చేసే శిష్యులున్నారు, భక్తులున్నారు. కానీ సాయి వైఖరే వేరు. సేవకుడంటే, శిష్యుడంటే సాయిలాగా ఉండాలనే ముద్ర ఎన్నటికీ చెరిగిపోదు ప్రజల మనస్సు నుండి. మహారాజంతటి సంపాదనతో భిక్ష మెత్తుకు తిరిగే సాయి చేష్టల నుండి అమృత బిందువులను సేవించవచ్చు. చిరిగిన కఫ్నీని, కుట్టుకుని వేసుకునే పేదరికంతో బ్రతికినా చాలు అదీ భగవానుడు ఇచ్చిందనే తృప్తే ఉంటే ఈ విశాల విశ్వమూ మనదే అవుతుంది అని రుజువు చేసిన యుగపురుషుడు సాయి. తన జీవితం ద్వారా ఒకరిపట్ల మరొకరు ద్వేషం పెంచుకోనట్లు, ఒకరినొకరు ప్రేమించుకోవటానికి దోహదం చేసిన మతాతీతుడు. సాయి భగవంతుడే. భగవంతుని అవతారాల్లో దేని పరమార్థం దానికుంది. కానీ, సాయి అవతారంలోని పరమార్థం విశ్వాన్ని శుభ్ర మార్గంలో నడపటం ఒకటి మాత్రమే. నేడు ఈ విశాల విశ్వంలో ' శ్రీ సచ్చిదానంద సమర్థ సద్గురు సాయినాథ్ మహారాజుకు జై' అనే ధ్వని వినిపించని క్షణం ఉండదు. శ్రద్ధ, సబూరిలుంటే అడుగడుగునా కాదు, అణువణువునా దర్శనమిస్తాడు సాయి.



**నమామీశ్వరం సద్గురుం సాయినాథం!**

**- ఎం.పి.సాయినాథ్**

# సెలవులు వికాసానికి నెలవులు



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న : మాకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. పాప ఏడు, బాబు అయిదవ తరగతి చదువుతున్నారు. ఒక విధంగా చెప్పాలంటే పూర్తిచేసిపై తరగతులకు వెళుతున్నారు. వేసవి సెలవులు ఇచ్చారు. కాబట్టి వారిద్దరిని మా పల్లెకు పంపుదామని భావిస్తున్నాను. అక్కడ మా అత్త, మామ ఉన్నారు. సెలవుల్లో మా ఆడపడుచు, మరిది పిల్లలు కూడా అక్కడికి వెళుతున్నారు. అయితే మా వారు అందుకు సమ్మతించలేదు. ఆయన ఒక ఉన్నత స్థాయి ప్రభుత్వ ఉద్యోగి. నేను డిగ్రీ కళాశాలలో బాటనీ లెక్చరర్‌గా పనిచేస్తున్నాను. మా ఆడపడుచు భర్త, మా మరిది చిన్న ఉద్యోగులు. పైగా పల్లెటూరులో చదువు సాము రాని వారు ఎక్కువగా ఉంటారని, అలాంటి వారి మధ్య రెండు మూడు వారాలు గడిపితే మా పిల్లలు పాడైపోతారని మా వారి వాదన. పల్లెలో మా పిల్లలకు వారి తాతయ్య ఈత, సైకిల్ నేర్పుతానని చెప్పారు. అయితే ఆ రెండు మేమున్న నగరంలోనే నేర్పించవచ్చని మా వారు అంటున్నారు. మా పిల్లలు ఇద్దరు పల్లెకు పోవాలని ఉత్సాహపడుతున్నారు. పల్లెలో బూతులు నేర్చుకుంటారని, ఉన్న మతి పోతుందని మా వారు అంటున్నారు. ఇక్కడే ఉంచుకుని పై తరగతి పుస్తకాలు చదివిస్తే వచ్చే ఏడాది మంచి మార్కులు వస్తాయని అంటున్నారు. మా ఇద్దరి వాదన విన్న పిల్లలు కొంత బాధపడి, వారి నాన్నను బ్రతిమిలాడితే మనసు కరిగి వారం రోజులు అనుమతి ఇచ్చారు. అయితే వారితో పాటు నేను కూడా వెళ్లి వారిని బయట తిరక్కుండా చూడాలని కండిషన్ పెట్టారు. అయితే అక్కడి నుంచి మా పుట్టింటికి వెళ్లి మరో వారం ఉండి వస్తానంటే ససేమిరా అంటున్నారు. మాది మరీ చిన్న పల్లెటూరు కావడమే అందుకు కారణం. మా వారి అభిప్రాయం తప్పని నా భావన. తాను పుట్టి, పెరిగిన ఊరు, అక్కడి మనుషులు, వాతావరణంపట్ల ఆయన ప్రతికూలంగా మాట్లాడటం నాకు నచ్చలేదు. దీనిపై మీ అభిప్రాయం చెప్పండి.**

**- ఒక సోదరి, హైదరాబాద్**

**జవాబు :** అమ్మా! వేసవి సెలవులు పిల్లల వికాసానికి నెలవులు అన్నది నిపుణుల అభిప్రాయం. పిల్లల సమగ్ర అభివృద్ధికోసం సెలవులను వాడుకోవడం మంచిది. పిల్లలను పంజరంలో చిలుకలు లాగ పెంచకూడదు. సమాజం, ప్రకృతితో మమేకం



చేయడం ద్వారా వారిలో దాగి ఉన్న సామర్థ్యాలు, నైపుణ్యాలు బయటికి వస్తాయి. నగరాలలోని సిమ్మింగ్‌పూల్స్ లో ఈత నేర్చుకోవడం కంటే పల్లెల్లోని బావులు, చెరువుల్లో ఈత నేర్చుకోవడం వల్ల ఎక్కువ ఆనందం, ఆత్మవిశ్వాసం సొంతం అవుతుంది. పల్లెల్లో నాగరికత తక్కువగా ఉన్నప్పటికీ సంస్కారం, అభిమానం, స్నేహస్వభావం, సేవ, సహకారంలాంటివి బాగా ఉంటాయి. మనిషి సామాజిక జీవి. సమాజంలోని అన్ని వర్గాలు, ప్రాంతాలపట్ల అవగాహన పెంచుకోవడం చాలా ముఖ్యం. ఇటీవల మనం చూస్తున్న పలు వార్తల్లో పల్లెల్లో నుంచి ఉన్నతస్థాయికి ఎదిగిన అనేక మంది కనిపిస్తున్నారు. గొర్రెల కాపరి పిల్లలు, రైతుబిడ్డలు, పేదవారు, కానిస్టేబుల్ స్థాయి నుంచి సివిల్స్ పాసైన వారె వార్తలు వెలుగుచూస్తున్నాయి. కాబట్టి పల్లెల పట్ల చులకన భావం తగదు. నిజానికి భారతదేశం పల్లెల్లో ఉంది. మన జీవనం పల్లె ప్రజలు, రైతులుపై ఆధారపడే ఉంటుంది. నగరాలలో ఉన్న కొందరు పిల్లలకు బియ్యం, పాలు, పెరుగు, నెయ్యి లాంటివి ఎలా వస్తాయో కూడా తెలియదు. కొద్దిరోజులు పల్లెల్లో ఉంటే అన్ని విషయాలు పిల్లలకు తెలుస్తాయి. పల్లెలకు వెళ్లే అవకాశం లేని వారు పట్టణాలు, నగరాలలోని వేసవి శిక్షణా శిబిరాల ద్వారా పిల్లల్లో సామర్థ్యాలు పెంచి వికాసం కల్పించడం మంచిది. పిల్లలను కేవలం చదువులకే పరిమితం చేయడం మంచిదికాదు. కాబట్టి మీ వారితో సున్నితంగా చర్చించి, ఒప్పించి, మెప్పించి పిల్లల వికాసానికి తోడ్పడండి.

వ్యధ

# పోషకాల పైన్ఆపిల్

యూరోపియన్లు ఏ పండునైనా ఆపిల్ అని పిలిచేవారట. ఇది చూడ్డానికి పైన్ చెట్టు కోన్స్‌లా కనిపించడంతో పైనాపిల్ అని పిలవడం మొదలు పెట్టారు. చిన్న పొదలాంటి మొక్కకు కాసే ఈ పైనాపిల్ పుట్టింది దక్షిణ అమెరికాలోనే. అయినా తర్వాత అన్ని దేశాలకీ పాకింది. పోషకాల విలువలు తెలుసుకుని అన్ని ప్రాంతాల్లోనూ తినడం మొదలు పెట్టారు. ఇప్పుడు కోస్టారికా, ఫిలిప్పీన్స్ దేశాలు అత్యధికంగా అనాసల్ని పండిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి చేస్తున్నాయి. మన దేశంలోనూ వీటిని ఎక్కువ మొత్తంలో సాగు చేస్తున్నారు.

మనకు కనిపించే సాధారణ పైనాపిల్‌తోపాటు ప్రపంచ వ్యాప్తంగా వందల రకాలున్నాయట. అందులో చెప్పుకోదగ్గ వెరైటీలూ చాలానే ఉన్నాయి. గులాబీ రంగులో మెత్తటి గుజ్జుతో నోరూరించే పింక్ పైనాపిల్ నోటికి కొత్తరుచిని అందిస్తుంది. కమ్మటి వాసనలతో నోరూరిస్తుంది. పండ్లరసాలూ, స్మూతీల్లో ఎక్కువగా వాడే ఈ పింక్‌గ్లో పైనాపిల్‌ని ప్రత్యేకంగా జన్యుమార్పిడి చేసి పండించారు. పండును పసుపు రంగులోకి మార్చే ఎంజైమ్‌ను పనిచేయకుండా చేయడం ద్వారా ఈ గులాబీ రంగు పైనాపిల్ జాతిని సృష్టించారట. దీంతోపాటు ఎర్రటి రంగుల్లో ఆకర్షించే ఎన్నో రకాలున్నాయి. వాటిల్లో రెడ్ స్పానిష్ పైనాపిల్ ఆకారమూ, పరిమళమూ అందరికీ నచ్చేస్తాయి. కోస్టారికాలో పండ్ల అలంకరణ కోసం కెంపు రంగులో మెరిసే రూబీగ్లో పైనాపిల్ ఎక్కువగా పెంచుతుంటారు. ఇవే కాదు, ఐస్‌క్రీమ్‌లా తెల్లటి గుజ్జుతో ఉండే షుగర్‌లోఫ్ పైనాపిల్ బయటనుంచి మామూలు వాటిలానే కనిపించే పండును కోయగానే మాత్రం గుజ్జు రంగు వేరుగా ఉంటుంది. నోట్లో పెట్టుకోగానే దాని తియ్యటి రుచి మరింత ఆశ్చర్యపరు స్తుంది. నిజానికి పైనాపిల్‌ని కోయడమంటే ఒక పెద్ద పని. ముక్కలు చేస్తే గానీ అసలు నోట్లో పెట్టలేం. కానీ బోగర్ అనాసని మాత్రం అడుగు తీసేసి, సీతాఫలం పండులా ఒలుచుకుంటూ తినేయొచ్చు. ఏ ముక్కాముక్కలా వచ్చే దీన్ని స్నాక్ పైనాపిల్‌గా పిలుస్తారు. ఎన్నో ఏళ్లుగా జపాన్‌లో ఈ పండ్లను సాగు చేస్తున్నారు. అరచేతిలో ఓ అయిదారు పట్టేంత పరిమాణంలో ఉండే బుల్లి పైనాపిల్స్ తోలు తీసేసి ఉన్న పళంగా అలా తినేయొచ్చు.



# సీమలో రైలు మార్గం పనులు

## - తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే రైళ్లు దారిమళ్లింపు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 30,ప్రభాతవార్త** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్,గుంతకల్లు/గుత్తి–ధర్మవరం సెక్షన్‌లో జరుగుతున్న రెండో దశ రైల్వే భద్రత,సాంకేతిక పనుల కారణంగా రాయలసీమ మీదుగా వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే మరికొన్ని రైలు సర్వీసులను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

దారిమళ్లించిన రైళ్లు : మే 10,17వ తేదీల్లో కాచిగూడ నుంచి మధురైకు బయలుదేరి, మే 4,11తేదీల్లో మధురై నుంచి కాచిగూడకు బయలుదేరే నెంబర్ 22715/16 ఎక్స్‌ప్రెస్‌లను డోన్,రేణిగుంట,తిరుపతి పాకాల మీదుగా మళ్లించారు. మే 15నుంచి 20వరకు హుబ్లీ నుంచి మైసూర్‌కు, మే 11నుంచి 17వరకు మైసూర్ నుంచి హుబ్లీలకు బయలుదేరే నెంబర్ 16591/92హంపి ఎక్స్‌ప్రెస్‌లను బళ్లారి,రామదుర్గం, చిక్ జాజూర్, యశ్వంత్‌పూర్‌ల మీదుగా మళ్లించారు. మే 12న యశ్వంత్‌పూర్ నుంచి గోరఖ్‌పూర్‌కు బయలుదేరే నెంబర్ 12592ఎక్స్‌ప్రెస్‌ను యశ్వంత్‌పూర్,చిక్ జాజూర్, బళ్లారి, గుంతకల్లు బైపాస్,రాయచూరుల మీదుగా, మే 14న హౌరా నుంచి యశ్వంత్‌పూర్‌కు బయలుదేరే నెంబర్ 22831ఎక్స్‌ప్రెస్‌ను డోన్, గుంతకల్లు, బళ్లారి మీదుగా, మే 16,12తేదీల్లో బెంగళూరు నుంచి అజ్మీర్‌కు బయలుదేరే నెంబర్ 16532 అజ్మీర్ ఎక్స్‌ప్రెస్, మే 12న అజ్మీర్ నుంచి బెంగళూరుకు బయలుదేరే నెంబర్ 16531అజ్మీర్ ఎక్స్‌ప్రెస్‌లను యశ్వంత్‌పూర్,చిక్ జాజూర్,బళ్లారి,హుబ్లీ మీదుగా మళ్లించారు. మే 14న భగత్‌కికోఠి(జోధ్‌పూర్)నుంచి బెంగళూరుకు బయలుదేరే నెంబర్ 16533ఎక్స్‌ప్రెస్‌ను బళ్లారి, రాయదుర్గం,చిక్ జాజూర్,యశ్వంత్‌పూర్‌ల మీదుగా, మే 16న సాయినగర్ షిర్డీ నుంచి చెన్నై సెంట్రల్‌కు బయలుదేరే నెంబర్ 22602ఎక్స్‌ప్రెస్‌ను గుత్తి,రేణిగుంట మీదుగా మళ్లించారు. మే 8,15తేదీల్లో బెంగళూరు నుంచి గౌహతి, మే 5,12తేదీల్లో గౌహతి నుంచి బెంగళూరులకు బయలుదేరే నెంబర్ 00635/36పార్సిల్ ప్రత్యేక రైళ్లను జోలార్‌పేట్,రేణిగుంట, గూడూరు,విజయవాడల మీదుగా మే 13న తుగ్లక్‌బాద్ నుంచి యశ్వంత్‌పూర్‌కు బయలుదేరే నెంబ్00640పార్సిల్ ప్రత్యేక రైలును గుంతకల్లు బైపాస్,బళ్లారి,యశ్వంత్‌పూర్ మీదుగా మళ్లించారు.

# క్రీడాకారులకు హారిజంటల్ రిజర్వేషన్ - మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**విజయవాడ ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు 3% హారిజంటల్ రిజర్వేషన్ కల్పిస్తుందని ఏపీ క్రీడాశాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. రాత పరీక్షలు లేకుండా ఉద్యోగాలు. మెగా డీఎస్సీ లో 421 ప్రభుత్వ పాఠశాల ఉద్యోగాలు క్రీడా కోట కింద భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. బుధవారం ఆయన శాప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగాలు అందుబాటులో ఉన్న విద్యా సంస్థలు జిల్లా పరిషత్, మండల పరిషత్ మునిసిపాలిటీ మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, ఏపి రెసిడెన్షియల్ విద్యా సంస్థలు ఏపి మోడల్ స్కూల్స్ సోషల్ ట్రైబల్ వెల్ఫేర్ గురుకులాలు. ఆన్‌లైన్ దరఖాస్తు తేదీలు మే 2 –మే 31. రాత పరీక్షల అవసరం లేకుండా సీనియర్ క్రీడా విభాగం మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తోందన్నారు.

జిల్లా స్థాయి స్క్రీనింగ్ కమిటీ రాష్ట్ర స్థాయి ఫైనల్ కమిటీల ద్వారా తుది జాబితా ఆమోదించడం జరుగుతుందని తెలిపారు.

# రాష్ట్రంలో విద్యార్థులకు వ్యాపార నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యం: మంత్రి నారా లోకేష్

## యువతకు నైపుణ్యాభివృద్ధి, సాధికారతకు యునిసెఫ్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం



లోకేష్ సమక్షంలో యువతకు నైపుణ్యాభివృద్ధి, సాధికారతకు యునిసెఫ్ ప్రతినిధులతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఎంవోయూ చేసుకున్న దృశ్యం

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ, యువకులకు నైపుణ్యాభివృద్ధితో పాటు సాధికారత కల్పించేందుకు యునిసెఫ్‌తో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా ఏపీ ప్రభుత్వం, యూనిసెఫ్ 3 ప్రధాన యువశక్తి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఏపీఎస్ఎస్ డీసీ, యునిసెఫ్ యువాహ్ ప్రతినిధులు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా యునిసెఫ్, ఏపీఎస్ఎస్ డీసీ పరస్పర సహకారంతో యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ యూత్ హబ్, పాస్‌పోర్ట్ టు ఎర్నింగ్ కార్యక్రమాలను అమలుచేయనున్నారు. ఇంటికో వ్యాపారవేత్త, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు ఇవి ఎంతగానో తోడ్పాటును అందించనున్నాయి. యువతలో నవీన ఆవిష్కరణలు, ఇంక్లూజన్, స్థిర జీవనోపాధి అవకాశాలను పెంపొందించనున్నాయి. యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ ద్వారా పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్ అభ్యసించే 2 లక్షల మంది యువతకు వ్యాపార నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు ఉద్యోగ సృష్టి, సమస్యల పరిష్కార నైపుణ్యాలను అందించేందుకు యూనిసెఫ్ గ్లోబల్ గిశిలీబీనీగి ఫ్రేమ్‌వర్క్ ద్వారా శిక్షణ ఇవ్వనున్నారు. యూత్ హబ్ ద్వారా ఆంధ్రప్రదేశ్ నైపుణ్యం పోర్టల్‌తో అనుసంధానించిన బహుభాషా డిజిటల్ వేదిక ద్వారా యువతకు ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి, వాలంటీర్‌షిప్ అవకాశాలను కల్పిస్తారు. పాస్‌పోర్ట్ టు ఎర్నింగ్ కార్యక్రమం ద్వారా 15 నుంచి 29 సంవత్సరాల మధ్యగల యువతకు ఉచితంగా అంతర్జాతీయ స్థాయిలో డిజిటల్, ప్రొఫెషనల్ నైపుణ్య శిక్షణను అందిస్తారు. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండీ, సీఈవో జి.గణేష్ కుమార్, ఏపీఎస్ఎస్ డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, యునిసెఫ్ ఏపీ, కర్ణాటక, తెలంగాణ ఫీల్డ్ ఆఫీస్ సీఫ్ వో జిలాలిమ్ బిర్హాను టఫెస్సే, ఫీల్డ్ ఆఫీస్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మురళీకృష్ణ మదమంచి, యూనిసెఫ్ ఇండియా అడాలసెంట్ అండ్ యూత్ డెవలప్ మెంట్ స్పెషలిస్ట్ మానస ప్రియా వాసుదేవన్, స్టాక్ హోల్మ్ డిజిటల్, ఏఐ, స్ట్రాటజీ, ఆఫీస్ ఆఫ్ ఇన్నోవేషన్ కన్సల్ టెంట్ రవితేజ బాలే, ఏపీ కర్ణాటక, తెలంగాణ యునిసెఫ్ ఫీల్డ్ ఆఫీస్ ఇన్నోవేషన్ కన్సల్ టెంట్స్ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబు దృష్టికి ఆర్డీటి ఎఫ్.సి.ఆర్.ఎ అంశం

## సిఎంని కలిసి వివరించిన ఎమ్మెల్యేలు కాలువ, పరిటాల సునీత, ఇతర ఎమ్మెల్యేలు



సీఎంకు ఆర్డిటిపై వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్యేలు

**అనంతపురం, ఏప్రిల్ 30(ప్రభాతవార్త బ్యూరో)** గత కొన్ని రోజులు ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆందోళన కల్గిస్తున్న ప్రముఖ స్వచ్ఛంద సంస్థ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్(ఆర్డీటీ) ఎఫ్.సి.ఆర్.ఏ అంశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వద్దకు వెళ్లింది. రాష్ట్ర ప్రభుత్వ విప్ , రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మాజీ మంత్రి ,రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ఇతర ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు( కళ్యాణ్ దుర్గం), దగ్గుబాటి ప్రసాద్(అనంతపురం అర్బన్), బండారి శ్రావణి (సింగనమల)లు విజయవాడలో బుధవారం ముఖ్య మంత్రిని కలి శారు. జిల్లా ఎమ్మెల్యేలు ముఖ్య మంత్రి కార్యాలయానికి వెళ్లి.. ఆర్డీటీ సంస్థకు విదేశీ నిధులు ఆగడం వలన తలెత్తే ప్రమాదం గురించి సీఎంకు వివరించారు. జిల్లాలో విద్య, వైద్యం, క్రీడలు, ఇతర సంక్షేమ, అభివృద్ధి కోసం ఆర్డీటీ ఎంతో చేస్తోందని ఎమ్మెల్యేలు కాలువ, పరిటాల సునీత, సురేంద్ర, శ్రావణి, ప్రసాద్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆ సంస్థ కార్యకలాపాలు ఆగితే వేలాది కుటుంబాలు ఇబ్బంది పడుతాయని అంతేకాకుండా 3వేల మంది ఉద్యోగాలు కోల్పోతారని కాలువ శ్రీనివాసులు తెలిపారు. చాలా కుటుంబాలు ఆర్డీటీ మీద ఆధారపడ్డారని.. ప్రస్తుతం పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య అందించే పథకం కూడా ఆగిపోతుందన్నారు. మొత్తం అన్ని అంశాలు విన్న ముఖ్యమంత్రి చంద్రబాబు..ఆర్డీటీ గురించి నాకు కూడా బాగా తెలుసునని.. నిస్వార్థంగా సేవలందించే ఆ సంస్థకు నిధులు ఆగకుండా చూస్తామన్నారు. దీనిపై కేంద్రానికి లేఖ రాయడంతో పాటు వ్యక్తిగతంగా కూడా మాట్లాడుతామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అంతే కాకుండా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ద్వారా మీరంతా ఢిల్లీలో హోం మంత్రి అమిత్ షాని కలిసి పరిస్థితిని వివరించాలన్నారు. ఆర్డీటీని మరోసారి ఎఫ్.సి.ఆర్.ఏ కోసం దరఖాస్తు చేసుకోవడమా లేక మరో మార్గమా అన్నది చూడాలన్నారు. అప్పటి వరకు ఆర్డీటీ నిధుల వినియోగానికి ఎలాంటి ఆటంకం లేకుండా చూస్తామని ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ఇచ్చినట్టు కాలువ శ్రీనివాసులు తెలిపారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఆర్డీటీ సేవలు ఎప్పటిలానే కొనసాగుతాయని.. ఇందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి కూడా ఈ విషయంలో చాలా సానుకూలంగా ఉన్నారని.. ఇదే అంశంపై పరిటాల శ్రీరామ్ గతంలో రెండు సార్లు ఢిల్లీ వెళ్లి మాట్లాడారన్నారు. త్వరలోనే అందరూ మంచి వార్త వింటారని ఎమ్మెల్యే సునీత అన్నారు.


# వ్యవసాయ విద్యకు పూర్తి స్థాయిలో ప్రోత్సాహం : మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ, ఏప్రిల్ 30,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలో వ్యవసాయ విద్యకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తోందని రాష్ట్ర వ్యవ సాయ శాఖ మంత్రి కింజరపు .అచ్చెన్నా యుడు తెలిపారు. వ్యవ సాయ విద్యను నాలుగు గోడల మధ్య కాకుండా పంట పొలాల్లో నేర్చుకోవాలన్నారు. గ్రామీణ రైతాంగంతో విద్యార్థులు మమేకం కావాలని సూచించారు. గ్రామీణ జీవన విధానంపై అధ్యయనం చేయాలన్నారు. వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ, మత్స్య, ఆక్వా ఉత్పత్తుల్లో వస్తోన్న మార్పులు, సమస్యలపై దృష్టి సారించాలని కోరారు లాం క్షేత్రంలో ఆచార్య రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం డైమండ్ జూబ్లీ ఉత్సవాలు సందర్భంగా ఆయన కీలక ప్రసంగం చేసారు. ఈ ఉత్సవాలకు తొలిరోజు మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారైనట్లు ఏపీ వ్యవసాయశాఖ కమిషనర్ కార్యాలయంలో ఒక సమాచార పత్రంలో వివరించారు.. ఉత్సవాల్లో మంత్రి వ్యవసాయ ప్రదర్శనను ప్రారంభించారు. పైలాన్‌ను, విశ్వవిద్యాలయం సావనీర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుమారు 150 వరకు వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల స్టాళ్లు, విశ్వవిద్యాలయాల స్టాళ్లు, ప్రైవేట్ ఇండిస్ట్రీ నుంచి స్టాళ్లు ఏర్పాటు చేసి వ్యవసాయ సాంకేతికతకు సంబంధించిన ఆధునిక టెక్నాలజీని పరికరాలను ప్రదర్శనలో ఉంచారు. ఉపకులపతి డాక్టర్ ఆర్ శారద జయలకీ దేవి అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు ప్రపంచంలో అన్ని రంగాల్లో అత్యంత ప్రతిష్టాత్మకమైన స్థానాల్లో ఉన్నారని కొనియాడారు. వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యదర్శి బి రాజశేఖర్ ,వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావు, ఎమ్మెల్యేలు ఏలూరు సాంబశివరావు, బి. రామాంజనేయులు, అలపాటి రాజేంద్రప్రసాద్, నాబార్డు మాజీ చైర్మన్ చింతల గోవిందరాజులు తదితరులు ప్రసంగించారు. మంగళవారం ఉదయం జరిగిన సాంకేతిక సదస్సుకు పలువురు సీనియర్ సైంటిస్టులు, విశ్వవిద్యాలయం మాజీ వైస్‌ఛాన్సలర్లు హాజరయ్యారు. రానున్న కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, వాతావరణ అనుకరణాల నీటిపారుదల వినియోగం, నిర్వహణ, ప్రకృతి వ్యవసాయం, వినూత్న పరిశోధనలపై దృష్టి సారించాలని సూచించారు. 1964 నుంచి ఇప్పటి వరకుసాధించిన ప్రగతి, పరిశోధనలపై చర్చించారు. వైస్‌ఛాన్సలర్ శారద జయలక్ష్మీదేవి నివేదికను సమర్పించారు. కేంద్ర వ్యవసాయ ధరల నిర్ణాయక సంస్థ నుంచి డాక్టర్ విజయపాల్ శర్మ, రైతు సాధికారిక సంస్థ వైస్ చైర్మన్ విజయకుమార్, అగ్రిమిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్ ఉన్నారు.

తెర

# రజనీకాంత్ చెప్పిన మాటే నన్ను సక్సెస్ చేసిందనుకుంటా..వెంకటేశ్



విక్టరీ వెంకటేశ్ తన సినీ ప్రస్థానం, వ్యక్తిగత అభిరుచులపై ఎప్పుడూ ఆసక్తికరంగా స్పందిస్తుంటారు. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ, కుటుంబ ప్రేక్షకులకు దగ్గరగా ఉంటూ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో, తన కెరీర్‌ను, ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేసిన ఓ కీలక విషయాన్ని ఆయన పంచుకున్నారు. సూపర్ స్టార్ రజనీకాంత్ తనకు ఇచ్చిన ఓ అమూల్యమైన సలహా గురించి వెంకటేశ్ వెల్లడించారు. తాను చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన తొలినాళ్ల నుంచి రజనీకాంత్‌తో తనకు మంచి అనుబంధం ఉందని వెంకటేశ్ గుర్తుచేసుకున్నారు. రజినీకాంత్ తన తండ్రి రామానాయుడుతో కూడా సినిమాలు చేశారని చెప్పారు. ఆ సమయంలో రజనీకాంత్ తనకు ఒక ముఖ్యమైన మాట చెప్పారని వెల్లడించారు. సినిమా విడుదల సమయంలో నీ పోస్టర్లు వేశారా, భారీ కటౌట్లు పెట్టారా అనే విషయాల గురించి ఎక్కువగా ఆలోచించవద్దు. పోస్టర్‌లో నీ ముఖం సరిగ్గా కనిపిస్తుందా లేదా అని కూడా పట్టించుకోవాల్సిన పనిలేదు. నువ్వు చేయాల్సిందల్లా మంచి కథలు ఎంచుకుని, మంచి సినిమాలు చేయడం. అవే నిన్ను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్తాయి అని రజనీకాంత్ హితవు పలికినట్లు వెంకటేశ్ వివరించారు. రజనీకాంత్ చెప్పిన ఆ మాటలనే తాను స్ఫూర్తిగా తీసుకున్నానని వెంకటేశ్ పేర్కొన్నారు. అప్పటినుంచి ప్రచారం, పోస్టర్లు, కటౌట్ల వంటి ఆర్భాటాలకు తాను పెద్దగా ప్రాధాన్యం ఇవ్వలేదని స్పష్టం చేశారు. కేవలం మంచి కథలను ఎంచుకోవడం, నాణ్యమైన చిత్రాలు చేయడంపైనే నా పూర్తి ఏకాగ్రత ఉంటుంది. అదే నన్ను ఈ రోజు ఈ స్థాయిలో నిలబెట్టిందని నేను గట్టిగా నమ్ముతున్నాను అంటూ తన విజయ రహస్యాన్ని పంచుకున్నారు. తాను మొదటి నుంచి ఆధ్యాత్మిక భావనలకు అధిక ప్రాధాన్యత ఇస్తానని, ఈ విషయంలో రజనీ కాంత్‌తో తనకు సారూప్యత ఉందని కూడా వెంకటేశ్ ఈ సందర్భంగా తెలిపారు.

# పహాల్గాం దాడి మృతులకు ఫిలిం ఛాంబర్ నివాళి!

ఇటీవల పహల్గంలో జరిగిన ఉగ్రదాడి గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. పాకిస్తాన్ ఉగ్రవాదులు చేత కానీ వారిలాగా అమాయకులపై విరుచుకుపడ్డారు. దీంతో దేశ వ్యాప్తంగా ఈ ఘటనపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి భారతీయుడి రక్తం మరిగిపోతుంది. పాకిస్తాన్ ఉగ్రవాదులను కట్టడి చెయ్యాలంటూ దేశావ్యాప్తంగా నిరసనలు మొదలయ్యాయి. ఇప్పటికే అధికారులు ఉగ్రవాదులను కట్టడి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. భారత సైనికులు రంగంలో దిగారు. ఉగ్రవాదుల వేట మొదలు పెట్టారు. ఇకపోతే కశ్మీర్ ఉగ్రదాడిలో చనిపోయిన వారికి ఫిలిం ఛాంబర్ ఆధ్వర్యంలో నివాళి జరిగింది. ఈ క్రమంలో ఎంఎఎ మాజీ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ అండ్ సీనియర్ నటుడు మురళి మోహన్ మాట్లాడుతూ, ఈ ఉగ్రదాడి చాలా దురదృష్టకర మైన పరిణామం అన్నారు. ప్రశాంతకరమైన భారతదేశంలో ఇలాంటి దాడులు జరగడం చాలా బాధాకరం అన్నారు. ఈ దాడికి ప్రపంచం మొత్తం కూడా బాధకు గురయ్యింది అన్నారు. మన దేశంలో మంచి మంచి పర్యాటక ప్రదేశాలు వున్నా, పక్క దేశాల వారు రావడానికి ఇష్టం చూపించట్లేదు అన్నారు. దానికి కారణం మనలో మనకే తేడాలు అన్నారు. ఆ తేడాలు పక్కన పెట్టి అందరం ఒకటిగా ఉందాం అన్నారు. భారతీయులంతా ఒక్కటిగా ఐక్యమత్యంగా ఉందాం అని పిలుపునిచ్చారు. ఉగ్రవాదులను కట్టడి చెయ్యడానికి సిద్ధమైన అధికారులకు అండగా ఉందాం అని అన్నారు. టిఎఫ్టిసి కార్యదర్శి ప్రసన్న మాట్లాడుతూ, జరిగిన ఘటనను తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదులపై నిప్పులు చెరిగారు. ఉగ్రవాదులను కట్టడి చెయ్యడం కోసం ఉన్న ప్రోగ్రాంలన్ని క్యాన్సిల్ చేసుకుని ప్రధాని నరేంద్ర మోడీ ఇదే పనిగా పెట్టుకుని ముందుకు సాగుతున్నందుకు ప్రసన్న ఆయనకు కృతజ్ఞతలు చెప్పారు. అలాగే ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుకి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి థాంక్స్ చెప్పారు. ఇక తెలుగు ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ వల్లభనేని అనిల్ కుమార్ మాట్లాడుతూ, ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండించారు. ఉగ్రదాడిలో ప్రాణాలు విడిచిన అమాయకులకు సానుభూతి ప్రకటించారు. బాధితులకు తెలుగు చిత్ర పరిశ్రమ, తెలుగు ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఎప్పుడు కూడా అండగా ఉంటుంది భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా అవగాహన కల్పిస్తాం అంటూ హామీ ఇచ్చారు. ఈ ఘటనని సీరియస్‌గా తీసుకొని ముందుకు వెళుతున్న ప్రధాని నరేంద్ర మోడీకి, రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎంఎఎ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ మాదల రవి మాట్లాడుతూ, ఉగ్రదాడిపై విరుచుకుపడ్డారు. చనిపోయిన 26 మంది కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఉగ్రవాదులను కట్టడి చేసేందుకు సిద్ధమైన అధికారులకు మన దేశంలో ఉన్న 140 కోట్ల జనాలు సహకరించాలని కోరారు. ఇందుకు మొత్తం తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో భరత్ భూషణ్ దామోదర్ ప్రసాద్, మురళి మోహన్, ప్రసన్న కుమార్, అనుపమ రెడ్డి మాదల రవి, వల్లభనేని అనిల్, శ్రీధర్, తుమ్మలపల్లి రామకృష్ణ, మాణిక్, ప్రకాష్, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.



# 'త్రీ రోజెస్' సీజన్ 2 గ్లింప్స్



ఈషా రెబ్బా, హర్ష చెముడు, ప్రిన్స్ సిసిల్, హేమ, సత్యం రాజేశ్, కుషిత కల్లపు ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ త్రీ రోజెస్. ఆహా ఓటీటీలో సూపర్ హిట్టయిన ఈ సిరీస్‌కు ఇప్పుడు సీజన్ 2 రాబోతోంది. ఈ సిరీస్ ను మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఎస్ కేఎన్ నిర్మిస్తున్నారు. డైరెక్టర్ మారుతి షో రన్నర్‌గా వ్యవహరిస్తున్నారు. రవి నంబూరి, సందీప్ బొల్ల రచన చేయగా, కిరణ్ కె కరవల్ల దర్శకత్వం వహించారు. త్రీ రోజెస్ సీజన్ 2 నుంచి యాక్ట్రెస్ కుషిత కల్లపు గ్లింప్స్ రిలీజ్ చేశారు. కుషిత కల్లపు క్యారెక్టర్ బోల్డ్, ఫియర్స్, గ్లామరస్‌గా ఉండి ఆకట్టుకుంటోంది. త్రీ రోజెస్ సీజన్ 2 కు ఆమె క్యారెక్టర్ వన్ ఆఫ్ ది అట్రాక్షన్ కాబోతోంది. తెలుగు అమ్మాయిలను ఎంకరేజ్ చేస్తున్న ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ ఈ సిరీస్‌లో కుషితకు కీలకమైన క్యారెక్టర్ ఇచ్చారు. కుషితకు సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. త్రీరోజెస్ సీజన్ 2లో ఆమె క్యారెక్టర్ వైవిధ్యంగా ఉంటూ, యూత్‌ను బాగా ఆకట్టుకునేలా వైరల్ కంటెంట్‌తో ఉండనుంది. ఇప్పటికే త్రీ రోజెస్ సీజన్ 2 నుంచి రిలీజ్ చేసిన హీరోయిన్ ఈషా రెబ్బా గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. త్వరలోనే త్రీ రోజెస్ సీజన్ 2 ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్‌కు రెడీ అవుతోంది.

# 'కిష్కింధపురి' ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్



యాక్షన్ హల్క్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హైలీ యాంటి సిపేటెడ్ మూవీ కిష్కింధపురి. రీసెంట్‌గా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ సంచలనం సృష్టించింది. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై డైనమిక్, ప్యాషినేట్ సాహు గారపాటి నిర్మిస్తున్నారు, శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు. ఈ చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించారు. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తున్న కిష్కింధపురి ఒక యూనిక్ ప్రపంచంలో సెట్ చేయబడింది, అద్భుతమైన హార్రర్‌మిస్టరీ ఎక్స్ పీరియన్స్ అందిస్తుంది. ఈ చిత్రం ఫస్ట్ గ్లింప్స్ ఇప్పుడు విడుదలైంది. బెల్లంకొండ శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ఒక హాంటెడ్ హౌస్‌లోకి వెళ్ళడంతో కథ మొదలౌతోంది. కొన్ని తలుపులు తెరవడానికి వీలు లేదు అని టీజర్ సూచిస్తుంది. బెల్లంకొండ శ్రీనివాస్ అహం మృత్యువు అనే డైలాగ్‌ని ఇంటెన్స్‌గా చెప్పే టెర్రిఫిక్ మూమెంట్‌లో ట్రైలర్ ముగుస్తుంది. ఫస్ట్ గ్లింప్స్ స్పైన్ చిల్లింగ్ ప్రివ్యూను అందిస్తుంది. ఈ మాన్సూన్‌లో ఈ చిత్రం థియేటర్లలోకి వస్తుందని మేకర్స్ ప్రకటించారు. బెల్లంకొండ శ్రీనివాస్ అహం మృత్యువు అని ప్రకటించే ఒక అద్భుతమైన మూమెంట్‌లో పవర్ ఫుల్ ఇంపాక్ట్ చూపించారు. ఇది వెన్నులో వణుకుపుట్టించి. ఈ గ్లింప్స్ టెక్నికల్‌గా విజువల్ వండర్‌గా ఉంది. దర్శకుడు కౌశిక్ పెగల్లపాటి గ్రిప్పింగ్ కథనం, చిన్మయ్ సలాస్కర్ అద్భుతమైన సినిమాటోగ్రఫీ, సామ్ హంటింగ్ స్కోర్‌తో అదిరిపోయింది. షైన్ స్క్రీన్స్ బ్యానర్ నిర్మాణ విలువలు గ్రాండ్‌గా ఉన్నాయి, అతీంద్రియ అంశాల డెప్త్‌ని ప్రజెంట్ చేసే విఎఫ్ఎక్స్ వర్క్ టాప్ క్వాలిటీతో ఆకట్టుకుంది. ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైన్‌ను మనీషా ఎ దత్ నిర్వహిస్తున్నారు, డి.శివ కామేష్ ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. నిరంజన్ దేవరమానే ఎడిటర్. ఈ ప్రాజెక్ట్ క్రియేటివ్ హెడ్ జి. కనిష్క, సహ రచయిత దరాహాస్ పాలకొల్లు, స్క్రిప్ట్ అసోసియేట్ కె బాల గణేష్.

నటీనటులు: బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్


సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం–కౌశిక్ పెగల్లపాటి

నిర్మాత – సాహు గారపాటి, బ్యానర్ – షైన్ స్క్రీన్స్

సమర్పణ–శ్రీమతి అర్చన, సంగీతం: సామ్ సిఎస్

ప్రొడక్షన్ డిజైన్–మనీషా ఎ దత్, ఆర్ట్ డైరెక్టర్– డి శివ కామేష్, ఎడిటర్– నిరంజన్ దేవరమానే, సహరచయిత– దరహాస్ పాలకొల్లు, స్క్రిప్ట్ అసోసియేట్: కె బాల గణేష్ స్టంట్స్– రామ్ క్రిషన్, నటరాజ్, జాషువా కోడైరెక్టర్– లక్ష్మణ్ ముసులూరి క్రియేటివ్ హెడ్ – కనిష్క.జి ప్రొడక్షన్ కంట్రోలర్ సుబ్రహ్మణ్యం, ఉప్పలపాటి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్– టి సందీప్ పీఆర్వో వంశీ శేఖర్.

# 'లెవెన్' గ్రిప్పింగ్ ట్రైలర్



నవీన్ చంద్ర హీరోగా నటించిన బైలింగ్వల్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ఎలెవెన్. సుందర్ సి వద్ద కలకలప్పు2, వంద రాజవతాన్ వరువేన్, యాక్షన్ వంటి చిత్రాలకు అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేసిన లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వం వహించారు. ఎఆర్ ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్‌పై అజ్మల్ ఖాన్, రేయా హరి నిర్మించిన లెవెన్, విమర్శకుల ప్రశంసలు పొందిన సిలా నేరంగలిల్ సిలా మణిధర్గల్, సెంబి చిత్రాల విజయం తర్వాత వారి మూడవ వెంచర్. ఈ చిత్రం ఈ వేసవిలో అద్భుతమైన సినిమా ఎక్స్‌పీరియన్స్‌ని అందించడానికి సిద్ధంగా ఉంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై హ్యుజ్ బజ్ క్రియేట్ చేశాయి. ఉలగనాయకన్ కమల్ హాసన్ ఈ సినిమా ట్రైలర్‌ని లాంచ్ చేశారు. ఒక మ్యాసీవ్ ఫైర్ యాక్సిడెంట్‌తో మొదలైన ట్రైలర్ అవుట్ అండ్ అవుట్ థ్రిల్లింగ్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చింది. లాస్ట్ ఇయర్ వైజాగ్‌లో వరుసగా ఎనిమిది హత్యలు జరిగాయి. సీరియల్ కిల్లింగ్స్ అనే ఇంటెన్స్ డైలాగ్‌తో పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నవీన్ చంద్ర ఆ కేసుని పరిశోధించిన తీరు నెవర్ బిఫోర్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చింది. సైకో కిల్లర్ విత్ అన్ బిలివబుల్ ఐక్యూ అనే డైలాగ్ సైకో కిల్లర్ క్యారెక్టర్ చుట్టూ సస్పెన్‌ని మరింతగా పెంచింది. నవీన్ చంద్ర ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్, సీరియల్ కిల్లింగ్ బ్యాగ్ డ్రాప్, డైరెక్టర్ లోకేశ్ అజ్ల్స్ గ్రిప్పింగ్ టేకింగ్ ట్రైలర్‌ని నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్ళాయి. సిలా నేరంగలిల్ సిలా మణిధర్గల్‌లో నటించిన రేయా హరి, ఎలెవెన్‌లో కథానాయికగా నటించింది. అభిరామి, రవివర్మ, కిరీటి దామరాజు ట్రైలర్‌లో కీలక పాత్రలలో ఆకట్టుకున్నారు. డి.ఇమ్మాన్ బీజీఎం, కార్తీక్ అశోకన్ సినిమాటోగ్రఫీ టాప్ క్లాస్‌లో వున్నాయి. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకాంత్ ఎన్.బి. ఎడిటింగ్ రేసీగా వుంది. రుచిర ఎంటర్టైన్మెంట్స్ ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ ఎన్ సుధాకర్ రెడ్డి ఈ సినిమా థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకున్నారు.



మెహ్రీన్ పిర్జాదా నయా లుక్

# రెగ్యులర్ షూటింగ్‌లో 'శర్వా 38'



చార్మింగ్ స్టార్ శర్వా, బ్లాక్ బస్టర్ మేకర్ సంపత్ నంది ప్రతిష్టాత్మక పాన్ ఇండియా ప్రాజెక్ట్ శర్వా38 కోసం ఫస్ట్ టైమ్ కలిసి వర్క్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ నిర్మించారు. లక్ష్మీ రాధామోహన్ సమర్పిస్తున్నారు. 1960 బ్యాక్ డ్రాప్‌లో రూపొందుతున్న ఈ సినిమా గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. ఈ చిత్రం టైటిల్ ఫస్ట్ స్పార్క్ అనే పవర్ ఫుల్ కాన్సెప్ట్ వీడియో ద్వారా రివిల్ చేశారు. దర్శకుడు సంపత్ నంది విధి, పోరాటం, మార్పు అనే కథను నరేట్ చేస్తుండగా ఈ వీడియో సినిమా ఎసెన్స్ చూపిస్తుంది. శర్వా ఆ కథను ఆసక్తిగా వింటూ, ధైర్యం, యుద్ధాలతో నిండిన ఒక ప్రపంచాన్ని ఊహించుకుంటాడు. కీలక ఘట్టంగా ఒక ఖడ్గం ప్రయాణం మొదలవుతుంది. అలా భోగి టైటిల్ రివిల్ అవుతుంది. ఈ టైటిల్ కొత్త శక్తి, తిరుగుబాటును ప్రజెంట్ చేస్తోంది. వీడియోలో ప్రజెంట్ చేసినట్లుగా శర్వా నెవర్ బిఫోర్ పాత్రలోకి అడుగుపెడుతున్నారు. ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో నిర్మించిన భారీ సెట్‌లో గ్రాండ్ స్కేల్‌లో ప్రారంభమైయింది. వీటిలో కొన్ని భాగాలను కాన్సెప్ట్ వీడియోలో ప్రజెంట్ చేశారు. ఈ విజన్‌ని జీవం పోయడానికి ప్రొడక్షన్ టీం ఆరు నెలలు డెడికేషన్‌తో వర్క్ చేసి, దాదాపు 20 ఎకరాల భూమిని బ్రెత్ టేకింగ్ బ్యాక్ డ్రాప్‌గా మార్చింది. ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. 1960ల ఉత్తర తెలంగాణ, మహారాష్ట్ర ప్రాంతంలో వింటేజ్ సెట్టింగ్‌తో భోగి టెక్నికల్‌గా నెక్స్ట్ లెవల్‌లో ఉండబోతోంది. కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్ కాగ, సినిమాటోగ్రాఫర్, సంగీత దర్శకుడు, ఎడిటర్‌ను త్వరలోనే అనౌన్స్ చేస్తారు. భోగి తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

నటీనటులు: చార్మింగ్ స్టార్ శర్వా, అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి, సాంకేతిక సిబ్బంది: రచయిత, దర్శకత్వం: సంపత్ నంది, నిర్మాత: కేకే రాధా మోహన్, బ్యానర్: శ్రీ సత్యసాయి ఆర్ట్స్, సమర్పణ: లక్ష్మీ రాధా మోహన్ ఆర్ట్ డైరెక్టర్: కిరణ్ కుమార్ మన్నె పీఆర్వో: వంశీ శేఖర్.

# ఐబిఎం ప్రొడక్షన్ హౌస్ తొలి చిత్రం!



వరలక్ష్మీ పప్పుల ప్రజెన్స్‌లో కనకదుర్గారావు పప్పుల నిర్మాతగా భాను దర్శకత్వంలో సరికొత్త ప్రేమకథతో ఒక చిత్రం రాబో తోంది. యువతను విపరీతంగా ఆకట్టుకునే ప్రయత్నమే ఈ చిత్రం. ఇప్పటివరకు సందేశం, సామాజిక స్పృహతో సినిమాలు చేసిన దర్శకుడు భాను మొట్టమొదటి సారిగా తన పంథాను మార్చుకొని ఒక స్వచ్ఛమైన ప్రేమ కథను డైరెక్ట్ చేశారు. నలభై తొమ్మిది రోజులు నాన్ స్టాప్‌గా షూటింగ్ జరుపుకున్న ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. జూన్‌లో ఈ సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. యువతను విపరీతంగా ఆకట్టుకునే ఐదు అద్భుతమైన సాంగ్స్ ఈ సినిమాలో ఉన్నాయి. ఒక పెద్ద సంగీత కుటుంబం నుండి మ్యూజిక్ డైరెక్టర్ ఈ సినిమాతో పరిచయం కాబోతున్నారు, అలాగే ఒక కొత్త టాలెంటెడ్ రైటర్ ఈ చిత్రానికి సంభాషణలు అందిస్తున్నారు. ఈ చిత్రంలో నటించే ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలో తెలియను న్నాయి. డెబ్భై ఐదు చిత్రాల్లో చైల్డ్ ఆర్టిస్‌గా చేసిన ఒక అబ్బాయి, పదహారణాల తెలుగు అమ్మాయి ఈ సినిమాలో హీరో హీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రానికి నిర్వాహణ మంత్రి రవికుమార్. ఐబిఎం ప్రొడక్షన్ హౌస్ సంస్థలో నిర్మాత కనకదుర్గారావు పప్పుల ఎక్కడా రాజీ పడకుండా సినిమాను గుడ్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మించారు. త్వరలో ఈ చిత్ర టైటిల్ మరియు ఫస్ట్ లుక్‌ను యూనిట్ సభ్యులు విడుదల చేయబోతున్నారు.

01-05pg10exHMNWJQEB.qxd:01-05pg10exHMNWJQEB.qxd 1/1/02 7:28 AM Page 1



# ప్లేఆఫ్స్ నుంచి సీఎస్కే ఎస్కేప్

## లోపాలను సరిదిద్దుకోని టీమ్

## చెన్నై దుస్థితికి కారణాలెన్నో



**న్యూఢిల్లీ:** ఈ ఐపీఎల్ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) ప్రస్థానం దాదాపుగా ముగిసినట్లే, ఐదుసార్లు చాంపియన్స్ చెన్నై సూపర్ కింగ్స్ ఈ సీజన్ లోనూ తడబాటు చూపిస్తోంది. 2023 లో చివరిసారిగా చాంపియన్‌గా నిలిచిన ఈ జట్టు గతేడాది ఐదో స్థానంలో నిలిచి, త్రుటిలో ప్లే ఆఫ్ చాన్స్ పోగొట్టుకుంది. గతేడాది జరిగిన మెగా వేలంలో కొత్తజోష్‌తో కనిపించిన సీఎస్కే ఆ జోరును ఈ టోర్నీలో చూపించడంలో విఫలమైంది. ఇప్పటికే 7 ఓటము లతో -1.302 నెట్ రన్ రేటుతో అట్టడుగున 10వ స్థానంలో నిలిచిన సీఎస్కే మిగతా 5 మ్యాచ్‌ల్లో (ఈ నెల 30న పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌తో సహా) పరువు కోసం బరిలోకి దిగనుంది. తొలిసారి సొంతగడ్డపై 4 మ్యాచ్‌లు ఓడిపోయింది. ఇప్పటివరకు తొమ్మిది మ్యాచ్‌లు ఆడి, కేవలం రెండింటిలోనే గెలిచింది. ఏడు మ్యాచ్‌ల్లో ఓడిపోయి, ప్లే ఆఫ్ అవకాశాలను క్లిష్టం చేసుకుంది. అద్భుతం జరిగితేనే చెన్నై ప్లే ఆఫ్స్‌కు చేరుకునే అవకాశముంది. ఈ దుస్థికి గలకారణాలను, లోపాలను అధిగమించడంలో సైతం ఘోరంగా విఫలమైంది. ఇక వేలంలో సరైన ఆటగాళ్లను తీసుకోక పోవడంతోనే సీఎస్కే ఓటమిపాలైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీనిపై తాజాగా ఆ జట్టు కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ కూడా వ్యాఖ్యానిం చాడు. టోర్నీ ఆరంభంలో సరైన ఆటగాళ్లను పిక్ చేయక పోవడం తోనే ఓటములు ఎదురయ్యాయని వాపోయాడు. కొత్త ఆటగాళ్లు సైతం సూపర్ ఫ్లాప్ అయ్యారు. ఈ సీజన్ లో దేశవాళీ సినియర్ ప్లేయర్లయిన రాహుల్ త్రిపాఠి, దీపక్ హూడా, విజయ్ శంకర్ లను తీసుకుంది. అలాగే రవిచంద్రన్ అశ్విన్ కూడా పునరాగమనం చేశాడు. వీరంతా సత్తా చాటడంలో విఫలమయ్యారు. ఏ ఒక్కరూ తమ దైన శైలిలో మ్యాచ్ విన్నింగ్స్ ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. వరుస ఓటములు ఎదురైనా కొత్త ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వకపోవడం కూడా ప్రభావం చూపించింది. అంతా అయిపోయాక, షేక్ రషీద్, ఆయుష్ మాత్రే, డెవాల్డ్ బ్రివిస్ లాంటి ఆటగాళ్లను చాన్స్ లివ్వడం, వాళ్లు నిరూపించుకోవడం అంతా చూశారు. సరైన గేమ్ ప్లానింగ్ లేకపోవడంతోనే సీఎస్కే ఓటమి పాలైంది. ఇక ఈ ఐపీఎల్ సీజనులో చెపాక్ కోట దాదాపు బద్దలైనట్లే. సొంతగడ్డపై అత్యంత బలమైన జట్లలో సీఎస్కే ఒకటి, దశాబ్దానికి పైగా కొన్ని జట్లు అక్కడ విజయం సాదించలేక పోయాయి. అయితే సీజన్ లో మాత్రం ఈ రికార్డుకు చెల్లు చీటీ పడింది. 17 ఏళ్ల తర్వాత రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, 15 ఏళ్ల తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్, 12 ఏళ్ల తర్వాత సన్ రైజర్స్ హైదరాబాద్ చేపాక్ లో తొలి విజయం సాదించి, చెన్నై కోటను బద్దలు కొట్టాయి. ఇక ఈ సీజన్ లో గాయాలతో సతమతమవడం కూడా జట్టును దెబ్బ తీసింది. గాయంతో రెగ్యులర్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ దూరమవ్వడం, మోకాలి గాయంతోనే తాజా కెప్టెన్ ఎంఎస్ ధోనీ ఆడటం, విదేశీ ప్లేయర్లు రచిన్ రవీంద్ర, డేవన్ కాన్వే, శామ్ కరన్ విఫలం కావడం దెబ్బ తీసింది. ఇక ఇప్పటికే ఏడు మ్యాచ్ లు ఓడిన చెన్నై, మిగతా 5 మ్యాచ్ ల్లో విజయం సాధిస్తే, ఏదైనా చిన్న అవకాశం ఉండొచ్చు. అయితే దానికి చాలా సమీకరణాలు కలిసి రావాలి. ఏదేమైనా అసలు తప్పు ఎక్కడ జరిగిందో విశ్లేషించుకుని, తర్వాత ఏడాది బలంగా రావాలని అభిమానులు కోరుకుంటున్నారు.

## బాక్సింగ్‌లో మరో 21 స్వర్ణ పతకాల కోసం భారత్‌కు అర్హత

### ఇప్పటికే ఖాయమైన 43 పతకాలు



**న్యూఢిల్లీ:** జూనియర్ ఆసియా బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో ఇండియా జైత్రయాత్ర కొనసాగుతోంది. జోర్డాన్‌లో జరుగుతున్న జూనియర్ ఆసియా చాంపియన్‌షిప్‌లో భారత బాక్సర్లు దుమ్ము రేపుతున్నారు. ఆరుగురు మహిళలు సహా మొత్తం ఏడుగురు బాక్సర్లు అండర్17 ఫైనల్స్‌లో అడుగుపెట్టారు. ఈ చాంపియన్‌షిప్‌లో భారత్ ఇప్పటికే 43 పతకాలు ఖాయం చేసుకుంది. తాజాగా అండర్15, అండర్17 విభాగాలలో మరో 21 మంది బాక్సర్లు స్వర్ణం కోసం అర్హత సంపాదించి తలపడనున్నారు. అలాగే అండర్ 17 మహిళల కేటగిరీలో అహాన శర్మ (50కిలోలు), ఖుషీచంద్ (44-46కిలోలు), జనత్ (54కిలోలు), సిమ్రన్‌జీత్ కౌర్ (60కిలోలు), హారిస్కా (63కిలోలు), అన్షిక (80+కిలోలు) ఫైనల్లో ప్రవేశించారు. పురుషుల అండర్ 17 కేటగిరీలో దేవాన్ష్ (80కిలోలు) పసిడి పతక పోరుకు చేరాడు. అలాగే అండర్-17లో మరో ఏడుగురు బాక్సర్లు ఫైనల్‌కు అర్హత సాధించారు. ఇందులో ఆరుగురు మహిళా బాక్సర్లు కూడా ఉన్నారు. దీంతో అండర్-17, అండర్ 15 కేటగిరీలో మొత్తం 21 మంది బాక్సర్లు బంగారు పతకాల వేటలో ఉన్నారు. అండర్-17 మహిళల కేటగిరీలో అహానా శర్మ (50 కేజీలు), అక్మరల్ అమంటైవా (కిర్గిస్తాన్)పై నాకౌట్ విజయం సాధించి ఫైనల్లోకి అడుగుపెట్టింది. ఖుషి చాంద్ (44-46 కేజీ) 3-2తో ఒలెక్సాండ్రా చెరెవాటా (ఉక్రెయిన్)పై గెలవగా, జన్నత్, సిమ్రన్జీత్ కౌర్, హర్సికా, అన్షిక తమ ప్రత్యర్థులపై తిరుగులేని విజయాలు సాధించి టైటిల్ ఫైనల్‌కు అర్హత సాధించారు. మెన్స్ అండర్-17లో దేవాన్ష్ (80 కేజీ) 4-1తో ఎనుగుయెన్ ట్రోంగ్ టియెన్ (వియత్నాం)ను ఓడించి ఫైనల్లోకి ప్రవేశించాడు.

## ఇంగ్లండ్ మహిళా టీమ్ కెప్టెన్‌గా సీవర్ బ్రంట్

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ మహిళల క్రికెట్ జట్టుకు కొత్త సారథిగా ఆల్ రౌండర్ నాట్ సీవర్ బ్రంట్ ఎంపికైంది. ఇటీవల కాలం లో ఇంగ్లండ్ జట్టు స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేక పోవడం తో నాయకత్వ మార్పు అనివార్యమైంది. తొమ్మిదేళ్లుగా హీథ ర్ నైట్ ఇంగ్లండ్ కెప్టెన్‌గా వ్యవహారిస్తుండగా, గత ఏడాది టీ20 ప్రపంచ కప్‌లో ఆ జట్టు గ్రూప్ దశలోనే ఇంటిదారి పట్టింది. ఇక ఆస్ట్రేలియాతో మూడు ఫార్మాట్లలో కలిపి 16 మ్యాచ్‌లు ఆడినా ఒక్క దాంట్లోనూ విజయం సాధించలేక పోయింది. దీంతో ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్ బోర్డు హీథర్ నైట్ స్థానంలో మూడేళ్లుగా జట్టుకు వైస్ కెప్టెన్‌గా వ్యవహారిస్తున్న సీవర్ బ్రంట్‌కు పగ్గాలు అప్పగించింది. మూడు ఫార్మాట్లలోనూ బ్రంట్ ఇంగ్లండ్ మహిళల జట్టును నడిపించనుంది. కాగా 2013లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన బ్రంట్ ఇంగ్లండ్ జాతీయ జట్టు తరపున మూడు ఫార్మాట్లలో కలిపి 259 మ్యాచ్‌లు ఆడింది. ఈ సంర్భంగా సీవర్ బ్రంట్ మాట్లాడుతూ ఇంగ్లండ్ మహిళల క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపిక కావడం గర్వంగా భావిస్తున్నట్లు సీవర్ పేర్కొంది. జట్టును విజయవంతంగా నడిపించేందుకు తన వంతు కృషి చేస్తానని వెల్లడించింది. జట్టు మెరుగైన ప్రదర్శనతో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేసింది.

## బ్యాడ్మింటన్ టోర్నీలో నాకౌట్ అవకాశం కోల్పోయిన భారత్



**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ప్రపంచ మక్స్‌డ్ టీమ్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ దిగ్గజాలు వైఫల్యం చెందారు. చైనాలో జరుగుతున్న ఈ మెగా ఈవెంట్‌లో భారత్ జట్టు వరుసగా రెండో పరాజయాన్ని చవిచూసి నాకౌట్ దశకు చేరుకునే అవకాశాన్ని కోల్పోయింది. ఈ టోర్నీలో క్వార్టర్స్ ఆశలను సజీవంగా నిలుపుకోవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో భారత్‌కు చుక్కెదురైంది. డెన్మార్క్‌లో జరిగిన గ్రూప్ డి తొలి లీగ్ మ్యాచ్‌లో 1-4తో ఓడిన భారత్ ప్లేయర్లు ఇండోనేషి యా జట్టుతోనూ అదే వైఫల్యాలను కొనసాగించారు. దీంతో తాజాగా జరిగిన రెండో లీగ్ మ్యాచ్‌లోనూ 1-4తో ఓటమి పాలయ్యారు. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో నెగ్గిన డెన్మార్క్, ఇండోనేషియా జట్లు గ్రూప్ డి నుండి నాకౌట్ దశకు అర్హత పొందాయి. ఇండోనేషియాతో జరిగిన పోటీలో మిక్స్‌డ్ డబుల్స్ తొలి మ్యాచ్‌లో ధ్రువ్ కపిలతనీ-షా క్రాస్టో ద్వయం 10-21, 21-18, 21-19తో రెహాన్‌గ్లోరియాతో జరిగిన హోరాహోరీ పోరులో గెలిచి భారత్‌కు 10 ఆధిక్యం ఇచ్చారు. కానీ తర్వాత జరిగిన 4 గేమ్‌లలో భారత షట్లర్లు ఒక్క మ్యాచ్ కూడా గెలుచుకోలేదు. అలాగే మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు 12-21, 13-21తో పుత్రి కుసుమ వర్ధిని చేతిలో ఓటమిపాలైంది.

కాగా పురుషుల సింగిల్స్‌లో మూడో మ్యాచ్‌లో హెచ్‌ఎస్ ప్రణయ్ 21-19, 14-21, 12-21తో జొనాథన్ క్రిస్టీ జోరుకు తలవంచాడు. మరోపక్క మహిళల డబుల్స్‌లో శ్రుతి-ప్రియామిశ్రా జంట 10-21, 9-21తో ల్యానీ నరటియా-సితి ఫాదియా జంట చేతిలో ఓటమి పాలైంది. ఐదో మ్యాచ్‌లో హరిహరన్-రూబన్ 20-22, 18-21తో షోహిబుల్-డానియల్ చేతిలో పరాజయం పాలయింది. పురుషుల డబుల్స్‌లో హరిహరన్ రుబాన్ 20-22, 18-21తో ఫిక్రీమార్టిన్ ద్వయం జోరు ముందు నిలువలేకపోయింది.




# నేటి నుంచి మారుతున్న రూల్స్ ఇవే..

**ముంబై, ఏప్రిల్ 30:** మే 1 నుండి అనేక పెద్ద మార్పులు జరగ బోతున్నాయి. ఇది మీ జేబుపై ప్రత్యక్ష ప్రభావం చూపు తుంది. బ్యాంకు ఖాతా నుండి ఎటిఎం లావాదేవీలు, వంట గ్యాస్ ధర వరకు ప్రతిదీ దానితో ముడిపడి ఉంది. అందువల్ల ఈ కొత్త నియ మాల గురించి మీరు ముందుగానే తెలుసుకోవడం ముఖ్యం. తద్వారా మీరు తరువాత ఎటువంటి సమస్యలను ఎదుర్కో వాల్సిన అవసరం లేదు. ఈ మార్పులు మీ లావాదేవీలు, సేవలను నేరుగా ప్రభా వితం చేస్తాయి. ఏటీఎం ఉపసం హరణ పరిమితి, బ్యాంక్ ఛార్జీలు, గ్యాస్ సిలిండర్ ధరలలో మార్పులు వంటివి. ఈ మార్పుల గురించి తెలుసుకుందాం. మే 1, 2025 నుండి ఏటీఎం నుండి డబ్బు విత్‌డ్రా చేయడంపై ఉచిత లావాదేవీలపై పరిమితి ముగుస్తుంది. ఇప్పుడు మీరు ఏటీఎం నుండి డబ్బు తీసుకునే ప్రతిసారీ రూ.19 చెల్లించాలి. గతంలో ఈ రుసుము రూ. 17 ఉండేది. దీనితో పాటు, మీరు బ్యాలెన్స్ చెక్ చేస్తే, దీనికి కూడా రూ.7 రుసుము చెల్లించాలి. అయితే గతంలో రుసుము రూ.6 ఉండేది. మే 1, 2025 నుండి రైల్వే టిక్కెట్ బుకింగ్ నియ మాలలో కొన్ని మార్పులు ఉంటాయి. ప్రయాణికులు కొత్త వ్యవస్థ ప్రకారం సిద్ధంకావాలి. ఇక నుంచి వెయిటింగ్ టిక్కెట్లు జనరల్ కోచ్‌లలో మాత్రమే చెల్లుతాయి. మీరు స్లీపర్ కోచ్‌లో వెయిటింగ్ టికెట్‌తో ప్రయాణించలేరు.



దేశంలోని 11 రాష్ట్రాల్లో 'వన్ స్టేట్ వన్ ఆర్ఆర్‌బి' పథకం మే 1, 2025 నుండి అమలు చేయబడుతుంది. దీని అర్థం ప్రతి రాష్ట్రంలో అన్ని ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు కలిసి ఒక పెద్ద బ్యాంకుగా ఏర్పడతాయి. దీనివల్ల బ్యాంకింగ్ సేవలు మెరుగుపడతాయి. కస్టమర్లకు గతంలో కంటే ఎక్కువ సౌలభ్యం లభిస్తుంది. ఈ మార్పు ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్, గుజరాత్, జమ్మూ కాశ్మీర్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్‌లలో అమలు అవుతాయి. నెలా మొదటి తేదీన ఎల్‌పిజి సిలిండర్ ధరలను సమీక్షి స్తారు. ఈసారి కూడా మే 1న గ్యాస్ సిలిండర్ ధరను సమీక్షి స్తారు. మే 1 నుండి మీరు ఎఫ్‌డి, సేవింగ్స్ ఖాతా వడ్డీ రేట్లలో కూడా మార్పులను చూడవచ్చు.

## ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణ

**ముంబై, ఏప్రిల్ 30:** దేశీయ మార్కెట్లు బుధవారం స్వల్ప నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు ఉన్నప్పటికీ, భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తత లు సూచీలపై ప్రభావం చూపించాయి. ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరించడంతో ట్రేడింగ్ ఆద్యంతం సూచీలు తీవ్ర ఊగిస లాటకు గురై చివరికి స్వల్పంగా నష్ట పోయాయి. ఉదయం 80,370 పాయింట్ల వద్ద ఉత్సాహంగానే ప్రారంభమైన సెన్సెక్స్ ఆరంభంలో కాసేపు లాభాల్లో పయనించింది. ఇంట్రాడేలో 80,525.61 గరిష్ట స్థాయికి చేరింది. అయితే ఆ జోరు ఎంతో సేపు కొనసాగలేదు. ఇన్వెస్టర్ల లాభాలు స్వీకరణతో ఒత్తిడికి గురైన సూచి ఒక దశలో 79,879 కనిష్ట స్థాయికి పడిపోయింది. చివరికికాస్త తేరుకుని సెన్సెక్స్ 46.14 పాయింట్లు నష్టపోయి 80,242.24 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా అత్యల్పంగా 1.75 పాయింట్లు తగ్గి 24,334.20 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 47 పైసలు పెరిగి రూ.84.49గా




కొనసాగింది. మారుతి సుజుకీ, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు రాణించాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్, టాటా మోటార్స్, ఎస్‌బిఐ వంటి షేర్లు ఒత్తిడికి గురయ్యాయి. రియాల్టీ సూచి 2శాతం పెరగ్గా, మీడియా, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సూచీలు 2శాతం మేర నష్టపోయాయి.

## రోజూ 13,698 వాహనాల విక్రయం!


**ముంబై, ఏప్రిల్ 30:** వార్షిక ప్రాతిపదికన వృద్ధి 2-4 శాతానికి పరిమితమైనా, దేశీయ, విదేశీ మార్కెట్లలో అమ్మకాల దన్నుతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్యాసింజర్ల వాహనాల విక్రయాలు 50 లక్షల మార్కును తాకే అవకాశం ఉందని క్రిసిల్ రేటింగ్స్ ఒక నివేదికలో వెల్లడించింది. అంటే రోజూ 13,698 వాహనాలు విక్రయిస్తారని అంచనా వేసింది. తద్వారా వరుసగా నాలుగో యేడాది రికార్డు అమ్మకాలు సాధించినట్లవుతుందని క్రిసిల్ రేటింగ్స్ పేర్కొంది. సాధారణం కన్నా మెరుగైన వర్షపాతం ఉంటుందనే అంచనాలతో గ్రామీణ ప్రాంతాలు కోలుకుంటే ఎంట్రీ-స్థాయి కార్లకు డిమాండ్ మెరుగుపడొచ్చని వివరించింది. ప్యాసింజర్ వాహనాల వృద్ధి ఈ ఆర్థిక సంవత్సరం 2-4శాతానికి పరిమితం కావచ్చు. కానీ కొత్త ఉత్పత్తులతో యుటిలిటీ వాహనాల (యువి) వృద్ధి 10 శాతం స్థాయిలో దూసుకెళ్తుంది. మొత్తం అమ్మకాల పరిమాణంలోను, కొత్తగా వచ్చే మోడల్స్ లోనూ యువిల వాటా 68-70 శాతంగా ఉండనుంది అని క్రిసిల్ రేటింగ్స్ సీనియర్ డైరెక్టర్ అనుజ్ సేథి తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం ప్యాసింజర్ వాహనాల అమ్మకాల్లో దేశీయ మార్కెట్ వాటా 85 శాతంగా ఉండగా, మిగతా వాటా ఎగుమతులది ఉంది. కొత్త మోడల్స్ ప్రవేశపెట్టినా, బ్యాటరీ ఖరీదు తగ్గినా అధిక రేట్లు, ఒక మోస్తరు ఛార్జింగ్ మౌలిక సదుపాయాలు, రేంజ్‌పరమైన అనుమానాల కారణంగా ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాల వృద్ధి 3-3.5శాతానికి పరిమితం కావచ్చు. పట్టణ ప్రాంత యూజర్లు దీన్ని రెండో కారు కింద ఒక ఆప్షన్‌గా మాత్రమే పరిగణించ వచ్చు. లో బేస్ కారణంగా గతేడాది ఈవీ సెగ్మెంట్ రెట్టింపయి నప్పటికీ ఆ తర్వాత వృద్ధి నెమ్మదించింది. టెస్లా సహా గ్లోబల్ ఈవీ మోడల్స్ రావడం వల్ల ప్రీమియం సెగ్మెంట్లో పోటీతీవ్రతరమవుతుంది. కస్టమర్ల అంచనాలు పెరిగిపోతాయి. కాబట్టి దేశీయ తయారీ సంస్థలు వేగవంతంగా కొత్త టెక్నాలజీలకు అప్‌గ్రేడ్ కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అయితే ప్రస్తుతం భారీ టారిఫ్‌లు ఉన్నందున దిగుమతులు వెల్లువెత్తకపోవచ్చు. రాబోయే రోజుల్లో వడ్డీ రేట్ల తగ్గింపు వేగం, ఈవీల వినియోగం, సరఫరావ్యవస్థపరమైన షాక్‌లు మొదలైనవి చిప్‌లు, బ్యాటరీ సెల్స్ లభ్యతపై ప్రభావం చూపే అవకాశం ఉంది.



## అక్షయ తృతీయ రోజు భారీగా పెరిగిన పసిడి ధరలు

**ముంబై, ఏప్రిల్ 30:** అక్షయ తృతీయ వేళ బంగారం ధరలు భారీగా పెరిగాయి. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధరపై రూ.1,050 పెరిగి రూ.99,450కి చేరుకుంది. 99.9 స్వచ్ఛత కలిగిన మేలిమి బంగారం అంతకుముందు ధరపై రూ.1000 తగ్గి రూ.98,400కు పడిపోయింది. అయితే, అక్షయ తృతీయకు ఒక్క రోజు ముందు మళ్లీ పూర్వస్థితికి చేరుకుంది. 99.5 స్వచ్ఛత కలిగిన బంగారంపై ఏకంగా రూ.1,100 పెరిగింది. దీంతో 10 గ్రాముల ధర రూ.99 వేలకు చేరుకుంది. అంతకు ముందు ముగింపు సమయానికి ఈ ధర రూ.97,900గా ఉంది.

గతేడాది డిసెంబర్‌లో 10 గ్రాముల బంగారం ధర రూ. 78,950గా ఉండేది. ఈ ఏడాది ఇప్పటి వరకు రూ. 20,500 (26 శాతం) పెరిగింది. మరోవైపు, వెండి ధర కూడా భారీగా పెరిగింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.